ప్రజాశక్తి

ప్రత్యేక సంచిక

భారత కమ్యూనిస్టుపా
(మార్క్సిస్టు)

11వ మహాస
'82 జనవరి, 26-
విజయవాడ

P 14

CI

అమర వీరులకు ఇవే మా విప్లవ జోహార్లు

వెలిగిండి వెలిగిండి ఒక అమరజ్యోతి
మిలమిలల తళతళల జిలుగు లొలికించింది
తెలుగు గుండెలలోన వెలిగించి దివిటీలు
రైతు గుండెలకొరకు రాకాసికుల దునుమ
వెలిగింది వెలిగింది ఒక అమరజ్యోతి

\- శ్రీ అడవి బాపిరాజు

('మీజాన్' పత్రిక)

విషయసూచిక

ముందుమాట	3
అంతర్జాతీయ గీతం	4
సంపాదకీయం	5
అమరజీవులైన మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర నాయకులు	7
వీర తెలంగాణా విప్లవ పోరాటం - గుణపాఠాలు — కామ్రేడ్ సుందరయ్య	9
తెలంగాణా పోరాటంనాడేకాదు, భూ సమస్య నేటికీ కీలకమైనదే — కామ్రేడ్ బసవపున్నయ్య	13
తెలంగాణా సాయుధ పోరాటానికి తొలి బలి కొమరయ్య — కామ్రేడ్ బి. యన్. రెడ్డి	16
కడలూరు జైలు జ్ఞాపకాలు — కామ్రేడ్ మోటూరు హనుమంతరావు	19
కొండల్‌రెడ్డి వీరోచిత ప్రతిఘటన — శ్రీ రాచకొండ రంగయ్య	23
ప్రజా యోధుడు తిరుపలరెడ్డి —	26
పూనుగొండ వీరులు — కామ్రేడ్ నండూరి ప్రసాదరావు	27
దేవరుప్పల పోరాటం — శ్రీ కె. కృష్ణమూర్తి	28
ఆలేరు బాహాబాహీ పోరాటం — శ్రీ సి. యాదగిరిరావు	31
పోరాటంలో మహిళల మహోన్నత పాత్ర — శ్రీమతి మల్లు స్వరాజ్యం	35
ఎర్రబెల్లి రైఫిల్	41
ముత్తురెడ్డి వెంకటచలం వీరగాధ	42
వీరుడు ఏరువు వెంకట్రామిరెడ్డి	43
ఆయుధాల సేకరణకై అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌పై దాడి — — శ్రీ పుతుంబాక వెంకటపతి	45
బాల వీరులు (కథ) - శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు	46
మహా వీరుల్ని సృష్టించిన ఆనాటి తెలంగాణా విద్యార్థి ఉద్యమం — కామ్రేడ్ యం. వి. నరసింహారెడ్డి	49
గెరిల్లా దళ నాయకురాలు సత్యవతి — శ్రీ చల్లా సీతారామిరెడ్డి	54
త్యాగధనుల రక్షణకై ప్రతిధ్వనించిన ప్రపంచం	55
తెలంగాణా పోరాట కాలంలో సాహిత్యం — శ్రీ వి. శ్రీహరి	57
కమ్యూనిస్టు పత్రికల ఉజ్వల చరిత్ర — శ్రీ బొమ్మారెడ్డి	61
విప్లవోద్యమాలు — కొన్ని ముఖ్య ఘటనలు	65
విప్లవ సాధనలో పార్టీ నిర్మాణ ప్రాధాన్యత — కామ్రేడ్ బాలగంగాధరరావు	69
ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరయోధులు	73
"తెభాగా" ఉద్యమం నుండి "ఆపరేషన్ బర్గా" వరకు	129
వర్లీ పోరాటం	133

ముందుమాట

భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) 11 వ మహాసభ సందర్భంగావెలువడుతూన్న 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికను అమర వీరుల స్మృత్యనుబంధంగానూ, విప్లవ పోరాటాల త్యాగాల సంపుటిగానూ తేవాలనుకున్నాం. అందుకు మాకనేక ఇబ్బందులెదురైనాయి. వ్యవధిలేదు. మహాసభ ప్రయత్నాలు, అవసరాలకు సరిపోయినన్ని హంగులు లేకపోవడం యీ ప్రయత్నాన్ని కష్టతరం చేశాయి.

1961 లో 6 వ మహాసభ సందర్భంగా వేసిన ప్రత్యేక సంచికను, కామ్రేడ్ సుందరయ్యగారు రచించిన ..వీర తెలంగాణా సాయుధపోరాట మహోద్గ్రంధాన్నీ, 1974లో వెలువడిన 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికను ప్రధానంగా ఇందుకు ఆధారాలుగా తీసుకున్నాం. అన్ని ఫోటోలూ లేవు. ఉన్నవి కొన్ని శిధిలావస్థలో వున్నందున బ్లాకులకు పనికిరాలేదు. ఏమైనా దొరికిన మేరకు సమకూర్చి వేస్తున్నాం. 1952 తర్వాత, 1964 లో పార్టీ పునర్నిర్మాణం అయిన అనంతరం సైతం అనేకమంది పీడిత ప్రజాఉద్యమాల్లో వుండి పాలక వర్గాల దాడులకు, పోలీసుల కాల్పులకు, భూస్వామ్య గూండాల హత్యాకాండకు బలైనారు. వీరందరి ఫోటోలను కూడా సేకరించ డానికి వ్యవధి చాలలేదు ఉన్నమేరకు వేస్తున్నాం. ఫోటోలు లేని పక్షంలో పేర్లిస్తున్నాం. ఇవి రెండూ లభించని అజ్ఞాతయోధులూ అనేకమంది వున్నారు. ఈ బృహత్ ప్రయత్నంలో జరిగిన లోటు పాట్లకు ఆయా త్యాగుల వారసులు, ఉద్యమ శ్రేయోభిలాషులు క్షమించగలరని ఆశిస్తున్నాం. ఇందులో ప్రచురించని అజ్ఞాతవీరుల ఫోటోలు, వివరాలు సేకరించిపంపితే ప్రజాశక్తిలో ప్రచురించగలమని విజ్ఞప్తి చేస్తున్నాం.

అచ్చువేయగలిగిన ఫోటోల్లో కొన్ని ప్రత్యేక శ్రద్ధతో సుందరయ్యగారు సేకరించినవి. మరికొన్ని విశాలాంధ్ర ప్రచురణాలయంవారు అందించినవీ, మృత వీరులకు సంబంధించిన వారిచేగాని, కామ్రేడ్స్ ద్వారా గాని చేకూరినవీను. ఆవిధంగా తోడ్పడిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాం.

కామ్రేడ్స్ మైనేని వెంకటరత్నం, పాటూరు రామయ్యగార్ల విరామ మెరగని కృషివల్ల, ప్రజాశక్తి ప్రెస్ కార్మికుల శ్రద్ధవల్ల కొంత అసంపూర్తిగానే అయినా ఇంత త్వరలో యీ సంచిక తేగలిగాం. ఈ కాస్త వ్యవధిలో సైతం అడిగిన మీదట కొందరు, అడగకుండానే కొందరు అడ్వర్టయిజ్మెంట్లు అందించి తోడ్పడ్డారు. వారందరికీ మా ధన్యవాదాలు తెలుపుకొంటున్నాం.

— సంపాదకులు

అంతర్జాతీయ గీతం

ఆకలి మంటచె మల మల మాడే
అనాధులందరు లేవండోయ్
హింసారతిని సహించగలేక
ఈసడించినది ధర్మంబెల్ల.

మంచి దినాలు రానున్నాయి
మనకందరకును లేవండోయ్
ప్రధానమగు నీ పోరాటంలో
పాల్గొన నందరు రారండోయ్.

సాంప్రదాయములె కొంపలు దీసె
ఈ సంకెళ్ళను తెంచివేయగా
దాసత్వంబును తరిమివేయగా
దాసులందరును లేవండోయ్.

అంతర్జాతీయ సంస్థయే
అశేష మానవ కులమైపోవున్
ప్రధానమగునీ పోరాటంలో
పాల్గొన నందరు రారండోయ్.

నేలకు వనులకు నిధులకు గనులకు
నేతలైన వారందర గనుడీ
వారి సౌఖ్యము వారల దర్జా!
వారి భోగము వారల దర్పం!
మన రెక్కల కష్టంచే కాదా?
ఈగతి మన కష్టార్జితమంతా
ఎవరో కొందరి భోగ తృప్తికై
ఇనుప పెట్టియల మూలుగుచున్నది.

ఇప్పుడు దానిని తిరిగి యిమ్మని
అందరమేకమై కొందర జేయుట
న్యాయముగా మనకొచ్చేదెంతో
అది రాబట్టుటకే సుమ్మండీ!

అంతర్జాతీయ సంస్థయే
అశేష మానవ కులమైపోవున్
ప్రధానమగు నీ పోరాటంలో
పాల్గొన నందరు లేవండోయ్.

కార్మిక కర్షక సంయోగంచే
కష్టజీవులందరి ఐక్యతయే
పాటుపడే మన అందరిపక్షం
మనదే దేశము ప్రజలము మనమే!

పనికి దొంగలౌ వారలకిచ్చట
పని లేదండీ ప్రవేశించగా
ఇంతకాలమూ అనామకులుగా
ఏమూలనో మన్నణచి యుంచిరి.

అబ్బబ్బా మన శక్తి మాంసములు
హరించి ఎందరు తెగబలిశారో!

ప్రజల అశాంతికి కారణమగు యీ
రక్త పిపాసుల పీడ వదిలితే
దిక్కు దిక్కులా శాంతి తేజమే
దేశ దేశముల ఆనందమ్మే.

అంతర్జాతీయ సంస్థయే
అశేష మానవకులమై పోవున్
ప్రధానమగు యీ పోరాటంలో
పాల్గొన నందరు రారండోయ్.

భారత కమ్యూనిస్టు ఉద్యమం
- అఖిల భారత మహాసభలు

ప్రథమ మహాసభ	బొంబాయి		1943
2 వ మహాసభ	కలకత్తా	ఫిబ్రవరి 28 నుండి మార్చి 6 వరకు	1948
3 వ మహాసభ	మధురై	డిశెంబర్ 27 నుండి జనవరి 4 వరకు	1953–54
4 వ మహాసభ	పాల్ఘాట్	ఏప్రిల్ 19–29	1956
5 వ మహాసభ	అమృతసర్	ఏప్రిల్	1958
6 వ మహాసభ	విజయవాడ	ఏప్రిల్ 7–16	1961
7 వ మహాసభ	కలకత్తా	అక్టోబర్ 31 నుండి నవంబర్ 7 వరకు	1964
8 వ మహాసభ	కొచ్చిన్	డిశంబర్ 23–29	1968
9 వ మహాసభ	మధురై	డిశంబర్ 28 నుండి జనవరి 2 వరకు	1972
10 వ మహాసభ	జలంధర్	ఏప్రిల్ 2–8	1978
11 వ మహాసభ	విజయవాడ	జనవరి 26 – 31	1982

ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ఉద్యమం
- రాష్ట్ర మహాసభలు

ప్రథమ మహాసభ	కాకినాడ	1935
2 వ మహాసభ	విజయవాడ	1938
3 వ మహాసభ	విజయవాడ	1943
4 వ మహాసభ	బుద్ధవరం	1948
5 వ మహాసభ	తణుకు	1953
6 వ మహాసభ	రేవేంద్రపాడు	1955
7 వ మహాసభ	హైదరాబాద్	1957
8 వ మహాసభ	ఖమ్మం	1958
9 వ మహాసభ	అనంతపురం, రాజమండ్రి	1960–61
10 వ మహాసభ	విజయవాడ అక్టోబర్	1964
11 వ మహాసభ	ఖమ్మం డిశంబర్ 6–10	1968
12 వ మహాసభ	హనుమకొండ– డిశంబర్ 2–5	1971
13 వ మహాసభ	నెల్లూరు మార్చి 23–26	1978
14 వ మహాసభ	విజయవాడ డిశంబర్ 17–20	1981

సంపాదకీయం

శ్రద్ధాంజలి! విప్లవాంజలి!

విజయవాడలో 11వ మహాసభ జరుగుతూన్న చారిత్రక సమయమిది. భారత పీడిత ప్రజానీకంలో కమ్యూనిస్టు ఉద్యమం ననలు తొడిగి ఆశాజ్యోతులు వెలిగించిన ఘటనలు, ఘట్టాలు స్ఫురించు వేళ ఇది. నానాట మహోన్నతంగా ఎదగవలసినమానవుడు యీ దోపిడీ వ్యవస్థలో అధోగతిపాలై అన్ని ప్రమాణాలు కోల్పోతున్న యీ సందర్భంలో అతడికీ, ఆమెకూ ఉజ్వల భవిష్యత్తు చూపవలసిన కాలం ఇది. విజ్ఞానంలో ఉన్నత శిఖరాలకు ఎగబాకిన మానవుడుఅజ్ఞానపుటంధకారంలోఅణగారిపోతూండగా చూస్తూండటం దుర్భరం. చందమామపై కాలుమోపిన మానవుడు మనిషిని మనిషి దోపిడీచేసే దానవుడుగానే కొనసాగుతూండటం సహించరానిది, క్షమించరానిదీను.

అయితే అంతా చీకటేగాదు. సోషలిజం, కమ్యూనిజం అన్నవి ఒకప్పుడూ ఊహాగానాలు. నేడు కనుచూపుమేరలో కానవస్తూన్న కాంతికిరణాలు. మూడవ వంతు ప్రపంచం ఆ మహత్తర ఆశయాల అంచులు తాకింది. ఊహ వాస్తవమైంది. సోషలిజం భౌతిక రూపం దాల్చింది అది ప్రజాశక్తిగా పరిణమించింది.

రష్యా సోషలిస్టువిప్లవంతో దోపిడీ ప్రపంచం కంపించింది అది జరిగి అరవై నాలుగేళ్ళు దాటింది. ఆరవ వంతును మూడవ వంతుగా మార్చినది చైనా విప్లవం. అది జరిగే ముప్పదిరెండు సంవత్సరాలు దాటింది. ఆశయాలు అన్నవి సర్వవ్యాపితాలు. అవి మనదేశంలోనూ ననలుతొడిగాయి. అదిజరిగీ అరవై సంవత్సరాలు దాటింది తెలుగుగడ్డ గొడ్డుపోలేదు. మనలో అవి మొలకలెత్తి నలభై సంవత్సరాలు దాటింది. అప్పుడవి వ్యక్తులకే పరిమితం. ఇప్పుడవి శక్తులుగాపరిణమించాయి. ఎనిమిదవ వంతు దేశంగావున్న పశ్చిమబెంగాలు, కేరళ, త్రిపురలలో అటువంటిశక్తులు ఆవిర్భవించి అభివృద్ధి చెందాయి. సత్వర భవిష్యత్తులో మనముందున్న వామపక్ష ప్రజాతంత్ర ప్రత్యామ్నాయం, అక్కడ మనపార్టీ నాయకత్వాన ఉద్యమరూపం దాల్చింది.

ఇందిరాగాంధి దుష్టప్రభావంలో అణగారిపోతున్న ఆంధ్రప్రదేశ్‌లో సైతం వేగుచుక్క వెలసింది. విజయవాడలో అది తలెత్తింది. 36 సంవత్సరాలనాడు అఖిలభారత రైతు మహాసభ ఇక్కడే జరుగగా విజయవాడ అరుణారుణమైంది. కాలక్రమేణా అనేక కారణాలవల్ల అది మరుగునపడ్డది. ఇప్పుడు మళ్ళీ ఎర్ర బావుటాలతో విజయవాడ ఎర్రబారింది. అందుకే అరుదెంచిందీ 11వ మార్క్సిస్టు మహాసభ.

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని నెలకొల్పుకున్న మొదటిరాష్ట్రం, కేరళ. అది 1957లో జరిగింది. ఫలించకపోయినా అంతకుముందే అందుకు నాంది ప్రస్తావన పలకాలని తెలుగువాళ్ళం విజృంభించాం. ఆంధ్ర మద్రాసులోనూ, తెలంగాణా నైజాం సంస్థానంలోనూ మిశ్రితమై వుండటం అందుకు అవరోధం కలిగించింది. మొదటి సాధారణ ఎన్నికల్లోనే కాంగ్రెసును ఓడించిన ప్రతిష్ఠ మనకున్నది. ఆంధ్ర తెలంగాణాలురెండింటా ఆనాడు మనపార్టీ ప్రథమస్థానాన్ని నెలకొల్పుకున్నది. అయినా ఉమ్మడిరాష్ట్రాల ఒడిలో చిక్కుకుని వున్నందున అటూఇటూ గాకుండాపోయింది ఆ బలం. మళ్ళీ 55లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంగా వున్నభాగాన మరొకసారి అధికారానికి పార్టీ సవాల్ చేసింది. ఐక్యసంఘటన ఎత్తుగడలు అవలంబించక అప్పుడు మళ్ళీ వెనకబడ్డాం. ఈ రాజకీయ వైఫల్యాలు మనకెదురైనా తెలుగు జాతి పురోగమనానికి ఆ రోజుల్లో మనం వేసిన అనలు చరిత్రాత్మకమైనవి.

ముక్కోటి ఆంధ్రులం ఒక్కటవ్వాలన్న తెలుగువారి కలలను కార్యాచరణలోనికి తెచ్చింది కమ్యూనిస్టు ఉద్యమం. 1953లో ఆంధ్రరాష్ట్ర అవతరణకు ముందుండి పోరాడినవారు కమ్యూనిస్టులు. నైజాం సంస్థాన ఫ్యూడల్ సంకెళ్ళను బద్దలుగొట్టిన ఉద్యమం మనపార్టీ ఆధ్వర్యాననడిచిన వీరోచిత తెలంగాణా పోరాటోద్యమం. వీర తెలంగాణా వేరు తెలంగాణాకుగాక సమైక్యాంధ్రకు పోరాడింది. ఫలితంగా 1956లో ఆంధ్ర తెలంగాణాలు ఆంధ్రప్రదేశ్‌గా అవతరించాయి దేశమంతటా భాషా ప్రయుక్తంగా రాష్ట్రాల పునర్విభజన జరగడానికి అక్షరక్రమంలోనేగాక ఆచరణలోనూ ముందున్నది తెలుగుజాతి కాగా, కమ్యూనిస్టు ఉద్యమానిది అందులో అగ్రస్థానం అన్నది మరువరాని, చెరగని, సత్యం.

బ్రిటిష్‌వాడి ప్రాజెక్టుల పథకాన్ని బద్దలుగొట్టి. ప్రజల కనుకూలంగా దాన్ని తీర్చిదిద్దడంలో ముందున్నదీ మనమే అందుకు ప్రబల నిదర్శనం నందికొండ ప్రాజెక్టు, నేటి నాగార్జున సాగర్ అదే.

సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం. మహాకవి గురజాడ. వాడుక భాషా ప్రవక్త గిడుగు రామమూర్తి. ఈ మూర్తిత్రయాల సంస్కరణా పిపాసలకు పునర్జీవం పోసింది కమ్యూనిస్టు ఉద్యమం. తెలుగు కళలకు నూతన కాంతిని చేకూర్చి విప్లవాశయాలతో వాటిని పూరించిన ఘనత కమ్యూనిస్టు ఉద్యమానిది.

భూమికోసం, భుక్తికోసం, అట్టడుగున పడున్న వారికోసం ఏమేమో జరగాలని, సోషలిజం కావాలని కోరుకొనేవారు, చెప్పేవారు యిప్పుడు చాలామంది వున్నారు. కాని వాటిని అంగీకరింపచేసేందుకే ఆదినుండి ఆహుతైన వారం కమ్యూనిస్టులం.

చరిత్రలో ఎన్నో పెద్దపెద్ద తిరుగుబాట్లు జరిగాయి. కాని అవి జయప్రదం గాలేదు. సుసంఘటిత పార్టీ నాయకత్వాన జరిగిన విప్లవాలే జయించాయి. విప్లవాలు జయించినంత మాత్రాన సమాజాలు సాంతం మారలేదు సోవియట్‌లో మితవాద రివిజనిజం,

చైనాలో అతివాద రివిజనిజం అందుకు అవాంతరాలు కలిగించాయి. కమ్యూనిస్టు ఉద్యమాలు వెర్రితలలు వేస్తే ఎంతటి ముప్పు కలిగేదీ నేడు బోలెండు విదితం చేస్తోంది. కమ్యూనిస్టు ఉద్యమాల ఒడిదుడుకులు ఆటుపోట్ల వంటివి. కాగా విప్లవ విజయం చేకూరకముందూ అన్య వర్గ ధోరణుల బెడద కమ్యూనిస్టు ఉద్యమాలకు తప్పదు. ఆంధ్రప్రదేశ్‌లో ఆ గాడ్పులు మరింత విపరీతంగా విజృంభించి మన పురోగమనాన్ని అడ్డుకున్నాయి. మితవాద, ఉగ్రవాద రివిజనిజాలు రెండూ మనకు చేటు తెచ్చాయి. ఒకటి పాలక వర్గంలో భ్రమలు రేకెత్తించగా మరొకటి విప్లవ వీరుల్ని దారి తప్పించి బలి చేసింది. ఆవిధంగా బలహీన పడ్డ కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఆసరా చేసుకొని మళ్ళీ వేరు తెలంగాణా ప్రత్యేకాంధ్ర సంకుచిత భావాలతో సమైక్యతకు ముప్పుతెచ్చాయి పాలక పక్షాలు.

ఈ అవరోధాలన్నింటినీ అధిగమించి నిలిచి,పురోగమించింది మార్క్సిస్టుపార్టీ. అందువల్లనే పాత స్మృతులతో నేడు ప్రజానీకం పులకితం అవుతోంది.

ఆనాటి ఉద్యమాల పెంపుదలకు, యీనాటి పునరుద్ధరణకు మూలం మార్క్సిజం–లెనినిజం, కాగా అందుకు సమిధలుగా ఆహుతైనవారు మన అమరయోధులు. దానికి తమ రక్తాన్ని వారు ధారగా ఓరబోశారు. ప్రాణాలనే ఒడ్డారు. ఈ ఉద్యమం ఇంకా సజీవమై పురోగమించేందుకు ఊతమిచ్చేది ఆ అమరుల ఆశయ సంకల్పం. బ్రిటీషువారి పాలనలో నైజాం నిరంకుశత్వ కాలంలో, కాంగ్రెసు కర్కోటక రాజ్యంలో నాడూ నేడూ నేలకొరిగిన విప్లవ జ్యోతులు మనకు దీక్షా జ్యోతులై వెలుగొందుతున్నారు.

బ్రిటిషు సైనికాధికారిగా వుండి స్వాతంత్ర్యం కోసం తిరుగుబాటు చేసి, తెలంగాణా సాయుధ శక్తులకు ఊతమిచ్చి, నేడు ఉత్తర హిందుస్తాన్‌లో కమ్యూనిస్టు ఉద్యమానికి నేతృత్వం వహిస్తూ మన మహాసభకు అరుదెంచి అసువులు బాసిన మేజర్ జయపాల్‌సింగ్, మనలను విప్లవానికి పునరంకితం గమ్మని గుర్తుచేయడానికే వచ్చినట్లున్నది. మహాసభ సందర్భంగా వెలువడుతున్న 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికను ఆ అమరులందరికీ అంకితమిస్తున్నాం. వారికిదే మా శ్రద్ధాంజలి ! విప్లవాంజలి !



అస్తమించిన రాష్ట్ర మార్క్సిస్టుపార్టీ ప్రముఖులు

కామ్రేడ్ కె. యల్. నరసింహం

కామ్రేడ్ మానికొండ సుబ్బారావు

కామ్రేడ్ గుంటూరు బాపనయ్య

కామ్రేడ్ చెన్నుపాటి లక్ష్మయ్య

కామ్రేడ్ డి. సోలమన్‌రాజు



కామ్రేడ్ డి. వి. సుబ్బారావు



కామ్రేడ్ డాక్టర్ పి. రామచంద్రారెడ్డి

కామ్రేడ్ సుందరయ్య

వీర తెలంగాణా విప్లవ పోరాట గుణపాఠాలు

(అమరవీరుడు దొడ్డి కొమరయ్య వీర మరణం పొందిన 4 నుండి జూలై 15 వరకూ తెలంగాణా సాయుధ ప్రజాపోరాట ఉత్సవాలనుజరిపి, ఆ పోరాటం ప్రాధాన్యతనూ, అది భారత విప్లవోద్యమానికి యిచ్చిన గుణపాఠాలను ప్రజలకు వివరించవలసిందిగా 1973 లో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు (మార్క్సిస్టు) కమిటీ పిలుపు నందుకొని గుంటూరులోనూ, విజయవాడలోనూ జరిగిన సభలో కామ్రేడ్ సుందరయ్యగారు ప్రసంగించారు. 'ప్రజాశక్తి'లో వచ్చిన ఆ ప్రసంగాన్ని కొద్దిమార్పులతో అందిస్తున్నాం. సం॥)

అయిదేండ్ల పాటు తెలంగాణా సాయుధ ప్రజాపోరాటంలో పాల్గొని గడించిన అమూల్యమైన అనుభవాలు, గుణపాఠాలే మాకు నేడు భారతదేశ పరిస్థితులకు మార్క్సిజం-లెనినిజంను సరిగా అన్వయించి తగినవ్యూహంతోనూ, ఎత్తుగడలతోనూ ప్రజా ఉద్యమాలను నిర్మించడానికి, ప్రజా పోరాటాలను సాగించడానికి అవసరమైన ఆత్మవిశ్వాసాన్ని, సాహసాన్ని యిచ్చాయి.

తెలంగాణా ప్రజా పోరాటంలో సాధించిన గుణపాఠాల ఫలితంగానే మన దేశంలోని కమ్యూనిస్టు ఉద్యమంలోని మితవాద, అతివాద పెడధోరణులను అధిగమించి ఖచ్చితమైన మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతాలను, శ్రామికవర్గ అంతర్జాతీయతను ప్రాతిపదిక చేసుకొని కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)ని నిర్వహించ గలుగుతున్నాము.

పోరాటానికి ముందున్న పరిస్థితి

నిజాంపాలనలో మాతృభాషకు గౌరవంలేదు సరికదా ఆంధ్ర భాషలో లైబ్రరీలు, స్కూళ్ళు పెట్టుకునే అవకాశం కూడా లేదు. దానికితోడు 64 రకాల అక్రమ వసూళ్ళుజరిగేవి. నైజాం నవాబు అతని తాబేదార్లయిన దొరలు, దేశముఖ్‌లు, నైజాంనవాబు భృత్యకోటి పటేల్.పట్వారీ మున్నగు వారి దోపిడీ, దుర్మార్గం విపరీతంగా సాగుతుండేది. జనగాం తాలూకాలోని విసునూరు రామచంద్రారెడ్డి ఒక కిరాతక దేశ్‌ముఖ్ ఆయన ఆధీనంలోగల గ్రామాలలోని ప్రజలతో వియ్యం అందేందుకే బయట ప్రజానీకం భయపడేవారు

జ్వరంతో తీసుకొంటున్న పసికందును వదిలి విసునూరి దేశ్‌ముఖ్ 'వెట్టి'కి వెళ్ళాల్సి వచ్చిన పచ్చి బాలింతరాలు, తిరిగి యింటికి వచ్చేసరికి కన్నబిడ్డ కన్నుమూసింది. ఇంత క్రూరంగా ప్రవర్తిస్తున్నవాని దుర్మార్గాలను వ్యతిరేకించిన కామ్రేడ్ భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మొదలైన కమ్యూనిస్టు నాయకులను ఆనాడు వాడు పెట్టని చిత్రహింసలేదు. ఆసనాల్లో కారం కూరించాడు. నోట్లో మూత్రం పోయించాడు. ఇలాంటి దుర్మార్గాన్ని ఎదుర్కొనేందుకే గ్రామ గ్రామానా 1944 నాటికే రక్షణ దళాలు నిర్మించుకోవాలని ఆంధ్రమహాసభ నిర్ణయించింది అంత వరకు కాగితంపై తీర్మానాలకే పరిమితమైన ఆంధ్ర మహాసభ 42-43నాటికే కమ్యూనిస్టుల నాయకత్వం క్రిందికి వచ్చి, నిజమైన ప్రజా సంస్థగా అభివృద్ధి చెంద మొదలిడింది. గ్రామ రక్షణ దళాల కానాడు యీటే, కర్ర, వడిశెల మాత్రమే ఆయుధాలుగా ఉండేవి.

ప్రతిఘటన ఆరంభం

చాకలి అయిలమ్మ ధాన్యాన్ని తన సొంతం చేసుకోవాలనుకున్నాడు విసునూరి దేశ్‌ముఖ్ అందుకై గూండాలను పంపాడు. ప్రజలా గూండాలను తరిమికొట్టి అయిలమ్మ ధాన్యం ఆమె ఇంటికి చేర్చి గ్రామంలో పెద్ద వూరేగింపు తీశారు ఆ వూరేగింపుపై, విసునూరి దేశముఖ్ గూండాలు చాటుగా దాక్కొని కాల్పులు సాగించగా కామ్రేడ్‌కొమరయ్య మరో కామ్రేడ్ అక్కడికక్కడే నేలకొరిగారు.

వెంటనే చుట్టుప్రక్కల గ్రామాల నుండి 3 వేలమంది ప్రజలు పోగై ఆ దొరను మూడుమైళ్ళు తరిమికొట్టారు ఇంతలో నిజాం పోలీసు అడ్డుకొని ఆ దుర్మార్గుణ్ని రక్షించింది.

ఈ ఘటన తదుపరి ప్రజాక్రోధాగ్ని దావానలంలా వ్యాపించింది. 3,000 గ్రామాలకు విస్తరించింది. దేశ్‌ముఖ్‌ల, బడా భూస్వాముల అధీనంలోని 10 లక్షల ఎకరాలు పంచింది. వెట్టిచాకిరీని మట్టుపెట్టింది. 'నీ బాంచన్ దొర, నీకాల్మొక్కుతా' అనే పామర జనంలో నుండి తమ ప్రాణాలనుసైతం, ప్రజాశ్రేయస్సు కోసం బలిపెట్టగల మహావీరులను సృష్టించింది ఆ పోరాటంలో వేలాది వీరులు నేలకొరిగారు అకుంఠిత ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరులు యింకెన్నో వేలమంది వుద్భవించారు. భారతదేశ చరిత్రలోనే, మరపురాని ప్రజ్వల చరిత్రను తమ రక్తంతో కన్నీళ్ళతో తెలంగాణా ప్రజలు రచించారు. సుశిక్షితులైన నెహ్రూ సైన్యాన్ని సహితం మూడేళ్ళపాటు యెదిర్చి నిలిచి, భూ సమస్యనూ, రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యనూ ఎజెండామీదకు తెచ్చారు. అంతటి మహత్తర

పోరాటాన్ని ముందుండి నడిపినందుకు నాటి కమ్యూనిస్టు పార్టీలో వున్న వారమంతా గర్వపడుతున్నాం అంతమాత్రాన యిదంతా మా గొప్పే అనుకునే అహంభావం మాకులేదు. చరిత్రగతి అది.

ప్రజారాజ్యానికి బాటవేసిన పోరాటం

ఇతర ముఖ్య నినాదాలతో పాటు 'విశాలాంధ్రలో ప్రజా రాజ్యం' నాటి నినాదం. విశాలాంధ్ర వచ్చింది. కాని, ప్రజా రాజ్యం ఇంకారాలేదు. అయితే ప్రజారాజ్యానికి అదిబాటచూపింది. నాటిప్రజా విజయాలను వమ్ముజేసేందుకు గత 25 సం.లుగా కాంగ్రెస్ యత్నిస్తూనే ఉంది పోరాటవిరమణ తర్వాత కూడా 53 నుండి 67 వరకూ 150 మంది పార్టీ కార్యకర్తల్ని హత్యజేసింది కాంగ్రెస్. నేటికీ వేల మందిని వందల కొద్ది కేసుల్లో ఇరికించి కోర్టుల చుట్టూ తిప్పుతూ అక్రమమైన దాడులెన్నో చేస్తున్నది యీ కాంగ్రెస్.

సంఘం రాజ్యంలో జరిగిన మేళ్ళు

అలాంటి కాంగ్రెస్‌తో కలిసి జాతీయ ప్రజాతంత్ర ప్రభుత్వం కావాలంటున్నారు భారత కమ్యూనిస్టు పార్టీవారు. వారిలో ఆ పోరాట కాలంలో యెన్నోత్యాగాలు చేసినవారు లేకపోలేదు. కాని నేటి వారి వైఖరి నాటి తెలంగాణా పోరాటం నుండి పాఠాలు నేర్చుకొనే పద్ధతిలో లేదు.

నాడు సంఘ రాజ్యం యేర్పడిన సంవత్సర కాలంలోనే ప్రభుత్వ బంజరు భూములతోపాటు 500ఎకరాలను గరిష్ఠ పరిమితిగా నిర్ణయించి క్రమేపీ దాన్ని 100ఎకరాల మెట్ట, 10ఎకరాల మాగాణిగా ఏర్పాటు చేసింది.

గ్రామాలనుండి భూస్వాములను, నైజాం రజాకార్, సైనిక మూకలను పారద్రోలిన తరువాత 'సంఘం' ఆధ్వర్యాన నెలకొల్పబడిన గ్రామపంచాయితీలలో ప్రజలకు ఎన్నో మేళ్ళు జరిగాయి.

నైజాం సైనికులను పారదోలినా, మరల వారు గ్రామాల్లోకి అప్పుడప్పుడు రాకుండా నిరోధించలేకపోయాం. అందువల్లనే దాన్ని విముక్తి ప్రాంతమని అనలేకపోయాము.

పోరాటం కొనసాగింపుపై తర్జన భర్జనలు

నానాటికీ పురోగమిస్తున్న మన పార్టీని దెబ్బకొట్టటం నిజాం తరం కాలేదు. నిజాం రజాకార్లను అణిచేందుకే కాదు, కమ్యూనిస్టులను కూడ అణచివేసేందుకే నెహ్రూ ప్రభుత్వం నాడు సైన్యాన్ని పంపించింది. ఇది బహిరంగ రహస్యమే. అయితే అప్పుడు ఏం చేయాలి? పోరాటం విరమించాలనీ, నెహ్రూ ప్రభుత్వంతో వెంటనే రాజీపడాలని శ్రీ రావి నారాయణరెడ్డి ప్రభృతులు అనటం మొదలెట్టారు "మనం పంచిన 10 లక్షల యెకరాలు మళ్ళీ భూస్వాముల కోరల సొత్తు కాకుండా పేదలకే వుంచుతుందా నెహ్రూ ప్రభుత్వం? 3000 గ్రామాలలోకి విస్తరించిన మనసంఘ స్థానిక పరిపాలనను నెహ్రూ వుండనిస్తాడా? నిజాం సైనికులను, రజాకార్ కిరాతకులను భూస్వాములనూ, వారి గూండాలను కొంత మందిని చంపవలసి వచ్చిందికదా అందుకు కారణమైన ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టులను తిరిగి బహిరంగంగా ప్రజాసేవచేయనిస్తారా? రాజీఅంటే లొంగుబాటు కాదు. కొంత సర్దుబాటు. ఇందుకు నెహ్రూ అంగీకరించలేదు. అందువలన వేరే గత్యంతరం లేదు. పోరాటాన్ని కొనసాగించవలసిందే – అనే నిర్ణయానికి వచ్చాము.

ఆనాటి మా అవగాహన

చైనాలో లాగా ఇలాంటి తెలంగాణాలు అనేక విముక్తి ప్రాంతాలు అవుతాయి. తదుపరి పట్టణాలలో కూడా తిరుగుబాటు వస్తుంది అని ఆనాటి మాఅవగాహన, ఆశ, ఆశయమూనూ. అయితే నెహ్రూ సైన్యం ప్రవేశించగానే దానిపై దాడిచేయమని మేము చెప్పలేదు. ఈ సైన్యం రాకముందే; రజాకార్లపై దాడిచేసి వారివద్దనున్న ఆయుధాలు గుంజుకోవాలి; క్రమేపీ నెహ్రూ ప్రభుత్వ నిజస్వరూపం బట్టబయలవుతుంది. అది ప్రజాద్రోహులకండగా నిలుస్తుంది. ప్రజలపై, పేద మధ్యతరగతి రైతాంగంపై కత్తి కడుతుంది. మనమూ నెహ్రూ ప్రభుత్వంపై రాజకీయ అవగాహన ప్రజలకిద్దాం. ప్రజలే మనల్ని పిలుస్తారు అన్నది మా వుద్దేశం. సరిగ్గా అదే జరిగింది.

నెహ్రూ ప్రభుత్వం నగ్నంగా ప్రజలపై విరుచుకుపడింది స్త్రీ పురుష విచక్షణలేకుండా ప్రజానీకాన్ని చితకబాదారు. దుర్మార్గాల్లో నిజాం రజాకార్లను మరిపించారు. వందలమంది స్త్రీలను మానభంగం చేశారు వళ్ళంతా వాతలుపెట్టారు స్త్రీలకు లాగూలు తొడిగి లోపలికి తొండలను వదిలారు. తొండలుచేసిన పుండ్లలో కారం కుక్కారు. సజీవంగా ప్రజలను పాతేసిన ఘట్టాలున్నాయి. దహనం చేసిన సందర్భాలున్నాయి.

ఎంత కష్టమయినాసరే భూస్వామిని, వారితొత్తులను వూళ్ళోకి రానివ్వగూడదని,మనం పండించినపంటను భూస్వాములకు దక్కనివ్వకూడదని నిర్ణయించుకున్నాం. అవసరమైతే పక్కనేవున్న అడవులలోకి తప్పుకునేవాళ్ళం. ప్రజా విజయాలను వమ్ము చేసేందుకే నెహ్రూ సైన్యం వచ్చిందని తేలిందన్నప్పుడు సాయుధంగానే ప్రతిఘటించవలసివచ్చింది.

ఆంధ్ర నాయకత్వం చేసిన పని

అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి ఆంధ్ర నాయకత్వం రాగానే మొట్టమొదటచేసినపని అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఆనాడు అందరి గౌరవాన్ని పొందిన కామ్రేడ్ స్టాలిన్, సోవియట్ పార్టీ నాయకత్వం సలహా తీసుకొందామని నిర్ణయించడం. మా అవగాహన ప్రకారమే పార్టీ అంతా అనుసరించాలని మేము నిర్బంధం చేయదలచలేదు. అంతర్జాతీయ నాయకుల సలహాలను, అనుభవాలను తీసుకొని ముందు కార్యక్రమాన్ని నిర్ణయించదలచాం. అలాగే స్టాలిన్ వద్దకు పార్టీ ప్రతినిధివర్గాన్ని పంపాం.

రష్యా, చైనా మార్గాలను యాంత్రికంగా అనుసరించవద్దని కార్మిక,కర్షక ఐక్యతే విప్లవ విజయానికిప్రధానమనిఆయనచెప్పారు

పోరాటం సాగుతున్నకొద్దీ పేదవర్గాల నుండి వచ్చిన వారే సైన్యంలో ఎక్కువగా వుంటారు గనుక, సైన్యంలో కొంత భాగం ప్రజా పోరాటంతో చేయి కలుపుతుందనీ చెప్పారు అంతేకాదు. "మీ పోరాటం సరైనదే. కానీ నెహ్రూ సైన్యాలతో విముక్తి పోరాటం ఈ దశలో సాగించగలరా మీరు? మీ విజయాల సంరక్షణకై ఆయుధాలు తీసుకోవటంలో తప్పులేదు అట్లాచేయాలికూడా; అయితే ఇది పాక్షిక సాయుధ పోరాటమే ప్రతిపాక్షిక పోరాటమూ విముక్తి పోరాటం కాదు మరీనాడు దురదృష్టవశాత్తూ తెలంగాణా పోరాటాన్ని రక్షించుకో గలస్థితిలో మీరులేరు. అయితేఎలా విరమించాలి? ఎప్పుడు విరమించాలి? ఏ షరతులతో విరమించాలి? ఈ వివరాలన్నీ మీరు అక్కడ పరిస్థితుల దృష్ట్యా నిర్ణయించుకోవలసిందేనని స్టాలిన్ సలహా యిచ్చారు.

పోరాట విరమణపై తర్జన భర్జనలు

అయినా · తర్వాత కూడా ఆరునెలలవరకు తర్జనభర్జనలు జరిగాయి. ఈ నిర్ణయంపై ప్రత్యక్షంగా పోరాటంలో భాగస్వాములైన కార్యకర్తలు ఎలా భావిస్తారు? వారితో సంప్రదించి నిర్ణయించుకోవాలి; కాని పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నవారితో సంప్రదించకుండా, వారిఅంగీకారాన్ని పొందకుండాసాధ్యమైనన్ని విజయాలుకాపాడబడేలా నెహ్రూ ప్రభుత్వంతో రాజీబేరాలు సాగించకుండావెంటనే విరమించాలనిరావినారాయణరెడ్డిప్రభృతులు ప్రచారంప్రారంభించారు. ఇందుకుపార్టీ ప్రధానకార్యదర్శిఅజయ ఘోష్‌కూడావత్తాసుయిచ్చాడు 'పోరాటాన్ని వెంటనే విరమించినట్లు ప్రకటన చేయకపోతే మీతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పార్టీకార్యదర్శిగా ప్రకటించవలసి వస్తుందని' బెదిరించాడు. అందుకు ఆంధ్రకమిటీ తరపున కామ్రేడ్ మద్దుకూరి చంద్రశేఖరరావు జవాబిస్తూ 'నీవు అలా చేసే పక్షంలో మీరు అసలు కమ్యూనిస్టులే కాదని మేము బహిరంగంగా ఆంధ్రలో పార్టీ సభ్యులకు, అభిమానుల ముందర మిమ్ములను ఎండగట్టవలసి వస్తుంది జాగ్రత్త, అని హెచ్చరించాడు. దానితో అజయఘోష్ తగ్గవలసివచ్చింది. కన్నుగా, ఆత్మగౌరవంతో హెచ్చరించిన అలాంటి చంద్రంను ఈమధ్య ఆత్మ విమర్శన పేరుతో తాము నాడు నిర్వహించిన పాత్రను, త్యాగాలను, మంచినికూడా ఖండించుకునేస్థితికి దిగజారారు. అంతెందుకు నాడు అన్ని సందర్భాలలోనూ మాతోపాటు ఖచ్చితంగా నిలబడ్డ రాజేశ్వరరావు నేడు ఆ పోరాటాన్నే వక్రంగా చిత్రిస్తున్నాడు.

అసలీ జాతీయ ప్రజాతంత్ర ప్రభుత్వమనే మితవాద నినాదం యిచ్చిందెవరు? పి. సి. జోషి; దానికి నాడు వ్యతిరేకత ప్రకటించి 5 సంవత్సరాలపాటు పోరాడిన శ్రీ రాజేశ్వరరావు నేడు దానినే బలపస్తున్నాడు.

వారు ఇందిరాగాంధీ 75లో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీని కూడా బలపరిచారు. కాని 1980 నుండి ఇందిరా కాంగ్రెస్‌తో పొత్తు వదులుకొని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీతో ఐక్య కార్యాచరణ, ఐక్య సంఘటనకు ముందుకు వచ్చారు ఇది ఎంతో ముఖ్యమైన మార్పు. ఇది వామపక్ష ప్రజాతంత్ర సంఘటనకు దోహదం చేసే మార్పు

విరమణకు మేము పెట్టినకనీస షరతులు

డా॥ జయసూర్య తనకు ఆరువారాలు వ్యవధినిస్తే పార్టీ నాయకత్వంతో సంప్రదించి, రాజీచేసే యత్నం చేస్తానంటే నాటి మిలటరీ ప్రభుత్వం 'ఆరువారాల్లో కమ్యూనిస్టులను తుడిచిపెట్టగలమని' డంబాలు పలికింది కానీ మూడుసంవత్సరాలపాటు పోరాటంసాగింది.

రాజీకై మేము పెట్టిన షరతులేమిటి? రైతాంగం అధీనంలో వున్న భూములను అలాగే వుంచండి. మాపై కేసులు, అరెస్టు వారంటులు, శిక్షలు రద్దుచేయండి. ఇంత సహేతుకమైనదాన్ని కూడా త్రోసివేసిన నెహ్రూతో ఎలా రాజీపడటం? పోరాట విరమణ తర్వాతకూడా– అక్టోబరు నుండి నవంబరు చివరిదాకా– కన్పించిన వాడినల్లా కనిపించినట్లు కాల్చి చంపిందీ కాంగ్రెస్ ప్రభుత్వం. ఇందుకు ఉదాహరణ–ముత్తురెడ్డి వెంకటాచలం లాంటి యోధులు బయటకువచ్చి ఎన్నికల ప్రచారం చేస్తున్నప్పుడు కాల్చి చంపింది కాంగ్రెస్. ఎన్నో మహత్తర త్యాగాలతో అకుంఠిత దీక్షతో పోరాడి మూడు సంవత్సరాల పాటు నెహ్రూ సైన్యాన్ని నానా గడ్డి కరిపించేగాని రాని రాజీ, 1948లోనే వచ్చివుండేదని అని కాంగ్రెస్‌భక్తులుతప్ప మరొకరనలేరు.

నేటికీ నిర్బంధవిధానం

అప్పుడనే కాదు; ఈరోజు మాత్రం జరుగుతున్నదేమిటి? తెలంగాణా జిల్లాలలో 59 చివరికిగాని, మన కామ్రేడ్స్ పైన కేసులన్నీ– శిక్షలన్నీ పూర్తిగా రద్దుకాలేదు. 53 నుండి 67వరకు లెక్కచూసేనే 150 మంది మన కార్యకర్తలను కాంగ్రెస్‌వారి గూండాలు చంపారు. నేటికీ మనపై దాడి చేస్తున్నారు వందలాది కేసులలో వేలాదిప్రజలను ఇరికించి కోర్టులచుట్టూ తిప్పుతున్నారు. కానీ మనం బలంగావున్న 300 గ్రామాలలో మాత్రం ప్రజ లీ కాంగ్రెస్ దుర్మార్గాన్ని ఎదిరించుతూనే వున్నారు.

పోరాటాన్ని తప్పుపట్టే భీరువులు

శ్రీ రాజశేఖరరెడ్డి ఆ రోజుల్లో యేమీ చిత్రహింసలకు గురికాలేదు అరెస్టుకాలేదు అడవులకువెళ్ళనూలేదు అయినా నేడు అపోరాటాన్నేతప్పుపట్టుతున్నాడు ఆలాగేశ్రీకృష్ణతప్పుకున్నాడు. పైగా అమర వీరుల చావుకు మేము కారణమని వారు నిందిస్తున్నారు. నాటి అమర వీరులు ఒక మహత్తర ఆశయం కోసం ప్రాణాలర్పించారు. నేను చెప్పేనో మరెవ్వరో చెపితేనో వారు పోరాడి ప్రాణాలర్పించలేదు; నిజానికి సమయానికి మేమే వుంటే ముత్తురెడ్డి వెంకటాచలాన్ని ఆ పరిస్థితులలో కృష్ణలో దూకనిచ్చేవాళ్ళం కాదు. అంతగా అవసరమైతే మేమే దూకే వాళ్ళం.

ఇలాంటివారికి పార్టీలో స్థానం వుండరాదు

నిర్ణయాలను తీసుకోవడంలో అనాటి వారివారి అవగాహనను బట్టి తప్పొప్పులు జరగవచ్చు. ఆ తరువాత ఫలితాలనుబట్టి, అనుభవాలను బట్టి గుణపాఠాలను తీసుకోవచ్చు. కాని పోరాట సందర్భంలో నిర్బంధ విధానానికి తట్టుకోలేక పోలీసులకు, సి ఐ డి. లకు లొంగిపోయేవారిని, పార్టీ రహస్యాలను చెప్పి, అనేకమంది ఆహుతి కావడానికి కారణభూతులైన వారినిమాత్రం క్షమించరాదు. వారి! పార్టీలో స్థానం వుండరాదు. కాని దురదృష్టవశాత్తూ ఆనాడు ఆంధ్రకమిటీ ఒక్క వోటు మెజార్టీతో వారందరినీ పార్టీలో వుంచడానికి నిర్ణయించింది ఆ నిర్ణయమే జరిగివుండకపోతే అనేకమంది తాము నమ్మిన ఆశయాల కోసం ప్రాణాలను సహితం బలియిస్తుండగాశత్రువుముందు లొంగిపోయిన వారికి పార్టీలో స్థానముండేదికాదు.

పార్టీలో అంతర్గత పోరాటం

అపోరాటంపై దుమ్ముజల్లుతున్న నేటి మితవాత ధోరణి నాటి నుండే వుంది. 52 లో, 56 లో, 61 లో జరిగిన అన్ని పార్టీ మహాసభలలోనూ దీన్ని మేము వ్యతిరేకిస్తూనే వచ్చాం చివరికి 62 లో నెహ్రూను పూర్తిగా భుజాన వేసుకోవడంతో యిక ఒకే పార్టీతో కలిసి మనలేం, మలినం కాలేం అనే నిర్ణయానికి వచ్చాం. నిజమైన కమ్యూనిస్టుపార్టీని గ్రామగ్రామాన నిర్మించుకోవాలన్న కారణంగానే నేటి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అవతరించింది.

ఒక విధంగా చెప్పాలంటే తెలంగాణా పోరాట అనుభవమే మమ్మల్ని పట్టుదలగా ఖచ్చితమైన మార్క్సిజం–లెనినిజంపై నిలబెట్టింది.

ఉగ్రవాదుల పసలేని వాదన

ఇక ఉగ్రవాదులున్నారు. "నాటి తెలంగాణా పోరాటాన్ని విరమించి వుండాల్సిందికాదు" అనియివాళవాదిస్తున్నారు. పోరాటవిరమణ ఎప్పుడు, ఎట్లా అన్నది నిర్ణయించాల్సింది, పోరాటంలో నిమగ్నమై అడవులలో అష్టకష్టాల నెదుర్కొంటున్నవి దళాలు కనుకనే వారితో సంప్రదించే నిర్ణయించాం. ఆనాడు శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు విరమించవద్దన్నాడా? లేదే! అట్లాగే ఇంకో పిచ్చివాదన; పోరాటం విరమించినా, ఆయుధాలు మాత్రం ప్రభుత్వానికి యిచ్చివుండాల్సింది కాదట! అయితే ఈరోజు పోరాడేందుకు ఆ తుప్పుపట్టిన మధ్యయుగపు ఆయుధాలే గతి కావాలా? ప్రజలుండాలేగానీ ఆయుధాలకు కొరతా? ఈ మొత్తం 20 సంవత్సరాల కాలంలోనూ ఎన్ని అవకాశాలున్నా ఏనాడూ చైనా పార్టీ మాతో ఆనాటి పోరాట విరమణ తప్పు అని చెప్పలేదు.

రెండు పెడధోరణులు

మితవాదులు చైనాను నియంతృత్వం అంటున్నారు. నక్సలైట్లు సోవియట్‌ను "సోషల్ సామ్రాజ్యవాదం" అంటున్నారు. ఈ రెండు వాదనలూ అమెరికా సామ్రాజ్యవాదానికి అనుకూలపడేవే.

ఈ రెండుదేశాల నాయకత్వాలు తప్పులు చేస్తే చేయవచ్చుగాక! అంతమాత్రాన అవి సోషలిస్టు దేశాలు కాకుండా పోవు. ఆ దేశాల్లోని సోషలిజమే నేటికీ సామ్రాజ్యవాదానికి పెద్ద సవాలు. ఆ దేశాల్లో సోషలిస్టు సమాజం నానాటికి అభివృద్ధి చెందుతున్నది. కనుక రష్యా, చైనాలను దుయ్యబట్టేవారు కమ్యూనిజానికేహాని కలిగిస్తారు.

ఈ రోజు తెలుగునేలను రెండుగా చీల్చాలన్న యత్నాలు జరుగుతున్నాయి. నాటికీ, నేటికి విశాలాంధ్ర స్థాపనకు వ్యతిరేకమైన భూస్వామ్య దోపిడీ శక్తులే నేడు ఈ విచ్ఛిన్నానికి పూనుకున్నాయి. విభజనకాదు పరిష్కారం. కాంగ్రెసును ఎదుర్కొని పోరాడటమే మార్గం లేదు. 'నాడు విశాలాంధ్రలో ప్రజారాజ్యం' నినాదం. నేడు భారత దేశంలోనే ప్రజారాజ్యం. అది జరగాలంటే దేశవ్యాప్తంగా పారిశ్రామిక కార్మికులు సమ్మెలు, సాయుధతిరుగుబాట్లు చేసే పరిస్థితి రావాలి-గ్రామసీమల్లో రైతాంగం, వ్యవసాయ కార్మికులు ఐక్య పోరాటం సాగించగల పరిస్థితి ఏర్పడాలి. బడా పెట్టుబడిదారులు, భూస్వాములు ఏ నూటికి ఐదు మందినో మినహాయించి మిగిలిన వర్గాల సానుభూతి సహకారాలుండాలి.

పార్టీ ఎన్నో పొరపాట్లు చేసి ఉండవచ్చు. కాని, మన చరిత్ర వీరోచితమైనది; ఉజ్జ్వలమైనది. మన తెలంగాణా పోరాటానుభవాలు మరువరానివి; మహోన్నతమైనవి. వాటిని ముందు తరాల వారికి అందించటం మా కర్తవ్యంగా ఎంచుకొంటున్నాం. ఏనాటికైనా భారతదేశంలో మార్క్సిజం - లెనినిజం పతాకం క్రింద నిజమైన విప్లవాన్ని సాధించగలమని మా దృఢ విశ్వాసం.

* * *

'పీడిత వర్గాన్ని పోరాటం మాత్రమే విద్యావంతం చేస్తుంది'

\- 'లెనిన్'

తిరుగుబాటు

సేద్యం చేసే రైతుకు
భూమిలేదు పుట్రలేదు!
రైతుల రక్తం త్రాగే
జమీందార్ల కెస్టేట్లు!
కర్షకులు కార్మికులు
మధనపడే మేధావులు
తమ శ్రమలకు తగిన ఫలం
ఇమ్మంటే "తిరుగుబాటు"!
షావుకారు వడ్డీలకు
జమీందార్ల హింసలకు
వేగలేక ఆగలేక
తిరగబడితే "అతివాదం"!

— పొట్లపల్లి రామారావు.

శాంతా? యుద్ధమా? ఎటు మన పయనం?

	చనిపోయినవారు	గాయపడ్డవారు
మొదటి ప్రపంచయుద్ధం	1 కోటి	2 కోట్లు
రెండవ ప్రపంచయుద్ధం	5 కోట్లు	9 కోట్లు

మారణాస్త్రాల విధ్వంసకాండ

రెండో ప్రపంచయుద్ధంలో 5 మెగాటన్నుల ప్రేలుడు పదార్థాలను ప్రయోగించటం ద్వారా 5 కోట్లమంది ప్రాణాలు కోల్పోయారు.

ఈ నాడు వివిధ దేశాలవద్ద 50 వేల మెగాటన్నుల ప్రేలుడు శక్తిగల ఆయుధాలున్నాయి. వాటన్నిటినీ ప్రయోగిస్తే జరిగే మారణకాండ, విధ్వంసం ఇంతా అంతా గాదు. ప్రపంచమే సమూలంగా సర్వనాశనమైపోతుంది.

30 లక్షల జనాభాగల ఒక నగరంపై ఒక మెగాటన్ను శక్తిగల అణ్వాయుధాన్ని ప్రయోగిస్తే 10 లక్షలమంది అప్పటికప్పుడు నుగ్గునుసి అయిపోతారు. భయంకరమైన అణుధార్మిక వ్యాధులు, ప్రాణుల జీవధాతు నిర్మాణంలో అవాంఛనీయమైన పరిణామాలు సంభవిస్తాయి. భవిష్యత్ సంతతికి తీరని హాని కల్గుతుంది భూమి ఎడారిగామారిపోయి వేలసంవత్సరాలు మొక్కలు మొలవని స్థితి ఏర్పడుతుంది.

కామ్రేడ్ మాకినేని బసవపున్నయ్య



తెలంగాణా పోరాటంనాడే గాదు భూసమస్య నేటికీ కీలకమైనదే!

చరిత్రాత్మకమైన తెలంగాణా రైతాంగ పోరాటాన్ని ఉపసంహరించాలన్న నిర్ణయం 30 సంవత్సరాల క్రిందట 1951 అక్టోబరు 20 న తీసుకోబడింది. ఆ నిర్ణయం పత్రికలకు, ప్రజలకు విడుదల చేయబడింది. ఆకాశవాణి ఆ వార్తను 1951 అక్టోబరు 21 న విడుదల చేసింది.

తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం 1946 జూలై 24 న ప్రారంభమైంది. నైజాం పోలీసులు, సైన్యాలు, రజాకారు కిరాయి గూండాలు, దేశముఖులు, బడా భూస్వాముల సాయుధ రౌడీ మూకలను ప్రతిఘటించే క్రమంలో ఆ పోరాటం కొత్తగా ఏర్పడిన రాజకీయ స్వతంత్ర భారత రాజ్యాంగానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగే సాయుధ గెరిల్లా ప్రతిఘటనా పోరాటంగా రూపం తీసుకున్నది. 1948 సెప్టెంబరు 13 న పోలీసు చర్యల అనంతరం భారత ప్రభుత్వం పోలీసు-మిలటరీ దాడికి పూనుకున్నప్పుడు పై పరిణామం జరిగింది.

నిజాం కిరాయి గూండాలు వేలాది స్త్రీలను బలాత్కరించారు. చిత్రహింసలు పెట్టారు. వందలాది గ్రామీణులపై దాడులు జరిపారు. వారి నాయకులను ఊచకోతకోశారు అలాంటి సందర్భంలో తెలంగాణా రైతుల ప్రాణాలను, పౌరహక్కులను కాపాడటానికి కొత్తగా ఏర్పడిన స్వతంత్ర భారత కేంద్ర ప్రభుత్వం అణుమాత్రం కూడా ప్రయత్నించలేదు. ఆ తర్వాత తెలంగాణా పోరాటం ఊపునందుకొంది. 3000 గ్రామాలకు విముక్తి కలిగింది. పదిలక్షల ఎకరాల భూమి గ్రామాల్లో పేదలకు పంచిపెట్టడం జరిగింది. ఈ పోరాటం భారతదేశంలోని లక్షోపలక్షల రైతాంగం దుర్మార్గమైన భూస్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడేలా ఉత్తేజం కలిగించింది అప్పుడు మాత్రం భారతదేశపు సరికొత్త పాలకులకు కలవరం కలిగింది. వారు వెంటనే భారత సైన్యాన్ని హైదరాబాద్‌లోకినడిపించమని ఉత్తర్వు చేశారు బేషరతుగా లొంగిపోతూ నైజాం ప్రకటన చేయడానికి 24 గంటలు కూడా పట్టలేదు. అతని సాయుధ రజాకార్లందరూ తమ కత్తులు, కటార్లను క్రింద పారేసి చేతులు జోడించారు.

ఈ "విమోచన" కర్తవ్యం ఒక వారం రోజుల లోపుగానే పూర్తయింది. అప్పుడు మరొక "విమోచన" ప్రారంభమైంది భూస్వాములను, జాగీర్దారను, దేశ్‌ముఖ్‌లను నైజాముకు చెందిన ఇతర తాబేదార్లను "విమోచన" చేసి, ఆ దేసమయంలో కఠోర కష్టాలతో తెలంగాణా రైతాంగం సాధించిన విజయాలను వమ్ము చేయడమే ఆ కర్తవ్యం. భూములను భూస్వాములకు స్వాధీన పరచమని, తక్షణం అలాచేయకపోతే తీవ్ర చర్యలు తప్పవని రైతులను ఆదేశిస్తూ గ్రామాలలోంచి కరపత్రాలు, విరజిమ్మారు 45 వేల నుంచి 50 వేల మందిదాకా వున్న పోలీసులు, ప్రత్యేక పోలీసులు, మిలటరీ అన్నీ కార్యాచరణలోకి వురికాయి. తెలంగాణా రైతాంగంపై పూర్తిస్థాయి యుద్ధం ప్రకటించారు. ఈ చర్యలు మూడు సంవత్సరాలపాటు పూర్తిగా తీవ్రతరమైన క్రౌర్యంతో, బీభత్స పద్ధతిలో సాగాయి. ఈ సందర్భంలో వేలాది మంది స్త్రీలు చెరచబడ్డారు పదివేలమంది రైతాంగ ముఖ్య కార్యకర్తలు, వారి నాయకులు జైలు శిక్షలకు, చిత్రహింసలకు గురయ్యారు. కమ్యూనిస్టులపై కిరాతక హింసాకాండ సాగింది. అనేకులు కాల్చి చంపబడ్డారు. వేలాది గ్రామాలు పోలీసు, మిలటరీ శిబిరాలుగా మారాయి

ప్రస్తుతం మనదేశంలో, విదేశాలలో గల రాజకీయపండితులు నూతన భారత రాజ్యాంగం, ప్రభుత్వాల వర్గస్వభావాన్ని గురించి ఇప్పటికీ తేల్చిపోని విశ్లేషణలు సాగించడంలో లీనమైవున్నారు అది బూర్జువా ప్రభుత్వమా లేక బూర్జువా, భూస్వామ్య ప్రభుత్వమా అన్న మీమాంసలో ఉన్నారు. అలాంటి వారు రైతాంగ వ్యతిరేకంగా 1300 రోజులపాటు, భారత సైన్యాలు సాగించిన చర్యల చరిత్రలో ఒక్క పేజీ చూస్తే మంచిది.

నూతన పాలక వర్గాలు భూస్వాములు, ఇతర ఆస్తిపరవర్గాల ప్రయోజనాలను అతిగట్టిగా సమర్థించారు. తెలంగాణా రైతాంగాన్ని, వారికి మద్దతుగా నిలచిన తెలంగాణేతర రైతాంగాన్ని ఈ విధంగా మొత్తం తెలుగు దేశపు రైతులను క్రూరంగా అణచివేసిన సందర్భంలో వారి నిజ స్వరూపం బయటపడింది. ఇది మేమేదో పక్షపాత దృష్టితో చెప్పేమాట కాదు. 1952 మార్చి ఎన్నికలలో ప్రజలిచ్చిన తీర్పు కూడా అదే.

గెరిల్లా పోరాట కేంద్రాలైన నల్గొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలలో కమ్యూనిస్టుపార్టీ, పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్‌లకు చెందిన అభ్యర్థులు నాలుగు సీట్లు తప్ప అన్నింటినీ గెలుచుకున్నారు దాని పొరుగునే ఉంటూ పోలీసుల హింసాకాండ, వందలాది కమ్యూనిస్టుల హత్యాకాండ సాగిన ఆంధ్రప్రాంతంలో కూడా కాంగ్రెసుకు అదేగతి పట్టింది. 1952 జనరల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంత్రిగాని, అగ్రనాయకుడుగాని ఏ ఒక్కరూ

ఆంధ్ర ప్రాంతం నుంచి ఎన్నిక కాలేదు. లోక్‌సభలోని 29 మంది కమ్యూనిస్టు సభ్యులలోనూ 19 మంది ఆంధ్ర తెలంగాణా జిల్లాల నుంచి ఎన్నికయ్యారు. ప్రభుత్వ ఆధీనంలోని రేడియో, బడా బూర్జువాల ఆధీనంలోని పత్రికలు కమ్యూనిస్టులపై జుగుప్సాకర మైన అసత్య ప్రచారం చేశాయి. కమ్యూనిస్టులు దోపిడీలు, ఖూనీలు చేస్తున్నారని ప్రచారం చేశారు. ఈ ప్రచారాన్ని తిప్పికొడుతూ ఓటర్లు కాంగ్రెసు వారికి ఘోరపరాజయం కలిగించి, కమ్యూనిస్టు లకు ఘనవిజయం చేకూర్చారు.

ఎంతగానో ప్రచారంలో కొచ్చిన భూదానం కుంభకోణా నికి ఏమిగతి పట్టింది ? ఎంతగానో ఊదరగొట్టిన భూసంస్కరణ లను, దున్నేవానికే భూమి నినాదాన్ని, గాంధీ అహింస, రామ రాజ్యం, దరిద్రనారాయణ సేవ వగైరాలకు, అహింసకు అంకిత మైన ఆయన శిష్యులు ఏగతి పట్టించారో, ఈ రోజున అందరికీ తెలుసు. ఆ పోరాట కాలంలో రైతాంగానికి పంచిపెట్టిన పదిలక్షల ఎకరాల భూమి, కేంద్రంలోనూ, హైదరాబాద్‌లోనూ కాంగ్రెస్ అధి కారానికి వచ్చాక ఏమయింది? తెలంగాణా గ్రామాలకు వెళితే ఎవరి కైనా గ్రామ పంచాయితీలలో, పంచాయితీ సమితుల్లో, జిల్లా పరిషత్ లలో, సహకార బ్యాంకులవంటి వాటిలో భూస్వాములే అత్యున్నత స్థానంలో వుండటం కనిపిస్తుంది. భూస్వాములు, వారి వత్తాసుదార్లే యం. యల్. ఎ. లు, యం. పి. లు, మంత్రులుగా వున్నారు. ఐ. ఎ. ఎస్., ఐ. పి. యస్., న్యాయ వ్యవస్థ తదితర శాఖలలో వారి కొడుకులు, అల్లుళ్ళే ప్రధాన వాటా పొందుతున్నారు.

సోషలిస్టు తరహా సమాజం నిర్మించాలన్న ఆవడి తీర్మానం వ్యవసాయ సంస్కరణలు సహకారపద్ధతిలో పూర్తిచేయాలనిచెప్పిన నాగపూర్, భువనేశ్వర్ తీర్మానాలు, గరీబీహటావో నినాదం, ఇరవై అంశాల కార్యక్రమం ఈ విధంగా మన గాంధేయ సోషలిస్టులు, ప్రజాతంత్ర సోషలిస్టులూ ఇచ్చిన నినాదాలన్నీ బూటకాలుగా, అస త్యాలుగా రుజువైనాయి. అవి కేవలం రైతాంగ బాహుళ్యాన్ని వంచిం చేందుకు, భూస్వామ్య విధానాన్ని కొనసాగించేందుకు మాత్రమే ఉద్దేశింపబడినాయని నిరూపితమైంది.

తెలంగాణా రైతాంగ గెరిల్లా పోరాటం ఉపసంహరించవలసి వచ్చిన అనంతరం 30 సంవత్సరాలు గడిచాయి. అంతకుముందు ఐదు సంవత్సరాలపాటు తెలంగాణాలోని మూడు జిల్లాలలో అతి తక్కువ సాధన సంపత్తులు, సంఘబలం గల రైతాంగం, అన్ని హంగులూ గల నిజాం బలగాలతోనూ, కేంద్ర సైన్యాలు, పోలీసులతోనూ, తలపడాల్సి వచ్చింది. పోరాడుతున్న రైతాంగం రూపొందించిన పది వేల మంది గల ప్రజాసైన్యం అత్యంతంగా క్షీణించి చివరకు 61 మంది కార్యకర్తలు మిగిలారు. సైన్యం వారిని కారడవుల్లోకి తరిమి వేసింది. ప్రజాబాహుళ్యంతో సంబంధాలు కోల్పోయి వుండాల్సి వచ్చింది. అలాంటి అననుకూల పరిస్థితులలో తెలంగాణా గెరిల్లా ప్రతిఘటనను ఉపసంహరించాలనే నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. పోరాటం విరమించినట్లయితే కార్యకర్తలకు క్షమాభిక్ష లభిస్తుందని, రైతుల భూములు వారికే దక్కుతాయని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పై నిర్ణయం తీసుకోబడింది.

కాని ఈరోజున ఆ భూస్వామిక విధానమే కొనసాగుతున్నది. కొద్దిమంది చేతుల్లో భూకేంద్రీకరణ కొనసాగుతున్నది. లక్షోప లక్షల మంది కౌలుదార్లు దివాళాతీసి వ్యవసాయకార్మికులలో కలిసిపోయారు. భారతదేశ జనాభాలో 35-40 శాతంగా ఉన్న ఈ వ్యవసాయ కార్మికులు దారిద్ర్యరేఖకు దిగువన - అంటే కుటుంబంలో తలకు నెలకు 20 రూపాయలతో జీవిస్తున్నారు.

సమూలమైన భూ సంస్కరణలు అసలు జరుపుతామన్న నినాదాలు, వాగ్దానాలు 3 దశాబ్దాలక్రితం ఎక్కడున్నాయో అక్కడే వున్నాయి. కేవలం దారిద్ర్యాన్ని,ఆకలిని,నిరుద్యోగాన్ని, అసంతృప్తిని మాత్రమే బ్రహ్మాండంగా ఉత్పన్నంచేస్తున్నాయి. ఈ అసంతృప్తిని అన్నివిధాలైన మతతత్వ వాదులు,వేర్పాటువాదశక్తులు వినియోగించు కోవడానికి వీలుకల్పిస్తున్నారు. శ్రీమతి గాంధీ, ఆమెప్రభుత్వం ప్రజా తంత్ర వ్యవసాయకోద్యమాన్ని విచ్ఛిన్నం చేసేందుకు అన్నివిధాలా పాటు పడినారు ఫ్యూడల్, చాందసవాద శక్తులు విచ్ఛిన్నకర, వేర్పాటు చర్యలు సాగించేందుకు మంచి అవకాశం చేకూర్చారు. ఇంతాచేసి ఇప్పుడు ఆమె, ఆమె ప్రభుత్వం దేశంలో తలెత్తిన విచ్ఛిన్నకర ప్రమాదాన్ని గురించి గావుకేకలు పెడుతున్నారు. పాలక వర్గ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాలు చాలా జాగ్రత్తగానూ, ఉద్దేశ్యపూర్వకం గానూ ఫ్యూడల్, అర్ధఫ్యూడల్ అభివృద్ధినిరోధక శక్తులకు ప్రాణం పోశారు. ఈ శక్తులు కులతత్వం, మతతత్వం, వేర్పాటువాదం, సామాజిక చీలికలు వగైరాలకు అవకాశం కలిగిస్తాయి. అలాంటి శక్తులను ప్రోత్సహించినవారు ప్రస్తుతం జాతిసమైక్యతను గురించి, సమగ్రతను గురించి మొసలి కన్నీరు కారుస్తున్నారు. వ్యవసాయ రంగంలోని స్వార్థపర శక్తులతో జతకట్టి, విదేశ సామ్రాజ్యవాద పెట్టుబడిదారులతో లాలూచీపడి ఈ దేశంలో బూర్జువా ప్రజాస్వామ్య సామాజిక వ్యవస్థను నిర్మించగలమని పెట్టుబడిదారులు భావించడం ఒకరకంగా విషాదకరమైన విషయం.

1948-51లో తెలంగాణాలో పెంపొందుతున్న విప్లవాత్మక వ్యవసాయోద్యమాన్ని నాశనం చేసేందుకు పాలకవర్గ కాంగ్రెస్‌పార్టీ చేయగలిగినంతా చేసింది. అంతేగాక తెలంగాణా పోరాటం సాధించిన విజయాలను వమ్ము చేయాలని, ఆ ప్రాంతంలో వ్యవసాయకోద్య మాన్ని తుడిచి పెట్టాలని ఈ 30 సంవత్సరాలుగా అది ప్రయత్ని స్తూనే వుంది. పోలీసులు, భూస్వాములు వందలాది రైతు, వ్యవ సాయ కార్మిక కార్యకర్తలను ఖూనీచేశారు వేలకు వేలమంది కార్య కర్తలను క్రిమినల్ కేసుల్లో ఇరికించారు ఇటీవలికాలంలోవరంగల్, నల్గొండ జిల్లాలలో అనేక మంది మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలను భూస్వాములు, కాంగ్రెస్ (ఐ) వర్గాలవారు చంపివేశారు. ఈనేరాల్లో వారు తరచూ నక్సలైట్లను ఉపయోగించుకున్నారు తెలంగాణాపోరాట నాయకుడు, నర్సంపేట శాసన సభ్యుడు అయిన మార్క్సిస్టు నాయ కుడు యం. ఓంకార్‌పై ఒకటిన్నా ఎక్కువ సార్లు హత్యా ప్రయ త్నాలు జరిగాయి గత రెండు సంవత్సరాల కాలంలోనే 30 మంది మార్క్సిస్టు కార్యకర్తలు చంపివేయబడినారు. చిత్రహింసలవల్ల 200 మంది వైకల్యం పొందారు 15 లక్షల రూపాయలు చేసే ఆస్తిదోచు కోబడింది వందలాది ప్రజలపై కేసులు నడుస్తున్నాయి. మరోవంక ఇది వరకటి తెలంగాణా ప్రాంతంలో కొత్తతరహా అయిన కాంగ్రెస్ జాగీరారు, దేశ్‌ముఖ్‌లు, ఇనాందారు, బంజారదాస, మక్తేదారు ఏర్పడి నిలదొక్కుకున్నారు. ఈసామాజిక అపరాధం చేసిన పెద్ద ముద్దాయిగా నిలవవలసింది పాలక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలైన శ్రీమతి గాంధియే.

1959లో కేరళలోని కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన గల మంత్రివర్గాన్ని పడగొట్టడానికై "విమోచన పోరాటం" అనబడే దాన్ని నడిపించడానికి ప్రధానకర్త శ్రీమతి ఇందిరా గాంధియే. ఈ

కమ్యూనిస్టు వ్యతిరేక యుద్ధం నిర్వహించేందుకై అన్ని రకాలైన కుల, మత శక్తులు, వచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకశక్తులు కాంగ్రెసు పతాకం క్రింద సమీకృతులైనారు కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం చేసిన ప్రధాన అపరాధమేమిటి? అట్టడుగు రైతాంగం మేలుకోసమై కొన్ని భూ సంస్కరణలను చట్టంచేసి అమలుజరపటానికి ప్రయత్నించడం తప్ప అది మరేమీ నేరం చేయలేదు 1967–69 లలో పశ్చిమ బెంగాలులోని ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని, కేరళలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వానగల ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కూడా ప్రధాన బాధ్యత కాంగ్రెస్ నాయకురాలుగా, దేశానికి ప్రధానమంత్రిగా వున్న ఇందిరాగాంధీదే. ఆ ప్రభుత్వాలను కూలద్రోయడానికి ఆమె చేయగలిగినదంతా చేసింది. ఆ ప్రభుత్వాలు చేసిన నేరమల్లా ఏమిటంటే కొన్ని భూ సంస్కరణలు ప్రవేశపెట్టాలని, ప్రస్తుతం వున్నవాటిని రైతాంగానికి ప్రయోజనకరంగా అమలు జరపాలని చిత్తశుద్ధితో ప్రయత్నించడమే. 1972లో పశ్చిమబెంగాలు అసెంబ్లీ ఎన్నికలు మొత్తంగా రిగ్గింగ్ చేయడానికి, ఆ తర్వాత విచ్చలవిడిగా సాగించిన గూండాయిజానికి ప్రధాన సూత్రధారి శ్రీమతి గాంధీయే. ఈ గూండాయిజం ఫలితంగా బెంగాల్‌లో 1200 మంది, కేరళలో 300 మంది మార్క్సిస్టు కార్యకర్తలు బలయ్యారు అయితే ఈ హత్యలు సాగించిన కాలమంతటా కూడా మార్క్సిస్టు పార్టీయే రాజకీయ హత్యలు చేస్తున్నదనే విష ప్రచారం సాగింది.

ఇదేవిధంగా మూడు సంవత్సరాలు అధికారభ్రష్టులైన అనంతరం 1980జనవరిలో అధికారానికి వచ్చిన మరుక్షణం నుంచి పశ్చిమ బెంగాల్, కేరళలోని వామపక్ష దృక్పథం గల ప్రభుత్వాలను బంగాళాఖాతంలోకి, అరేబియా సముద్రంలోకి తోస్తామని ప్రచారం చేయడమనే ఘనత కూడా శ్రీమతిగాంధికి, ఆమె పార్టీకి దక్కింది. పశ్చిమ బెంగాలు, కేరళ ప్రభుత్వాలు చేసిన అనేక వ్యావసాయక, ప్రజా సంబంధమైన చట్టాలు రాష్ట్రపతి ఆమోదంకోసంఎదురు చూస్తున్నాయి

కాంగ్రెస్ పాలిస్తున్న అత్యధిక రాష్ట్రాలలో హరిజనులు, కౌలుదార్లు, వ్యవసాయ కార్మికులపై భూస్వాములు దాడి చేయడం, చంపడం నిత్యకృత్య గా వుంది. హరిజన, గిరిజనులనుమైనారిటీ మతస్థులను పరిరక్షించుతామని ఎన్నిమాయమాటలుచెప్పినా ఆచరణ ఇది.

అయిదు సంవత్సరాలపాటు సాగిన తెలంగాణా రైతాంగ సాయుధ గెరిల్లా పోరాటం భూసంస్కరణల సమస్యను భారత రాజకీయరంగంలో ముందుపీటిన తెచ్చిపెట్టింది. ఆ సమస్య నేటికీ భారత విప్లవంలో ప్రధాన సమస్యగా ప్రముఖస్థానంలో వుంది రైతాంగం ప్రయోజనాలకు అనుగుణమైన తక్షణ సమస్య అయిన భూ సంస్కరణలను వదలిపెట్టి జాతీయ పురోగమనం, జాతి సమైక్యత అంటూ కాంగ్రెస్ పాలకులు ఏ కబుర్లు చెప్పినా అది కేవలం వ్యర్థకలాపాలు, కల్లిబొల్లి మాటలే కాగలవు. విప్లవాత్మకమయిన భూ సంస్కరణలను ప్రప్రధానమైన, కీలకమైన సమస్యగా పరిగణించని ఏ జాతీయ ప్రత్యామ్నాయమైనా అర్థరహితమైనదవుతుంది

తెలంగాణా రైతాంగ సాయుధ తిరుగుబాటును, అయిదు సంవత్సరాల సుదీర్ఘ వీరోచిత పోరాటం అనంతరం 1951 అక్టోబర్ 21 న దాన్ని ఉపసంహరించుకోవడాన్ని గురుచేసుకునే సందర్భంలో ఆ వీరోచిత పోరాటానికి, భారతదేశంలో వ్యవసాయ విప్లవానికి తమ ప్రాణాలిచ్చిన వేలాదిమంది అమర వీరులకు అంజలి ఘటించడం సమంజసంగా వుండగలదు.

* * *

నీకు – నాకు బలము వుంది
నిగ్గదీసే శకితి వుంది
పట్నపోల్ల అండవుంది
సంగపోల్ల జండవుంది
కల్సికట్టుగ ముందు రావోయి
ఓ – పల్లెటూరి కూలిరైతా
పిల్ల జెల్ల సల్లగున్నారా!

—అజ్ఞాత కవి

ఈ నేల ఎవరిది? కోటి ప్రజల సొత్తుకదా?
కొందరు వద్దంటే ఒప్పుకోని చరిత్రా, ముందుకు పదా!

— కుందుర్తి.

కాటూరున కాల్చిన తూటాల్
ఎలమర్రున చెడిన మానములు
నిన్నటివలె ఇవాళ కూడా
ఎన్నెన్నో లెక్కలు తేలవు

— సోమసుందర్.

ఒక్క మనిషి నిద్రలేచి లక్ష మందిని లేపుతాడు.
ఒక్క అణువు కడుపు పగిలి మహాశక్తి జనిస్తుంది.

—కుందుర్తి.

మాతృభూమి పిలుస్తోంది
మానవుడా లేవరా
ఒక్క బానిసున్నా లోకానికి ముక్తిలేదు
పిడికిళ్ళెత్తి జగత్తును పిండికొట్టవేమిరా

— అనిసెట్టి

ఇదీ స్వతంత్ర భారతం!

34 సం. ల స్వతంత్ర పరిపాలనానంతరం దేశంలో ప్రతి అయిదు కుటుంబాలలో రెండు కుటుంబాలు నెలకు రు 200 లలోపు ఆదాయంతో బ్రతుకుతున్నారు.

50 శాతం జనాభా దుర్భర దారిద్ర్యరేఖకు దిగువ అంచున ఉన్నారు.

65 లక్షలమంది జాతీయసంపదలో 14 శాతం భుక్తం చేసుకొన్నారు

32½ కోట్లమంది స్వాధీనంలో జాతీయ సంపదలో 7 శాతం మాత్రమేఉంది

మొదటి పంచవర్ష ప్రణాళికనాటికి గర్భదరిద్రులు 20 కోట్లు

5 వ పంచవర్షప్రణాళిక అంతానికి ఆ దరిద్రులు 35 కోట్లకు పెరిగారు.

పట్టణప్రాంతాల్లో 2100 కెలోరీలు, గ్రామీణప్రాంతాల్లో 2400 కెలోరీలు ఉష్ణశక్తినిచ్చే ఆహారపదార్థాలు లభించని వారు దారిద్ర్యరేఖకు దిగువనవస్తారు.ప్లానింగ్ కమీషన్‌వారు 1976–77 ధరల ప్రకారం నలుగురున్న కుటుంబానికి రు.244లు కనీసఆదాయం ఉండాలని ప్రామాణికంగా స్థిరీకరించారు, కాని ధరలు విపరీతంగా పెరిగిన నేడు 50శాతం కుటుంబాలవారు రు.200లోపు ఆదాయంలోనే దుర్భర జీవితం గడుపుతున్నారు.

కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి

తెలంగాణా సాయుధ పోరాటానికి

తొలిబలి కొమరయ్య!

[1946 నుండి 1951 వరకూ తెలంగాణా వీరోచిత విప్లవ పోరాటం సాగింది. ఆ మహత్తర పోరాటంలో మొదట అహుతైన అమరవీరుడు దొడ్డి కొమరయ్య. 1946 జులై 4 వ తేదీన జనగాం తాలూకా కడవెండి గ్రామంలో ఆ ఘటన జరిగింది. జగత్ ప్రసిద్ధికెక్కిన రైతాంగ సాయుధ పోరాటం తెలంగాణా గడ్డపై ప్రజ్వరిల్లడానికి అదే ఆరంభం.]

దొడ్డి కొమరయ్య వీరమరణం ఒక ప్రళయమైన తిరుగుబాటుకోసం రంజిల్లిన ఒక సింహగర్జన. అది బానిసత్వాన్ని ధిక్కరించి చెలరేగిన ప్రజా విప్లవ జ్వాల.

నాటిబానిసత్వం తరతరాలనాటి ఒకపాతకాలపునిరంకుశచక్రం. కుటుంబాలకు కుటుంబాలు ఈ చక్రంలో బలియై, నుసియై మసియైన ఘటనలు కోకొల్లలు. యావత్తు గ్రామాలు ఈ నిరంకుశత్వం క్రింద నలుగుతున్న రోజులవి. దీనియొక్క ఒకానొక క్యారస్వరూపమే వెట్టిచాకిరి. చాకలి, మంగలి, కుమ్మరి, కమ్మరి, హరిజన కుటుంబాలకు కుటుంబాలు పదేండ్ల పసిబాలురతో సహా ఈ చాకిరి చక్రంలో యిరుక్కొని బలియౌతున్న రోజులవి.

జమీందారుల ప్రయాణాలకు, వారి మేనాపల్లకీల బరువుల మోతలకు, వారి ధూప, దీపాల అలంకరణకు, ప్రక్కలుపేసి పాదధూళి నెత్తిన వేసుకొని పరిచర్యలు చేయుటకు అన్నిటినీ మించి వివాహ తదితర పండగ పబ్బాలకు, కార్యాలకు యీ కుటుంబాలకు కుటుంబాలు నాశనమైన రోజులవి. ఎదురు తిరిగితే చివరికు శవం కూడా నవాబుల గడీలలోపల శవాలగోతుల్లో మటుమాయమయ్యే రోజులవి. ఇదానాటి విసునూరి రామచంద్రారెడ్డి, కడారు సోదరుల, జన్నారెడ్డి ప్రతాపరెడ్డి, నూకల దేశముఖుల రాజ్యంలో సాగిన వెట్టిచాకిరి. బానిస వ్యవస్థ. ఇది తరాలుగా నడుస్తూ వచ్చిన పాతకాలపు వ్యవస్థ. ఇట్టి వ్యవస్థ అడుగున అణగారిన శ్రమజీవుల ఆగ్రహము, ఆవేశములో నుండి అప్పుడప్పుడు తిరుగుబాటు అగ్నికణాలు చెదురు మదురుగా ఎగిరిపడుతున్న రోజులవి.

సూర్యాపేట తాలూకా తుంగతుర్తి పోలీసు స్టేషన్‌లో ఒకానొక వింత ఘటన! పోలీసుకు నిత్యము వంట చెరకు మోస్తున్న ఒకానొక హరిజన అమాయకుడు కట్టెలమోపు అమాంతంగా క్రిందపడవేస్తూ ఒక చీటీ ఆ స్టేషను హెడ్‌కానిస్టేబుల్‌కు చూపెట్టాడు. "ఇంతటితో ఈ చాకిరీకి స్వస్తి" అనే మాటలు అతని హృదయంనుండి అగ్నికణాల్లాగ దూసుకు వచ్చాయి. దిగాలుపడి ఆ హెడ్‌కానిస్టేబులు ఆ చీటీ చూడగా "వెట్టిచాకిరీ నశించాలి, బానిసత్వాన్ని ధిక్కరించండి" అనే ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీల పిలుపు అందులో చూచాడు. "నేటినుండినేనూ ఒకమనిషిని" అనే గంభీర వదనంతో ఆ శ్రమజీవి తిరిగి వెళ్ళిపోతుండగా దిగాలుపడిన హెడ్‌కానిస్టేబులు అలాగేచూస్తూ వుండిపోయాడు.

అప్పుడొక వీరవనిత ఈ బానిసత్వాన్ని ఎదిరించి నిలిచింది! ఆమెయే నాటి అలగా జనంలోంచి అమాంతంగా పైకి వచ్చిన చాకలి అయిలమ్మ. ఆమెది జనగామ తాలూకా పాలకుర్తి గ్రామం. ప్రక్కనే రెండుమైళ్ళ దూరంలోఉన్న కర్కోటకుడు విసునూరి రామచంద్రారెడ్డి రాక్షస రాజ్యాన్ని ఎదిరించి యావత్తు గ్రామానికి నాయకురాలిగా నిలిచిన వీరనారీమణి వెట్టిచాకిరిని ప్రతిఘటించి నడుస్తున్న ఒక విముక్తివాహినికి సేనాని ఈమె. కాశి బిగగట్టి కర్రందుకొని అర్ధరాత్రి అణగారిన జనాన్ని మేల్కొలిపి తిరుగుబాటుకు పురికొల్పిన మరొక వీరవనిత చాకలి వీరమ్మ, వెట్టిచాకిరి తరాలుగా తమ వృత్తిగానే మారిపోగా అట్టి బానిస వృత్తిని చీల్చి చెండాడి తోటి జనాన్ని మేల్కొలుపుటకు అహోరాత్రులు కృషిచేస్తున్న ఒక ప్రజానాయకురాలు. ఇది కదురు భూస్వాములకు వ్యతిరేకంగా జనగాం తాలూకా రామారంలో తలెత్తిన మరొక తిరుగుబాటు జ్వాల.

దావానలంలాగా వ్యాపించిన ఈ విప్లవ జ్వాల 60 ఏండ్ల కొరివిదెయ్యం అనబడే జానకమ్మ దొరసాని ఎస్టేటు లంకను సహితం అంటుకున్నది. ఆమె ఎవరోకాదు. స్వయంగా అతి క్రూరుడుగా పాతకాలపు నిరంకుశుడుగా పేరుమోసిన విసునూరి రామచంద్రారెడ్డి తల్లి! జనగాం తాలూకా కడవెండి గ్రామములో ఈ లంకిణికి ఓ లంకంత ఎస్టేటు కొడుకుచే కేటాయింపబడింది. కొడుకు పేరుమీద తల్లి సాగుబాట్లు పట్టపగ్గాలేకుండా సాగుతూండగా పొగమంటలు అంటుకొని ఆ పగ్గాలు కాస్త తునాతునకలుగా తెగనారంభించాయి. అప్పటికే కడవెండి గ్రామములో శ్రమజీవులు ఈ చాకిరిని బహిష్కరించారు. యావత్తు గ్రామం ఉడికిపోతోంది. అనుకున్నట్టు ఓ మంగలి కుటుంబం తల్లీపిల్లతో సహా

ఆ రోజు దొరసాని దీపాలంకరణకు, పక్కలు, పాదధూళి, పరిచర్యలకు అందలేదు. నిలువెల్ల అమ్మతల్లితో కొనవూపిరితో మూల్గుతున్న పసిపిల్లలను అరచేతుల్లో పెట్టుకొన్న తల్లిది ఒక ఘోష కాగా, బ్రతుకు తెరువుకోసం పోయిన భర్త ఇంట్లోలేని ఆ సమయంలో అమరజీవి యింటిపై ఒంటిపై జానకమ్మ గూండాలు విరుచుకపడ్డారు కాని కాలంమారింది. మారుతున్నది అదే ఆ లంకిణి దొరసాని (జానకమ్మ దొరసాని) అర్థం చేసుకోజాలని విషయం.

ప్రజలు 10 మందీ గుంపుకూడనేకూడారు. ఆ పరమ రాక్షసులను నిలవేయనే వేశారు అందుకు చిందులు తొక్కిన ఆ గూండాలు జనంపై కూడా విరుచుకుపడి చేయిచేసుకోనారంభించారు. ఇంతలో ఆంధ్రమహాసభ-కమ్యూనిస్టుపార్టీ వలంటీరు దళం అందనే అందింది. గూండాలపై ఎదురు దెబ్బతీయగా బ్రతుకుజీవుడా అని పారిపోయిన దొరసానిగారు గడీలోదూరారు ఉద్రిక్తులైన ప్రజానీకం వీరుడు దొడ్డి కొమరయ్య ముందుభాగంలో వుండగా బ్రహ్మాండమైన ప్రదర్శనగా ముందుకుకదిలింది కాని యిటువైపు అవమానంభరించజాలని 60 ఏండ్ల కొరివిదెయ్యం తన సేనాధిపతులకు సరికొత్త ఆజ్ఞలు జారీచేసింది. జనానికి ఎదురువచ్చే సాహసంచాలని ఈబందిపోటు గూండామూకలు దొరసాని గడీలో నుంచే సాయుధ దాడికి సన్నద్ధమయ్యారు. ఊరేగింపు కోట గడీ మూలకురాగానే అగ్రగామి భాగంలో అడుగువేస్తూ అత్యంత ఉత్సాహంతో నినాదాలిస్తున్న వీరుడు కొమరయ్య డొక్కలోంచి తుపాకిగుళ్ళు దూసుకపోయాయి. ఆ మూలమడతలోనున్న కిటికీలోంచి బందిపోటు దొంగ కిరాతకుడు అయిన మిష్కీనతి తన షాట్‌గన్‌తో దొంగచాటుగా కాల్చగా తగిలిన దెబ్బయిది. యింకేముంది? వీరుడు దొడ్డి కొమరయ్య నేలకొరిగాడు. అమర వీరుని రక్తంలో అక్కడి నేలంతా తడిచి అరుణారుణమైంది. ఈ సంఘటనతో ప్రజల క్రోధాగ్ని భగ్గునమండింది. ప్రజలు ఆగ్రహావేశాలతో కుతకుతలాడి పోయారు అలాంటి స్థితిలోనున్న ప్రజలు కోట గడీని చుట్టుముట్టారు కొరివి దెయ్యంతోసహా హంతకులను, కిరాయి దొంగలను దిగ్బంధంచేశారు

అదే రాత్రి వార్త నందుకొన్న కర్కోటకుడు విసునూరి రామచంద్రారెడ్డి నలువైపులనున్న చోటా మోటా దొరలకు వారి బలగాలకు కబురుపంపి తనకు మించిన క్రూరుడైన తన కుమార శేఖరుడైన బాబుదొర నాయకత్వాన అదనపు బలగాలను హుటాహుటిగా తరిమారు. వీరికన్నముందే రామన్నపేట తాలూకాలోని మడిపడిగ, నిర్మలతోసహా అనేక గ్రామాలనుండి వడిసెలలు, కర్రలతో యుక్తంగా ప్రజాప్రవాహం కదం త్రొక్కుతూ పదం పాడుతూ విజృంభించి కడవెండి గ్రామాన్ని కమ్మివేసింది. మడికివెడలివస్తున్న దొరల బలగాలను గ్రామానికి మైలు దూరాన్నే నిలవేశారు.

ఉత్తర దిశనుండి దొరల బలగాలు తరలి వస్తుండగా దక్షిణ దిశనుండి ప్రజాప్రవాహం కదిలివస్తున్నది దొరల బలగానికి అయిదు రెట్లు పెరిగి వేల జనం తెల్లవారి మధ్యాహ్నం వరకు మూడు వైపుల నుండి శత్రుబలగాలను చుట్టివేయనే వేశారు షాట్‌గన్ దెబ్బలతో దాడిప్రారంభించిన పాతకాలపు మూకలను వడిసెల రాళ్ళ వర్షంతో ప్రజాబలం ఎదుర్కొన్నది ఎటుచూచినా వడిసెల రాళ్ళు రయ్యిమనే శబ్దంతో తుపాకీ గుళ్ళవలె అతివేగంతో దూసుకుపోతున్నాయి. ఈ ప్రళయమైన ప్రజా ప్రవాహం ధాటికి తట్టుకోలేని ఈ కిరాయి బందిపోటు మూకలు తమ యజమానులతో సహా వచ్చినవారు పలాయనం ప్రారంభించారు. అతిరథులు, మహారథులుగా వున్న దొరలు, దొరవార్లు, జమీందార్లు తమ కచ్చడాలను (చిన్న బండ్లు) ఆఘమేఘాలమీద తరుముకుపోతున్నారు. కాని క్రోధాగ్నిచే బుసలుకొడుతూ తరుముకు వస్తున్న ఆ ప్రజావాహిని ఈ నేరస్తులను, హంతకులను వదిలిపెట్టలేదు. కొద్దిరోజుల క్రితమే తమ నాయకులను దారిగాచి ప్రాణాంతకంగా కొట్టించడమే కాక పోలీసులద్వారా అతినీచమైన చిత్రహింసలపాలు జేయించిన ప్రముఖులైన దుండగుల కచ్చడమొకటి నేలపై ఆనీ ఆనకుండ పరుగెత్తుచున్న దానిని అందుకోవడానికి ప్రజలు రేచుల్లాగా వెంబడించారు. అందుబాటులోకి వచ్చిన ఈ దళాన్ని చూచిన ఈ హంతకులు అమాంతంగా బెదిరి ఆయుధాలతో చిత్తుబొత్తుగాకాల్చనారంభించారు ఇప్పుడదియుద్ధరంగంలోని ఒకానొక ఉద్రిక్త ఘట్టం. కచ్చడాన్ని అమాంతంగా నేలపైకిలాగి గంతులు వేయించుతూ నాలుగుకాళ్ళ సవారీ సాగిస్తున్న ఆ మైసూరు ఎడ్లజత, అశ్వాలను తలదన్ని ఆఘమేఘాలమీద లేచి పోతున్నది. ఆ వడిలో పైకీ క్రిందికీ అతివేగంగా ఊగుతూలేచిపోతున్న కచ్చడంలో నుంచి తుపాకిగుళ్ళు అగ్ని గోళాల్లాగా ఎదురువస్తుండగా కచ్చడము వూపులకు అనుగుణ్యంగా ఫీట్సుచేస్తూ అమాంతంగా అగ్రగామి దళం కచ్చడంలో దుమికి అతి ముఖ్యులైన గూండాలను, గుమస్తాలను పట్టుకొని తుపాకులను ఎదురు త్రిప్పారు. ఆ క్షణం మరొక దళం ఎడ్ల మెడల మీద నుండి కచ్చడం కాడి తప్పించివేశారు. ఇదిలా ఉండగా ఎటు చూసినా మైళ్ళ వెడల్పున తరుముకు వస్తున్న ప్రజావాహినికి ఎందరెందరో పరమశత్రువులైన పెత్తందార్లు వారి తొత్తులు అందారు ఈ ప్రవాహము విసునూరు పొలిమేరల దూకసాగింది. ప్రజల చేతుల్లో చిక్కకుండా బయటపడిన దొంగలూ, దొరలూ బ్రతుకుజీవుడాయంటూ పారిపోయి విసునూరు దొరగడీలో దూరి వెనుతిరిగి చూశారు ఇక దొరికినవారిలో ముఖ్యులు, నీచాతినీచులు అనుముల రాంరెడ్డి, ఒలమిడి జాగిర్దారు జాన్‌మియా మొదలగు కిరాతకులను ఒక్కొక్కటిగా పేరుపేరునా సంజాయిషీ అడుగుతూ దేనికదే శిక్ష విధించి వారిపై అమలు జరిపారు. ఇదీ అమరవీరుడు దొడ్డి కొమరయ్య రక్తపు మడుగులోంచి విజృంభించిన ప్రళయం నిజానికిది నాటి బానిసత్వాన్నే ధిక్కరించి విజృంభించిన మొదటి తిరుగుబాటు. మాటకు ముందు 'అయ్యా నీ కాళ్లు మొక్కుత ! నీ బాంచను ! (నీ బానిసను) అంటూ అణగి మణగిన జనం వీరులుగా విజృంభించి క్రూరులైన జమీందార్లపై ఎదురు దెబ్బ తీసిన ఒక భీకర ఘట్టం యిది అన్నింటినీ మించి చరిత్రాత్మకమైన వీర తెలంగాణా విప్లవంలో నూతన పోరాట ఘట్టానికి పిలుపు యిచ్చిన శంఖారావం యిది

* * *

తెలంగాణము రైతుదే!

ప్రాణములొడ్డి, ఘోర గహనాటవులన్ బడగొట్టి, మంచిమా
గాణములన్ సృజించి, ఎముకల్ నుసిజేసి, పొలాలు దున్ని, భో
షాణములన్ నవాబుకు స్వర్ణము నింపిన రైతుదే, తెలం
గాణము రైతుదే, ముసలి నక్కకు రాచరికంబు దక్కునే

—(అగ్నిధార నుండి)

అమర వీరుడు కొమరయ్యా!

అమరజీవివి నీవు కొమరయ్యా!
అందుకో జోహర్లు కొమరయ్యా!

న్యాయమనునదిలేని – నైజాము రాజ్యాన
విశ్వరాక్షసుడైన – విసునూరు దేశముఖు
పాలించుచున్న యా – పల్లె 'కడవెండి'లో
ప్రజల హక్కుల కొరకు కొమరయ్యా!
ప్రాణాలనిచ్చావు కొమరయ్యా!

* * *

లంచగొండులఅండ దేశముఖులకునుండ
న్యాయరక్షణకొరకు నడుము బిగియించితివి
గూండాల తుపాకిగుండ్ల కెదురు నిల్చి
బలియైన వీరుల్లో కొమరయ్యా!
మొదటి తెలుగోడవోయ్ కొమరయ్యా!
ఆంధ్రమహాసభలోన ఐక్యమై మేమంత
నీదు ఉద్దేశముల నెరవేర్చుటకుగాను
నిల్చిపోరెదమోయి నిను మరువలేమోయి

నీవె మాకెల్లప్పుడు కొమరయ్యా!
మార్గదర్శికుడవోయి కొమరయ్యా!

నిన్ను బలిగొన్నట్టి నీచులను దునుమాడి
నిన్నుగన్నయట్టి ఈ తెలుగుగడ్డను మేము –
స్వాతంత్ర్యముగజేసి, శాంతించెదమేగాని –
నీ పేరు నిలుపకనె కొమరయ్యా!
నిదురైన పోమోయి కొమరయ్యా!

— కె. యల్. నరసింహారావు.

గెరిల్లాల ప్రతిన

'నేను గెరిల్లా బలగంలో చేరుతున్నాను. దోపిడీదారుల పాలనను అంతం జేసి ప్రజారాజ్యం స్థాపించటానికి నేను దృఢనిశ్చయంతో ప్రతినబూనుతున్నాను. శత్రువుపై పోరాడి నిర్మూలించడం ప్రజలకు సహాయపడటం నా ఏకైక కర్తవ్యం ఆయుధాలు ప్రాణం కంటె విలువైనవి. ఆయుధాలు సంపాదించటంలో, వాటిని కాపాడటంలో ప్రాణాన్నర్పించటానికి నేను సంసిద్ధుడనైయున్నాను, నేనెన్నడూ పిరికితనాన్ని ప్రదర్శించను. శత్రువు ముందు తలవంచను. అమరవీరుల ఆదర్శాన్ని పాటిస్తాను. అరుణపతాకం ఎదుట నేనీ ప్రమాణం తీసుకుంటున్నాను'. (వీరతెలంగాణా విప్లవపోరాటం -గుణపాఠాల నుండి)

11 వ మహాసభ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ విప్లవవీరుల చరిత్రల విడుదల

మార్క్సిస్టు-మహోపాధ్యాయుడు
కామ్రేడ్ స్టాలిన్
జీవితసంగ్రహం

రూ. 7-50

రూ. 7-50

జయంతి పబ్లికేషన్స్, ఏలూరురోడ్డు, విజయవాడ - 2 ఫోన్ : 77828

కామ్రేడ్ మోటూరు హనుమంతరావు

కడలూరు జైలు జ్ఞాపకాలు

1948 సెప్టెంబరులో యూనియన్ సేనలు నిజాం సంస్థానంలో ప్రవేశించాయి. ఆనాటి నుండి కాంగ్రెసు ప్రభుత్వ ప్రత్యక్ష దాడికి తెలంగాణా సాయుధ పోరాటశక్తులు గురయ్యాయి. కాని ఆ పోరాటానికి భుజం కాస్తున్న కమ్యూనిస్టు ఉద్యమంపై ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెసు ప్రభుత్వం అంతకుముందే దాడి మొదలెట్టింది. ఒకవైపు నిజాం నవాబుతో యథాతథపు (స్టాండ్ స్టిల్) ఒప్పందం చేసుకొన్నది. మరొకవైపు ఆ నిజాం ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులకు అండదండ లందిస్తున్న ఆంధ్రలో తీవ్రమైన నిర్బంధ విధానాన్ని ప్రయోగించింది.

పోలీసు యాక్షన్ 1948 సెప్టెంబరులో జరగ్గా 1948 జనవరి నుండే కేసులు, దాడులు, జైలు నిర్బంధాలు, డిటెన్షన్‌లూ ఆంధ్రలో మొదలైనాయి. సరిహద్దులకు అటూ ఇటూవున్న కమ్యూనిస్టుల్ని పోలీసు యాక్షన్ తర్వాత ఏకంచేసి మద్రాసు అవతల కడలూరులోవున్న సెంట్రల్ జైలుకు డిటెన్యూలుగా పంపారు.

కడలూరు సెంట్రల్‌జైలు ఆంధ్ర డిటెన్యూల జైలు అయి పోయింది. దాదాపు నాలుగైదు వందలమందిని అక్కడ ప్రభుత్వం మందేసింది. అందులో 70—80 మందివరకూ తెలంగాణా కామ్రేడ్స్ వుండేవారు. కామ్రేడ్స్ ఎ. కె. గోపాలన్‌ని కేరళనుండి, యం.ఆర్, వెంకట్రామన్‌ని తమిళనాడు నుండి ఆయా రాష్ట్ర కామ్రేడ్స్‌కు దూరంచేసి ఆంధ్ర డిటెన్యూల మధ్య పెట్టారు,

మంటలు; మంటలు !!

నన్ను 1949 మేలో పట్టుకొని డిటెన్యూగా ప్రభుత్వం ఇక్కడికి చేర్చింది. అది వేసవి. ప్రకృతి రీత్యానేగాదు. ఆంధ్రలో నిర్బంధ విధానం నిప్పులు చెరుగుతున్నది. కమ్యూనిస్టు ఖైదీలు ఆ మేడినోత్సవాన రక్తంతో తయారుచేసి అరుణ పతాకాలను జైళ్ళలో ఆవిష్కరించారు. వెలుపలనుంచి రోజూ దాడుల వార్తలు. ఏ గ్రామంపై దాడి? ఎందరిని మందేసికొట్టారు? పొలాలనుంచీ, ఫ్యాక్టరీల నుంచీ, స్కూళ్ళు, కాలేజీల నుంచో, కార్యాలయాల నుంచో ఎంతమందిని ఎత్తుకుపోయి కాల్చారు? ఏ చెల్లిని, ఏ అక్కను, ఏ అమ్మను, ఏ అన్నను, ఏ తండ్రినీ పోలీసుక్యాంపుకు తీసుకుపోయి చిత్రహింసలు పెడుతున్నారు? ఏ మానవతిని చెరిచారు? ఏ జైల్లో ఏమి జరుగుతోంది? ఏ పొలాన్ని పాడుపెట్టారు? ఏ పంట తగలబెట్టారు? ఏ కొంపను కాంగ్రెసు గూండాలు కూల్చారు? నిప్పంటించారు? ఇవే వార్తలు. ఇంటర్వ్యూ వస్తేచాలు మంటలు! మంటలు! ఏ వూరిని బట్టినా మంటలేనన్నట్లున్నది ఆనాటి పరిస్థితి. ఇంతలో కాటూరు, యలమర్రు మొదలైన గ్రామాల్లో జనాన్ని పశువులవలె మందేసి, దిగంబరులను చేసి, 'నీ అహింసా వ్రతాన్ని ఎలా అమలు జరుపుతున్నామో చూశావా, బాపూజీ!' అంటూ గాంధీ విగ్రహాలచుట్టూ ప్రదక్షిణలు చేయించిన ఘోరమైన వార్తలు వినవచ్చాయి.

పోరాడకుండా ఏదీవచ్చే వీలులేదు

ఇంగ్లీషువాడి జైలుకీ, కాంగ్రెసు వాళ్ళ జైలుకూ తేడాలేదు. అకారణంగా, అక్రమంగా వందల వేల మందిని డిటెన్యూలుగా పట్టుకొచ్చారు. అకుంఠిత ప్రజాసేవకులు గోపాలన్ నుండి గొడ్లు గాయడం తప్ప మరేమీ ఎరుగని అమాయకుడు రఘురామయ్య వరకూ ఇందున్నారు. రేషన్‌కి కామన్‌కిచన్‌కీ, పత్రికలకి, రేడియోకి, ఇంటర్వ్యూలకు, ఉత్తరప్రత్యుత్తరావకాశాలకు, మంచాలకు, కంచాలకు, కుటుంబ అలవెన్సులకు, ఆట వస్తువులకు, ఆరుబయట పడుకునేందుకు అన్నీ పోరాటాలే. పోరాడకుండా ఏదీ రావడంలేదు. కేసుల్లో శిక్షలుఅనుభవిస్తున్న ఖైదీలకు యీ జైళ్ళు అక్షరాలా నరక కూపాలుగానే వున్నాయి.

బయట పరిస్థితికి మానసిక ఆవేదన

వెలపల కాంగ్రెసు పాలకుల ఇనుప పాదాల క్రింద అణచి వేయబడుతున్న జనం ఆర్తనాదాలు వినవస్తున్నాయి. ఆప్తులు అమానుష చిత్రహింసలకూ హత్యలకూ గురవుతున్నారు. ఆలుబిడ్డలు వూరూనాడూ నుంచి చెట్టుకీ పుట్టకీ తరమబడుతున్నారు. ఇనుప కటకటాల మధ్య ఇరికించబడిన ఖైదీల మానసిక ఆవేదనకు అంతు లేకుండా వున్నది. తిట్టలేడు. కొట్టలేడు. వీధినిబడి ఎలుగెత్తి అరవ లేడు. ప్రజల మధ్య నిలిచి పోరాడలేడు. అందుకు తగ్గట్టే జైలు దురవస్థలు. ఈ రెండింటి పరాకాష్ఠే ఆనాటి జైలు పోరాటాల పరిణామం.

రణరంగంగా మారిన సెంట్రల్ జైలు

అది 1949 ఆగస్టు 11వ తేదీ. కడలూరు సెంట్రల్ జైలు ఆ రోజున ఒక రణరంగంగా మారింది. అంతకుముందు డిటెన్యూలు సమర్పించిన కోర్కెలపత్రాన్ని ప్రభుత్వం నిరాకరించింది. అక్కడటి రోజు లాకప్ స్ట్రయిక్ ప్రారంభించాం. రిజర్వు పోలీసు దళాలతో ఆ రోజు ఐ.జి. జైలు ఆవరణలో బంధించబడ్డ ఖైదీలపై దాడికి

వస్తున్నాడని తెలిసింది. లాభంలేదు. జైల్లోవున్నా కమ్యూనిస్టులం, పోరాడక తప్పదు. వెలపల పోరాడుతున్న వీరుల ఆత్మశాంతికైనా, మా ఆత్మ సంతృప్తికైనా పోరాడక తప్పదు. అందుకే ప్రతిఘటిం చాలని నిశ్చయించుకున్నాం. బల్లలు, కుర్చీలు బారికేడ్లుగా బ్లాకులమధ్య నిర్మించాం. రాళ్లూ కర్రలూ రెడీగా పెట్టుకున్నాం 'మా న్యాయమైన కోర్కెల్ని నిరాకరించడమేగాక చేజిక్కిన ఖైదీలపై సైనిక దాడి కూడానా' అన్న ఆగ్రహావేశాలు మాలో మిన్నుముట్టాయి.

ఉదయం 10 గంటలకు జైలు ముట్టడి ప్రారంభమైంది. ఐ.జి గిల్, జైలు సూపరింటెండెంటు హచిన్సు నాయకత్వాన రిజర్వు దళాలు బ్లాకు తర్వాత బ్లాకుపై దాడి మొదలెట్టాయి. జైలు ఆవరణంతా బాష్పవాయు బాంబుల్ని విపరీతంగా పేల్చారు. తుపాకీ గుండ్లు విచ్చల విడిగా వదిలారు. తర్వాత లాఠీఛార్జీకి పూనుకున్నారు. రాళ్ళు విసిరి విసిరి మా ఓపికపోయింది. బాష్పవాయువు విజృంభించి ఒళ్ళంతా కంపించిపోతోంది. దాదాపు అరవై డెబ్బయిమందికి గాయాలయ్యాయి. కామ్రేడ్సు కొలికుండ రాఘవయ్య (మధిర తాలూకా కుర్నవెల్లి) కాన్‌విక్టు ఉత్తరావది తుపాకీ గుళ్ళకు బలయ్యారు.

హచిన్సు ఆంగ్లో ఇండియన్. జైలు సూపరింటెండెంటు. మిలటరీ నుంచి వచ్చాడు. ముమ్మూర్తులా సోల్జరే చేయకలిగిందిచేసే వాడు. తనవల్ల గానిదానికి ప్రభుత్వంతో పోట్లడనువేవాడు ఐ జి తో పాటు దాడికి నాయకత్వం వహించాడు పోరాటం ఆగిన మరుక్షణం ఒంటరిగానే యార్డులోకి వచ్చాడు ఆగ్రహావేశాలతో ఇష్టమొచ్చినట్లు తిట్టాం. "అయిపోయిందేదో అయిపోయింది మీరూ సైనికుల్లాపోరా డారు. నేనూ సైనికుడిలా పోరాడాను. ఇప్పుడు సూపరింటెండెంటుగా మీ ముందుకు వచ్చాను ఏమి గావాలో చెప్పండి" అన్నాడు "మా కామ్రేడ్సును కాల్చిచంపిన ఆ జైలు పతాకాన్ని క్రిందికి దించ మన్నాం" సరే నన్నాడు." మా కామ్రేడ్సును మేము ఎర్రజెండా చేత బట్టుకొని వెలపలికి తీసుకుపోయి దహనం చేయడానికి అవకాశం ఇవ్వాలన్నాం" అలాగే నన్నాడు. కొంతమందిమిలాగేపోయిఅంత్య క్రియలు జరిపాం. ఇందుకే హచిన్సుకు కాంగ్రెసు ప్రభుత్వంరివర్షన్ యిచ్చిశిక్షించింది జైలు నాయకత్వంపై తప్పుడు కేసు పెట్టింది. హచిన్సు మాత్రం జరిగింది. జరిగినట్లే సాక్ష్యం చెప్పాడు కేసు పోయింది.

తుపాకీ కాల్పులకు ఆహుతైన కామ్రేడ్ అనుమర్లపూడి

ఆగస్టు 11 న జరిగిన దాడికి కసితీరక వారంరోజులు నిరాహారదీక్ష బూనాం తగిలిన గాయాలు మాన్పుకుంటున్నాం. ఇంతలో కొత్త సూపరింటెండెంటు వచ్చాడు. మంత్రి థామస్ కొడుకు మరొక థామస్ ఇతడు పోలీసు మంత్రి మాధవమీనన్ యీ కాంగ్రెసు భక్తుడికి నూరిపోసి కమ్యూనిస్టులను అణచమనిపంపాడు. అయితే ఉత్త పిరికివాడు. మాతో తలెత్తి మాట్లాడే వాడుగాదు. చేతిలో పిష్టల్, చుట్టూ సాయుధులైన వార్డర్లదళం లేకుండా లోపలికి వచ్చేవాడుగాదు. అది అక్టోబరు 11 వ తేదీ డిటెన్యూలకు పని చేసేందుకు నియమించబడిన కాన్‌విక్టులు ఫైల్‌లో నిలబడ్డారు. పాపం ! థామస్‌కి తన కష్టం ఏదో చెప్పుకోబోయాడు ఒక కాన్ విక్టు. టపీమని లాఠీ అతని తలకాయమీద మోగింది. తల బద్ద లైంది. రక్తంతో బట్టలన్నీ తడిశాయి. దూరాన కాఫీ తాగుతున్న మాకు యీ దృశ్యం అపరిమితమైన ఆందోళన కలిగించింది. డిటె న్యూలకు బట్టలు కుట్టడానికని పనిన కాన్విక్టు ఉత్తరావది గత సారి మాతోపాటు నిలబడి పోరాడి హతుడైనాడు ఇప్పుడీ కాన్విక్టు తల బద్దలుగొట్టాడు సూపరింటెండెంటు. పోట్లాడటానికి వెనుకటి ఊపులేదు. మౌనంగానైనా అసమ్మతి తెలపక తప్పదు అందుకే అసమ్మతిగా ఒకరోజు నిరాహార దీక్షకు నోటీసు ఇచ్చాం. యార్డు చుట్టూ అసమ్మతి వూరేగింపు ప్రశాంతంగానే జరుపుతున్నాం. అసలే తత్తరగాడు, అందులోనూ దుర్మార్గుడు థామస్. అందుకని తగు జాగ్రత్తలతో ప్రశాంతంగానే వూరేగింపు ప్రారంభించి పూర్తి చేద్దా మనుకున్నాం. అయినా సాయుధ దళంతో రానేవచ్చాడు సూప రింటెండెంటు. 'మా అసమ్మతి సూచికంగా మాత్రమే ఇది' అని అతడితో మేము వాదిస్తూనే వున్నాం. అతడు మాత్రం 'ఫైర్' అని ఆర్డరిచ్చాడు. ఎక్కడి వాళ్ళం అక్కడ అక్కడి కక్కడే నేలమీద పడుకుని నెమ్మదిగా వెనక్కు పాకాం. కొంచెం దూరం పాకాం గదా అని లేచినవాళ్ళకు 16మందికి తూటాల రవ్వల గాయాలు తగిలాయి. బోర్లపడుకొనివున్న రైతునాయకుడు కామ్రేడ్ అనుమర్లపూడి సీతారామారావును వార్డరొకడు గురిచూసి కాల్చి చంపాడు వార్డర్లు ఖైదీల రేషన్లు కాజేయకుండా మాఅందరి రేషన్లను జాగ్రత్తగా తెప్పించే సమిష్టి బాధ్యతలో ఆయనున్నందుకు ఆ కరడు వార్డరు కక్షతో చేసిన పని ఇది. అదే కాల్పుల్లో ఖమ్మంజిల్లా ఖానా పురానికిచెందిన కామ్రేడ్ వేగుంట జోగయ్యకూడా ఆహుతయ్యాడు.

సేలమ్ జైలులో కాల్పులకు 19 మంది ఆహుతి

ఇంత దారుణంగా యీ ఘటన జరగ్గా ఆలిండియా రేడియో మాత్రం ఆ సాయంత్రమే ప్రపంచానికి ప్రసారం చేసింది "డిటె న్యూలు జైలుఆఫీసుముందు రాళ్ళగుట్టలుపేర్చి సూపరింటెండెంటుపై దాడిచేయగా అనివార్యమై ఫైరింగు జరపవలసివచ్చిం"దని. ఈవార్త వింటూనే మాకు వొళ్లు మండింది. తెల్లవారేసరికి దానికి తగ్గట్టు బూటకపు ఎంక్వయిరీకి సంసిద్ధంగావడానికి కాటోలు,ఆఫీసు దగ్గరలో రాళ్ళగుట్టలు పేర్చి వున్నాయి "సత్యమేవ జయతి"!!

ఈ అఘాయిత్యం జరిగిన రెండు మూడు రోజులకో ఏమో తెల్లవారఝామున సెల్లులో రేడియో స్విచ్చి వేశాను. పాకిస్తాన్ వార్తలు వస్తున్నాయి. అదేమని వింటే "సేలం జైల్లో ఖైదీలపై కాల్పులు జరపగా 19 మంది హతులయ్యా"రన్న దారుణవార్త విని పించింది. సందేహిస్తూ కామ్రేడ్సుకు ఈ వార్త అందించాను. కాని తర్వాత తెలిసిందాన్నిబట్టి అక్కడ ఖైదీలుగా వున్న కామ్రేడ్సును సెల్లులోపెట్టి కాంగ్రెసు పాలకులు పిట్టల్లా పేల్చివేశారని, మొత్తం చనిపోయినవారు 22 మంది కేరళ కామ్రేడ్సని తేలింది. ఆంధ్ర కామ్రేడ్సు అక్కడ గాయపడి తర్వాత మా జైలుకు వచ్చారు.

సాధించిన హక్కులు

కక్షతీరక ఈసారి మేము 28 రోజులు నిరాహారదీక్ష చేశాం. ఇతకుము దోసారి 21 రోజులు చేశాం. బొత్తిగా బలహీనంగా వున్నవారిని మినహాయించేవాళ్ళం. నలుగురైదుగురు కామ్రేడ్సుకు 20 రోజుల తర్వాత కొద్దిగా గుండెపోటు వచ్చింది అటువంటివారిని మాన్పించాం. ఈ పోరాటాల్లో అనేక హక్కులు సాధిచాం. వందల కొలదీ వున్న డిటెన్యూలను విప్లవ చైతన్యవంతులుగా నిలబెట్టకో గలిగాం. కొందరు మరీ బాలురు చాలామంది చదవురానివారు అందరికీ చదువూ, రాజకీయ విజ్ఞానమూ, ఇతర భాషల పరిచయమూ

కలిగించడానికి కృషిచేయగలిగాం. నాయకత్వాన్ని వేరు చెయ్యాలనే ప్రయత్నాన్ని చివరికంటా ప్రతిఘటించి జయంపొందాం. రెండేళ్ళు పోరాడి రాత్రివేళ లాకప్ తీసివేయించాం. ఎట్టకేలకు వేసవిలో ఆరు బయట పడుకునేందుకు హక్కు సంపాదించాం. జైళ్ళ నుండి విడుదలయ్యే రోజులకు కొందరికి కుటుంబ అలవెన్సులు వచ్చాయి. వందలకొలదీ పార్టీ సభ్యులూ, సానుభూతిపరులూ సంవత్సరాల తరబడి కష్టాలకూ నష్టాలకూ తట్టుకొని నిలబడ్డారు.

ఎ.కె గోపాలన్, యం. ఆర్. వెంకట్రామన్‌లు మా మధ్య వుండటం, వారిద్దరూ అమిత చనువుగలవారవడం మన కామ్రేడ్సుకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. మొత్తం అందరికీ హెబియస్ కార్పస్ పిటిషన్లు వేయడానికి జైల్లో ఈ కామ్రేడ్సూ, వెలుపల రావ్ అండ్ రెడ్డి కంపెనీ తోడ్పాటయ్యారు కొందరు ఆవిధంగా విడుదలపొందారు. అందులో కొందర్ని గేటు వెలుపలే అరెస్టు చేశారు. మరికొందరు బయటికొచ్చింతర్వాత కూడా కాల్చివేయబడ్డారు.

పిరికితనం, విచ్ఛిన్నం

అయితే యీ పోరాటాల మధ్యనే పిరికితనం, విచ్ఛిన్నం వాటిపని అవి చేయకపోలేదు. ఏళ్ళుగడుస్తున్నాయి కాంగ్రెసు కిరాత కత్వం ఫేసిస్టు రూపం దాల్చుతోంది. వెలుపలి నుండి నాయకులుగా వున్నవాళ్ళే కొందరు ద్రోహులుగా మారుతున్నారు. కొందరు బయట పడీ, మరికొందరు పలనియప్పన్ క్యాంపుల నుండి పాలసీ విభేదాల ప్రచారం మొదలెట్టారు. వీటన్నిటి ప్రభావం జైళ్ళలోనూ పడ్డది. తాము పార్టీ సభ్యులు కాకపోయినా, పార్టీ విధానంతో వారికెట్టి సంబంధం లేకపోయినా కొందరు పెద్దలు మాటపట్టింపుకు జైళ్ళలో అండర్‌టేకింగ్ ఇవ్వకుండా అలాగే నిలబడ్డారు. అదే సమయంలో నాయకులనుకున్నవాళ్ళే కొందరు అండర్‌టేకింగ్‌లిచ్చి బయటపడ్డారు. కొందరు పగలంతా విప్లవ కబుర్లు చెబుతూ, అండర్‌టేకింగ్ ఇచ్చిన వాళ్ళను తిడుతూండేవాళ్ళు లాకప్ చేయంగానే వార్డర్ల ద్వారా సూపరింటెండెంటుకు కబురుచేసి అండర్‌టేకర్స్‌బ్లాకులోకి మార్పించు కునేవాళ్ళు.

కొందరు అలా చేయకపోయినా పాలసీ విభేదాల పేరిట పిరికిమందు నూరిపోసేవాళ్ళు. విప్లవ ప్రమాణాలన్నింటినీ దిగజార్చే ఉద్బోధలు, పార్టీ నాయకత్వంపై తిరుగుబాటు ప్రబోధాలు, ఉద్యమం సాధించిన విజయాలను తెగనాడే ఉపన్యాసాలు చేయడం మొద లెట్టారు. మా జైల్లో వున్నవాళ్ళు చాలరేమోనని ఈ కార్యక్రమా నికి ప్రోద్బలం ఇవ్వడానికా అన్నట్లు ప్రభుత్వం రాయవెల్లూరు సెంట్రల్ జైలునుండి కొందర్ని కడలూరుకు మార్చింది. ఇక ఆ బాపతంతా ఏకమై గట్టిగా నిలబడ్డ వారిపై దాడి ప్రారంభించారు.

అప్పుడున్న కేంద్ర కమిటీని ఆంధ్ర సి.సి. అనేవారు తెలం గాణా పోరాట లైనుకు ఆంధ్ర లైను అన్న పేరుండేది. అందుకు నిలబడ్డ నాకూ నా తోటివాళ్ళకూ,"ఆంధ్ర లైను" బటిన గోపాలన్, వెంకట్రామన్‌గారలకూ యీ విచ్ఛిన్న బృందం"టీఫోర్" అని పేరు బెట్టింది. అంటే ట్రాట్స్కీయిస్టు-టిటోయిస్టు-టర్కీస్టు-టెర్రరిస్టు గ్యాంగ్ అని వీళ్ళ స్పోక్స్‌మన్ రామకృష్ణన్ అనేవాడు. నన్ను బండబూతులుతిడుతూ ఒకరోజున యార్డున పడ్డాడు ఇప్పుడు అతడు తమిళనాడులో ఆధ్యాత్మిక ఉపన్యాసాలిస్తున్నాడు. ఈ దశలో కొత్త జైలు కమిటీని ఎన్నుకోవాలని రెండు నెలలపాటు జైలు జనరల్ బాడీ సమావేశాలు జరిగాయి.

నేడు సి. పి ఐ. రాష్ట్ర నాయకులుగా కొనసాగుతూ ఉన్న కొందరు ఆ రోజు జైల్లో రావి నారాయణరెడ్డిగారి "నగ్న సత్యాల్ని" వినిపించారు. తెలంగాణా మూడువేల గ్రామాల్లో 10 లక్షల యకరాలు పంపిణీ చేయడం అతిశయోక్తి అని ఖండిం చారు. "నీ బానిసోణ్ణి బాబూ, నీ కాలికి మొక్కుతా, దొరా!" అనే తెలంగాణా రైతాంగానికి ఆ విప్లవ చైతన్యం ఎక్కడిది పొమ్మ న్నారు. మనుషులు మారి,పాలసీలనే మార్చి, అందుకు అనుగుణంగా వాస్తవాలనే తలక్రిందులుగా ఎలా చిత్రిస్తారో అప్పుడు నాకు బాగా అర్థం అయింది.

అయినా మెజారిటీ తమ కష్టాలకు పార్టీని నిందించకుండా, చివరికంటా జైల్లో తలవొంచకుండా అచంచల విశ్వాసంతో నిలిచింది.

నైజాం జైళ్ళు-నరక కూపాలు

అది కడలూరు గాథ. కాగా అనేకజైళ్ళలో ఇలాంటివే ఎన్నో పరిణామాలు. అన్నిటికంటే అధ్వాన్నమైన అవస్థలను నైజాం సంస్థానపు జైళ్ళలో తెలంగాణా కామ్రేడ్సు అనుభవించారు. సుంద రయ్యగారు తమ గ్రంథంలో ప్రత్యేక శీర్షికపెట్టి ఆ విషయాలు వివరించారు.

పోలీసు యాక్షన్ ముందు నైజాం పాలకుడు 12 వేల మందిని జైళ్ళలో కుక్కగా ఆ తర్వాత కాంగ్రెసు పాలకులు 50వేల మందిని జైళ్ళపాలు చేశారు ఈ జైళ్ళన్నీ బ్రిటిషు ప్రభుత్వంవాడి మాత్రపు సంస్కారాన్ని కూడా నోచుకోని మధ్యయుగాలనాటి నరక కూపాలు. పైగా వందమందికి అవకాశమున్న నల్గొండజైల్లో వెయ్యి మందిని కుక్కారు. అదే మోతాదున అన్ని జైళ్ళలో వెయ్యి, రెండు వేలూ మందిని పెట్టారు. ఖమ్మంలో ఒక కాన్‌సెన్‌ట్రేషన్ క్యాంపు పెట్టారు. దాన్ని వాళ్ళే "ఖమ్మం బోను" అనేవాళ్ళు ఇక్కడ రక్తపు విరోచనాలతోనే 60 మంది చనిపోయారు.

గుల్బర్గా జైలు మరొకటి ఖైదీలను జైలు అధికారులు మహా దారుణంగా లాఠీఛార్జీలకు గురిచేయడం, నెలల తరబడి డబుల్‌గంజీలో అంటే కాళ్ళు చేతులు కట్టిపడవేయడంలో వుంచడం సాగింది. జాల్నా జైలులో నూటికి 80మంది జబ్బునపడ్డారు. ఎప్పుడూ అవ సరమయ్యే 60బెడ్లకూ ఆ జైలు ఆస్పత్రిలోఉన్నవి. 6బెడ్లుమాత్రమే. చిత్రహింసలు పెట్టడం అన్నిచోట్లా వుండగా బీడ్ జైలులో ఒక ప్రత్యేక పద్ధతి వుండేది. సింగపూర్ పేము బెత్తాలకు నూనెరాసి తాటలేచేవరకు ఖైదీలను కొట్టడం, ఆ లేచిన చర్మాన్ని కత్తిరించి కారం జల్లి చిత్రహింసలపాలుచేయడం అక్కడి ప్రత్యేకత. వరంగల్ జైల్లో కాల్పులు కాల్చి కొందరిని పాలకులు పొట్టన పెట్టుకున్నారు, ఆ జైల్లో వున్న 20మంది ఆడఖైదీలపై లాఠీచార్జి చేసి ఒకరిని చావ గొట్టారు.

యమలోక యాత్రల్లాంటివి నైజాం సంస్థానపు జైళ్ళు అయినా తెలంగాణా పోరాటయోధులు ఆ జైళ్ళలో తమ హక్కుల కోసం పోరాడారు ఆ జైళ్ళలో ప్రతిఘటించి పరిస్థితుల్ని మార్పు చేసుకున్నారు పదేపదే లాఠీఛార్జీలకు గురయ్యారు.. అనేక నిరాహార దీక్షలు కొనసాగించారు. 8 మంది తెలంగాణా యువకులకు మరణ శిక్షలువిధించగా దానికి వ్యతిరేకంగా తమ అసమ్మతిని ప్రకటించారు ఈ సందర్భంగా జాల్నాజైలులో జరిగిన పెద్ద ఊరేగింపుపై సైన్యం దాడిచేసి తీవ్రంగా లాఠీఛార్జి చేసింది. ఈ జైల్లోవున్న 2000 మంది అధికార్ల ఆంక్షను ధిక్కరించి "అంతర్జాతీయ" గేయాన్ని పాడటం

మొదలెట్టారు. వారి గొంతు నొక్కేందుకు తీవ్రమైన లాఠీచార్జి జరిగింది. ఇతర నిర్బంధ విధానాలన్నింటినీ ప్రయోగించారు. అయినా ఆ రెండువేలమంది గొంతులను ప్రభుత్వం నొక్కలేకపోయింది. అప్పుడేగాదు, ఇక ఆ గేయాన్ని రాజకీయ ఖైదీలు రోజూ పాడటం కార్యక్రమం చేసుకొన్నారు.

ఆంధ్ర తెలంగాణా తేడాలు లేకుండా ఆనాడు తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు, ప్రజలు తమ రక్తాన్ని చిందించారు. ఆ తేడాలు లేకుండానే అటూ ఇటూ జైళ్ళలో మగ్గారు. జైళ్ళలో సైతం ఆ పోరాటానికి సమైక్యంగా సమిధలై ప్రాణత్యాగం చేశారు. ఆ విప్లవ యోధుల పోరాటపు పుణ్యమంటూ కాంగ్రెసువారు వారసత్వం పుచ్చుకున్న నైజాం ఫ్యూడల్ జైళ్ళకూ, బ్రిటిషు సామ్రాజ్యవాదుల జైళ్ళకూ కొంత సంస్కారం కలిగింది. జైళ్ళలో సైతం కమ్యూనిస్టు కమ్యూనిస్టుగానే మనగలగాలన్న మహత్తర విప్లవ సుసంప్రదాయాన్ని వారు ఏర్పరచగలిగారు.

* *
*

భిడ్ జైలు : టిక్, టిక్

మరాట్వాడా ప్రాంతంలోగల భిడ్ జైలులో ఒక ప్రత్యేక హింసాకాండ పద్ధతి అమలుజేశారు. త్రాసువంటి 'టిక్-టిక్' అనబడే ఒక సాధనం ప్రేళాడగట్టబడి ఉండేది. ఖైదీల్ని ఆ త్రాసులో కెక్కి కూర్చోపనేవాళ్ళు. ఖైదీలను బట్టలూడదీసి, నూనెలో నానబెట్టిన సింగపూర్ బెత్తాలతో బాదేవాళ్ళు. బెత్తంతో బాదేప్పుడు ఆ బెత్తాన్ని ఒక్కసారి తీసివేసేవాళ్ళుకాదు. నెమ్మదిగా తీసేవారు. దానితో కత్తితో కోసినట్లుగా, చర్మంపై గాయమై నెత్తురు కారేది. అప్పుడు వాళ్ళొక కత్తెర తీసుకొని, ఊడిన చర్మాన్ని కత్తిరించి, కారం చల్లేవాళ్ళు. ఆ గాయంపైన మళ్ళా మళ్ళా కొట్టేవాళ్ళు. ఆ పాశవిక చర్యల ఫలితంగా కొందరు ఖైదీలు మృతిచెందారు. దానికి వ్యతిరేకంగా ఖైదీలు పోరాడి ఆ హింసాకాండకు స్వస్తి చెప్పించారు. ('వీరతెలంగాణా విప్లవపోరాటం-గుణపాఠాలు' ఆధారంగా)

"కార్మికులకూ, రైతులకూ ఎలా బోధించాలో తెలియడమే కాకుండా, వారినుంచి ఎలానేర్చుకోవాలో కూడా తెలిసినటువంటివారే నిజమైన బోల్షివిక్ నాయకులుగా ఉండగలరని లెనిన్ మనకు బోధించాడు. లెనిన్ చెప్పిన ఈ మాటలకు కొందరు బోల్షివిక్కులు సంతృప్తి చెందలేరు. కాని ఈ విషయంలో కూడా లెనిన్ చెప్పింది నూటికి నూరుపాళ్ళు సత్యమే అని చరిత్ర నిరూపించింది."

- స్టాలిన్

'భావి భారత చరిత్ర
బంగారు కలలుగా
ఐక్యతా సాధనలో
ఆశారేఖ లిగో!'

* * *

ఓ జాతివీరుడా!
ఓ దేశ వీరుడా!
వీరపూజలొనర్చి హారతిస్తామోయ్
వీరగంధము జల్లి గౌరవిస్తామోయ్.

ఖైదీలం మనమంతా ఖైదీలం

["జైలుగోడలమీద ఒకరైతుబిడ్డ" రచించిన గీతమిది. రచయిత పేరు తెలీదు.]

ఖైదీలం మనమంతా ఖైదీలం
స్వతంత్ర భారత ప్రభుత్వ ఖైదీలం
నిరుపేదలు బీదలు రైతులకై
నిల్చిన పాపానికే మనమంతా ॥ఖైదీలం॥
మలమలమాడే ప్రజలనుదోచే ॥ఖైదీలం॥
దోపిడిగాంధ్ర నెదిర్చినందుకు
నాజీ నైజాం నరకాసురుడితో
రాజీ బేరం వలదన్నందుకు ॥ఖైదీలం॥
తాతా బిర్లా జమీందారులందరూ
సాగించే పరపీడన పోవాలని
పోరాడే మనమంతా ఖైదీలం ॥ఖైదీలం॥
కార్మిక కర్షక యోధులందరూ
కలిసి నిర్మించే భూతలస్వర్గం
రావాలని పోరాడే మనమంతా
ఖైదీలం ఖైదీలం
స్వతంత్రభారత ప్రభుత్వ ఖైదీలం.

('నవయుగ, పక్షపత్రిక 1948 సెప్టెంబరు 5 సంచికనుండి పునర్ముద్రితం)

కమ్యూనిస్టు ఎలావుంటాడు ?

కాంగ్రెస్ ప్రభుత్వం జైళ్ళ నాలుగ్గోడల మధ్య మగ్గుతున్న ఖైదీలపై అత్యాచారాలు సాగిస్తూనే, ఖైదీల కేసులు పరిశీలించడం కోసం 1950 లో బూటకపు కమిషన్ని ఒకదాన్ని నియమించింది. ఆ కమిషను అధ్యక్షుడు అనంతాచారి. అతనూ, కమిషను సభ్యులూ, మిలిటరీ కమాండరు నంజప్ప, ఇతరులూ వెంటరాగా ఓసారి గుల్బర్గా జైలుకు వచ్చారు. ఖైదీల నందరినీ తలలు వంచుకుని నిలబడవల్సిందిగా కోరారు.

అనంతాచారి వాళ్ళ జుట్టు పట్టుకని 'కమ్యూనిస్టులంటే ఎలావుంటారు? అని గేలిచేస్తూ అడిగేడు. ఒకఖైదీ తలపైకెత్తి ఒకగేయ రూపంలో జవాబిచ్చాడు. ఆ గేయ సారాంశం ఇది.

కష్టజీవుల మధ్య కమ్యూనిస్టున్నాడు
కార్మికుల్లో వున్నాడు.... కర్షకుల్లో వున్నాడు
నిరుపేద ప్రజలలో.... నిల్చి తానున్నాడు
నీనీడ.... నానీడ అంతటను ఉన్నాడు
కమ్యూనిస్టులను కాలరాచివేయటం
నీ తరమూగాదు నీయబ్బతరమూ గాదు
నీ కలను వదులుకో....
ఓ ముసలివాడా; అనంతాచారీ
నిజమిప్పుడైనా తెలుసుకో!

— ఆ దెబ్బతో కమిటీ సభ్యులు పూర్తిగా కంపరపడిపోయారు. ఆ జవాబు అవమానంగా భావించి ఆ ఖైదీని పట్టుకుని బాదారు. ('వీరతెలంగాణా విప్లవ పోరాటం - గుణపాఠాలు' ఆధారంగా)

కామ్రేడ్ కొంతం కొండల్ రెడ్డి
వీరోచిత ప్రతిఘటన

— శ్రీ రావకొండ రంగయ్య

అది సూర్యాపేటతాలూకాలోని పాతసూర్యాపేట గ్రామం లెవీ గల్లా వసూలుకు వ్యతిరేకంగా నైజాం నిరంకుశ ప్రభుత్వ పోలీసు దళాలను ఎదిరించుటకు సిద్ధమైన స్థానిక ప్రజలకు అండగా ఆ గ్రామం చుట్టూ 10, 15 గ్రామాలనుండి వేలాదిగా జనం సమీకృతులై సాగించినవీరోచితపోరాటంలో చరిత్ర ప్రసిద్ధికెక్కిన గ్రామమిది. ఆ గ్రామం ప్రక్కనేఉన్న చక్రయ్యగుట్టకూడా ఆ పోరాట చరిత్రలో ప్రముఖస్థానమున్నది. అందుకు ఆ గుట్టమీదనున్న ఏడు ఎడ్ల కొట్టము ఒక ముఖ్యకారణం. అది జన నివాసానికి అనువుగా ఉండి ప్రకృతిసిద్ధంగా నిర్మితమైయున్న ఒక రక్షణ ప్రదేశం — ఆ గుహలో ఆనాటి పోరాటయోధులు తరచుగా రక్షణ తీసుకుంటూ ఉండేవారు

నైజాం కాలంలో ప్రజలు పోరాడి సాధించుకున్న భూములను తిరిగి లాక్కుంటూ, ఏర్పరచుకున్న గ్రామరాజ్యాలను, కూలగొడుతూ, సాధించుకున్న స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు, పౌరహక్కులను నేలపేసి కాలరాస్తూ కాంగ్రెసుసైన్యాల అండతో భూస్వాములు,వారిగులాములైన గూండాలు ప్రజలను చిత్రహింసలకు గురిచేస్తూ, గ్రామాలకు గ్రామాలనే వదులసంఖ్యలోచుట్టివేస్తూచేతికిచిక్కినప్రజానాయకులను దారుణంగా కాల్చివేస్తూ తెలంగాణా పల్లెసీమల్లో కసాయికాంగ్రెసుమిలటరీ మూకలూ,కాంగ్రెసుహోమ్‌గార్డుగూండాలు కరాళనృత్యంచేస్తున్న భయానక రోజులవి.

నిర్ణయం

అది 1949 వ సంవత్సరము జనవరి నెల. అంతకుముందు పింప్రిపోలు కొండలు, ఇతర అడవి ప్రాంతాలకు వెళ్ళిన గెరిల్లా దళాల నుండి కొన్ని దళాలు తిరిగి మైదాన ప్రాంతాలకు వెళ్ళి ప్రజలతో సంబంధాలు పెట్టుకొని పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించబడింది. ఆ నిర్ణయానుసారం నేనూ, కామ్రేడ్ కొండల్ రెడ్డి, మరొక ముగ్గురు కామ్రేడ్స్, బాలెంల, పాత సూర్యాపేట, తదితర గ్రామాలు తిరిగి ఒకనాటి రాత్రి చక్రయ్య గుట్టమీదనున్న "ఏడెడ్ల కొట్టంలో" నిద్రిస్తున్నాము. మాలో ఒక కామ్రేడ్ సెంట్రీగా ఉన్నాడు మిగతా నలుగురము నిద్రపోతున్నాము. తెల్లవారుఝాము నాలుగు గంటలైంది. సెంట్రీగా ఉన్న కామ్రేడ్ కాలకృత్యాలు తీర్చుకోవడానికని గుట్టక్రింది భాగములోగల పొలము లోకి దిగాడు అప్పటికి ఉదయం ఐదు గంటలయింది.

సెంట్రీకామ్రేడ్ పట్టుబడ్డాడు

అప్పటికే ఆ గుట్టక్రిందనున్న మర్రిచెట్టు క్రిందకు కాంగ్రెసు మిలటరీ, హోమ్‌గార్డ్సు దళము చేరుకున్నది. నైజామ్ వ్యతిరేక పోరాట కాలములో మర్రిచెట్టు క్రింద ఏవో కొన్ని వస్తువులు దాచిపెట్టారని, వాటిని స్వాధీనము చేసుకొనేందుకోసమే మిలిటరీ అక్కడకు వచ్చిందని ఆ తర్వాత తెలిసింది. ఆ విధంగా మర్రిచెట్టు క్రిందకు చేరిన మిలిటరీ,హోంగార్డులకు అదే సమయంలో పొలంలో కాలకృత్యాలు తీర్చుకుంటున్న కామ్రేడ్ కనిపించాడు. ఆ కామ్రేడ్‌ను అందులో వున్న హోమ్‌గార్డులు గుర్తించి పట్టుకునేందుకు వెంటబడ్డారు. ఆ కామ్రేడ్ కొంతదూరము పరుగెత్తాడు. కాని సైనికులకు పట్టుబడ్డాడు. చాలాసేపు ఆ కామ్రేడ్‌ను చిత్రహింసలకు గురిచేసి మేమున్న 'ఏడెడ్ల కొట్టము, దిశగా పట్టుక వస్తున్నారు.

అప్పటికి తెల్లవారి 6, 6-30గంటల కాలము కావస్తున్నది నేను ఉలిక్కిపడి లేచాను. కాలకృత్యాలకు వెళ్ళిన సెంట్రీ కామ్రేడ్ ఇంకా తన స్థానములోనికి రానందున క్షణకాలము వరకు కలవరపడ్డాను నా ప్రక్కనే గాఢనిద్రలో నున్న కామ్రేడ్ కొండలరెడ్డిని తట్టి నిద్రలేపాను. సెంట్రీ కామ్రేడ్ కనిపించని విషయం ఆయనకు చెప్పాను. సెంట్రీ కామ్రేడ్ ఎందుకురాలేదో చూద్దామని కామ్రేడ్ కొండల్‌రెడ్డి జాగ్రత్తగా కూర్చొని కదులుతూ గుహవెలుపలికి వచ్చి చూచి, గిరుక్కున వెనుదిరిగి వేగంగా కదులుతూ, తాను పడుకున్న స్థానానికి తిరిగి వచ్చాడు వస్తూనే 'రంగన్నా పోలీసులు, పోలీసులు' అంటూ వినిపించీ వినిపించని ధ్వనితో చెప్పాడు

విప్లవ నిబంధన మదిలో మెదిలింది.

అనుకోకుండా జరిగిన ఈ ఆకస్మిక పరిణామానికి మేమంతా కొలదిక్షణాలు నివ్వెరపోయాం. తక్షణమే కామ్రేడ్‌కొండల్‌రెడ్డి ముఖకవళికలలో మార్పులురావడము స్పష్టముగా గమనించాము ముఖములో గాంభీర్యం,కృతనిశ్చయం,విప్లవదీక్ష ముప్పిరిగొన్నట్లుగా కన్పించాయి. కండ్లు ఎఱ్ఱగా చింతనిప్పులా జ్వలిస్తుండగా శత్రువుపైకి లంఘిస్తున్న సింహకిశోరములా తన చేతిలోనున్న ఆయుధాన్ని గుహ వెలుపలి దిశగా వస్తున్న మిలిటరీవేషు ఎక్కుపెట్టి కిరాతక మిలిటరీ మూకలు సమీపించడమే ఆలస్యము కాల్చడానికి సంసిద్ధుడయ్యాడు. ఆయన అలా గుహద్వారానికి ఒకవైపున నిలబడి వుండగా రెండవవైపు (వెనుక ద్వారము) వద్ద నేను నిలబడి ఉన్నాను. ఆ తరువాత తొందరగా కామ్రేడ్ కొండల్‌రెడ్డి, నేను సాయుధ సన్నద్ధులమై మిలిటరీని ఎదుర్కొన సిద్ధపడ్డానికి ఒక కారణమున్నది అదేమిటంటే శత్రువు చేతిలో చిక్కి నిష్కారణంగా చావకూడదు. గెరిల్లా తాను మరణించే సమయమే వస్తే ఓవరకు ఒక సైనికుడైనా చంపి చావాలనే విప్లవ నిబంధన మా మదిలో మెదలడమే

గుహలోనున్న మా వద్ద చాలా పెద్ద ఆయుధాలున్నాయన్న భయముతో మిలిటరీ హోమ్‌గార్డు మూకలు త్వరగా ముందుకు రాలేకపోతున్నాయి. అడుగులో అడుగు వేసకుంటూ బండరాళ్ళను చాటుచేసుకుంటూ గుహదిశగా పురోగమిస్తున్నారు. ఆ సమయములో నాకు గుహలోనుండి తప్పుకొనుటకు ఎందుకు ప్రయత్నించకూడదని ఆలోచనవచ్చింది. ఆ ఆలోచన వచ్చిందే తడవుగా గుహలోనుండి వెలుపలకు ప్రాకుతూ పోవడము సాగించాను. మిగతా కామ్రేడ్సు ఆ గుహకు పరిసరాల్లోనే ఎక్కడో ఒకచోట నక్కి దాగుకున్నారని తరువాత తెలిసింది. కాని కామ్రేడ్ కొండల్‌రెడ్డి తప్పుకోవడానికి అవకాశం చిక్కలేదు. శత్రువు దృష్టి ఆయనమీద పడి సమయము మించిపోయింది. నేను అలా కొంతదూరము

ప్రాకానో లేదో! అటు గుట్ట క్రింద నుండి ఒక దళము ఆ దిశగానే గుహవైపు వస్తున్నది. వాళ్ళను చూచి నేను అక్కడున్న ఒక బండరాయి చాటుకు నక్కి పడుకున్నాను మిలిటరీ వాళ్ళు నన్ను చూడకుండా ముందుకు వెళ్ళారు. ఆ తర్వాత మళ్ళీ అదే విధంగా గుట్టపై పడుకొని దక్షిణ దిశగా ప్రాకుతూవెళ్ళాను. కాని ఆ గుట్ట ఆ దిశగా జారుడుబ డవలె నున్నగా వుండి దిగటానికి వీలులేని విధంగా వుండటంవలన గుట్టకు పడమరదిశగా ప్రాకడము మొదలుపెట్టాను. కాని అంతలోనే మరో కొంతమంది మిలిట్రీ వాళ్లు అక్కడనుండి "ఏడెడ్ల కొట్టం" దిశగా ఎక్కి వెళుతున్నారు. వాళ్ళ దృష్టి ఎంతసేపటికి ఆ గుహవైపే కేంద్రీకరించడము వలన ప్రక్కనే చాటుకు నక్కివున్న నన్ను గమనించలేకపోయారు. ఆ రకంగా నేను తప్పుకొని గుట్టదిగి, చెరువుకట్టమీదుగా తూమువద్దకు వెళ్ళగానే వేసంగి పొలాలు దున్నేందుకు నీరు తీసుకవెళ్ళడానికి తూమువద్దనున్న రైతు నన్ను చూశాడు ఐతే నేను అలా వెళ్ళుతున్న సంగతి ఎవరికి చెప్పకూడదంటూ రైతును హెచ్చరించి ముందుకు సాగుతుండగానే అంతవరకు అ ప్రాంతమంతా ఆవరించి యున్న గంభీర నిశ్శబ్ద వాతావరణాన్ని భగ్నముచేస్తూ 'ఢాం' అని మ్రోగిన తుపాకి దెబ్బతో ఆ ప్రాంతమంతా కల్లోలముగా రేగింది.

విప్లవాకాశం నుండి ఒక అరుణతార నేలరాలింది

అతి చేరువలోకి సమీపించుచున్న శత్రువును నిరోధించుటకు కామ్రేడ్ కొండల్‌రెడ్డి తనచేతిలోవున్న ట్విల్ బోర్‌గన్‌తో కాల్చిన కాల్పుకు బదులుగా ఆ మిలిట్రీ చేతుల్లోనున్న అధునాతన మారణ ఆయుధాలు కామ్రేడ్ కొండల్‌రెడ్డివున్న గుహపై నిప్పులుగ్రక్కుతున్నాయి. "ఢాం ....ఢాం ధన్....ధన్....ధన్ అంటూ తుపాకుల పెళపెళార్భాటంతో చక్రయ్యగుట్ట, ఆ పరిసరాలు మార్మ్రోగిపోతున్నాయి. ఆ రణగొణధ్వని అలాసాగుతుండగానే నేను ఆ చెరువుకు సమీపములోనున్న జొన్న చేనులోమంచెవేసుకొని చేనుకుకావలావున్న సరసాని లచ్చక్క వద్దకు చేరుకున్నాను. అక్కడికి నాకాక చక్రయ్య గుట్టమీద జరుగుతున్న పోరాటము అంతా అర్థముచేసుకున్న ఆ రైతుమాత నన్ను ఆదరించి ఆశ్రయమిచ్చింది. ఇంతలోనే చక్రయ్య గుట్టపైనగల గుహవద్ద నుండి కాంగ్రెస్ హోమ్‌గార్డుల ఉన్మాద పూరితమైన కేకలు వినబడుతున్నాయి. "అరే!రంగా! కొండల్‌రెడ్డి పెండ్లి చేసినం ఇక నీ నాగబెల్లి చేస్తం! (వివాహ సమయములో జరిపించే ఒకతంతు) బయటికిరారా! అంటూ అరుస్తున్నారు. పట్టాని ఆనందంతో పరవళ్ళు తొక్కుచున్నారు. నేనూ మిగతా కామ్రేడ్స్ యింకా ఆ గుహలోనే వున్నామని ఆ కిరాతకుల భ్రమ. 'అరే రంగా బయటకు వెళ్ళరా' అంటూ ఆ కాంగ్రెసు హోమ్‌గార్డులు వేస్తున్న కేకలను విని నేను కావలావున్న సరసాని లచ్చక్క ఇటా వ్యాఖ్యానించింది.

'మీ మొహంమీద తన్ని రంగయ్య అప్పుడే తప్పించుకొని యిక్కడకు వచ్చిండు ఒర్లు తండ్రుగా దొంగ.... అంటూ తిడుతూ తుపుక్కున క్రింద ఉమిసింది.

ఆ కాంగ్రెసు హోంగార్డు గూండాల వెకిలిచేష్టలు పెడబొబ్బలు విన్న నాకు అసలు విషయం అర్థం చేసుకోవడానికి అట్టే సమయం పట్టలేదు. తరతరాల భూస్వామ్య బానిస బంధనాల నుండి విముక్తి పొందుటకు తెలంగాణా రైతుకూలీ మహాజనం సాగిస్తున్న మహా పోరాటంలో తాను స్వయంగా చేత ఆయుధం ధరించి తెగించి మీద బడుతున్న శత్రువును మట్టుబెట్టుటకు అత్యంత సాహసోపేతంగా తన చివరి రక్తపుబొట్టు నేలచిందేవరకు పోరాడిన కామ్రేడ్ కొండల్‌రెడ్డి యింకలేడు. పేదలపాలిటి పెన్నిధి, బడుగుజీవుల ఆశాజ్యోతి, వెరపులేని విప్లవవీరుడు కామ్రేడ్ కొండల్‌రెడ్డి ఏ మహోన్నత ఆశయాల సాధనకోసమైతే పోరాటంలోకి ఉరికాడో ఆ మహత్తర కర్తవ్యం పరిపూర్తికాకముందే వీరస్వర్గ మలంకరించాడు. ఆ రకంగా ఆనాటి విప్లవాకాశం నుండి ఒక అరుణతార నేలరాలింది. ఈ విషయం నా మదిలో మెదిలేసరికి దుఃఖం పొర్లుకువచ్చింది. నోట మాట పెగలలేదు. నా పరిస్థితి గమనించిన లచ్చక్క నన్ను ఎంతో ఓదార్చింది.

సంక్రాంతి పండుగ వెలవెలపోయింది

ఆరోజు సంక్రాంతి పండగ పాడిపంటలతో ప్రశాంత వాతావరణములో కళకళలాడవలసిన పల్లెసీమలు ఎందుకో వెలవెలబోతున్నవి. ఎవరి ముఖం చూచినా విషాదచ్ఛాయలు గోచరిస్తున్నవి. సంక్రాంతిపండగ అనే సంతోషం ఎక్కడా కనిపించడంలేదు. అవును మరి! అగ్గిబరాటాల కాంగ్రెసు రాజ్యంలో మానవ విలువలు మగ్గిపాలైపోతుండగా, హక్కులకోసం ఉద్యమించిన ప్రజలను నిలువునా కాలుస్తూ, కూలుస్తూ, కాన్సన్‌ట్రేషన్ క్యాంపుల్లో బంధిస్తూ, ప్రజా జీవితాన్ని కకావికలుచేస్తూ పాలకులు తమ కొత్త మురిపెం తీర్చుకొంటుండగా ప్రజలముఖాల్లో విషాదచ్ఛాయలుకాక వింతవింతరంగుల్లో కాంతులు ఎలా కనుపించగలవు?

కామ్రేడ్ కొండల్‌రెడ్డి చనిపోయినా కాంగ్రెసు కిరాతకుల పగ చల్లారలేదు. మిగిలివున్న మమ్ములను కూడా పట్టివల్లార్చితేనే కాని వాళ్ళ హృదయాగ్ని చల్లారేట్టు లేదు. అందుకని ఆ "ఏడెడ్ల కొట్టము" అను గుహను, దాని పరిసర ప్రాంతాలను తీవ్రంగా గాలించారు. వాళ్లు గాలించడమేగాక పాత సూర్యాపేట గ్రామం వెళ్ళి జనాన్ని బెదిరించి పట్టుకవచ్చి గుట్టంతా వెతికించారు. కాని ఫలితం శూన్యం. చివరకు ఆరోజు సాయంత్రం 4 గంటలకు కాని వాళ్ళు ఆ గుట్టవిడిచివెళ్లలేదు.

దాడుల కొనసాగింపు

మిలిటరీ వాళ్లు చక్రయ్య గుట్టను విడిచివెళ్ళిన తర్వాత నేను లచ్చక్కవద్ద నుంచి సెలవు తీసుకొని ఆరెగూడెం చేరుకున్నాను. అప్పటికే చక్రయ్య గుట్టమీద జరిగిన దాడి, అందులో కొండల్‌రెడ్డి చనిపోయిన వార్తవిన్న ప్రజలు విచారసాగరంలో మునిగివున్నారు. దాడిలో నుండి తప్పించుకొని బయటపడ్డ నన్నుచూచి కొంత విచారాన్ని దిగమ్రింగారు. సంక్రాంతి పండగ సందర్భంగా వండుకున్న పులగం(బియ్యం, నువ్వులు, బెల్లం కలిపివండిన వంటకం)పెట్టి పడుకునే ఏర్పాట్లు చేశారు.తర్వాత ఎవరిఇంటికి వాళ్ళువెళ్ళి నిద్రలో చేరిపోయారు కాని ఈకాంగ్రెసు పెనుభూతం వారిని అంతతేలికగా వదిలిపెట్టలేదు.ఆ రాత్రి మళ్ళీమిలిటరీవచ్చి గ్రామప్రజలను ఒకచోటికిచేర్చి నాయకుల జాడ చెప్పమని ఒత్తిడి చేస్తున్నారు. దావులు, బందాలు వెతకాలని వారిని తమ వెంట తీసుకువెళ్ళారు. నాకు రక్షణ ఏర్పాట్లు చేసినవారిలో నుండి ఒకరువచ్చి మిలటరీబారిన పడకుండా నన్ను సురక్షితంగా తప్పించారు.

కాంగ్రెసు పాలకుల ఆటవిక స్వభావం

చక్రయ్య గుట్టమీద దాడి జరిగిన రాత్రేకాక ఆ మరునాడు కూడా కాంగ్రెసు సాయుధ మిలటరీ హోమ్‌గార్డు గూండాల దాడులు

పాత సూర్యాపేటకు దూరంగావున్న గ్రామాలకుకూడా వ్యాపించినవి. అనేక గ్రామాలలో ప్రజలను మందలు మందలుగా ఒకచోటికిచేర్చి చిత్రహింసలు పెట్టడమేగాక, చందుపట్ల, తిమ్మాపురం, వట్టికం పాడు గ్రామాలకు చెందిన 60 మంది పురుషులకు ఒకవైపు మాత్రమే మీసాలు గొరిగించి కాంగ్రెస్ పాలకులు తమ అత్యంత ఆటవిక స్వభావాన్ని బహిర్గతం చేసుకున్నారు

నైజాం నిరంకుశ ప్రభుత్వానికి, కాంగ్రెసు మిలిటరీపాలనకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు సాగించిన వీరోచిత రైతుకూలీ సాయుధ గెరిల్లాపోరాట లో పాతసూర్యాపేట గుట్టమీదజరిగినదాడుల లాంటి దాడులు వందలు. అలాగే ఆ మహోజ్వలపోరాటంలో ప్రజల కోసం అవలీలగా ఆత్మబలిదానం చేసిన కామ్రేడ్ కొండల్ రెడ్డిలాంటి వీరాధివీరులు వేలకు వేలు.

అందుకనే కామ్రేడ్ కొండల్ రెడ్డిని స్మరించుకుంటూ ప్రజలు యిలా పాడుకుంటున్నారు.

కొండవంటి కొంతల్ రెడ్డి పోయాడోయ్
మనకందరికి దారిచూపి పోయాడోయ్ ॥కొండ॥
ఓదోరి కష్టాలు
పోవూటాకు తాను
అడ్డమై కాంగిరేసు
బుద్ధితక్కువ దొరోళ్ళ
పెద్దాతనమును నిల్ప
బాధాలు పడుతుంటె
వీరుడు ఓర్వలేకపోయాడోయ్
మనగెరిల్లా దళమందు చేరాడోయ్ ॥కొండ॥
పాత సూర్యాపేట
ప్రాచారినీ కెళ్లి
చక్రయ్యా బోదెక్క
చక్కగా పడుకుంటె
పోలీసు తెలుసుకోని వచ్చిందోయ్
తెల్ల తెల్లవారగా ముట్టడి వేసిందోయ్ ॥కొండ॥
అదరకా బెదరకా
గుండెల్లక్క మిల్ట్రీని
గుండెకూ గురిజూసి
గుండెల్నొ వదిలాడు
పోలీసు సిబ్బంది అదిరిందోయ్
దెబ్బకే వాడొకడు సచ్చాడోయ్ ॥కొండ॥
ఆరూ గంటలసేపూ
అతి ఘోర యుద్ధంబూ
గుట్టా దద్దరిల్లా
గొప్పగా జరిగింది
గుండ్లు లెక్కకు మించి పేలాయోయ్
కొన్ని బాంబూ దెబ్బలు కూడా వేగాయోయ్ ॥కొండ॥
జై ఎర్రజెండాకు జై అండీ
మన కొండల్రెడ్డికీ జై అండీ
నీపేరు నిలిపెదము కొండయ్యా
నే కివే జోహార్లు కొండయ్యా ॥కొండ॥

[ఆ ప్రాంతంలో నేటికీ ఇది ప్రచారంలో వున్న కోలాటం పాట]

ప్రజాయోధుడు తిరుమలరెడ్డి

గంగసాని తిరుమలరెడ్డిది జనగాం తాలూకా గబ్బెట 1931లో అక్టోబర్ 29వ తేదీన జన్మించాడు 1946లో జనగాం మిషన్ స్కూలులో మెట్రిక్ చదువుతూనే ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణాలకు తోడ్పడ్డాడు. "క్విట్ కాలేజీ" ఉద్యమాన్ననుసరించి 1947లో కాలేజీ వదిలాడు. విసునూరు ఏరియాలో పార్టీ ఆర్గనైజర్‌గా, ఆ తర్వాత ఆ ఏరియా కమాండర్‌గా అభివృద్ధి చెందాడు. చిన్నతనంలోనే పెద్ద యోధుడై అరిభయంకరుడై ప్రసిద్ధికెక్కాడు.

అది 9-3-49వ తేదీ ఉదయం 6 గంటల వేళ తిరుమలరెడ్డి సముద్రాలగ్రామ జొన్నచేలమధ్యనున్నట్లు ద్రోహులు యూనియన్ పోలీసులకు కబురందించారు. సైన్యం చుట్టుముట్టినా ఆ మహావీరుడు తిరుమలరెడ్డి తుపాకీ గోలీలకు కొందరు చావక తప్పదు. అందుచే సైన్యం జనాన్ని తరలించుకుపోయి, ముందు వాళ్ళనుబెట్టి, వెనక తాముండి లొంగిపొమ్మని కేకవేసింది. ఆత్మరక్షణకైనా ప్రజలపై కాల్పులు జరపడానికి అతనిమనసొప్పలేదు. పార్టీ అంగీకరించదు చేత 303 రైఫిల్ వున్నది. హాండ్ గ్రేనేడ్ వున్నది. ఆ రెండింటినీ విసిరి అవతల పారేశాడు. ఆవిధంగా శిఖండి సద్దం పెట్టుకొని ఆ కొదమసింహాన్ని కిరాయి సైన్యం బంధించింది.

అతని చేతులు విరిచికట్టి ఇప్పగూడెం తీసుకొచ్చారు. తర్వాత కంచెనపల్లి తీసుకెళ్ళారు. బబ్బెట, సముద్రాల, కంచెనపల్లి, ఇప్పగూడెం కాంగ్రెసు భూస్వాములకు ప్రాణాలు లేచివచ్చాయి. అయినా తిరుమలరెడ్డి వాళ్ళకింకా సింహస్వప్నంగానే వున్నాడు అమ్మబాబో బ్రతికి బయటపడితే? అందుకే కూడబలుక్కుని పోలీసుక్యాంపుకెళ్ళి తిరుమలరెడ్డిని చంపమని 3 వేల రూపాయలు సమర్పించుకున్నారు.

పోలీసులు తిరుమలరెడ్డి తల గొరిగించి మిట్ట మధ్యాహ్నం బోనులో సింహాన్ని బంధించినట్లు, తిరుమలరెడ్డిని త్రాళ్ళతోగట్టి బండిమీద పడేసి కంచెనపల్లిలో వూరేగించారు. రెండున్నర వేల మంది జనం చేరారు. తమ నాయకుణ్ణి పట్టుకునేందుకు తామే పాచికలైనందుకు ఖిన్నులై వున్నారు పైగా ఆ దృశ్యం చూసి భోరున ఏడ్చారు. కన్నీటి రొదలోమునిగున్న ఆ జనాన్ని లాఠీలతో మోదుతూ మరీ వూరేగింపు నడిపింది సైనిక గుంపు

ఊరికి ఉత్తరాన ముందే తీసివుంచిన గొయ్యి ప్రక్కనే తిరుమలరెడ్డిని నిలబెట్టారు. తుపాకి మోత వినిపించింది. మొదటి గోలీ గురి తప్పింది. అదురూ బెదురూలేని తిరుమలరెడ్డి "ఎర్రజెండా వర్ధిల్లాలి!" అని సింహంలా గర్జించాడు. రెండవ గోలీ కుడి భుజం తాకింది మూడవది ఎడం భుజంనుండి పోయింది అయినా గుండు గుండుకూ తిరుమలరెడ్డి గొంతు విప్లవ వాణిగా ప్రతిధ్వనిస్తూనే వున్నది 'కమ్యూనిస్టుపార్టీ వర్ధిల్లాలి!' అతని చివరి నినాదం. ఇంతలో 4వ, 5వ గోలీలు కడుపులొంచే పోయాయి. నేలకొరిగింది తిరుమలరెడ్డి తనువు. అయినా కళ్ళు నిప్పుకణాలు కక్కుతున్నాయి. ప్రాణం పోలేదు. ఒక వీరుడు మరణిస్తే వేలకొలదీ ఉద్భవిస్తారన్న అతని విశ్వాసం, అంతిమ విజయం మనదేనన్న అతని నమ్మకం, ఆ వాతావరణాన్నే ప్రభావితం చేశాయి. భయకంపితులైన సైనికులు బాయినెట్టుతో కణతలపై పొడిచి చంపారు. జోహార్ తిరుమలరెడ్డి! * * *

పాపులర్ షూమార్టు

POPULAR
BRAND SHOES

మన దేశంలో వున్న పెద్ద షూ కంపెనీలలో ట్రాట్, బాటా, కరోనా యితర డిస్ట్రిబ్యూషన్‌లు కలిగి 'పాపులర్' బ్రాండ్ చప్పల్సు, ఆగ్రా షూస్ కాన్పూరు, ఢిల్లీ, కలకత్తా చప్పల్సు నాణ్యమైనవిగాను, నాజూకైనవిగాను సరసమైన ధరలతో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ముఖ్యపట్టణములలో గల మా షోరూంలలో కలవు. కాలేజీ, హైస్కూళ్ళ విద్యార్థులకు బూట్లు, సాక్సు; వర్షాకాలమునకు పనికివచ్చే జోళ్ళు, హవాయిలు లభించును.

మా షో రూంలకు ఒకసారి దయచేయుండి !

"ప్రథమ సోషలిస్టు దేశంలో పర్యటన-పరిశీలన" వెల : రు. 0-75

"నేటి ప్రపంచం - వివిధ దేశాల సమాచారం" వెల : రు. 1-00

"సూక్తులు" వెల : రు. 0-50

పుస్తకాలుకూడా మా షోరూములవద్ద లభించును

హెడ్డాఫీసు : గాంధీనగరం

విజయవాడ-3

ఫోన్స్ : 77657, 75222

కామ్రేడ్ నండూరి ప్రసాదరావు

పూనుగొండ వీరులు

బ్రిగ్సుప్లానును తెలంగాణాలో అమలు జరుపుతున్న రోజులవి. గ్రామాలకు గ్రామాలను పూర్తిగా భస్మీభూతంచేసి, కోయ ప్రజలందరినీ అశోక్‌నగర్, పటేల్‌నగర్ అని ఆర్భాటంగా పేర్లు పెట్టబడిన కాన్సెన్‌ట్రేషన్ క్యాంపులకు తోలుకుపోయిన కాలమది.

గెరిల్లా దళాల కార్యకలాపాలు మానుకోట ఏరియాలో బాగా జరుగుతూ వుండేవి. ములుగు, నర్సంపేట తాలూకాల అడవిప్రాంతం ఇందుకు ప్రధాన రంగ భూమిగా వుండేది.

గెరిల్లా మెరుపుదాడులు : ఆయుధాల స్వాధీనం

దీనిని అణచటానికై 4,5 మైళ్ళకొక మిలిటరీ క్యాంపు పెట్టబడింది. అడవి ప్రాంతంలో ప్రజల సంఖ్యకు మించి మిలిటరీ వున్నదా అన్నట్లు వుండేది. మిలిటరీ క్యాంపుల పై గెరిల్లా దళాలు మెరుపుదాడులు గావిస్తూ వుండేవి.

బొగ్గుట్టలోని కాలరీస్‌పై గెరిల్లా దళాలు దాడిచేసి పెద్ద మొత్తంలో తుపాకి మందునూ, డైనమైట్లనూ, వాటి ఫ్యూజులనూ స్వాధీనం చేసుకొనటం జరిగింది. దీనినంతటినీ అడవిలో ఒకచోట భద్రంగా దాచటం జరిగింది.

కొద్దివారాల తర్వాత ఆ దాపులలోనే మిలిటరీ క్యాంపు వెలిసింది. మిలిటరీ గాలింపు ప్రారంభమైంది అందువల్ల అక్కడి మందుగుండు సామగ్రిని మరొకచోటికి చేర్చటం అవసరమైంది.

మానుకోట ఏరియా కమిటీ కేంద్రం ఆరోజుల్లో పూనుగొండ ప్రాంతంలో వుండేది. ఆ కేంద్రాన్ని సురక్షితంగా వుంచటానికి, చురుకుగా పనిచేస్తానికి గ్రామస్తులంతా విశేషంగా సహాయం గావించేవారు.

మందుగుండు సామాగ్రిని పూనుగొండ ప్రాంతానికి తరలించాలని నిర్ణయించబడింది పూనుగొండ ప్రజల సహాయం అర్థించడం జరిగింది. ఎంతో ఉత్సాహంతో 21 మంది వలంటీర్లుగా ముందుకు వచ్చారు.

మందుగుండు సామాగ్రిని తర్లించటం అతి ప్రమాదకరమైన పని. ఒక మిలిటరీ క్యాంపుదగ్గరనుండి పూనుగొండకు కావిళ్ళలోగాని, నెత్తిపైగాని మోసి తేవాలి. త్రోవలో కామారంలో మరొక మిలిటరీ క్యాంపు వుంది. ఏమాత్రం అలికిడి తగిలినా మందుగుండు సామాగ్రి పోవటమే కాదు; 22 మంది కోయ వలంటీర్లు ఆహుతైపోతారు.

కాని ఆ వీరులు జంకలేదు. 4 రోజులలో 2 పర్యాయాలు తిరిగి ఆ మందుగుండు సామాగ్రినంతటినీ డైనమైట్లతో సహా పూనుగొండకు చేర్చటం జరిగింది.

ఏరియా కమిటీ స్వాధీనంలోవున్న తుపాకుల స్టాకునుకూడా వీరితోనే మోయించి అదే ప్రాంతంలో భద్రం చేయడం జరిగింది.

కొంతకాలానికీ పూనుగొండ ప్రాంతంలో మానుకోటఏరియా కమిటీ కేంద్రం వున్నట్లు శత్రువు పసిగట్టాడు. కామారం క్యాంపు మిలిటరీ 5 రోజులలో 4 పర్యాయాలు పూనుకొండ గ్రామంపై దాడిచేసి ప్రజలపై అనేక అత్యాచారాలు గావించారు. కోళ్లు,మేకలూ కొల్లగొట్టుకుపోయారు అయినా కేంద్రం ఎక్కడ వున్నదో ఎవరూ చెప్పలేదు.

కామ్రేడ్ సమ్మయ్య ధీరోదాత్తత

4వ దాడిలో మిలిటరీ విచక్షణా రహితంగా స్త్రీలను కూడా కొట్టటమేగాక సమ్మక్క అనే యువతిపై అత్యాచారం గావించారు. చివరకు ఆమె భయపడి, తనకు తెలియదనీ, పెణక సమ్మయ్య అనే అతనికి తెలియవచ్చుననీ చెప్పింది. మిలిటరీ పెణక సమ్మయ్యను పట్టుకొని గొడ్డును బాదినట్లు బాదారు. చివరకాతడు తనకు తెలియదనీ, ఒక మడుగువద్ద ఉంటారని జనం అనుకుంటూ వుంటారనీ, ఆ మడుగుదగ్గరకు తీసుకుపోతాననీ అన్నాడు.

మిలటరీ గ్రామంమీద దాడిచేయగానే, పాలకై రోజూ వూరిలోకి వచ్చే దళ సభ్యులను వూరిలోకి రావద్దని ప్రజలు కబురు పంపటం జరిగింది కాబట్టి మేము వూరికి దూరంగా అడవిలోకూర్చొని చూస్తూవుండటం జరిగింది పాలతో ఒకరిని పంపి సమ్మక్కపై జరిగిన అత్యాచారాలను తెలియజేశారు. సమ్మయ్యతో మిలిటరీ మడుగు దగ్గరకు వస్తున్నట్లు తిరిగి కబురు పంపాము వెంటనే కేంద్రానికి వెళ్ళి వున్న గుడిసెను తగులబెట్టి రికార్డునూ, సామగ్రినీ క్షేమంగా మరొక ప్రాంతానికి తర్లించడం జరిగింది

మడుగు దగ్గరకు మిలిటరీ వచ్చుసరికి బూడిద, పొగ, ఇంకా పూర్తిగా ఆరిపోని కొరువులు మాత్రం కన్పడ్డాయి.

ఆగ్రహోదగ్రులైన మిలిటరీ సమ్మయ్యను గ్రామంలోకి ఈడ్చుకువచ్చి ప్రజల సమక్షంతో అతనిని కాల్చి వేశారు.

పెణక సమ్మయ్య కమ్యూనిస్టు పార్టీసభ్యుడు, వలంటీరు,పార్టీ

కాపాడటంలో ఆ మహావీరుడు ప్రాణం బలిదానం గావించాడు.

సమ్మయ్యను హత్యచేసిన మరుక్షణం మిలిటరీ గ్రామంలోని ప్రతి యింటికీ చిచ్చుపెట్టింది. ఒక గంటలో సుమారు 100 యిండ్లకు పైగా వున్న గ్రామం శ్మశానవాటికగా తయారైంది.

పశువులమందను తోలుకుపోయినట్లు పూనుగొండ ప్రజలనూ, వారి పశువులనూ మిలిటరీ 20 మైళ్ళ దూరానవున్న పాఖాలచెర్వు వద్దకు తీసుకుపోయి, కాన్సెన్ట్రేషను క్యాంపును ఏర్పర్చింది.

అదే నేటి అశోక్‌నగర్.

సమ్మయ్య కాల్చివేయబడ్డాడు గ్రామం భస్మీభూతం గావింపబడింది; తాము దూరప్రాంతాలకు, కట్టుగుడ్డలతో తర్లించబడ్డారు. అయినా, ఒక్క వ్యక్తికూడా మందుగుండు, తుపాకుల ఆచూకీని మిలిటరీకి చెప్పలేదు తాము నాశనమైనా తమకొక నూతన వెలుగును, కొత్త జీవితాన్ని చూపించిన కమ్యూనిస్టుపార్టీకి ద్రోహం చేయదలచుకోలేదు

ఆనాడు పట్టుబడి, ఒక లాఠీ మీదపడగానే బట్టలు తడుపుకొని రహస్య స్థావరాలన్నిటినీ బయటపెట్టిన కొందరు నాయకులతో, ఈనాడు పట్టుబడి, ఒక్క లాఠీకూడా మీదపడకముందే రహస్య స్థావరాల గూర్చి, రహస్య కార్యకలాపాలగూర్చి, పోలీసులకు పేజీలకు పేజీలు రిపోర్టులు వ్రాసి యిచ్చిన 'విప్లవ' నాయకులతో మన కథలోని పూనుగొండ వీర ప్రజానీకాన్ని పోల్చిచూడండి.

ఉత్తరకుమారులోకరు! అభిమన్యు కుమారులొకరు!

ఈనాటికీ పూనుగొండ ప్రజలు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన సంఘటితమై పనిజేస్తూనే వున్నారు

చదవండి! చదివించండి!!

పీడిత ప్రజల బాధలకు.... గాధలకు అద్దంపట్టి మార్గం చూపే విజ్ఞాన వెలుగులు విరజిమ్మే.... సాహితీ సౌరభాలు గుబాళించే

'గోర్కీ కథలు'

తెలుగుతనం ఉట్టిపడే కేశవరెడ్డిగారి దీటయిన అనువాదం
ప్రజాశక్తి, జయశ్రీ, ప్రజా సాహితి పత్రికలలో
ధారావాహికంగా ప్రచురితమైన కథలు
పుస్తక రూపంలో వస్తున్నాయి

మీ కాపీ రిజర్వ్ చేసుకొనండి!

వెల రు. 5-00

మేనేజరు
ఐక్య ఉపాధ్యాయ ప్రచురణలు
పాలపర్తివారి వీధి, విజయవాడ-2

దేవరుప్పుల పోరాటం

- శ్రీ కె. కృష్ణమూర్తి

నైజాం ప్రభుత్వం తెలంగాణా ప్రజల పోరాటాన్ని అణచడానికి మార్షల్లా ప్రకటించింది. ప్రజా ఉద్యమానికి కేంద్రాలయిన గ్రామాలపై పెద్దఎత్తున పోలీసు దాడులు ప్రారంభమైనాయి పాత సూర్యాపేట, బాలెంలతోపాటు దేవరుప్పుల గ్రామంపై అర్ధరాత్రి దాడి జరిగింది. వెంటనే గ్రామం మధ్యలోని సంఘ ఆఫీసుపైనున్న ఢంకాదెబ్బ మ్రోగడంతో ప్రజలంతా గ్రామానికి ఏదో ఆపద సంభవించినదని మేల్కొన్నారు యువకులు, యువతులు, కర్రలు, వడిసెలలు, రోకటిబండలు చేతపుచ్చుకొని తమ గ్రామాన్ని చుట్టివేసిన నైజాం సాయుధ బలగాన్ని గ్రామంలోనికి ప్రవేశించకుండా రిప్పవమని వడిసెల రాళ్ళ వర్షం కురిపిస్తున్నారు. తెల్లవార్లు గ్రామంలోకి సైనికులు ప్రవేశించకుండా నిలవేశారు ప్రక్కపల్లెల యువకులు వడిసెలలతో రాళ్లు విసురుతూ వెనకవైపునుంచి దాడిచేశారు. సైనికుల కాల్పులకు వెనక నుండి వచ్చిన యువకులు నేలకొరిగారు

ఆ మరుక్షణమే చుట్టుప్రాంతాలకు దేవరుప్పుల గ్రామంపై జరిగిన దాడి వర్తమానం అందిన వెంటనే రామన్నపేట తాలూకా కోటమర్తి, అడ్డగూడూరు, పడిశాల, బుజులాపురం, అనాజుపురం, దాగారం, పాటిమట్ల, రాపాక, కపరాయిపల్లి, గుండాల, చిర్రగూడూరు, తాటిపాముల, జానకాపురం, వెల్దెసి, మనిమిద్దె, గురజాల మొదలగు గ్రామాల నుండి మూడు వేలమంది వాలంటీర్లు కర్రలు, వడిసెలలతో బయలుదేరారు.

మహాజన ప్రవాహం వేవేగ కదిలింది

కొండూరు గ్రామం చేరేసరికి రాత్రి అయినది. ఆ గ్రామంలో దాదాపు నాలుగు బస్తాల బియ్యం వంట చేశారు. భోజనాలు పెట్టారు. మరునాటి ఉదయమే ప్రవాహంలాగా ఈ మహాజనం దేవరుప్పుల గ్రామానికి కదిలింది దారిలో నడుస్తూ కొమ్ము సైగతో చుట్టివేయడం శత్రు కాల్పులలో బోర్లపడు తప్పుకునే పద్ధతి వగైరాచేస్తూ ముందుకు సాగారు అప్పటికే ఒక గుంపు దేవరుప్పుల గ్రామంపై దాడిచేసి, ఆ గ్రామస్థులను నానా బాధలుపెట్టి పట్టుకెళ్ళి మొండ్రాయి క్యాంపులో పెట్టిన దేవరుప్పుల కార్యకర్తలను, విడిపించుకొనడానికి ఆ క్యాంపుపై దాడిచేశారు ఆ క్యాంపు చుట్టివేసిన జనాన్ని కాల్పులు కాల్చి తరిమారు. ఆ జనం తిరిగివస్తూ ఈ జనప్రవాహంతో కదిలింది. అంతా దేవరుప్పుల గ్రామం చేరేసరికి జనగామ తాలూకాలో ఆ చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు రెండు మూడు వేలమంది సమీకృతులై ఉన్నారు. అంతా ఒకచోట కలిసేసరికి వూరి ప్రక్క వాగు ఒక పెద్ద ప్రజల ప్రవాహంగా మారింది. ఆ జనం దేవరుప్పులగ్రామంలో వూరేగింపు తీశారు. వూళ్లోని వీధులన్నీ తిరిగారు వూరిబయట జనం ఇంకా మిగిలేవున్నారు ఊరేగింపు ఎటూ నడవడానికి గ్రామ వీధుల్లో చోటే లేదు. ఎక్కడి వారక్కడే నిలబడి నినాదాలీయాల్సి

వచ్చింది బయటనుండి వచ్చిన వేలాది వలంటీర్లను, జనాన్ని చూచి దేవరుప్పుల గ్రామప్రజలు తమపై జరిగినదాడి బీభత్సాన్నే మరచి పోయారు. ఎక్కడలేని నూతనోత్సాహంతో చాలా పెద్ద మొత్తం ధాన్యాన్ని ప్రోగుచేసి వంటలుచేసి రాసులు పోశారు. ఇంటింట వంటలు చేశారు అవి వచ్చిన జనానికిఅందరికీ సరిపెట్టేందుకు ఎలాగోసాధ్యమైంది. వచ్చినజనం వూరేగింపుతో సంతృప్తిచెందలేదు. మొండ్రాయి క్యాంపుపైబడి దేవరుప్పుల నుంచి పట్టుకెళ్ళిన రైతులను కార్యకర్తలను విడిపించు కొనడానికి దాడిచేద్దామని పట్టుబట్టారు. కేవలం వడిసెలలతో సాయుధులపై దాడి ఎలా సాధ్యమని ఎంత చెప్పినా ముందువరస చావగా వెనక వరసపై పడతామంటూ పట్టు బట్టారు. అప్పుడు సాయుధులతో ప్రతిఘటించడానికి కావలసిన సన్నాహాలు, ఇతర విషయాలు, ఎన్నో వివరాలు చెప్పి అచ్చటనున్న ముఖ్య బాధ్యులమంతా చాలా కష్టంగా ప్రజలను కాపాడటమైనది. ఈ పోరాటంలో సాయుధులతో ప్రతిఘటించుటకై ప్రత్యేక శిక్షణ పొందాలనే వాంఛ రైతు కూలి బిడ్డలలో ప్రబల సాగింది.

శాలిగౌరారం పోలీసు నాకాపై దాడి

నైజాం రజాకారు గుంపులు పోలీసుసహాయంతో గ్రామాలపై వుధృతంగా దాడులు చేస్తున్న మొదటి రోజులవి రైతు, కూలి బిడ్డలు రజాకర్లపైశాంక దాడుల నుండి, దొమ్మీల నుండి, తమ ధన, మాన, ప్రాణాలను కాపాడుకోవడానికి సాయుధంగా ప్రతి ఘటించడానికి శిక్షణ పొందుతున్న రోజులవి. దళాలు ఏర్పడుతున్న మొదటి రోజులు.

శాలిగౌరారం పోలీస్ నాకాలో 8 మంది పోలీసులు, హెడ్ కానిస్టేబుల్ ఉన్నారు. చుట్టుపట్ల గ్రామాల ప్రజల్ని ఆ నాకా పోలీ సులు నానా బాధలు పెడుతున్నారు. అచటకూడ ఒక రజాకారు క్యాంపు పెట్టడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో ఆ చుట్టుపట్ల ప్రాంత గ్రామాల నుండి దళాలకు తోడుగా 6, 7 వందల వలంటీర్లు సమీకరించబడ్డారు. అంతా చప్పట్లతో నినాదాలు చేస్తూ, ఆ నాకాపై దాడిచేయ కదిలారు. దళాలు దాడికి రావడంచూచి పోలీసులు నాకాను చి పారిపోయారు దళాలు వెళ్ళి ఆ నాకాలోనున్న పోలీసు డ్రస్సులు దాదాపు ఒక బండి నిండా స్వాధీన పర్చుకొని అనాకాను తగులబెట్టివేశారు దళాలకు సరిపోను డ్రస్సులు లభ్యమైనాయి. తెలంగాణా ప్రజా పోరాటంలో పోలీసు నాకాపై దాడిచేసి పోలీసు డ్రస్సులు స్వాధీన పర్చుకొని నాకా తగులబెట్టి ఆ గ్రామంలో పోలీసు గూడు లేకుండా చేయడం యిదే మొదటిది దీని ప్రభావం చాలా దూరం వరకు పడింది.

మూలరేగడి పోరాటం

నైజాం రజాకార్లు తమ దాడులను ఉధృతంచేస్తూ, క్యాంపులను అధికం చేస్తున్న రోజులవి. మోతుకూరు గడ్డ అమీను 'అజీజుద్దీన్' సాయుధ పోలీసు రజాకారు మూకలతో మన ఉద్యమానికి బలమైన కేంద్రమగు అడ్డగూడూరుపై దాడిచేసి, ప్రజలను భయ భయకంపితుల చేసి అచ్చట రజాకారు క్యాంపు నేర్పరచడానికై సాయుధ పోలీసులతో తిష్టవేశాడు ఈ సమాచారం వెంటనే దళాలకు ప్రజలు చేరవేశారు వెంటనే ప్రాథమిక దళలో ఏర్పడియున్న దళా లకు తోడుగా బుజులాపురం, వాటిమట్ల, పొంచెడు, దాచారం, అనాజు పురం, రామాజాపురం, కొత్తపల్లి, మనిమద్దె, గురజాల, ఆదింపేట, వెల్లేవు, సింగారం, ధర్మారం, లక్ష్మీదేవికాలువ, కోటి... గ్రామాల నుండి 1500 మంది వలంటీర్లు కబురందించిన వెంటనే వడిసెలలు, కర్రలతో దళాలకు తోడుగా చేరారు.

ఆదింపేటలో సమీకృతులై బాజాకొమ్ములతో గూడ శాలి. గౌరారం పోలీసు నాకామీదికి దాడి వెళ్ళిన రీతిగా దాడికి కదిలారు అడ్డగూడూరు కు అరమైలు దూరములోనున్న శివారుపల్లెయగు కమ్మ గూడెం చేరేసరికి రాత్రి అయింది చుట్టూ కావలా పెట్టుకొని దళము, వలంటీర్ల సమూహం గ్రామంలో నిద్రపోయారు. సరిగా 4గంటలకు తెల్లవారు ముందు గడ్డంఅమీన్ తన సాయుధ గుంపుతో దాడికొచ్చాడు. కావలావున్న జనం కనిపెట్టి వెంటనే కమ్మగూడెం వీధుల్లో, ఇండ్లలో పడుకొనియున్న దళాన్ని, వలంటీర్లను 'శత్రువు వచ్చే' అంటూ లేపారు.

కన్నెబోయిన సాయన్న సింహ గర్జన

ఆదింపేట కన్నెబోయిన సాయన్న అనే రైతు తన లాఠీ నందు కొని వలంటీర్ల ముందు శ్రేణిలో పరిగెత్తాడు. అతను తన ఇంటి నుండి దాడికి వెళ్ళే సమయములో తన భార్య అన్నము పెట్టి నప్పుడు, 'ఈసారి రజాకారు పోలీస్ కిరాతకులను, నా శక్తినంతా ఒడ్డి ఒకరిద్దరినైనా హతమార్చకుండా ఉండ'నని శపథము చేస్తూ చెప్పాడు ఆయన యింకా ఒకటి, రెండు అంగలు ముందుకు వేయ గలిగితే తప్పకుండా సాయుధ రజాకారు పోలీసు దుండగులను ఒక రిద్దరినైనా నేలకూల్చేవాడు. ఇంతలోనే రైఫిలు గురిపెట్టి పేల్చు చున్నా పైబడి ముందుకు సాగుతూనే ఉన్నాడు నరహంతక నైజాం పోలీసు తుపాకి గుండు ఆ వీరుని నొసటినుండి దూసుకు పోయి ది సంఘానికిజై అంటూ 6 అడుగుల ఎత్తు, మంచి బలశాలియైన ఆ వీరుడు గర్జిస్తూ పడిపోయాడు మరొక దెబ్బకు పొడిచెటి లింగయ్య అను యువకుని పొట్టలోని ప్రేగులన్నీ వచ్చినేలకూలి మృతిజెందాడు

గెరిల్లాలచే ఏడుగురు రజాకార్ల హతం

దానితో వాలంటీరుజనము వెనుతిరగవలసి వచ్చింది. ఇంతలో నిద్రనుండి లేచిన రైతు గెరిల్లాలు చూచేసరికి వలంటీరులంతా తప్పు కుంటున్నారు.

వెంటనే ఆ ప్రాంతందళ నాయకుడు ఈ పరిస్థితిలో ప్రాథమిక దళలోనున్న దళము వెనుకడుగు వేసినా ముందుకెళ్ళి తన చేతిలో నున్న 'ట్వెల్'తీసి ఎదురుకాల్పులు చేయ బూనగా శత్రువులు రైఫిల్ గుండ్ల వర్షము కురిపించ సాగారు ప్రక్కనే వున్న రాళ్ళగడ్డిల దొడ్డిమాటున 'ట్వెల్' బోరుతో ముందుకు వస్తున్న నైజాం పోలీస్ రజాకర్ మూకలపై కాల్చగా, ఆ గుంపులో ఏడుగురు అక్కడికక్కడే నేల కూలారు ఆ కారు చీకటిలో పడిపోయిన, గాయపడిన వారిని తీసికొని పోలీస్ రజాకారు మూక పారిపోయింది.

కాల్పులు ఆగిపోవడంతో నలువైపుల పరికించిచూచి ఇటు కాల్పులలో పడిపోయిన వారిని పరికించగా కన్నెబోయిన సాయన్న నుదిటి నుండి రక్తము ధారాపాతంగా ప్రవహిస్తున్నది. గురకలు వేస్తూ తల్లడిల్లుతున్నారు. పొడిచెటి లింగయ్య ప్రేవులు బయట పడి మరణించి యున్నాడు.

వెంటనే అందుబాటులోనున్న దళ సభ్యుణ్ణి గ్రామం బయటకి వెళ్ళియున్న వాలంటీర్ జనాన్ని వెనక్కు తీసుకు

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

11వ మహాసభకు విచ్చేసే ప్రతినిధులకు

మా విప్లవ శుభాకాంక్షలు

PHONES : Office : 83
Res : 84

MANAGING PARTNER :

G. Venkata Subbaiah

THE TOBACCO TRADING CO.,

TANGUTUR - 523 274

PRAKASAM (Dt.)

ఆలేరు బాహాబాహీ పోరాటం

—శ్రీ సి. యాదగిరిరావు

అప్పుడే మేల్కొన్నాను. కండ్లు తుడుచుకొని నలువైపులా పరికించాను అంతా నవ్యగానే వుంది. దళం గాఢనిద్రలో వుంది. కొద్దిగా చిబ్బగావుండి పదిగజాల దూరంలో వున్న స్థలంలో సెంట్రీ మాత్రం మెలకువతో వున్నాడు

ఆకాశం నిర్మలంగా వుంది చీకటిరాత్రిలో కూడా నక్షత్రాల వెలుగుకు నా చుట్టూ యాభై గజాల దూరం స్పష్టంగా చూడగలుగుతున్నాను వర్షాకాలంలో వంపు నీరుపారిన చెల్కాలో చిన్న ఇసక వాగు – ఒకచోట వెడల్పు, మరొకచోట యిరుకుగా ఏటవాలుతో కొంతదూరం తెల్లగా కన్పించుతూ వుంది.

ఈ ఇసక వెడల్పున్నచోట అడ్డగా, యిరుకుగా వున్నచోట నిలువుగా దళసభ్యులు ఇసకచూచుకొని పడుకొనివున్నారు ఇసకలో పడక మెత్తగా ఉండడమే కాక బట్టలు మాయవని, పురుగు పూచీ ఇసుకలోకి రావని దళాలు సాధారణంగా చెల్కాలలోని వాగులను తమ పడకలకు ఉపయోగించుకునేవారు కొందరు పక్కకు తువ్వాలు లాంటి గుడ్డలు వేసుకున్నారు కొందరు వట్టి ఇసకలో పడుకొని సంచులు నెత్తికింద పెట్టుకున్నారు. కొందరు నిదురలో కూడా తుపాకిపై చేయివుంచారు. మరికొందరు తమ పొట్టకు ఆనించుకొని పైనుంచి చేయివేసి నిదురపోతున్నారు నేను తుపాకి (రైఫిల్) రెండు తొడలపై అడ్డంగాపెట్టి కూర్చున్నా. మాదళంలో ఒక స్టెన్‌గన్, ఒక గ్రైడర్, రెండు బోర్ తుపాకులు, రెండు గ్రెనేడ్లు – తతిమ్మావి నాటు తుపాకులున్నవి.

ఇవి శత్రువు సమీపమునకు వచ్చినప్పుడు మరియు ఎదురు దాడికి బ్రహ్మాండంగా పనిచేస్తాయి. దూరంనుండి శత్రువును దెబ్బ కొట్టి తప్పుకొనుటకు రైఫిల్ ఉపయోగం అవసరం ఎంతో ఉంది. బస్మెర మఖెదారువద్ద లాగుకున్న రైఫిల్ మాంచెస్టర్ గార్డియను అనునది మా దళంకు ఉన్న కొరతను తీర్చింది. కాని ఈ రైఫిల్ తూటాలు 90 మాత్రమే దొరికినవి. ఇవి ఖర్చుపెడితే తిరిగి దొరకడం కష్టమని తేలింది కనుక జాగ్రత్తగా వాడాలని ఆ రైఫిల్‌ను నా చేతిలో ఉంచుకున్నాను. దీనికి దూరమునుబట్టి గురిచూసే గేజుకు ఒక చిన్న దూరదర్శిని అద్దం కూడా అమర్చి ఉండటం, మా దళానికి రైఫిల్‌పై ప్రత్యేక అభిమానానికి కారణం అయింది.

అంతకు 3, 4 రోజుల క్రితమే ఈ రైఫిల్ వచ్చింది. వచ్చినప్పటినుండి శత్రువుతో పోరాటము తటస్థపడలేదు. ఈ రోజు తెల్లవారకముందే ఆలేరు సమీపానికి మా దళం చేరవలసివుంది. ఆలేరులో ఒక పోలీసు క్యాంపు తిష్టవేసి వుంది. కల్లు గీయించుతూ పన్నులు వసూళ్లు ఈ క్యాంపు సాయంతో ప్రభుత్వము సాగించుతూవుంది. దీనిని బంద్ చేయించాలని పార్టీ కమిటీ నిర్ణయించింది.

ఈ నిర్ణయానుసారం ఆ చీకట్లో మా దళం బయలుదేరవలసి ఉంది. టైం ఎంత అయిందో తెలియదు. మా దళానికి ఉన్న ఓకే ఒక రిస్టు వాచి సెంట్రీ వద్ద ఉంది.

నేను లేచినిల్చుని రైఫిల్ భుజానికి వేసుకుంటూ కావలా కామ్రేడ్ వద్దకి వెళ్ళి మెల్లగా టైమ్ అడిగాను. ఆ కామ్రేడ్ మూడు అయివుంటుందని అన్నాడు. వాచ్ తీసికొని చూడగా కన్పించలేదు. నా ఒడిలో వాచ్ పెట్టి టార్చిలైటును డయల్‌పైకి ఫోకస్ చేసినాను. అప్పుడు స్పష్టంగా 3 గంటలు చూపించుతూవుంది.

"కామ్రేడ్స్! లేవండి, తెల్లవారకముందువెళ్ళాలి." పడుకున్న వారికి దగ్గరగావెళ్ళి చెప్పాను. మా దళంలోని వారంతా 24 సంవత్సరాలు, అంతకు తక్కువ వయస్సు గలవారే. లేచి కూర్చున్నాక 2, 3 నిముషాలు నిద్రమత్తు వదలేదికాదు. లేచి సంచులు తుపాకులు భుజాలకు తగిలించుకున్నారు.

మా దళానికి ఇద్దరు కొరియర్సు ఉండేవారు. ఒకరు ఎల్లప్పుడు దళంతో ఉండేవారు: మరొకరికి బయట వార్తలు, ఉత్తర ప్రత్యుత్తరాలు తేవడం, తీసుకొనిపోవడం పనిగా ఉండేది దళంలో ఉన్నవారు వార్తలు తేవడమేకాక దళంకు కొంతదూరం ముందర నడిచేవారు.

'కామ్రేడ్స్ మనం ఆలేరు గ్రామం వద్దకి చేరాలి. త్రోవలో ఒకరోడ్డును, రైలుబాటను దాటవలసిఉంది. కనుక మనం నిశ్శబ్దంగా నడవాలని అనగానే దళం నడక ప్రారంభించింది. రోడ్డు 50గజాల దూరం ఉందనగా కొరియర్ మమ్ములను ఆగమని సంకేతమిచ్చి తను ఒక్కడే రోడ్డుదాకావెళ్ళి తిరిగివచ్చి మమ్ముల రమ్మని సైగచేశాడు రోడ్డుదాటి అలానే రైలుమార్గం వద్ద కూడా జాగ్రత్తగా దాటి శాయగూడెం వద్దకి దళం చేరింది. నిర్ణయానుసారం భువనగిరి దళం మాతో చేరలేదు. ఇద్దరు కామ్రేడ్స్ నాటు తుపాకులతో వచ్చి మాతో కలిశారు. దళం ఆలేరు తాటివనంలోకి ప్రవేశించింది. కలాలీలనందరినీ ప్రోగుచేసి 'నిజాం ప్రభువును గద్దె దింపుటకు ప్రజలంతా తెగించి పోట్లాడుతుంటే మీరు కల్లుగీతగీసి పన్నులు

రండి. రజాకార్లు పారిపోయారని తెలుపుటకు పంపగా కొందరు మాత్రమేవచ్చారు. పడియున్న శవాన్ని, కన్నెబోయిన శాయన్నను ఎత్తుకవచ్చి ఒక రైతు యింటిలోని చొప్పగాడిపై పడుకోబెట్టి కొన్ని పాలు నోటిలోపోస్తుండగా తెల్లవారుతున్నసమయంలో తిరిగి పోలీస్, రజాకార్‌మూక పళ్ళెచుట్టివేస్తూ దాడికివచ్చింది ఈ సంగతి కనిపెట్టి ఒకగంట ఆ మూక ముందుకు అడుగువేయకుండ ఎదురు కాల్పులతో నిలవేయడం జరిగింది శత్రువు రైఫిల్ పేల్చగా మమ్ముదాటి మా వెనక ఒక ఫర్లాంగు దూరంలోనున్న ఒక ఇంటి ధాన్యపు గుమ్మిలో నుండి గుండు దూసుకుపోయి దాని వెనుకనున్న ఒక నిర్భాగ్యుడు నోరులేని(ఎడ్డివాని) –తొడలోనుండి దూసుకుపోయింది. అతడు కేకలువేస్తూ విలవిల తన్నుకొన్నాడు అప్పుడు దళము ఎదురు దాడి చేయజాలమని ఎంచి క్రమంగా వెనుకకు తగ్గాల్సివచ్చింది దళం వెనుకకుపోయిన తర్వాత ఒక గంటకు అరచేతిలో ప్రాణాలుపెట్టుకొని ఆ నైజాం సాయుధమూక గ్రామములోకి ప్రవేశించింది. వెంటనే కొనప్రాణాలతో ఉన్న కన్నెబోయిన సాయన్న పొట్టలో బైనెట్‌తో పొడిచి చంపారు. ఆ యిద్దరి వీరుల శవాలను ఆ రైతులతో మోయించుకువెళ్ళి అడ్డగూడూరు సమీపంలో పూడ్చించారు. ఆరోజే పోలీసు దళం కాల్పుల్లో ముగ్గురు చనిపోయారని నల్గురు తీవ్రంగా గాయపడ్డారని వార్త అంతటా వ్యాపించింది

ఇద్దరు వీరులను కోల్పోయినా ప్రజల మనోనిబ్బరము చెదరలేదు శత్రువును దారుణకాచి కొట్టాలనేదీక్ష దళంలో పెరిగింది

* * *

పాదాలకు రక్షణ



పీపుల్సు పాదరక్షలు

ప్రశస్తమైన పాద రక్షలకు; నాణ్యమైన, నాజూకైన రకాలకు; చిరకాల మన్నికకు పీపుల్సు షూ కంపెని వారి జోళ్ళు.

మీరు మెచ్చే, మీకు నచ్చే, మీ ఎన్నికకు పనికివచ్చే పెక్కు రకాలలో మీ అభిరుచికి సరిపోయే, మీ పాదాలకు శోభను తెచ్చే అందమైన జోళ్ళకు నిలయం పీపుల్సు షూ కంపెని వారి బ్రాంచీల వలయం.

(ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ముఖ్య పట్టణాలలో మా షోరూంలు కలవు)

ఇట్లు

మీ ఆదరాభిమానములు చూరగొన్న

పీపుల్సు షూ కంపెని

హెడ్డాఫీసు: విజయవాడ-3

ఫోన్ నెం: 77664.

యిస్తున్నారని, ఇది కూడదని, వారికి నచ్చచెప్పడం జరిగింది. ఇకముందు గియమని, పన్నులు చెల్లించమని హామీ యిచ్చారు. అలాంటపుడు మోకులు, ముస్తాదులు యివ్వమని అడిగి వాటిని పనికిరాకుండా చేశాం. కొందరితో తాళ్లు ఎక్కించి గెలలు కోయించడం జరిగింది. ఈపని ఒకవైపు సాగుతూవుండగా ఉత్తరం వైపున ఉంచిన కావలాకామ్రేడ్ దగ్గరకివెళ్ళాను ఆలేరు గ్రామం అటే ఉంది. కనుక శత్రువువస్తే అటునుండేవస్తాడు కనుక ఆ పరిసరాలు చూడాలని అటువైపు నడిచి వెళ్ళాను సెంట్రీకి ఒక వందగజాల దూరంలో ఆలేరుగ్రామం చివర ఇండ్లు, కనిపించుతూ ఉన్నాయి. గ్రామంలో పోలీసుక్యాంపు వుండగా అంతచేరువలోకి ఉదయం 8 గంటల సమయంలో వెళ్ళడం తెలివితక్కువ అవుతుంది. శత్రువు మొండిగోడల చాటునుండి కాల్పులుసాగించితే మాకురక్షణసరిగాఉండదు.తాటిబొత్తల చాటుచేసికోవాల్సి వుంటుంది. ఏ కొద్ది నల్లతాళ్ళులాగ ఉన్నవితప్ప తతిమ్మావి బొత్తలు. వీటినుండి తుపాకిగుండ్లు అవలీలగా దూసుకుపోతాయి. కనుక ఇవి రక్షణకుఉపయోగంకావు. కనుక అట్టే ఆలస్యం చేయకుండా దక్షిణంవైపు దళంపోయి సెంట్రీని 200గజాలు వెనక్కి పిలిచి, కార్యక్రమము ముగించుకొని శాయిగూడెం చేరినాము. దళం టీ త్రాగి ప్రయాణానికి సిద్ధమౌతుండగా పోలీసుదళం వస్తూవుందని సెంట్రీ పరుగిడుతూవచ్చి చెప్పినాడు. ఊరి వెలుపల ఎదిరించాలని, ఊరిలో వద్దని, మనకు అనుకూల స్థలం వచ్చేవరకు శత్రువును వెంటాడనీయాలని, ఎలాటి కాల్పులు మొదటచేయరాదని, తెల్పినాను. గ్రామంలోవుండి పోరాడాలని, అలాచేయకపోతే మనము పిరికివారమని ప్రజలు భావిస్తారని ఒక కామ్రేడ్ అన్నాడు అప్పటికే రేణుకుంట్ల పోరాటం నుండి గుణపాఠంగా పార్టీ ఒకలేఖ పంపింది. గ్రామాల్లో బురుజులపై వుండి పొజిషనల్ వార్‌ఫేర్ (నిలబడి బాహ్య యుద్ధం)కు దిగరాదని, మనదళాలను చక్రబంధంలో ఇరుక్కోకుండా చూడాలని, యిరుక్కుంటే విడిపించగల అదనపు దళాలు మనకు లేవుకనుక కొట్టి తప్పుకోగల చాటుమాటు యుద్ధ (గొరిల్లా) తంత్రమును మరచిపోరాదని ఖచ్చితంగా చెప్పబడింది. యీ విషయం ఆ కామ్రేడ్ దృష్టికి తీసుకవచ్చినాను.

గ్రామంలో ఉండి ఎదిరించవద్దని, ఒక పోలీసు చచ్చినా వూరు మొత్తాన్ని తగులబెడుతారని గ్రామం వెలుపల పోట్లాడమని గ్రామస్తుల్లో ఒకరు కోరినారు. దళం గ్రామం బయటకి నడచింది. పోలీసు మమ్మువెంటాడుతూనే ఉంది. కొంతదూరం వెళ్ళాక ఒక రాతిదొడ్డి రక్షణకు అనువుగా తుపాకులు పెట్టి కాల్చుటకు వీలుగా గూళ్ళుకలది కన్పించగానే కొందరు దళ సభ్యులు దళ నాయకుని సూచనలమేరకు దొడ్డిలోకి ప్రవేశించినారు. మరి కొందరు చెట్ల రక్షణగా నిల్చున్నారు.

ఆ దొడ్డివెంటే వరిపొలం కరిగట్టు చేయబడుతూ ఉంది. కొందరు స్త్రీలు నారు పీకుతున్నారు. కొందరు నాటువేస్తున్నారు. కొందరు మగకూలీలు నాగండ్లు దున్నుతున్నారు. మరికొందరు నారు కావళ్ళు మోస్తున్నారు. వారందరిని ఉత్తరంవైపు వెళ్ళిపొమ్మని, నాగండ్లను కూడా అటువైపే కొట్టమని, లేకుంటే కాల్పుల్లో యిరుక్కొని చచ్చిపోయే ప్రమాదముందని దగ్గిరగావెళ్ళి గట్టిగా చెప్పినాము. పోలీసువారి రాకచూచిన కూలీలు చిందర వందరగా పరుగులు పెడుతూ అచ్చటచ్చటే తిరుగసాగినారు. నాగండ్లు దూరంకొట్టబడలేదు. శత్రువు సమీపించుతున్నాడు. మేం కాలిస్తే శత్రువు ముందుకు రాలేడు. కాని పిచ్చిపిచ్చిగా కాల్పులు సాగిస్తాడు. మా మధ్య పోలీసు మధ్య కాల్పుల్లో ఆడ, మగ కూలీలకు, నాగలి పశువులకు ప్రాణ నష్టం తప్పదు. మేం ప్రజలకు నష్టం జరగకుండా జాగ్రత్త పడగలం కాని శత్రువు నేరుగా ప్రజలకు గురిపెట్టి కాలుస్తాడు. కనుక అచటనుండి మరొక ప్రదేశానికి, మనకు అనుకూలమైన ప్రదేశానికి శత్రువును తీసుకుపోవాలి.

కొంతదూరం తర్వాత శత్రువులు మమ్మ తరిమి వేసినామని భావించి నిలబడిపోయారు. ఒక నాటు తుపాకి పేల్చమనిఒకకామ్రేడ్ చెప్పటం, వెంటనే పేలడం జరిగిపోయింది. మేముపారిపోవడంలేదని పోరాటానికి సిద్ధమని శత్రువుకు ఇదిసిగ్నల్. దీనితో శత్రుమూక కోపంతో తరుముతూవస్తున్నది. మాదళం కొరియర్‌తో సహా 15 మందికి మించలేము. శత్రువులు 40 మంది రైఫిల్స్‌తో కావల్సినన్ని గుళ్ళతో వెంటాడుతున్నారు.

కొంత దూరం పోయాక శారాజిపేట గడ్డ (మైదానం) వచ్చినది : 1949లో ఈ స్థలంలో బ్రిటిష్ సైన్యపు గుడారాలుండేవట. చెట్టు చేమ ఏదీ లేదు. మూత్రాలు పోయుటకు కట్టిన ఒకటి రెండు సిమెంటు కట్టడాలు చిన్న అరుగుల మాదిరివి ఉన్నవి వాటి ప్రక్కనే ఒక పెద్ద గొయ్యి ఉంది. ఆ గోతిలో దళం అంతా రక్షణ తీసుకొనుటకు వీలుంది. నేను, ఉపకమాండర్, మరిద్దరు కామ్రేడ్స్‌ఆసిమెంటు అరుగుల చాటున రక్షణ తీసికున్నాము.

పోలీసు దళం మమ్ముల వెంటాడటం మాని రెండు దళాలుగా చీలి ఒక దళం పడుకొని మాపై కాల్పులు ప్రారంభించింది. రెండవ దళం దక్షిణం వైపునుండి తూర్పు దిశకు నడుస్తూ మా వెనకతట్టుకు నడుస్తూ ఉంది.

శత్రువు మమ్మ చక్రబంధంలో యిరికించాలని చూస్తున్నారని మేము అర్థం చేసుకున్నాము. ఆలేరునుండి జీడికల్లు వెళ్ళే రోడ్డుపై ఒక లారీ పోలీసును పంపి శారాజిపేట వద్ద కొందరిని, పోరాటం ప్రారంభమైన స్థలానికి కుడిప్రక్క దగ్గరగా ఉన్న పాయింటుపై కొందరిని దింపితే మేము చక్రబంధంలో బిగింపబడతాము. కనుక తూర్పువైపు నడచి, లేక ఉత్తరం వైపు నుండి రోడ్డునుఎంతత్వరగా దాటగలిగితే అంత క్షేమమని భావించాం.

కాని శత్రువు మాపై ఎడ తెరిపిలేకుండా గుండ్లవర్షం కురిపిస్తున్నాడు. మాకు కదల మెదలలేని స్థితి ఏర్పడింది. కర్ర్రుమని భయంకరమైన గుండ్ల మోత చెవులప్రక్కనుండి శబ్దం చేస్తూపోతూ ఉంది. తలపై తేనేటీగల దాడిమాదిరి గుండ్లు ఎగురుతూ అటుప్రక్క ఇటుప్రక్క దూసుకుపోతున్నవి మేం సిమెంటుఅరుగుకు ఒక్కరవ్వ అంచు ఎటు జరిగినా గుండ్లు తగలడం ఖాయంగా కనిపించింది. సిమెంటు అరుగుకు ఇరువైపులా తగిలినగుళ్ళు ప్రక్కలకు దూసుకుపోయి భూమిపై దుమ్ములేపుతున్నవి. నా చేతిలో ఆయుధం ఉండి శత్రువుపై ప్రయోగించ వీలుకాకుండా ఉంది నా తల పైకి ఎత్తే వీలులేకుండా గుండ్లు రావడం, ఇరవై రైఫిళ్లు ఒకే టార్గెట్‌గా సిమెంటు అరుగుపై కేంద్రీకరించడం, ఒక నిముషం దాటిలో 240 గుళ్ళు పేల్చడం—అదే మొదటి అనుభవం కనుక అవి నన్ను కలవరపర్చుతున్న భయంకర ఘడియలు. ఒక నిమిషం ఆలస్యం మా కంఠాలకు దగ్గరగా ఉచ్చు బిగించబడుతున్నట్లు భావించుకున్నాం. పోలీసువాళ్ల కాల్పులు ఎప్పుడు ఆపుతారో తెలియదు. ఆ శుభసమయంలో మాత్రమే నేను తల పైకెత్తి గురిచూచుటకు అవకాశమున్నది. సిమెంటు అరుగు యింకా కొంతవెడల్పు, ఎత్తువుంటే ఈ చిక్కు వుండేదికాదు. అడుగు వెడల్పు, అడుగున్నర ఎత్తు

వుండటం, అదేరక్షణగా తీసుకోవాల్సి రావడం మేము కదలలేని స్థితికి కారణం అయింది. చివరికి పోలీసు వాళ్ళ మ్యాగ్జిన్ (తూటాల తొడుగు) లలో గుండ్లుఅయిపోయి నిర్భయంగా నిల్చున్నారు. మా దళం బర్మారుదళమని భావించివుంటారు. నిల్చుని గుండ్ల మ్యాగ్జిన్‌లు తగిలించుకుంటున్నారు.

ఇంతకంటే మంచి అదను దొరకదు. అంతకుముందే 1500 గజాలకు ఎక్కువే ఉంటుందని గేజు సరిచేసిపెట్టి ఉంచినాను. నాతల మూడు అంగుళాలు ఎత్తి గురిచూసి ట్రిగ్గర్ నొక్కడమే నేను చేయవలసిన పని. తతిమ్మా కామ్రేడ్స్ వద్ద శత్రువుల వరకూచేరి గాయపర్చగల ఆయుధాలు లేక ప్రేక్షకులుగా ఉండవలసి వచ్చింది. మాన్‌చెస్టర్ రైఫిల్ ఒక్కటే యిప్పుడు ఉపయోగపడుతుంది. గురి పెట్టి దూరదర్శిని అద్దంలోంచి శత్రువులను సమీపంలో చూడ గలిగాను. ఇద్దరు ఇనుప టోపీలు ధరించిన తలలు ఒకరి పైనుండి ఒకరు యిద్దరు ఒకే యాంగిల్‌లో కన్పించారు ట్రిగ్గర్ నొక్కడం వెంటనే శత్రువుల్లో యిద్దరు పడిపోవడం, తతిమ్మావారు చిందర వందర గావడం మేం స్పష్టంగా చూచాము. ఇదంతా కొన్ని సెకండ్లలో జరిగింది. దళం యొక్క మొదటి రైఫిల్ గుండు యిది.

"కామ్రేడ్స్ ! వాళ్లు పడ్డారు. వెంటబడి తరమాల"న్నాడు ఒక కామ్రేడ్. అలావద్దని చక్రబంధం ప్రమాదం నుండి తూర్పుకు పరుగెత్తుతూ శారాజిపేట గ్రామానికి దక్షిణ దిశన పొలాలు ఈత చెట్లు ఉన్న పాయింటును దాటాము. మేము దాటి ఊరికి తూర్పు దిశ చింతమానుల రక్షణకు చేరుకున్నాము. ఆ రెండు లారీల పోలీసు వచ్చి ఒకటి జీడికంటి వైపువెళ్ళిందని, ఒకటి పోరాటం జరిగిన ప్రాంతముకు దగ్గరగాఉన్న ఉత్తరదిశ రోడ్డుపై ఆగిందని తెల్సింది. ఈ విధంగా ఉన్న శత్రు చక్రబంధం నిరుపయోగం చేయబడి, మా దళం విజయం సాధించినది.

తర్వాత లారీల నిండా పోలీసులు శారాజిపేట గ్రామంవచ్చి చచ్చిన వారిపై గుడ్డలుకప్పి, కమ్యూనిస్టులను చంపామని ప్రజలతో చెప్పిపోయారు.

పోలీసులు పడిపోయిన స్థలంలో రక్తంతో తడిసిన మట్టిని తవ్వి తీసుకపోయినారని గుర్తించకుండా పొడిమట్టి చల్లినారని తెల్లవారి వార్త వచ్చింది.

నోటు :

పోరాట ప్రారంభంలో పార్టీ కల్లుగీత మాన్పించింది. తాటి గెలలు కోయు కార్యక్రమం యిచ్చింది తర్వాత గీతపనివారు తమ బ్రతుకుదెరువు దెబ్బతిన్నదంటే నిజాంకు పన్నులుకట్టకుండా కల్లుగీసు కొమ్మని చెప్పింది. ఈ ఘటన ప్రారంభరోజుల్లోది

వెర్రిగొంతుకను విచ్చి మ్రోయటంగాక
ముక్తకంఠంతో విముక్తి ధ్వనులు నినదించిన
సమిధనొక్కటి ఆహుతివ్వటంగాక
సర్వస్వాన్నీ త్యజించిన....
అశ్రువొక్కటి ధారవోయటం గాక
అసువులనే ధారవోసిన....
అమూల్యమైన జీవితాలనే
ఆశయ సాధనకు అంకితం జేసిన
అసంఖ్యాక అమరవీరులకు

అంకితం

-శ్రీ కంతంనేని నారాయణరావు.

కొడకో ప్రతాపరెడ్డీ !

బండెనుక బండి కట్టి
పదహారు బండ్లు కట్టి
ఎబండ్లో పోతవు కొడకో
నా కొడక ప్రతాపరెడ్డి ॥బండెనుక॥

దొడ్లన్నీ కాలిపోయె
ఎడ్లన్నీ ఎల్లి పోయె
ఇకనైన లజ్జ లేదా కొడకో
నా కొడక ప్రతాపరెడ్డి ॥బండెనుక॥

గొల్లోల్ల గొర్లు వొడిసె
రైతోల్ల బియ్యం వొడిసె
ఇక ఏమి తింటవు కొడుకో
నా కొడక ప్రతాపరెడ్డి ॥బండెనుక॥

పెదపంది సూరిగాడు
సినపంది మల్లి గాడు
మీ ఇద్దర్ని తింటం కొడకో
నా కొడక ప్రతాపరెడ్డి ॥బండెనుక॥

గొడ్డళ్ళు నూరుకోనీ
గొంగట్లో బెట్టుకోని
కత్తులు నూరుకోనీ
కడుపుల్ల దోపుకోనీ
ఏ బండ్లో పోతవుకొడకో
నా కొడక ప్రతాపరెడ్డి ॥బండెనుక॥

దొల్లీన రక్తమంతా
దొల్లల్లో పోసుకోనీ
చిల్లీన రక్తమంతా
సీసాల్లో పోసుకొని
ఏ బండ్లో పోతవు కొడకో
నా కొడక ప్రతాపరెడ్డి ॥బండెనుక॥

(వేల యకరాలంగల బడాభూస్వామి దోపిడీలో పరమ కిరాతకుడు. ప్రజల తీవ్రద్వేషానికి గురైన ప్రజాకంటకుడు జన్నారెడ్డి ప్రతాపరెడ్డి సూర్యాపేట తాలూకా ఎర్రబాడు గ్రామంలోని జమీందారు, పోరాటకాలంలో నిజాం రజాకార్లతో కలిసి ప్రజలను అమానుషంగా చిత్రహింసలుపెట్టిన క్రూరుడు. అతడి దగ్గర 'సూరిగాడు', 'మల్లి గాడు' అని ఇద్దరు గూండానాయకులుండేవారు. వాళ్ళు ఆతనిని మించిన దుర్మార్గులు. అందువల్ల వీరిద్దర్నీ హతమారుస్తామన్న ప్రజల ప్రతిజ్ఞ ఈ పాటలో ద్యోతకమవుతోంది. తమ ద్వేషాన్ని వెల్లడించే ఈ పాట ఆ ప్రాంతంలో బహుళ ప్రచారంలో వుండేది)

"ఈ పోరాటం భవిష్యత్తు
మానవ సౌభాగ్యం తరువుకు విత్తు !
అది గుండెల కొండలలో
జలధికి కట్టిన సేతువు !
తుది సత్య ధర్మ
విజయప్రాప్తికి హేతువు !"

శ్రీమతి మల్లు స్వరాజ్యం

పోరాటంలో మహిళల మహోన్నతమైన పాత్ర

నేనూ, నలుగురు దళ సభ్యులం కలిసి అడవిలోకి వెళ్ళిన ప్రారంభదినాలవి. గ్రామాలలో, ప్రజలతో సంబంధం పెట్టుకోవల సిందిగా పార్టీ మాకు ఆదేశాన్నిచ్చింది.

ఐతే ఏవూరు వెళ్ళాలి ముందు? ప్రజలను ఎలా కలుసుకోవాలి? అని ఆలోచిస్తూ ప్రయాణం సాగించాం. మేము వెళుతున్న దారిలోనే కొంతమంది ప్రజలు బుట్టలు, అంబలి పోసుకునే బుర్రలు చంకనేసుకొని విప్పపువ్వు ఏరుకొనే దానికి వస్తున్నారు వాళ్లు మమ్ము చూచి, బెదురుబెదురుగా, వాళ్ల భాషలో కీసరబాసరగా మాట్లాడుకుంటూ పరుగెత్తటం ప్రారంభించారు. వాళ్ళ పరుగు చూసి పోలీసులు వస్తున్నారా అని పరికించాం. కానీ వారు మమ్ము చూచే పరుగెత్తుతున్నారని గమనించాం.

ఎందుకంటే అదివరకే ఒకటి రెండు దళాలు ప్రజలను కలుసుకొనేందుకు వెళితే ప్రజల దగ్గరకు రాకుండా బెదిరిపోయారని తెలిసింది. ప్రజలలో దళాలంటే చంపుతారనీ, దోచుకుంటారని శత్రువులు విపరీత ప్రచారం చేశారని తెలిసింది. 'ఏలాగైనా వీళ్లని కలుసుకోవాలి కామ్రేడ్' అన్నాను. మాలో ఒకరు 'ఓ అన్నా! ఓ దొర చట్టపన్నా' (కోయలను గౌరవంగా అలాపిలుస్తారు) మేము మీ వాళ్లమే, ఆగండి!, అని కేకవేశాడు. కానీ వాళ్లు పరుగెత్తుతూనే వున్నారు. నేను "ఓ సమ్మక్కా ! ఓ సైదక్కా ! ఆగురల్లా !" అన్నాను "ధూప ఔతుంది అంబలి పోయండల్లా" అన్నాను. స్త్రీగొంతు విన్న ఆ స్త్రీలు వెనుదిరిగి చూచి ఆగారు. ఎలాగైతేనేం వాళ్ళను కలుసుకున్నాం. అంబలి బుర్ర చూపిస్తూ పోయమన్నాను. నువ్వంటే నువ్వు అనుకుంటూ ఒక ఆమె అంబలి పోసింది. ఆమె దృఢంగా, ఎర్రగా, ఎత్తుగా వున్నది. ఇలాంటి వాళ్లు దళాలలో చేరితే ఎంత బాగుండును అనిపించింది అంతా ఒక చోట చేరాం. నేను వాళ్ళతో ఇలా అన్నాను :

ప్రారంభంలో కోయ ప్రజల బెదురు

'అడివి సంపదంతా మీరే అనుభవించాలి. ఈ అడివి చౌకీదారులను గూడేల నుండి తరిమివేయండి-పన్నులు గట్టవద్దు-కాయలు, గడ్డలు స్వేచ్ఛగా ఏరుకోండి-తునికాకులు మీరే కోసుకొని, 'బొగ్గుట్ట', 'ఇల్లెందు'లలో అమ్ముకోండి. కంట్రాక్టర్లను వెళ్ళగొట్టండి. ఇలా మీరు చేయగలిగితే ఆకలితో మాడాల్సిన పనిలేదు. చూడండి, మీ వంటిపై గుడ్డపీలికలు కనీసం శరీరం సాంతం కప్పుకొనేందుకైనా చాలకుండా వున్నాయి. చలికి, ఎండకి, వానకి గురియై బాధపడటం వుండదు అని చెబుతుండగా ఒకతను 'ఫౌజునిరాజు తోలడా ?' అని అడిగాడు. నిజమే తోలుతాడు-ఈ అడవిలోకి ఫౌజు (పోలీసు) రావడం అంత తేలికగాదు. మీరంతా ఒకటిగా వుండి-సంఘంలో చేరి, దళాలతో కల్సి పోరాడి వారిని ఎదుర్కొనవచ్చు, స్వేచ్ఛగా బ్రతకవచ్చు" అనే మాటలు భయపడే ఆ ప్రజలు విన్న తర్వాత వారిలో వుత్సాహం కనబడింది.

'మీ గూడెం వస్తాం ! అక్కడ వాళ్ళను అందరినీ కూడగడతారా ?' అన్నాం. వాళ్లు 'మీరు రావద్దు ! మేము వెళ్లి గూడెం దొరకు చెబుతాం. ఆయన ఎట్టా సెపితే అట్టా సేద్దాం' అన్నారు. 'ఎల్లుండి ఇక్కడే కలుసుకుందాం' అని చెప్పి ఎవరి దారిన వారిమి వెళ్లిపోయాం.

సాయంత్రానికి, మరొక గూడెం దగ్గరకి చేరాం-మాలో ఒకరు వెళ్ళి శత్రువుల ఏజెంట్లు ఎవరైనా వున్నారేమోనని తెలుసుకొని వచ్చారు. ఎవరూ లేరని తెలిసి అందరం వూళ్ళోకి వెళ్ళాం. ఎదురైన వాళ్ళనందరినీ పలుకరిస్తూ వున్నాం. కానీ ఎవరూ మాట్లాడటం లేదు. అడుగగా-అడుగగా కులపెద్ద ఇల్లు చూపెట్టారు. ఆయనతో మాట్లాడాం. అందరినీ కూడగట్ట మన్నాం. ఆ కుల పెద్ద 'గూడెంలో ఎవరూ లేర'ని అబద్ధమాడాడు. నేను స్త్రీలనైనా కొద్దిమందిని కూడగట్టితే మాట్లాడి వెళ్ళిపోతామనీ, మాకు బాగా ఆకలిగా వుంది ఏమైనా తింటానికి పెట్టమనీ ఆ పెద్ద నడిగాను. ఆ కులపెద్ద ఇంటిలోపలికెళ్ళి మొక్కజొన్న పేలాలు, ఇద్దరు స్త్రీలనుగూడా తీసుకొచ్చాడు ఆ స్త్రీలతో "మమ్ముచూచి భయపడవద్దని" చాలా

పెద్ద పట్టణాలలో, చిన్న టవునులలో రాష్ట్ర వ్యాపితంగా వున్న "ఫ్రండ్స్ షూ కంపెని" బ్రాంచీలలో అన్ని తరగతులవారి కుటుంబములలోని, అందరికి నచ్చు 'మన్నికైన' కాలానుగుణమైన బూట్లు, 'ఫ్రండ్స్' బ్రాండు చెప్పులు, హవాయిలు, పి.వి.సి. చెప్పులు వగైరాలు, పన్ను వసూలు చేయకుండా గత పది సంవత్సరములనుండి ఆంధ్ర ప్రజానీకానికి అందిస్తూ సేవచేస్తూ మీ అందరి ఆదరాభిమానాలనందుకొంటున్న మేము, భవిష్యత్తులో కూడా మీకు సేవచేసే అవకాశాన్ని మాకు కల్పిస్తారని ఆశిస్తున్నాము.

ఇట్లు

ఫ్రండ్స్ షూ కంపెని

హెడ్ ఆఫీస్

విజయవాడ - 3

విషయాలు వారికి వివరించాను. ఇదే పద్ధతిలో మూడు గూడేలు తిరిగి మొదటివాళ్ళను కలుసుకున్న ప్రదేశానికి చేరాం. అక్కడ వాళ్ళు విప్పపువ్వు ఏరుకుంటున్నారు. వాళ్ళతో "మీ కులపెద్ద ఏమన్నాడు ?" అని అడిగాం. మా కులపెద్ద "చీకటి దొరలు వస్తే ఫౌజు (మిలటరీ) వచ్చి బాధలు పెడతారు. వాళ్ళను కలవొద్దన్నాడని వాళ్లు చెప్పారు అందులో ఒకామె ముందుకొచ్చి నీవు అపుడు "సమ్మక్కా" అని కేకపెట్టావు. నా పేరు నీకేం ఎరికే" అని అడిగింది (నిజంగా నాకు ఆమె పేరు తెలిసిగాదు—సామాన్యంగా వాళ్ళ పేర్లు అవి అని కేకేశాను అంతే) మేము మీ చుట్టాలం. అందుకే మీ పేరు తెలుసుకోగలం. అన్నాను ఆమె ఎంతో సంతోషించింది. అనేకం వాళ్ళ విషయాలు, ఇతర గూడెంల విషయాలు చెప్పింది.

"ప్రక్క వూరిలో పెద్ద భూస్వామి ఉన్నాడనీ, వడ్డీలు లెక్క గుంజుతున్నాడనీ—మేము పండించిన ధాన్యం అంతా ఆయన నాగులకే పోతుందనీ—కోళ్ళు, ఆవులు నజరానాలుపంపాలనీ, జవానులువసూళ్ళ కొచ్చినప్పుడు అన్నీ దోచుకుపోతారనీ—అబ్బా! పీడి పీడ వదిలితే బాగుండునని" ఆ పది మంది స్త్రీలు చెప్పారు.

నేను 'మీ సమస్యలు పరిష్కరించడానికేసంఘం, దళంవున్నవనీ, మీ కోర్కెలు తీరాలంటే చాలా చెయ్యాలి మీరు. మీ వూరి వారికి నచ్చ చెప్పండి, మేము ప్రక్క గ్రామంలో ఆదోళ్ళను గూడా కలుసుకున్నాం అనీ, వారి పేర్లు చెప్పాను. వాళ్లు సంతోషంతో అవ్వ మా చుట్టాలే అన్నారు. వాళ్ళల్లో కొంత మంది స్త్రీలు మరింత సన్నిహితంగా వచ్చారు. వుత్సాహం వెలిబుచ్చారు.

అడవులలో కోయ స్త్రీలతో సమావేశం

తర్వాత వాళ్ళను మరల కల్సుకున్నాను. పూర్వం వచ్చిన వాళ్ళంతా లేరుగాని, సమ్మక్క—ఆమె వెంట మరో వూరులో కల్సిన యిద్దరు యువతులు, వీరుగాక మరి కొత్తగా నలుగురు స్త్రీలువచ్చారు. వాళ్లు చొరవతో చాలావిషయాలు చెప్పారు. వాళ్ళను పీడించి ఎట్లా దోపిడి చేస్తుందీ—రోజంతా కష్టపడినా కడుపునిండని స్థితిని గురించి వివరించారు. వారివారి గూడెం వాళ్ళకు నచ్చచెప్పామనీ, వాళ్ళ గూడెం వాళ్ళ నందరినీ ప్రక్క అడివిలోకి తోలుకొస్తామనీ, మీరు వచ్చి మాట్లాడమని చెప్పారు. ఆ మాటలు విన్న నాకు ఆశ్చర్యం కలిగింది. ఎందుకంటే వాళ్లను గురించి నాకు అంత అంచనా లేదు.

ఎప్పుడు వస్తామో వారికి చెప్పాను. నా దగ్గరున్న తుపాకీ వారు ఉత్సాహంగా చూస్తూ ఈ బందూకులు చాలా వున్నాయా ? (తుపాకి) అన్నారు. "వున్నాయన్నాను" వాళ్ళ పేర్లు "సమ్మక్క, ఆదెమ్మ, పాపక్క" అని తెలుసుకున్నాను. మరి కొందరిపేర్లు ఇప్పుడు నాకు గుర్తులేదు.

వాళ్లు చెప్పిన ప్రకారం, తగిన రక్షణ ఏర్పాట్లతో—గూడేలన్నిటా మీటింగులు జరిపాం. వాళ్ళల్లో ఒక ఆచారంవుంది. కుల పెద్ద చెప్పిన మాట జనం జవదాటరాదు. అలాగే జనం గూడెం మధ్య చేరి నిర్ణయించిన దాన్ని ఆ కులపెద్ద జవదాటరాదు. అందరూ సమావేశాలలో పాల్గొన్నారు. ఎంతో ఉత్సాహపడ్డారు. "ఫారెస్టు చౌకీదారులు పెట్టే బాధలు, ప్రభుత్వ జవాన్లు పెట్టే హింసలు, భూస్వాముల దౌర్జన్యం రౌడీయిజం, దుండగాలు అన్నీ వివరించారు.

మేము "మీరంతా ముందుకువస్తే శిక్షణ ఇస్తామనీ, మేమే అండగా నిలబడతామనీ, అందరం కల్సి శత్రువులను పారదోలి మన బాధలు విరగడ చేసుకుందామని, హాయిగా స్వేచ్ఛగా జీవించవచ్చని" చెప్పాం.

మన దళాలు అడివిచేరిన సడివిని ప్రభుత్వ ఏజెంట్లు, భూస్వాములు వాళ్ళవాళ్ళ జాగ్రత్తలు ప్రారంభించారు. ఇదేగాక పాత బాకీలు—బెదిరించి—అదిరించి వసూలు చేస్తున్నారు. అడగ కుండానే కోళ్లను — గొర్రెలను తోలుకుపోయేవారు. ఈ పరిస్థితి ప్రజలలో భయాందోళన కలుగచేసింది.

యీ పరిస్థితిని బట్టి ప్రభుత్వ ఏజెంట్లను వూళ్లు విడిచి పొమ్మని నోటీసులు అంటించాలని, అనంతరం భూస్వామిఇంటిపై దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచాలని పార్టీ కమిటీ ముందు సూచన పెట్టాం.

ఇపుడే యీ చర్యలు సాగిస్తే శత్రువులు నిర్బంధ విధానం ఎక్కువ చేస్తాడని మైదాన ప్రాంతాల నుండి వచ్చిన దళాలకురక్షణ కష్టమనీ కమిటీలో కొందరు అభిప్రాయాలు వెల్లడించారు.

మేము ప్రజల సమస్యల విషయంలో వాళ్ల బాధల,ఇబ్బందుల విషయంలో మనం పట్టించుకోకుండా అలస్యం చేస్తే ప్రజలు యీ వుద్యమ విషయంలో ఆసక్తి కోల్పోతారని, తొందరపడాలని పట్టుపట్టాం. ఎలాగైతేనేమి యీ రెండు కార్యక్రమాలకి పార్టీ అనుమతి పొందాం.

నోటీసుల కాపీలు 20 తయారు చేశాం. అనంతరం దాడి తేదీ గూడా నిర్ణయించాం. మా దళం రెండుగా చీలింది. నోటీసులు తీసుకుని కోయయువకులతో రాత్రులకు రాత్రే 15 గూడేలలో చెట్లకు నోటీసులు అంటించి వచ్చాం. అనంతరం పంపక విషయంలో గూడా చెవులలో గూడేల ప్రజలకు వూది వచ్చాం.

కోయ యువకులకు శిక్షణ

ఇంకా కొందరి యువకులను తీసికొని 'లవ్వాల' గుట్టలలో మకాం పెట్టాం. శిక్షణ ప్రారంభించాం.

ఉదయం లేవగానే కమాండరు 'వన్', 'టూ' అంటూ శిక్షణ ప్రారంభించాడు. శిక్షణలో తయారవుతున్న యువకులను చూస్తు చే నాకు బలే ఆలోచన వచ్చింది. 'అరే !' వాళ్ళను సమీకరించడానికి ఆనాటి స్త్రీలే ఆధారం గదా ' ఆరోజు సమ్మక్క ! అడిగింది కూడా, బందూకుమాకితెస్తారా?' అని. అయినప్పటికీ వారిని యీ శిక్షణకు పిలవలేదు. ఆడవాళ్లు ఎంతపనిచేసినా వెనుకేనా ? అనిపించి ఏమైనా సరే ! ఈసారి శిక్షణకు వాళ్ళను కలుసుకొని సిద్ధపడిన స్త్రీలందరికీ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించుకున్నాము.

ఈనోటీసులు శత్రువులలో చాలా సంచలనాన్ని కలిగించాయి. ప్రభుత్వ ఏజెంట్లయిన ఆడవి చౌకిదారులు హడలిపోయి, 'ఇల్లెందు' 'బొగ్గొట్ట', పోయి రక్షణకు అధికారులతో మొర పెట్టుకున్నారు. ప్రభుత్వం వారికి హామీ ఇవ్వలేక పోయింది.

భూస్వాముల పరారు

పోలీసు చర్య అనంతరం కొద్ది కాలానికే మైదాన ప్రాంతాల ప్రజలపై క్రూర, నిర్బంధ రాక్షసకాండ సాగిస్తూ శక్తినంతా అక్కడే కేంద్రీకరించుటవల్ల, యీ చౌకీదార్లకు ప్రభుత్వం రక్షణ కల్పించలేక పోయింది.

ఇక గత్యంతరంలేక ప్రభుత్వ ఏజెంట్లు, మూటా ముల్లె కట్టు

కొని ప్రజలకు మర్యాదగాచెప్పి వెళ్లిపోవుటకు సిద్ధమయ్యారు. ఇదే సమయంలో అనంతారం భూస్వామి కూడాఊరునుండి పారిపోయాడు.

మనం నోటీసులు అంటించింది 15 గ్రామాలలో-వాళ్లు పారిపోయింది 30 గ్రామాల నుండి. మనతో సంబంధంలేని ప్రజలు 'ఏమిటి వెళ్లిపోతున్నారా, అని చౌకీదారులని అడిగారు. చౌకీదారులు మమ్మ సర్కారువాళ్లు పిలిపిస్తే పోతున్నామన్నారు. మరల ఎప్పు డొస్తారు? అని ప్రజలు అడిగితే ఇంకేమివస్తాం కమ్యూనిస్టులు వస్తున్నారు అని చెప్పేవారు.

ప్రజలు భలే సంతోషించారు. చీకటి అన్నల (మనదళాలను అలా పిలిచేవారు) పుణ్యమా అంటూ యీ దుర్మార్గుల పీడవదిలిందని ఆనందంతో, దళాలకోసం ప్రజలు వెతక ప్రారంభించారు. కమ్యూనిస్టుల యెడ ప్రజల ప్రేమాభిమానాలు పెంపొందసాగాయి. అనంతారం పంపకానికి గూడెం గూడెం కి ప్రచారం సాగించబడింది.

ఒకరోజు తెల్లవారు ఝాము 4 గంటలకు అనంతారం వూరికి నాలుగు ప్రక్కల దారులు కాపలా వేశాయి దళాలు. భూస్వామి ఇల్లుచుట్టూ నిఘా వేశారు. తెల్లవారే సరికి ఒకొక్క గూడెంనుండి, గుంపులు గుంపులు జనం చేరుతున్నారు. 8 గంటలకల్లా మొదట 6 గూడేల వాళ్ళు చేరుకున్నారు.

నా కళ్ళు మొదట స్త్రీలకోసం వెదికాయి. కాని ఆ జనంలో గుర్తించలేక అరుగు ఎక్కి 'సమ్మక్కా !' అని కేక పెట్టాను. సమ్మక్క మందిలోనుండి దూసుకువచ్చి అరుగెక్కి నా భుజంపై తల వాల్చింది. (అది మర్యాద - వాళ్ళ ఆచారం).

దోచుకున్నవారి సంపద వారికే దక్కుతుంది అని బంగారు ఆలోచనలతో నిండియున్న జనం ఇదిచూచి ఉప్పొంగిపోయి 'జై' అన్నారు. అనేకమందిస్త్రీలు సమ్మక్క, రాజమ్మ దగ్గరకు పరుగెత్తి కౌగలి చుకున్నారు. ఇంతలోనే తుపాకి ఎవరో తాకుతున్నట్లు అనిపించి ఒక్కసారి వెనుదిరిగాను ఆ స్త్రీ గుంపులోకి పారిపోయింది. ఎవరు సమ్మక్కా ఆమె అన్నాను సమ్మక్క గుంపులో నుండి ఆమెను తీసుకవచ్చి నా ముందు నిలబెట్టింది. ఎవరునువ్వు?అన్నాను. ఆమె ధైర్యంగా 'నా పేరు వెంకటమ్మ, గూడెం 'లింగాల'. నేనూ మీతో వస్తానంది నాకు చాలాఆనందం కలిగింది ఆమెను చూస్తుంటే.

కమాండరు కార్యక్రమము ప్రారంభిస్తున్నామని ప్రజలకి ప్రకటించాడు ప్రజలు ఎలా పాల్గొనాలోవివరించాడు ధాన్యం, మొక్కజొన్నలు, చిక్కుడుగి జలు వున్నవన్నీ సమంగా పంచుకోవాలన్నాడు.

భూస్వామి ధాన్యబస్తాలు ప్రజలకు పంపకం

సమ్మక్క, వెంకటమ్మ నాయకత్వాన 10 మంది స్త్రీలు, పోచయ్య నాయకత్వాన 20 మంది యువకులు భూస్వామి ఇంటిలో ప్రవేశించారు సామానంతా బయటవేశారు. ధాన్యంబస్తాలు బయటకు దొర్లించారు. చీరెలు, నగలు, వస్తువులు బయటకు తెచ్చారు. కొన్ని కాగితాలుకూడా తెచ్చారు.

కుల పెద్దలు చెప్పిన ప్రకారం ముందు ధాన్యం అందరికీ పంచటం జరిగి ది. వెనుకవచ్చిన జనానికి ధాన్యం అందనివారికి చీరెలు, వస్తువులు పంచారు తాకట్టు కాగితాల ప్రకారం, నగలు ఎవరివి వారికి ఇచ్చారు. 1 బస్తాబియ్యం, 1 పచ్చడిజాడీ దళానికి వుంచామని ప్రజలలో ప్రకటించారు ఆనాటి భోజనానికి చిక్కుడు గింజలు కొన్ని వుడకబెట్టమని వెంకటమ్మకు చెప్పారు.

కొన్ని గూడేలనుండి జనం ఇంకా వచ్చారు. వారికి పంచడానికి ఏమీ లేవు. అందుకని దళానికని వుంచుకున్న బస్తా బియ్యం గూడా అందరికీ పంచుకోమన్నాము.

జనం ఆనందంతో ఉత్సాహంగా ఉన్నారు. వెంకటమ్మ పరుగెత్తుకొచ్చి అరుగు ఎక్కి 'చీకటి అన్నల జాడ ఎవరికీచెప్పొద్దు. పోలీసోళ్లకు లొంగొద్దు. ఆడాళ్ళుగూడా దళాల్లోకి పోవాలి' అని చెప్పింది.

ఇంతలో కమాండరు విజిలు వేశాడు. దళ సభ్యులంతా అనుకున్న ప్రదేశానికి కదిలి పోయారు. వారిలో కొంతమంది యువకులు అనుసరించారు.

మహిళలకు పోరాట శిక్షణ

మాతో వచ్చిన యువకులను కూర్చోపెట్టాం. ఎంతమంది మిలిటెంట్సు శిక్షణకు వస్తారో పేర్లు తీసుకొని వాళ్లనందరినీ ఫలానా చోటికి చేర్చమని కార్యక్రమమిచ్చి దళాన్ని వాళ్లవెంట పంపించాం.

ప్రజలు అడివి సంపదను స్వేచ్ఛగా అనుభవిస్తున్నారు. దళాలు రాత్రి, పగలు లేకుండా సంచరిస్తున్నారు ఉన్న రోడ్ల మార్గాలు ధ్వంసం చేస్తున్నారు. ఆర్గనైజర్లు గూడెంలను అఘమేఘాలతో అందుకుంటున్నారు. గూడెంలలో నున్న యువతీ యువకులు వాలంటీర్లుగా చేరి శిక్షణపొందుతున్నారు. సమ్మక్క - వెంకటమ్మ నాయకత్వాన 15మంది స్త్రీలు కూడా శిక్షణ పొందుతున్నారు.

అడవిలో పనులకె వెళ్లిన జనం వింతగా గంటలు గంటలు యీ విన్యాసాలు చూస్తున్నారు. ఇళ్లకువెళ్లి కథలుకథలుగా చెప్పుకోసాగారు.

ఒకరోజు, తుపాకులులాగా కర్రలు చంకనేసి కమాండరు శిక్షణాదళాన్ని పాకిస్తున్నాడు. ఒక వరుస అందరూ పాకిన తరువాత మరల రెండవసారి పాకించ ప్రారంభించాడు సమ్మక్క రెండవసారి రొప్పుతూ ఆగిపోయింది. కమాండరు "సమ్మక్కా పాకు" అని గర్జించాడు. సమ్మక్క మారు పలకకుండా కూలబడింది దగ్గరకు వెళ్ళి నెమ్మదిగా అడిగాను. ఆమె తలవంచి కడుపు వైపుకు చూపిస్తూ 'కూన - కూన'(పిల్ల) అంది.

'అయ్యో! యీ ఉద్యమానికి పునాదిరాయి లాంటి సమ్మక్కా ఒక దళాన్ని నడపగలిగే కమాండరు కావాలనే నీ ఆకాంక్ష నెరవేర లేదు గదా' అనిబాధపడ్డాను. ఆమెను విశ్రాంతి తీసుకోమని.'దిగులుపడకు నీవు చేయాల్సిన పనులు చాలా వున్నాయి. అని వుత్సాహపర్చాను' మర్నాడు గూడెం వెళ్లడానికి సమ్మక్క సిద్ధపడుతుంటే తోటి స్త్రీలు గూడా వాపోయారు

అందర్నీ కూర్చోపెట్టి మీకు అన్ని నిబంధనలు ముందే చెప్పాం గదా, మీరు ముందు ఎందుకు చెప్పలేదు అని అడిగాను. వాళ్లు ఆమాట అనగానే నాకు మైదాన ప్రాంతంలో జరిగినఒకఘటన మనసులో మెదిలింది.

మరపురాని ఘటన

మైదాన ప్రాంతంలో ఒక ఆమె 3 నెలల గర్భిణితో దళాలలో చేరింది ఈ సంగతి ఎవరికీ తెలియదు. మూడు రోజుల శిక్షణ తర్వాత ఒక రోజు పరుగెత్తటం, రెండవ రోజు ఎత్తు ఎగరడం (హైజంపు) శిక్షణ యిస్తున్నారు. శత్రువులు వెంబడిస్తే మనం పరుగెత్తేటప్పుడు గోడలు అడ్డువచ్చినా ఎత్తు ఎగిరి గోడలపై నుండి తప్పించుకొనే పద్ధతి శిక్షణ యిస్తున్నారు. ఇసుకవాగు బలేహంషా

రుగా యువతీ యువకులను 'ఎత్తు' దూకుతున్నారు. ఆమె 3 సార్లు దూకింది. 4 వ సారి అమ్మా అని కూలబడింది. గర్భస్రావం జరగడం రక్తం పోవడం ప్రారంభించింది. ఆమెను నేల జోలెగట్టి దళం మోసాం. డాక్టరు రామదాసుగారి చికిత్సలో కోలుకొంది నెమ్మదిగా.

ఈ ఘటన జరిగిన వెంటనే దళ నాయకులంతా మాపై విరుచుకుపడ్డారు స్త్రీలకి సహజంగా యిలాంటి ప్రమాదాలు వస్తాయి. గనుక స్త్రీలు దళాలలో పనిచేయరు. నర్సులుగా, వార్తాహరులుగా, ప్రచారకులుగా, వుండిపోవాలని నిబంధనలు పలుకసాగారు.

వారి వాదనలు బాధ కలిగించాయి.తర్వాత చరిత్రలో ఈనిబంధనలు పనికిరావని స్త్రీలు రుజువు చేశారు.

మరికొన్ని రోజుల తర్వాత సమ్మక్క-ఆదెమ్మ-వెంకటమ్మల నాయకత్వాన అనేక దఫాలుగా మొత్తం 40 మంది స్త్రీలు దళ శిక్షణ పొందారు.

వెంకటమ్మ సాహసచర్య

వెంకటమ్మ ఇంటికి వెళ్ళి భర్తను సమ్మతింపచేసి ప్రాంతీయ దళాలలో చేరాలని నిశ్చయించాం.

వెంకటమ్మ ఇంటికి పోయి దళాలలో చేరుతానని చెప్పింది. భర్తమండిపడి కొట్టటానికి తయారయ్యాడు. వెంకటమ్మ 'నీకు ఇంకా ముగ్గురు పెళ్లాలున్నారుగా వాళ్లతో కులుకు. నేను మాత్రం దళాలలో చేరాల్సిందే'నని ఇంటి నుండి పరుగు తీసింది. అంతే మళ్లీ ఇంటి ముఖం చూడలేదు.

ఆడ లో కామ్రేడ్స్‌ని కల్సుకొని విషయంచెప్పిదళంలో చేరతానంది. ప్రాంతీయ దళ నాయకులు ఆమెను దళ సభ్యురాలుగా చేర్చుకోడానికి వెనకాడారు. ఎందుకంటే ఇలా చేర్చుకుంటే శత్రువులు "ఆడవాళ్లను ఎత్తుకుపోయారని ప్రచారం చేస్తారేమో'నని ఆలోచనలో పడ్డారు. వెంకటమ్మ ఏమైనాసరేనేను వెనుకకు వెళ్లేదిలేదనిపట్టు పట్టింది. 'మొగాళ్లంతా ఆడాళ్లకు చెప్పి వస్తున్నారా?" అని ప్రశ్నించింది. "మీరు భయపడకండి నా మొగుడు నాసంగతి పట్టించుకోడులే" అంది.

తప్పనిసరై వెంకటమ్మని ప్రాంతీయ దళంలో సభ్యురాలుగా చేర్చుకున్నారు. ఆమె శత్రువుపై చేసే దాడుల సమయంలో ఎంతో చాకచక్యంగా నేర్పుతో బాధ్యతలు నిర్వహించేది. ఆమె పోరాట పటిమను చూరవవల్ల, ఆమె దళకమాండరుగా ఎన్నుకోబడింది

నాగమ్మ చరిత్ర

భార్యాభర్తలిద్దరూ దళంలో చేరారు. నాగమ్మ సూటిగా తుపాకి కాల్చటంలో బాగా ఆరితేరింది. నాగమ్మకి పాపం ఒక ఇబ్బందివుంది ఆమె చాలా పొట్టి మనిషి. తుపాకి అందరిలాగా చంకనివేసికోడానికి వీలుండేదిగాదు. తుపాకి భుజంపై పెట్టుకొని మోయవల్సి వచ్చింది. అది ప్రమాదమని, యీమెను కొరియరుగా పనిచేయమని నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని ఎదిరించి పోరాడింది. ఆఖరికి పార్టీ శిక్షణ అమలు జరపాలని బాధతోనే అంగీకరించింది. వార్తలు తేవడంతోపాటు కొన్ని దాడులలో ఈమె చాకచక్యంగా, సాహసంగా నిర్ణయాత్మక పాత్ర నిర్వహిస్తూ వుండేది.

ఒకరోజు మధ్యాహ్నం వెళ్ళి ఐదుగురు పోలీసులు, యిద్దరు చాకీదారులు ప్రక్క గూడెంకు వస్తున్నారని వార్తతెచ్చింది.

ఎచ్చట దళం మాటుకాయాలో నిర్ణయించుకున్నారు. ఎవరి స్థానాలలో వారు నిర్ణయం ప్రకారం సిద్ధంగా వున్నారు. యీమె చివరి కామ్రేడు వద్ద ప్రేక్షకురాలుగా నిరాయుధురాలుగా, నిలబడి ఉంది.

మొదటి కమాండరు (ఒకరి కొకరు కన్పడకుండా దూర దూరముగా నిర్ణయించిన స్థానాలలో వున్నారు) పోలీసులుమధ్యకు రాగానే, కమాండరు మొట్టమొదట తుపాకి పేల్చాలి. ఆ ధ్వని విని దళ సభ్యులంతా ఆదే ఆజ్ఞగా అనుకొన్న ప్రకారం తుపాకులు పేల్చాలి. వారిని దెబ్బతీసి ఆయుధాలు సంపాదించాలని ప్లాను. అనుకున్నట్లుగానే శత్రువులు అస్థలం మధ్యకు వచ్చేస్తున్నారు. కమాండరు తుపాకి చెడిపోయింది అది మిగతా వారికి తెలియదు. దళ సభ్యులంతా కమాండరు ఎందుకు తుపాకి కాల్చలేదని ఆతురతతో ఆజ్ఞ కోసం ఎదురు చూస్తున్నారు. ఆవేశంతో నాగమ్మ శత్రువులు దాటి పోయేటట్టున్నారు అని ప్రక్క కామ్రేడ్‌ని తుపాకి పేల్చమంది. ఆ కామ్రేడ్ కమాండర్ ఆజ్ఞలేనిదే కాల్చేదెలాగా అని సందేహం వెలిబుచ్చాడు. యిక లాభంలేదని నాగమ్మ ఆ కామ్రేడ్ వద్దనున్న తుపాకి అందుకుని పరుగు లంకించుకొని ప్రక్కనున్న శత్రువుల కంటే ముందు వెళ్లి ఎదురుగా మాటువేసి వాళ్ళు దగ్గరకురాగానే గురిచేసి పేల్చింది. యీ ధ్వని విని దళ సభ్యులంతా అన్నివైపుల నుండి తుపాకులు పేల్చారు. దళ కమాండరు తుపాకి బాగుచేసుకొని ఆనందంతో సింహగర్జన చేస్తూ వెనక నుండి కాల్పులు సాగించాడు. నాగమ్మ తుపాకి దెబ్బకే పోలీసు పడిచచ్చిపోయాడు. అందరికీ గాయాలు తగిలాయి. తుపాకులువిడిచి పోలీసులు పారిపోయారు. కొంత సేపు వేచియుండి శత్రువులు పోయారని నమ్మకం కలిగిన తర్వాత ఆ నాగమ్మ పరుగెత్తి ఆయుధాలు చంకపెట్టుకొని కమాండరుకి అందించింది. కమాండరు, ఆ దళసభ్యులు ఆనందం చెప్పనలవిగాదు. నాగమ్మని ప్రాంతీయదళ ఉప కమాండరుగా ఎన్నుకున్నారు. నాగమ్మ ఉప్పొంగిపోయింది.

ఆదెమ్మ

ఆదెమ్మ మాటకారి. ఈమెను గూడెంలో జనాన్ని కదిలించే కార్యక్రమాలకు ఆర్గనైజరుగా నియమించారు. ఈమె కృషి ఫలితంగా స్త్రీలు పురుషులు ఉత్సాహంగా బ్యాచీలు బ్యాచీలుగా వస్తున్నారు.

ఆదెమ్మ దళాలలోనికి యువతీ యువకులను పంపటమేగాక, ప్రజలకి అనేక విధాల ట్రయినింగు యిచ్చింది-శత్రువులను తప్పదారులు పట్టించడం, పోలీసులు ప్రజలపై దాడులు చేసినప్పుడు ప్రతిఘటించడం, దళాలకు వార్తలు అందించడం, ఆహారం చేరవేయడం, రహస్య స్థలాలను కాపాడటం - మొదలగునని ఎంతో నేర్పుతో ప్రజలను వెంటేసుకుని చేసేది.

అంతేగాక భూమి దున్నే కార్యక్రమము ప్రజలు చేపట్టిన సందర్భంలో గూడా ఆమె పాత్ర ఎంతోవుంది. పాపమ్మ, అలాగే అనేకమంది స్త్రీలు దాడులలో చేరి, అనేక దాడులలో, పోరాటాలలో ఎంతో నేర్పుగా వారి బాధ్యతలు నిర్వహించారు.

ఈ దళలో స్థానికంగావున్న స్త్రీలుగూడా ఎంతో చాకచక్యంగా, నేర్పుతో బాధ్యతలు నిర్వహించే వారు అన్నాలు చేరవేయడం అడవులలోవున్న దళాలకి బస్తీలనుండి వార్తలు

Best Wishes

for the ______________________________

11 th Congress

COMMUNIST PARTY OF INDIA

(Marxist)

VIJAYAWADA

NARASAIAH & CO

11-22-28, Rajarangayyappa Rao Street

VIJAYAWADA-520001

Grams : FAIRDEAL

Phone . 77328

BRANCHES

3-5-784/6/5, King Koti, Basheerbagh Road,
HYDERABAD-500 001
Phone : 220782
Grams : NARASAIAHCO

23-4-35 Eluru Bazar,
GUNTUR-3
Phone . 25517
Grams : NARASAIAHCO

Ganganammapet,
TENALI-522 201
Phone : 166
Grams : FAIRDEAL

అందించటం, పోలీసులు వంటరిగా వెళుతుంటే స్త్రీలు గుంపుగా వాళ్ళపై బడి తుపాకులు గుంజుకొని దళాలకు అందించిన ఘటనలు గూడా వున్నాయి.

సమ్మక్క

ఆ వూరువారు ఆ రోజు అడవిలో పనికిపోయారు. ఆ వూరు రావాలంటే గుట్టఎక్కి రెండు గుట్టలమధ్య ఇరుకు దారి గుండా గుట్టదిగి రావాలి. చౌకీదారులు, పన్నులు వసూలుచేసే వారు ఆ వూరికి పోతున్నారు. వాళ్ళు ఈ గుట్ట ఎక్కకముందే సమ్మక్క మరికొందరు వాళ్ళను చూచారు, చౌకీదారులు మొత్తం నలుగురే వున్నారు. మంచి ఛాన్సు. తుపాకీ గుంజుకోవాలనుకున్నారు చౌకీదారులకంటే ముందే గుట్ట ఎక్కి ఇరుకుదారిలో సమ్మక్క వాళ్ళు మాటువేశారు వాళ్ళు ఇరుకుదారిలోకి రాగానే వారిపై ఒక్కసారిగా బండలు దొర్లారు చెట్లపై నుండి కొంతమంది రాళ్ళ వర్షం కురిపించారు. దీనితో వాళ్ళు గాభరాపడి, దెబ్బలుతిని బందూకు ఇస్తాం 'మమ్మ' వదలండి అని కేకలు వేశారు. సమ్మక్క ప్రక్కనున్న చెట్టుకి తుపాకి తగిలించి చేతులెత్తమంది. చౌకీదారులు అలాగే చేశారు సమ్మక్క ముఠాఅంతా వారి దగ్గరకెళ్ళి తుపాకి తీసుకొని వాళ్ళను గుంజీళ్ళు దీయించి, అనేక బాధలుపెట్టి—ఈ విషయం ఎక్కడైనా చెప్పారా మీ ప్రాణాలు దక్కవని బెదిరించింది. వాళ్ళు చెప్ప మన్నారు. ఆతర్వాతచెప్పలేదు. తుపాకిమాత్రం దళానికిఅందించారు.

ప్రజలు భూమి దున్నుకునే కార్యక్రమము విరివిగా చేపట్టారు. ఇపుడు అడవికి హద్దులు లేవు. వాళ్ళకు ఇష్టమైన మంచి భూమిని చదునుచేసి పంటలు పండించారు. ఈ కార్యక్రమము ప్రజలను వూపివేసింది ప్రజలు ఒక పంటను పండించుకొని అనుభవించారు. మొక్కజొన్న బాగా పండింది చిన్నచిన్న వాగుల దగ్గర వరిగూడా పండించే పద్ధతి ప్రవేశపెట్టారు. ప్రజలలో ఇక తిండికి మాడవల్సిన అవసరం వుండదనే విశ్వాసం పెరిగింది.

1950 ప్రారంభమైంది. అడవులలో ప్రవేశించి ప్రజలను అణచడానికి, దళాలను గాలించటంకోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తు న్నారు రోడ్డుపై లారీలనుఆపి, గూడేలలోనున్న జనాన్ని కొట్టి ఒక చోట చేర్చి అడవుల దారులను చూపించమని వేధించటం ప్రారం భించారు. సమయంలో ప్రజలు మిలటరీకి బాగా బుద్ధి చెప్పారు దళాలు కూడా దారులలో కాచి సైనికులను దారి చూపిస్తాం అని, కీకారణ్యంలోకి తీసికెళ్ళి, అటుఇటు చీకటిపడే దాకాత్రిప్పి రాత్రి అక్కడ వుండేలా చేసేవారు ఆ రాత్రి అక్కడ మకాం చేయాల్సి వచ్చేది. మిలటరీ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని క్షణమొకయుగంగా గడుపుతూ ఏ చెట్టుకదలినా, దళాలు అని కాల్పులు చేసేవారు ఒక్కొక్కసారి గుట్టలమధ్య మిలటరీని తీసుకెళ్ళి దళాలకు అప్ప చెప్పేవారు దళాలు మెరుపుదాడిచేసి మిలటరీని దెబ్బతీసేవి. దీనితో సైనికులు భీతిల్లి పోయారు.

ఈ మహోద్యమ చరిత్రలో ప్రజలు – స్త్రీలు చేసిన త్యాగం కృషి, కార్యక్రమాలు వ్రాయాలంటే పెద్ద గ్రంథ మౌతుంది. ప్రభుత్వం ఎంతో క్రూరనిర్బంధ విధానం సాగించింది. పురుషులు వుండేవారుగాదు. రాక్షసంగా స్త్రీలను చిత్రహింసలు పెట్టడం, కాన్ సెన్ట్రేషన్ క్యాంపులకి తీసికెళ్ళి ఎన్నో అవమానాలకు గురిచేసే వారు వారి విలువైన శీలాన్ని గూడా దుర్మార్గులు దోచుకునేవారు. ఎన్నిబాధలు పెట్టినా ఓర్పుతో సహించారేగాని, ఏ స్త్రీ నుండి శత్రు

ఎర్రబెల్లి రైఫిల్

అది వరంగల్ తాలూకా ఎర్రబెల్లి ప్రాంతం. నైజాం సైని కుల దాడులు ఉధృతమయ్యాయి. వాళ్ళను ప్రతిఘటిస్తూ గెరిల్లా దళాలు వెన్నాడసాగాయి. గ్రామాల మీద దాడిచేసి సైనికులు ఆ దగ్గరలోగల తాటితోపులో కల్లు తాగుతున్నారు. ఈ లోగా వంట చేయించుకుంటున్నారు. అక్కడికి దగ్గరలో 'ఇనుపగిరిగేళ్ళు' అనే ఒక వరుసలోనున్న చిన్న పర్వతశ్రేణులున్నాయి. దళ సభ్యులు చెట్ల కొమ్మల్ని చాటుచేసుకొని ఆ కొండలపైకి వెళ్ళారు. చివరికి ఎర్రబెల్లినుండి ముల్కాపూర్ క్యాంపుకు వెళ్ళే దారిలో కొండరాళ్ళ మాటున కాచుకున్నారు. సాయంత్రం 5 గంటల ప్రాంతంలో సైని కులు తప్పత్రాగి నాలుగు పెద్ద బండ్లతో ఆ దారినే వస్తున్నారు. వాళ్ళు 60 మంది దాకా ఉన్నారు మొట్టమొదటి బండి మాత్రమే సవారీ బండి. మిగతావన్నీ కప్పులేని బండ్లు

నైజాం సైనికులు కాల్పులకు అందే దూరంలోకి రాగానే గెరిల్లాలు రైఫిళ్ళు,గైడర్ తదితర ఆయుధాలతో ఆ బండ్లపై కాల్పులు జరిపారు. గైడర్ నుంచి తూటాలు శత్రువులకు సూటిగా తగిలాయి. మొదటి దెబ్బతోనే 11 మంది మరణించారు. మరికొందరు గాయ పడ్డారు. సవారీ బండిలో కూర్చున్న అధికారి పారిపోయాడు మిగతా సైనికులు బండ్ల చాటు నుండి కాల్పులు ప్రారంభించారు. శత్రువుకు ఆహార పదార్థాలు మోసుకువస్తున్న వాళ్ళూ, వారి వెనుక వున్న సైనికులూ పారిపోయారు ఒక ఎద్దు చచ్చిపోయింది. మిగతావి బండ్లతోపాటు కకావికలుగా చెదిరిపోయినయ్. ఒక బండికి తగిలించిన రైఫిల్‌కూడా బండితోపాటే వెళ్ళింది. బండ్లచాటున ఉన్న సైనికులు రాళ్ళచాటున వున్న గెరిల్లా దళాల మధ్య భీషణ పోరాటం జరిగింది. రాత్రి 8 గంటల వరకు ఆ పోరాటం సాగింది. ఇంకా ఎక్కువ సైన్యం వచ్చేట్టయితే ప్రమాదం ఏర్పడుతుందని దళం రంగం నుండి తప్పుకొన్నది. వారూహించినట్టుగానే ఆ తర్వాత అదనపు సైన్య బలగాలు వచ్చాయి. వెలుతురు బాంబుల సాయంతో కొండలన్నీ వెతికాయి. కాల్పులు సాగిస్తూనే తమ వాళ్ళ శవాలనూ, గాయపడిన వారిని తీసుకొని వెళ్ళిపోయారు.

ఆ మరునాడు బండికి వేళ్ళాడుతున్న రైఫిల్‌ను బండి యజ మాని దళానికి అందజేశాడు దానికి 'ఎర్రబెల్లి రైఫిల్' అని పేరు బెట్టారు ఆ రైఫిల్ స్వంతమవటం ఆ దళానికి ఎంతో గర్వకార ణంగా ఉండేది ('వీర తెలంగాణా విప్లవపోరాటం – గుణపాఠాలు' నుండి)

* * *

"ఒక వీరుడు మరణిస్తే వేలకొలది ప్రభవింతురు

ఒక నెత్తురుబొట్టులోనె ప్రళయాగ్నులు ప్రజ్వరిల్లు"

వులు రవ్వంత రహస్యం చెప్పించలేక పోయారు అన్నిటిని సహించి వాళ్ళ జీవితం సర్వనాశనమైనా పార్టీని, దళాలనుకన్న బిడ్డలకంటే మిన్నగా కాపాడారు.

తెలంగాణా అంతటాకూడా మహోజ్జ్వల పోరాట చరిత్రలో వందలు వేలు తల్లులుగా, యువతులుగా వీరుచేసిన త్యాగాలూ కృషి ఇంకా మరుగున పడేవున్నాయి అలా స్త్రీ లోకం పార్టీని, దళాలను కంటికి పాపగా కాపాడి, అనేక పోరాట ఘట్టాలలో పాల్గొని వీరోచిత పాత్ర నిర్వహించి చరిత్ర సృష్టించుకున్నది.

* * *

ముత్తురెడ్డి వెంకటచలం వీరగాథ

క్రామేడ్ ముత్తురెడ్డి వెంకటచలం, గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాకు చెందిన ఒక మధ్యతరగతి రైతుకుటుంబంలో జన్మించాడు. ఆయన పొలాలలో పనిచేసుకుంటూ, కృష్ణానదిలో ఈదటానికి బాగా అలవాటు పడ్డాడు చాల తొలిరోజుల్లోనే, ఆయన కమ్యూనిస్టు ఉద్యమంలో చేరాడు 1948–49లో కాంగ్రెసు ప్రభుత్వం పోలీసు బీభత్స కాండను విచ్చలవిడిగా ప్రయోగించినప్పుడు, హత్య చేయాలన్న దుష్టబుద్ధితో పార్టీ కార్యకర్తలపై దాడులు ప్రారంభించినప్పుడు ఆత్మరక్షణకోసం ఎదురుదెబ్బ తీయవలసిందిగా పార్టీ పిలుపిచ్చింది. పోలీసు బీభత్సకాండ సాగుతుండగా అక్కడ తట్టుకొని నిలవడం అతికష్టంగా మారిన తర్వాత, వారిని ఫారెస్టు ప్రాంతాలకు తప్పుకోవలసిందిగానూ, పోరాడుతున్న తెలంగాణా గెరిల్లా దళాలలో చేరవలసిందిగాను పార్టీ కోరింది. అలా వెళ్ళిన వారిలో ఆయన ఒకరు.

1951 జులైలో ఒక రోజున నేను కృష్ణానది సమీపాన దేవరకొండ కొండలలో ఆ ప్రాంత నాయకులతో మాట్లాడుకున్నాను. వంద గజాల దూరంలో సాధారణ దుస్తులు ధరించిన ఒక యువకుడు, యిద్దరు లంబాడీ యువకులతో తీవ్రంగా సదీర్ఘ చర్చలు సాగిస్తుండటం గమనించాను దాదాపు ఒక గంటసేపు తర్వాతవారక్కడ నుండి వెళ్ళిపోయారు. ఆ సాయంత్రం, ఆ ప్రాంతానికి చెందిన మన నాయకుడు ఖిన్నవదనంతో నాదగ్గర కొచ్చాడు. కామ్రేడ్ సుబ్బయ్య (వెంకటచలం మారుపేరు) కృష్ణానదిలో కొట్టుకుపోయాడనే వార్త చెప్పాడు అ కథ అంతా నాకు వివరించాడు.

పార్టీ ఆదేశం నెరవేర్చి తీరాలి

కృష్ణానదిని దాటి, ఆవలివైపున వున్న గెరిల్లా దళాన్ని కలుసుకొని, ఆంధ్రప్రాంతంలో అది చిక్కుకొనియున్న ప్రమాదకర స్థితినుండి బయటపడటం కోసం ఆ దళాన్ని సురక్షితంగా తెలంగాణాకు చేర్చే పని కామ్రేడ్ వెంకటచలంకు అప్పగించబడింది. ఈతలో నిపుణులైన యిరువురు లంబాడీలు, కృష్ణానదిని దాటటంలో ఆయనకు తోడ్పడటం కోసం వొప్పగించబడ్డారు. అయితే దురదృష్టవశాత్తు వాళ్ళు కృష్ణానదిని దాటటానికి నిర్దేశించబడినరోజు ఆకస్మికంగా పెద్ద వరద లొచ్చాయి. ఆ కొండలవద్ద అప్పుడు నదిని దాటవలవని నిపుణులైన ఆ లంబాడీ ఈతగాండ్రు సలహా చెప్పారు. వరదలు తగ్గుముఖం పట్టేంతవరకు కొలదిరోజులు ఆగటంగాని, లేదా 50 మైళ్ళు దిగువకు వెళ్ళి అచటి మైదాన ప్రాంతాలలో నదిని దాటి, ఆవలిఒడ్డు నుండి మరల వెనుకకు నడిచి ప్రమాదంలో చిక్కుకొనియున్న దళంవున్న ప్రాంతానికి చేరటంగాని—ఏదో ఒకటి చేయదగునని వారు సూచించారు. వెంకటచలం బదులుచెపుతూ 'ఇది మనకు అసాధ్యం. ఒప్పగించబడిన పనిని నిర్వర్తించటంలో తప్పక విఫలమవుతాం. శత్రు ముట్టడిలో చిక్కుకొని, ఆ దళం సర్వనాశనం చేయబడే ప్రమాదం ఎంతగానోవుంది.' అని పార్టీ ఇచ్చిన పనిని విడనాడవలదని ఆయన లంబాడీ ఈతగాండ్రకు విజ్ఞప్తిచేశారు. పార్టీ ఆదేశాన్ని నిర్వర్తించడంకోసం, తమ ప్రాణాలను కోల్పోవటానికయినా సిద్ధం కావలసిందిగా ఆయన వారిని కోరాడు తర్వాత పదిమంది సభ్యులు గల దళం యొక్క ప్రాణాలు కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేశాడు పార్టీ పేరు చెప్పటంతోనే, లంబాడీ కామ్రేడ్స్ తమ అభ్యంతరాలను వదులుకున్నారు.

ముగ్గురూ మూడు ఎండు దుంగలు చేతబట్టుకొని పరవళ్ళు త్రొక్కుతున్న కృష్ణానదిలో దూకారు. కామ్రేడ్ వెంకటచలం నదీప్రవాహంలోకి కొట్టుకపోయాడు మిగతా ఇరువురూ ఒడ్డుకు నెట్టబడ్డారు వెంకటచలంతో కలుసుకోవాలని వారు పదేపదే ప్రయత్నించారు. కాని కలువలేకపోయారు. ప్రవాహవేగంలో వెంకటచలం నీటి క్రిందికి నెట్టబడటం; ఆయన తన దుంగనే గట్టిగా అంటిపెట్టుకొని. వీరోచితంగా పైకి తేలుతుండగా వారు గమనించారు. వారు ఖిన్నవదనతో నది ఒడ్డునుండి ఆయనను అనుసరించారు. ఆయన వారికి కనుపించకపోయిన తర్వాత ఆ విషాద వార్తను తెలియజేయటానికి వారు తిరిగి వచ్చారు. ప్రస్తుత నాగార్జునసాగర్ ఆనకట్టకు కొంచెం పైనే ఇది జరిగింది.

మేమంతా నిర్ఘాంతపోయాం, అలాంటి కామ్రేడ్స్‌ను కోల్పోవటమా? అని ముగ్గురు కామ్రేడ్స్ ప్రాణాలను ప్రమాదానికి లోను చేయటానికి సిద్ధమై కృష్ణానదిని దాటటానికి ప్రయత్నించటానికి ఆయనను మేమనుమతించటం సరైనదేనా? మొత్తందళం ప్రాణాలు కోల్పోయే ప్రమాదానికైనా సిద్ధపడి, ఆ దళాన్ని కాపాడే యత్నం విరమించితే బాగు.దేది కాదా? అయితే ఆ సమస్యకు సమాధానం కోసంగాని, ఆదేశం కోసంగాని, ఆ ప్రాంత నాయకత్వానికి గాని, నాకు గాని నివేదించటం జరుగలేదు. కామ్రేడ్ వెంకటచలం, కార్యదీక్షాపరులైన ఆ యిరువురు లంబాడీ కామ్రేడ్స్ తమంతతామే ఆ సమస్యను పరిష్కరించారు.

ఎంతటి సంతోషకరమైన విషయం! నాలుగు రోజుల తర్వాత ఒకనాటి సాయంత్రం కామ్రేడ్ వెంకటచలం మాకు కన్పించాడు. దళాన్ని వెంట బెట్టుకొనివచ్చి ఆయన మాకు సైనిక వందనం చేశాడు! మేమాయనను ఆలింగనం చేసుకొని జరిగినదాన్ని గూర్చి ప్రశ్నలు గుప్పించాం.

"కామ్రేడ్స్, అసాధారణమైనదేమీ జరగలేదు. నేను ధైర్యం కోల్పోలేదు నా కొయ్య దుంగను గట్టిగా పట్టుకొన్నాను. ఆవలి ఒడ్డుకు చేరాను. అచట గొల్ల కాపరులు నాకు సహాయపడ్డారు. దళాన్ని కలుసుకోవటానికి నిర్దేశించబడినచోటికి వారు నన్ను చేర్చారు. వరదలు తగ్గుముఖం పట్టిన తర్వాత మేము కృష్ణానదిని దాటాం. ఆదిగో మొత్తం దళమంతా సురక్షితంగా వుంది" అని ఆయన చెప్పాడు

అయితే ఆ దళ నాయకుడు ఆయనకు అడ్డుతగిలి, గొల్ల కాపరులు చెప్పగా తాను విన్న గాథను వివరించాడు. "కామ్రేడ్ వెంకటచలం తెంపరితనంతో ఈదుతున్నాడు. ఆయన చిన్న సుడిగుండాన్ని ఒకదానిని సమీపిస్తున్నాడు చిట్టచివరి ప్రయత్నం ధైర్యసాహసంతో సాగించవలసిందిగా కోరుతూ గొల్లకాపరులు ఆయనను కేకలుపెట్టారు. తమ పైపంచెలు ముడివేసి దానిని, పొడవాటి వెదురు బొంగునూ ఆయనపైపుకు విసిరి పట్టుకొనవలసిందిగా కోరారు

ఆయన సుడిగుండంలోకి ఈడ్వబడితే మరణం తథ్యం. కామ్రేడ్ వెంకటచలం ఓపికతెచ్చుకొని ఈదాడు వెగురు బొంగును పట్టుకున్నాడు ఒడ్డుకు చేరుకున్నాడు సురక్షితంగా బయటపడ్డాడు. వాళ్ళకు తన విషయం చెప్పటానికి ఆయన ప్రయత్నిస్తున్నాడు. ఆయినా వారాయనను మాట్లాడ నివ్వలేదు. "కామ్రేడ్ మీరు

చెప్పనవసరం లేదు. ఈ వరదలలో కృష్ణానదిని దాటటానికి తెలంగాణా గెరిల్లా కాక మరెవరు సాహసించ గలరు! ఈ రాత్రికిక్కడ విశ్రాంతి తీసుకోండి" అని కోరాను. కామ్రేడ్ వెంకటాచలం విశ్రాంతి తీసుకో నిరాకరించాడు. తాను వచ్చిన పని వివరించి చెప్పాడు. వారు ఆ రాత్రంతా నడిచారు. నిర్ణీత ప్రకారం చేరవలసిన చోటుకు చేరారు. దళాన్ని కలుసుకున్నారు.

మేమంతా ఆనందించాం. 1951 అక్టోబరు 21 వ తెలంగాణా పోరాటం ఉపసంహరించబడినప్పుడు ప్రభుత్వం అంతకుముందు చేసిన వాగ్దానాలను పాటించకుండా పగసాధింపు చర్యలకు పూనుకొన్నది.

కామ్రేడ్ వెంకటచలం ఒక గ్రామంలో జరిగిన సభలో కమ్యూనిస్టు (పి. డి. యఫ్.) అభ్యర్థికి ఓట్లు వేయవలసిన ఆవశ్యకతను గూర్చి వివరిస్తున్నాడు. పోలీసులు ఆకస్మికంగా ఆ సభను చుట్టుముట్టి వెంకటచలంను తీసుకొని వెళ్ళి కాల్చి చంపారు.

తెలంగాణా మహాయోధుల త్యాగం, దీక్ష అంతటి మహత్తరమైనవి అవి రానున్న తరాలను ఉత్తేజపరుస్తాయి. ప్రజా విప్లవం విజయంకోసం, నవసమాజంకోసం పయనించేవారి మార్గాన్ని కాంతివంత మొనరించగలవు.

— సుందరయ్యాగారి "వీర తెలంగాణా విప్లవ పోరాటం" గ్రంథం నుండి

"స్వేచ్ఛ కొరకు జరిగే విప్లవ సమరంలో
క్షతగాత్రుడై పడిపోయిన మనిషీ!
గాయపడిన సింహంవలె గర్జించిన నీ కంఠ ధ్వని
రాబోయే స్వర్ణయుగానికి జయభేరి
నీ జీవితమొక రహదారి!"

ఏరుడు ఏరువ్వ వెంకట్రామి రెడ్డి

— శ్రీ దుగ్గి చెన్నారెడ్డి

తెలంగాణా పోరాట సందర్భంగా కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా నుంచి ఆరుగురు కామ్రేడ్స్ చనిపోయారు. ఎరుకోపాడు నుంచి ముగ్గురు, కూనపరాజుపర్వనుంచి ముగ్గురు. విప్లవ చరిత్రలో కామ్రేడ్ ఏరువ వెంకట్రామిరెడ్డిపేరు సువర్ణాక్షరాలతో లిఖించబడుటకు అర్హమైనది.

ప్రజా శత్రువులపై దాడుల సందర్భంగా గాని, చివరకు ప్రభుత్వ బలగాల చేతుల్లో చిక్కి తోటి విప్లవకారుల జాడ తెల్పమని ప్రశ్నించుతూ కాన్‌సెంట్రేషన్ క్యాంపుల్లోనూ యితరచోట్లా కొన్ని దినములపాటు పోలీసులు ఆయనను అమానుషంగా, క్రూరంగా లాఠీలతో బాదటం, గోళ్ళలో సూదులు గ్రుచ్చటం, చెవుల్లో దబ్బణాలు గ్రుచ్చటం, అగ్గిపుల్ల లుగీచి శరీరానికి అంటించటం, చేతులు కొందరు, కాళ్లు కొందరు పట్టి పైకెత్తి ఆకస్మాత్తుగా క్రిందకు వదలటం, యింకా వర్ణింపనలవికాని చిత్రహింసలకు గురిచేసినప్పటికీ, మొక్కవోని ధైర్యాన్ని ప్రదర్శించి పోలీసుల నుద్దేశించి, 'ఛీ వెధవల్లారా! నా పార్టీ కామ్రేడ్స్‌ని నేనెందుకు పట్టిస్తానురా? నా పార్టీ రహస్యాలను నేనెందుకు చెపుతానురా? యింతమంది మీరు ఆయుధాలు ధరించి, నిరాయుధుడనైన నన్నొక్కణ్ణి హింసించుట గొప్పనుకుంటున్నారటరా? నా చేతిలోనే ఆయుధంపుంటే ఇప్పటికి మిమ్మల్ని ఎక్కడికి పంపించేవాడినో!" అని లెక్కలేని తనంగా సమాధానం చెప్పాడు. చివరకు కండ్లకు గంతలు కట్టబడి కిరాతకంగా కాల్చి చంపివేయబడ్డాడు.

SREE LAKSHMI ENTERPRISES

BLOCK MAKERS

MUSEUM ROAD

VIJAYAWADA - 520 002

Phone : 77869

విప్లవాభివందనాలతో

నేషనల్ షూ కంపెనీ

పి. ఆర్. రాజు బిల్డింగ్స్, నాజ్ సెంటర్

స్టేషన్ రోడ్, గుంటూరు - 1.

మా నూతన షో రూం గుంటూరు అరండల్‌పేట 3 వ లైను

మెయిన్ రోడ్ లో

ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభింపబడుతుంది

-శ్రీ పుతుంబాక వెంకటపతి

ఆయుధాల సేకరణకై అచ్చంపేట పోలీసుస్టేషనుపై దాడి

తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటానికి అండగా నిల్చిన ఆంధ్ర ప్రాంత కమ్యూనిస్టు వుద్యమంపైన, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలపైన 1948 మధ్య భాగంలో కాంగ్రెసు ప్రభుత్వం దాడి ప్రారంభించి, 1949 ఆఖరుకల్లా పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులుగూడా స్వేచ్ఛగా తిరిగే అవకాశం లేకుండా చేసింది. యీ దాడులు కనీవినీ ఎరుగని ఫాసిస్టు పద్ధతుల్లో నడిచాయి.

ఒకవైపున ఈ పరిస్థితి మూలంగానూ, మరొకవైపున తెలంగాణా పోరాటాన్ని విస్తృతపర్చి, దానికి అండగా వుండే ఉద్దేశ్యంతోనూ, ఆంధ్ర ప్రాంతంలోగూడా సాయుధ గెరిల్లా దళాలను ఏర్పాటుచేసి, దాడులను ప్రతిఘటించి, ఉద్యమాన్ని కాపాడుకోవాలని 1950 ప్రారంభంలో పార్టీ నిర్ణయించింది. దీని కనుగుణ్యంగా జోనల్, ఏరియా, రీజియన్ ప్రాతిపదికపై, పునర్నిర్మాణం చేయబడింది. నర్సరావుపేట, సత్తెనపల్లి, పల్నాడు, వినుకొండ ఈ నాలుగు "జోన్" ప్రాంతాలను కలిపి, నర్సరావుపేట ఏరియాకమిటీ ఆధ్వర్యాన వుంచబడింది.

దాడికి ముందుగా సరైన పథకం

అంతకు ముందు 4-5 ఏండ్లుగా కూలీ-పాలేరు పోరాటాల్లో పాల్గొని అనేక కష్టాలకు తట్టుకొని నిలబడిన కామ్రేడ్స్ దళాలలోకి రిక్రూట్ చేసుకోబడినారు కాని, ఈ దళాలకు కర్రలు, బరిసెలు తప్ప యితర ఆయుధాలు లేవు ఆయుధాలు సంపాదించే సమస్య ఎదుర్కొన్నది.

ఒక్క దాడితో ఎక్కువ ఆయుధాలు సంపాదించుటకు వుపాయం వెదికారు. వుపాయం దొరికింది. సత్తెనపల్లి తాలూకా అచ్చంపేట పోలీసుస్టేషన్ ఏరియాలో గల అధిక గ్రామాలు, వెంకటాయపాలెం అడవికి సమీపంలో వున్నందున క్రూరజంతువుల నుండి పైర్ల రక్షణకు, లైసెన్స్ తుపాకులు ప్రతి గ్రామంలోను రెండు, మూడు వుండేవి. తెలంగాణా దళాలు వచ్చి యీ ప్రైవేట్ లైసెన్స్ తుపాకులు లాక్కొంటారనే భయంతో వాటన్నింటినీ కలెక్టరుకు స్వాధీనపరచుటకుగాను, పోలీసువారే ఆయా గ్రామాల వ్యక్తుల నుండి తీసుకొచ్చి అచ్చంపేట పోలీసుస్టేషన్‌కు చేర్చుతున్నారని, అన్నీ చేరాక, గుంటూరు కలెక్టరుకు పంపుతారని సమాచారం అందడంతో యీ ఆయుధాలు అచ్చంపేట స్టేషన్‌కు పూర్తిగా చేరనిచ్చి, గుంటూరు పంపుటకు ముందుగా, దాడిచేస్తే ఒకేచోట ఎక్కువ ఆయుధాలు సమకూర్చుకో వీలవుతుందని నిర్ణయం జరిగింది.

అనుభవంగల తెలంగాణా దళం ఈ దాడిలో పాల్గొనాలనీ, దాడిలో పాల్గొనవలసిన వారిసంఖ్య, చిన్న దళాలుగా పని విభజన మొదలగు వివరాలతో ప్లాన్ తయారు చేయబడింది. స్టేషన్ అనుపానులు విచారించుటకు ఆయుధాలు అన్నీ చేరిందీ లేనిదీ తెలుసు కొనుటకూ ఒక వారంరోజులు వరుసగా ఒక కామ్రేడ్ ఆ పోలీసులైన్లలో మల్లెపూలు అమ్ముతూ కావలసిన తాజా సమాచారం తెచ్చాడు.

ఆకస్మిక దాడి : ఆయుధాల స్వాధీనం

1950 ఏప్రియల్ 14 లేక 15వ తేదీ రాత్రి దాడి నిర్ణయించారు. 13వ తేదీ రాత్రికి, అందుబాటులోని అడవిలో నిర్ణీత ప్రదేశానికి సుమారు 25 మంది చేరుకున్నారు. మూడు రోజులకు సరిపడా ఆహార పదార్థాలు తెచ్చుకున్నారు. అన్నం వండి, పప్పు వండి, తీరా అందులో వేయుటకు 'వుప్పు' కొరకు వెదికితే అన్నీతెచ్చి ఒక్క వుప్పుమాత్రం తేనట్లు తేలింది. యీ మూడు రోజులూ కామ్రేడ్స్ ఆహారం తీసుకొనలేక పోయారు. ఉప్పు ప్రాముఖ్యత ఎంతవున్నదీ అప్పుడు తెలిసింది.

తెలంగాణా దళం ఒకపూట ఆలస్యంగా వచ్చినందున 15వ తేదీ రాత్రి 11-12 గంటల మధ్య దాడి జరిగింది రహదారి కాపలా, సమాచారం వెంటనే బయటకు పోకుండా స్థానికంగావున్న మోటారు తెర్రు పేల్చుట, పోలీసు స్టేషన్‌లోకి చొరబడి దాడిచేయుట అన్నీ ఏకకాలంలో జరిగాయి. ఆకస్మికమైన ఈ దాడికి పోలీసులు బిత్తరపోయి పరుగులెత్తారే తప్ప ప్రతిఘటన లేదు.

ఈ దాడిలో అంచనాకు మించి ఆయుధాలు మొత్తం 82 దొరికాయి; ఆ ఏరియాలోని దళాలను చాలా భాగం సాయుధం జేయుటకు సరిపోతాయని అనుకున్నారు. వీటన్నింటినీ, కట్టలుగట్టి, అంతకుముందే ఏర్పాటుచేసుకునివున్న 'డంపు'ల్లో (రక్షణ ప్రదేశం) భద్రపరిచి, నిర్ణీత ప్లాను ప్రకారం నిర్ణీత ప్రాంతాలకు దళాలు రక్షణ కొరకు వెళ్ళిపోయాయి. యీ సంఘటన గెరిల్లా దళాలకు ఒక కొత్త వూపును, ఉత్సాహాన్ని యిచ్చి, ఆ తర్వాత జరిపిన పల్లల చెర్వు, ఏలంపేట దాడులకు ప్రోత్సాహం కలిగించింది.

(మిగతా 47 వ పేజీలో)

బాల వీరులు

— శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు

మధిర తాలూకా మకుటం బ్రాహ్మణపల్లి. ఈ గ్రామం తాలూకా ప్రతిఘటనోద్యమం నిర్మించి, నాయకత్వం వహించి నడుపుతోంది. 25 మంది వీరుల్ని దళాలలోకి పంపించింది. వీరుల్ని స్వాతంత్ర్య సంగ్రామ రంగానికి సాగనంపేప్పుడు — తాను కదలి నిలువెల్లా పులకించి, ఆనందాశ్రు నయనాలతో పొలిమేర దాటిందాక వీరులతో కలసివెళ్ళి రెండు చేతులెత్తి నమస్కరించి, దీవించి రావటం ఆమె సాంప్రదాయం. కాని, యివాళ ఆమె వీరులిద్దర్ని చెరొకచేతితో పుచ్చుకొని నడుస్తూంది. కారణం—రంగానికి ఆనందాశ్రువులతో మాత్రం కాదు—దుఃఖాశ్రు నయనాలతో.

"ఎందుకుతల్లీ అలా వున్నారు!" అడిగింది బ్రాహ్మణపల్లిని చెల్లెలిగా నిత్యం వ్యవహరించే ప్రకృతి.

"... ...." ఆమె మాట్లాడలేనంత బరువుగా, బాధగా కృంగిపోయివుంది.

"చెప్పవేమమ్మా? అంత మౌనంగా వాపోవడానికి ఏ కష్టం కాటండింది?" పైట పట్టుకొనివచ్చే ప్రకృతలా ముందుకొచ్చి బ్రాహ్మణపల్లికి ఎదురు నిలబడి మళ్ళీ ప్రశ్నించింది.

"ఏం లేదమ్మాయి. ఇదో ఈ బుడతలిద్దరూ నైజాం నవాబు మీద యుద్ధం చేయడానిక బయలుదేరి పోతున్నారు" అన్నది చాలా నిదానముగా వేయేళ్ళ వృద్ధురాలిలాగా.

"అ! అలానా! .. అయ్యోరాత! ఈ పసికందుల్ని ఆ రజాకాడు చిరుతపులుల నోటి కందించను నీకు చేతులెట్లా వచ్చాయమ్మా" అడిగింది నొసలువిరుస్తూ వయ్యారంగా, విడ్డూరంగా, వింతగా ప్రకృతి.

"కష్టమేనమ్మా. నాది కన్నకడుపే! వీళ్ళని పంపించాలంటే కడుపు తరుక్కొనే పోతుంది కాని తప్పదు. మాతృదేశ విముక్తికి యుద్ధంలో వాళ్ళు పాల్గొనాల్సిందే! ఇక్కడ కడుపుతీపి, సొంత ఆలోచనా అడ్డురాకూడదు అదీ వాళ్ళ తట వాళ్ళే వెళతామని పట్టుపట్టారు. నేను వద్దనదలచలేదు. నాకు ఇష్టం కూడా...." అంటూ కడుపులో గూడు కట్టుకున్న కటిక దుఃఖం బయట పెట్టిందామె.

ఎంత పిచ్చిదానవమ్మా! ఎంత దేశం, స్వాతంత్ర్యం అయితే మాత్రం పిల్లల్ని చేజేతులా గంగలో దోసే వాళ్ళెవరన్నా వుంటారా... నాదేం పోయిందిలే! నే చెబితేమాత్రం నువ్వు వింటావా.... ? ఇంతకీ ఆ పసికూనలు ఏంచేస్తారంటే పట్టుకొస్తున్నావు?"

"ఇదుగో ఈ నారాయణ రెడ్డి వీధిబళ్ళో అయిదవ తరగతి చదువుతున్నాడు. ముందు సంవత్సరం మధిర పెద్దబడికి పంపిద్దామనుకుంటున్నా. వీడు—ఈ పిచ్చిరెడ్డున్నాడే—వీడు నాలుగో తరగతి చదువుతున్నాడు మొదటినుంచి లాగులు కడుతున్నాడు ఇప్పుడిప్పుడే పక్కలో వంటేలు పోయకుండా పడుకుంటున్నాడు ...." అంటూ ఆమె వెక్కిళ్ళు పెడుతూంది కడుపులో బాధ దిగమింగలేక.

"సరేలేమ్మా, నేను వెళ్ళొస్తా.........పొద్దు పోయింది. కాస్త తలవాల్చాలి ... నీ పిచ్చి నీకే ఆనందం. వకరు చెపితే వింటావా పెడతావా........" అని దీవిస్తూ ప్రకృతి నిష్క్రమించింది

నెలబాలుడి వెన్నెలలో, వెలుగులో బ్రాహ్మణపల్లి చిట్టి తనయుల్ని సంగ్రామానికి సాగనంపుతూంది.

* * * *

పిచ్చిరెడ్డి, నారాయణరెడ్డి దళాలలో చేరిన కొద్దికాలానికే వుద్దండపిండాలయ్యారు. కొరియర్లుగా కొన్నాళ్ళు పనిచేశారు దళ సభ్యులుగా చాలా కాలం చేశారు. చూసినవాళ్ళంతా కాల్చివస్తున్నారు. ప్రజలు ఈ బాల వీరుల్ని చూసి వుప్పొంగిపోతున్నారు. పార్టీ చెప్పరానంతగా గర్వపడుతోంది.

మధిర తాలూకాలో కొన్నాళ్ళు దళ కమాండర్లుగా పనిచేసిన తర్వాత, వీరిద్దర్నీ ఇల్లెందు తాలూకా పంపించింది పార్టీ.

ఈ తాలూకాలో ఇద్దరూ చెరోవేపు వుంటూ ఆ ప్రాంతం చూస్తున్నారు. ఆ ప్రాంతీయ కమాండర్లుగా వుంటున్నారు. ఆ ప్రాంతాలలో భూములు పంచారు. రజాకారు పురుగులు తిరగకుండా చేశారు. మిలటరీ అడుగుజాడలు పడకుండా, కనబడకుండా చేశారు. పంచాయితీ ప్రభుత్వం మూడు పూవులూ, ఆరు కాయలుగా ఎదిగేట్టు, వెలిగేట్టు చేశారు.

కొత్తగూడెం—వైరామధ్య రోడ్డుమీద నిజాంమిలటరీ వ్యానులు, ప్రభుత్వ వుద్యోగులు, బళ్ళు నారాయణరెడ్డి దళంవల్ల నడవటం లేదు. రోడ్డుమీద ప్రయాణం చేసే లారీలు, బస్సులు పార్టీకి పన్ను కట్టి తిరుగుతున్నాయి. నారాయణరెడ్డి దళం లారీల మీద ఒకవూరినుంచి మరో వూరికీ, ప్రాంతానికీ ప్రయాణం చేస్తూంది.

పిచ్చిరెడ్డి ప్రాంతంలో కూడ నిజాం ప్రభుత్వం లేదు; పన్నులు లేవు; మిలటరీ జబర్దస్తీ లేదు. అంతా దళం ఆధిపత్యాన, పార్టీ, అధ్వర్యాన, పంచాయితీ కమిటీల నాయకత్వాన ప్రభుత్వం—ప్రజాప్రభుత్వం—అఖండంగా సాగిపోతోంది.

ఈ రెండు దళాలను నాశనం చేయడానికి పెద్దపెట్టున కదిలి వచ్చిన నిజాం మిలటరీని, మూడువందల గుర్రాలను—పిచ్చిరెడ్డి, నారాయణరెడ్డి తిప్పికొట్టారు. అజేయ ప్రజా నాయకులుగా దేదీప్యమాన ప్రభలు విరజిమ్ముతున్నారు.

* * *

నాలురోజులనుంచి పార్టీ చర్చల్లో మునిగితేలుతూ నారాయణరెడ్డి, పిచ్చిరెడ్డి ఈ లచ్చగూడెం అడవిలో—పూరిపాకలో ఏకాంతంగా వుంటున్నారు. అడవి చాలా దట్టమైంది. పచ్చని హేమంతఋతువు ధరించిన పల్లె ప్రకృతి అద్భుతమయిన అందంగా సౌందర్యంతో విరాజిల్లుతూవుంది.

"హే హే హైరో.... హైరో"

"మిలటరీ కాప్రేడ్!"

"ఇంకెక్కడికి పోతారు దండిరా కొడకల్లారా...." అంటూ మిలటరీ చీకట్లో—నిద్రలోవున్న నారాయణరెడ్డి, పిచ్చిరెడ్డిలమీద పడ్డారు; పట్టుకున్నారు

పాక పక్కన కాసింత చప్పుడవగానే నారాయణరెడ్డి ప్రమాదం పసిగట్టి లేచాడు పిచ్చిరెడ్డిని లేవగొట్టి తప్పుకోను ఇద్దరూ ప్రయత్నిస్తున్నారు. చుట్టూ మాటుకూర్చున్న మిలటరీ పోనివ్వలేదు. పట్టుకుంది. ఆయుధాలు లాక్కొని, ఏ భాగానికి ఆ భాగం విడదీసి ఏం అపాయం లేదనే వూహతో సంచిలో దాచిపెట్టారు మిలటరీవాళ్ళు. అంచేత నిరాయుధంగా, చేతులు వూడిపోయిన వారికి మల్లే వున్నారా మహావీరులు.

మిలటరీ వారిద్దర్ని పదిహేను రోజులు చిత్రహింసలు పెట్టింది. ఒక్క రహస్యం బయటకు లాగలేకపోయింది హింసాకాండతో శవతుల్యమయిన పిచ్చిరెడ్డి, నారాయణరెడ్డిలను ఖమ్మం 'నరకకూపం' (నైజాం కాన్సన్ట్రేషన్ క్యాంప్)లో పడేసింది.

యాక్షను గాలి వీస్తోంది. యూనియను టాంకులధ్వని నైజాం మిల్టరీ, రజాకార్ల గుండెలమీద ప్రతిధ్వనిస్తోంది. పిరికిపందలైన రజాకార్లు, నైజాం మిల్టరీ భయతో, ద్వేషంతో, కసితో అమాయక ప్రజలపైనపడి విచ్చలవిడిగా హత్యలు చేస్తున్నారు. జైళ్ళలో, క్యాంపుల్లోవున్న వీరుల్ని తీసుకెళ్ళి మందలుమందలుగా కాల్చి కాకులకు, గద్దలకు గుట్టలుగా పడేస్తున్నారు.

"హుఁ! పొండి! గోతులు తీయండి" అంటూ హుంకరించి హుకుం జారీచేస్తున్నాడుమిల్టరీజమేదారుపిచ్చిరెడ్డి,నారాయణరెడ్డిలను.

"మాచేత గోతులు తీయించడానికి నిన్ను పుట్టించిన దేవుడు దిగి రావాలి? మేం బొందలు తీయం........ మీ చేతుల్తో మీ నాశనాన్ని కొని తెచ్చుకుంటున్నారు. మీ రోజులు దగ్గిర పడ్డాయి. చేతికి దొరికినశత్రువుల్ని, సైనికుల్ని, అమాయక ప్రజల్ని–ఇలా హత్యలు చేసే ప్రభుత్వం ఏదీ నిలవడం కల్ల మీకు పతనం తప్పదు! మీ దుర్మార్గం, దోపిడి ద్రోహం,హత్యాకాండ–యిహనయినా తగ్గించండి" అంటున్నాడు నారాయణరెడ్డి.

"అబ్బో! మహానీతులు చెబుతున్నావే! బద్మాష్!!.... మీరు తీయండిరా గోతులు" అంటూ పక్కన నిలబడివున్న నలభై మంది మిల్టరీ, రజాకార్లకు ఆర్డరిచ్చాడు. వాళ్ళు పోయి పలుగు పారతో గోతులు రెండు త్రవ్వుతున్నారు.

"మీ రాక్షసం హద్దూపద్దూ లేకుండా పోయినందువల్ల తాత్కాలికంగా ప్రజలు నష్ట కష్టాలకు లోను కావచ్చు కాని దీంతో తుదకు సర్వ నాశనమయ్యేదీ, నామరూపాలు లేకుండా పోయేదీ మీరే! అది జ్ఞాపకం వుంచుకోండి! ప్రజలు అజేయులు! పార్టీ అఖండమైంది! జయం పార్టీది! మీ దుర్మార్గానికి గెరిల్లాలు శిక్షలు వేసేరోజు వస్తూంది...." అంటూ మూల్గుతున్నాడు పిచ్చిరెడ్డి.

"ఏమిరా, ఏమన్నావ్........" అని పళ్ళుపటపట నూరుతూ వచ్చి 'ఠప్ ఠప్'మని పిచ్చిరెడ్డి తలమీద, వీపుమీద రైఫిల్ తిప్పి జమేదారు బాదుతున్నాడు. "ఊఁ.... చూస్తారేంరా, వీళ్ళని చితకపొడవండి" అని పక్కనున్న నల్గురు మిల్టరీ వాళ్ళను వుసిగొల్పుతున్నాడు కాళ్ళుచేతులు విరిచి కోళ్ళగుదె కట్టిన నారాయణరెడ్డి,పిచ్చిరెడ్డిలను పప్పు పప్పుగా చితక గొడుతున్నారు అసలే నీరసంగా, నిస్తేజంగా వున్నవాళ్ళు కమిలి కళేబరాలుగా మారారు.

"ఠాం ఠాం ఠాం ఠాం.... ఠాం...."

"కమ్యూనిస్టు పార్టీ.... జిందాబాద్*........ కమ్యూనిస్టు పార్టీ జిందాబాద్"

ఒకేసారి రెండు గోతులలో నారాయణరెడ్డి, పిచ్చిరెడ్డిలను నిలువులోతు పెట్టి పై నుండి కాల్చింది....వారిద్దరూ మృత్యువును కౌగలిస్తూ నినాదా లేకకంఠంతో యిచ్చారు. వారిపైన ఆ తీసిన మట్టి పోసి మిల్టరీ వెళ్ళిపోయింది! ఆ బాలవీరులు–గాదె నారాయణరెడ్డి, గాదె పిచ్చిరెడ్డి–విప్లవమూర్తి రెండు నేత్రాలు, హస్తాలు–నేల తల్లి వొళ్ళో సుదీర్ఘ నిద్రలో మునిగితేలుతున్నారు!!

* * *

(45 వ పేజీ తరువాయి)

అనుభవంగల తెలంగాణా గెరిల్లా దళమే యీ దాడికి వెన్నెముక. అయినా యీ ప్రాంతం నుండి పాల్గొన్న దళాలుగూడా మొదటి అనుభవమే అయినప్పటికీ. అత్యంత క్రమశిక్షణనూ, మనోనిబ్బరాన్ని ప్రదర్శించాయి మూడు రోజులు తిండి సరిగ్గా లేకపోయినా, కొండలు ఎక్కి, దాటి ఆరాత్రి మొత్తం 20 మైళ్ళ వరకూ నడక, బరువులు మోయడం మొదలగు వాటిల్లో చూపిన విప్లవ దీక్ష మరపురాని అనుభవం!

* * *



మా శ్రమజీవుల నిరంతర కృషి ఫలితం, హస్త నైపుణ్యం మన్నికయిన మా "ప్రాఫిట్" బ్రాండ్ పాదరక్షల అందానికి మూలం అధునాతనమైన డిజైన్లు అందించటం మా ప్రత్యేకత.

"ప్రాఫిట్" బ్రాండ్ పాదరక్షలు అన్నిపట్టణముల లోను, మా 'ప్రాఫిటబుల్ ఫుట్ వేర్' బ్రాంచీలలోను లభించును.

డీలర్సు : బి.యస్.సి; సి.యస్.సి; బ్రాట్, సవేరా; లైక్‌మి హవాయిలు, కలకత్తా, కాన్పూరు లెదరు చెప్పులు

మీ అభినందనలతో పురోగమించే

ప్రాఫిటబుల్ ఫుట్ వేర్ H. O.

హనుమాన్ పేట: విజయవాడ – 3

ఫోన్ : 74002

11 వ అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ [మార్క్సిస్టు]

మహాసభల సందర్భంగా మా హృదయపూర్వక

శుభాకాంక్షలు

ఫోన్ : 74777

శ్రీనివాసమహల్

ఫోన్ : 74666

మారుతీ సినిమా

మేనేజింగ్ పార్టనర్ :

పి. జి. బెనర్జి

విజయవాడ - 1

కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి

మహావీరులను సృష్టించిన ఆనాటి తెలంగాణా విద్యార్థి ఉద్యమం

తేదీలు నెలలు సరిగా జ్ఞాపకం లేకపోయినా అది 1946 సంవత్సర కాలం. ఆనాటికే విసునూరు దేశముఖు గూండా నాయకుడు మిష్కినలీ తుపాకి గుండుకు అమరజీవి దొడ్డి కొమరయ్య దారుణంగా ఆహుతి చేయబడ్డాడు.

నైజాం నిరంకుశ ప్రభుత్వానికి, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా గ్రామసీమలలో భగభగమండే విప్లవ మహాగ్నిజ్వాలను ఆరంభంలోనే ఆర్పివేయటానికి నైజాం రిజర్వు పోలీసు ముష్కర మూక నటనడిరేయి చరిత్రాత్మక పాత సూర్యాపేట, బాలెంలగ్రామాలను చుట్టుముట్టి ఆంధ్రమహాసభ కార్యకర్తలను-అమరవీరులు అనంతరెడ్డి, మట్టారెడ్డిగారల నిండు ప్రాణాలను తుపాకి గుండ్లకు బలిచేయటం ఆనాటికే జరిగిపోయింది.

ప్రభుత్వ నిర్బంధ విధానం అప్పటికే తీవ్రస్థాయి నందుకున్నది. నాయకత్వంలోని ప్రధాన భాగం ఆ నాటికే అరెస్టు చేయబడటమో రహస్యంగా ఉండవలసిరావటమో సంభవించింది.

ఒకవైపున ప్రభుత్వ నిర్బంధ విధానం తీవ్రంగా సాగుతూనే ఉన్నప్పటికీ ప్రజా ఉద్యమాలు తమ తమ స్థావరాలలో మోహరిస్తూనే ఉన్నవి.

విద్యార్థులలో పెల్లుబికిన వెల్లువ

కరీంనగరు విద్యార్థులు తమ సమస్యలపై సాగించిన పోరాటాలు ఉన్నత స్థాయి నందుకున్నవి. సమ్మె పోరాటాలు సాగినవి. విద్యార్థులలో పెల్లుబికిన వెల్లువ కట్టలు త్రెంచుకున్నది. పురోగమిస్తున్న ఈ ఉద్యమాన్ని కర్కశంగా అణచివేయటానికి ప్రభుత్వం అనేక నిర్బంధ విధానాలను ఉపయోగించటంతోపాటు యిద్దరు విద్యార్థి నాయకులను స్కూలు నుండి వెళ్ళగొట్టింది. ప్రభుత్వం ఈ చర్య అగ్నిలో ఆజ్యం పోసినట్లయింది. అగ్నిజ్వాల దావానలమైంది. తెలంగాణాలోని అన్ని పట్టణాలకు వ్యాపించింది. కరీంనగరు విద్యార్థులకు సానుభూతిగా, విద్యార్థులపై ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యలను వెంటనే విరమించాలని హైద్రాబాదు, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేటలలో విద్యార్థులు ఊరేగింపులు, సమ్మెలు ప్రారంభించారు

ఉన్నత స్థాయిలో పోరాట దీక్ష

కరీంనగరు విద్యార్థులకు సానుభూతిగా సూర్యాపేటలో జరిగిన ఊరేగింపులో, సమ్మెలో నూటికి నూరుపాళ్ళు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులలో పెరుగుతున్న ఈ సంచలనాన్ని దెబ్బతీయుటకు ప్రభుత్వం కొత్తప్లానులతో సిద్ధమైంది. సూర్యాపేటలో 8 మంది విద్యార్థి నాయకులను ఉన్నతోపాధ్యాయుడు స్కూలునుండి తొలగించాడు. విద్యార్థినాయకులపై ప్రభుత్వం వారంట్లు జారీచేసింది. కొందరిని అరెస్టు గావించింది. ఎంత కఠినంగానైనా వ్యవహరించి విద్యార్థి ఉద్యమాన్ని అణచాలన్న ధోరణిలోనే ప్రభుత్వ వైఖరి కొనసాగింది. ప్రభుత్వ ఈ నిర్బంధ చర్యలు విద్యార్థులను తమ కాళ్ళ ముందర మోకరిల్లేట్టు చేయలేకపోయినవి. పైగా విద్యార్థులలో పట్టుదల పెరిగింది. తమకు జరిగిన అక్రమాలపై పోరాడి రద్దు చేయించుకోవాలన్న పోరాట దీక్ష ఉన్నతస్థాయికి చేరుకున్నది. ఇక ముందు కార్యక్రమాన్ని నిర్ణయించుకోవటానికి జరిగిన విద్యార్థుల సమావేశంలో విద్యార్థి నాయకులు విడుదలయ్యేవరకు వారంట్లు, డిబార్లు రద్దుగావించబడే వరకూ సమ్మె పోరాటాలు సాగించాలని ప్రధానోపాధ్యాయుడు హైస్కూలులో ప్రవేశించకుండా పికెటింగ్ పోరాటం సాగించాలని నిశ్చయమైంది.

అధికారుల ఆటకట్టింపు

తెల్లవారి 9 గంటలకల్లా విద్యార్థులు వచ్చి స్కూలుగేటులో కూర్చున్నారు వందలాది విద్యార్థులు చుట్టూ మూగి ఉన్నారు జై జై ధ్వానాలు దిక్కులు పిక్కటిల్లుతున్నవి. ముస్లిం విద్యార్థులను చీల

తెలుగు తల్లి బిడ్డలం!

తెలుగు తల్లి బిడ్డలం-తెలంగాణ వీరులం
మాతృదేశ ముక్తి కొరకు-పోరుసలుప కదలినాం
తరతరాలనుండి మేము-సాగుచేయు భూమినంత
లాగుకొన్న దేశముఖుల-సాగనంప దలచినాం
వెట్టిపనులు కట్టిపెట్టి జబర్దస్తీ నెగురకొట్టి
స్వేచ్ఛగాను బ్రతుకు కొరకు-ఐక్యమయ్యి నిలిచినాం.
మిలిటరనగ ఎంతరా-దాని బిశానెంతరా
దౌడుతీయ వెంటతగిలి తరిమితరిమిగొట్టుదాం
తెలుగుతల్లి బిడ్డలం-తెలంగాణా వీరులం.

దీని విద్యార్థులలో మతకలహాలు సృష్టించడానికి అధికార వర్గాలు అనేక ప్రయత్నాలు చేశారు. కాని ఆ కుయుక్తులు సాగలేదు. 'హిందూ ముస్లిం భాయి భాయి' 'తుల్బా యెబరాదరీ జిందాబాద్' అన్న ప్రజాతంత్ర భావాలను వెదజల్లే నినాదాలు అధికారుల కుయుక్తుల నాటకాలను సాగనివ్వలేదు. పికెటింగ్ ఉద్యమం నూటికి నూరుపాళ్లు విజయవంతమైంది.

రెండవరోజు పికెటింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థులు గేటులు ఆక్రమించి ఉన్నారు. పికెటింగ్ చేస్తున్న విద్యార్థులకు వత్తాసును, ఉత్సాహాన్ని యిస్తూ వందలాది విద్యార్థులు సమీకృతమై ఉన్నారు. పాఠశాల ఆవరణంతా విద్యార్థులతో క్రిక్కిరిసి ఉన్నది. పికెటింగ్‌ను అతిక్రమించడానికి ఉపాధ్యాయులు కూడా సిద్ధపడేట్టు లేరు. కాని ప్రధానోపాధ్యాయుడు గేటుకు అడ్డగా పడుకున్న విద్యార్థులను త్రొక్కుకుంటూ పోవటానికి కర్కశంగా ప్రయత్నించాడు.

'ఉన్నతోపాధ్యాయుని విచ్చిన్న చర్యలా
ప్రతిఘటించ వేగమే కదిలి రమ్ము సోదరా !'

అన్న పాట వినిపించింది వెంటనే ఆ పాట వందలాది గొంతులలో ప్రతిధ్వనించింది. విద్యార్థి సమూహం ఉత్తేజం పొందింది. విద్యార్థులంతా ప్రతిఘటనకు సిద్ధమయ్యారు. విద్యార్థులకు అండగా మిల్లు కార్మికులు, గుమాస్తాలు ఊరేగింపులతో ప్రజా సమూహాలు కదనరంగానికి సమీకృతమయ్యాయి. పట్టణమంతా అక్కడే ప్రత్యక్షమైనట్టుగా వుంది. ఎటుచూచినా విద్యార్థుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం ఆమోదించాలన్న నినాదాలే. ప్రవాహం లాగా కదిలివస్తున్న ప్రజా వాహినిని చెదరగొట్టటానికి రిజర్వు పోలీసు దళాలూ సమాయత్తమయ్యాయి. లాఠీలతో ప్రజలపై, విద్యార్థులపై పోలీసులు విరుచుకుపడ్డారు అమానుషంగా లాఠీచార్జి ప్రారంభమైంది. అనేక మందికి లాఠీల దెబ్బలు విపరీతంగా తగిలాయి. 12 ఏండ్ల బాలుడు, విద్యార్థి తల పగిలి శరీరమంతా రక్తసిక్తమై స్పృహతప్పి పడిపోయాడు ఈ సంఘటనతో రెచ్చిపోయిన ప్రజలు విద్యార్థులు ప్రతీకారానికి పూనుకున్నారు అందిన రాయినల్లా ఉపయోగించి ప్రతిఘటించారు. ఒక గంటసేపు విద్యార్థులకు పోలీసులకు భీకర పోరాటం కొనసాగింది. ఆ కారణంతో హూంకరిస్తూ విద్యార్థుల మీదికి పోలీసులను తరుముతున్న పోలీసు అధికారిని గురిపెట్టి ఒక విద్యార్థి రాయితో కొట్టాడు. ఆ దెబ్బకు అమీను సాహెబుగారి టోపీ అమాంతంగా ఎగిరి కిందపడిపోయింది. అహంకారపు అధికారికి అంతులేని అవమానం జరిగింది. ఆ తర్వాత విద్యార్థులు అమీను సాహెబును కొట్టారు కాబట్టే లాఠీచార్జి చేయవలసి వచ్చిందని ఒక కుంటిసాకును అధికార వర్గాలు ప్రచారంలో పెట్టాయి.

పూర్వరంగం

నైజాం సంస్థానంలో తీరని విద్యా సమస్యలు విద్యార్థులను తీవ్రంగా కలవరపరుస్తుండేవి. తెలంగాణా ప్రాంతమంతా తెలుగు మాతృ భాషగాగల విద్యార్థులకు ఉర్దూ భాషలో విద్యాబోధన జరుగుతుండేవి. బోధింపబడే ఆ విద్య గూడా ప్రభుత్వం తన పాలక నిరంకుశ యంత్రాంగాన్ని సృష్టించుకోవటానికి మాత్రమే ఉద్దేశించ బడింది. చదువుకొన్న వారిలో గూడా ఎవరో కొందరు నవాబులకు దేశముఖులకు తప్ప యితరులకు ఉద్యోగ గ్యారంటీ ఉండేదికాదు. స్కూలులో ప్రవేశం సంపాదించడానికి విపరీతంగా దొనేషన్లు కావలసి వచ్చింది ఉపాధ్యాయుల వద్ద ట్యూషన్లు చదివితేనే లేక వారి ఇండ్లలో వెట్టిచాకిరీ చేస్తేనే ఉత్తీర్ణులు కావటానికి అవకాశాలు ఉండేవి. ఇంత అధ్వాన్నస్థితి ఉండటమేకాదు అసలు విద్యాలయాలే శూన్యం. తాలూకాకు ఒక్క మిడిల్ స్కూలు, జిల్లాకు ఒక్క హైస్కూలు మాత్రమే ఉండేవి. పైగా గ్రామీణ రైతు కూలీలు క్రూరమైన ఫ్యూడల్ దోపిడీకి గురి కావటంవల్ల వారి వారి బిడ్డలను చదివించటానికి వారి ఆర్థిక సోమత ఏ విధంగా గూడా సరితూగేది కాదు-అందువల్ల విద్య సాధారణ ప్రజలకు అసలే అందుబాటులో లేదు.

విద్యాలయాలలో నైజాం రాజును దైవాంశ సంభూతుడుగా పేర్కొనే ప్రార్థనలు విద్యార్థులచే చేయించేవారు. ఫ్యూడల్ వ్యవస్థ మారటానికి వీలులేదన్న భావాన్ని ప్రబోధించేవారు

ఇలాంటి స్థితిలో విద్యార్థులు విద్యార్థి సంఘాలు స్థాపించుకొని నల్లగొండ, సూర్యాపేటలలో అనేక పోరాటాలు చేయటం జరిగింది. సూర్యాపేటలో హైస్కూలు నెలకొల్పాలని నిరంతరం పోరాడి తుదకు సాధించుకోగలిగారు. నల్లగొండ, సూర్యాపేటలలో విద్యార్థి వసతి గృహాలు ఏర్పరచి విద్యార్థులకు సౌకర్యాలు కలిగించటమే కాకుండా ఈ వసతి గృహాలు విద్యార్థులలో సంఘ చైతన్యం, ప్రజాతంత్ర భావాలు పెంపొందడానికి నిలయాలుగా ఉపయోగపడినవి. లైబ్రరీలు, ఆట పాటల పోటీలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల విజ్ఞాన వికాసాలకు, ఔన్నత్యానికి కృషి గావించబడింది. తద్వారా విద్యార్థి సంఘాలు విద్యార్థుల నిత్య జీవితంలో భాగమయ్యాయి.

విద్యార్థులు-ప్రజాతంత్ర ఉద్యమం

నాటి సాధారణ ప్రజాతంత్ర ఉద్యమం విద్యార్థుల మనోభావాలపైన, కార్యాచరణపైన ప్రభావాన్ని కలుగజేసింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత దేశమంతటా వీస్తున్న విప్లవ పెనుతుపానులు, గదర్ వీరుల వీరగాథలు, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సీతారామరాజుల వీరోచితత్యాగాలు విద్యార్థుల ఉడుకు రక్తాన్ని యింకా వేడెక్కించాయి.

రెండవ ప్రపంచ సంగ్రామంలో కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వాన ఎర్రసైన్యమూ, సోవియట్ ప్రజలు సాగించిన అజరామర త్యాగాలు, వీర యువతులు జోయా, లూడ్మిల్లాలు ప్రదర్శించిన అపూర్వ ధైర్యసాహసాలు, తుదకు నాజీలపతనం, అనేక సోషలిస్టు దేశాల అవతరణ విద్యార్థులకు ఎంతో ఉత్తేజాన్ని కలిగించినవి.

విజయవాడలో జరిగిన అఖిలభారత రైతు మహాసభ, మునగాల రైతు పోరాటాలు, ముఖ్యంగా తెలంగాణాలో విసునూరు జన్నారెడ్డి దేశముఖులకు వ్యతిరేకంగా వెట్టిచాకిరీ రద్దుకోసం రైతు కూలీలు సాగించిన పోరాటాలు, ఆ పోరాటాలలో కడవెండిలో దొడ్డి కొమరయ్య ప్రాణ బలిదానం, ఐలమ్మ భూమి పోరాట విజయం, పాత సూర్యాపేట, బాలెంల, మల్లారెడ్డిగూడెంలలో నైజాం ముష్కరులు సాగించిన అమానుష హత్యాకాండ విద్యార్థి లోకాన్ని ఉద్రేకపరచినవి.

ఆంధ్ర మహాసభలు ప్రధానంగా భువనగిరి, ఖమ్మం మహాసభలు విద్యార్థుల మనోఫలకాలపై ప్రత్యేకమైన ముద్రనువేశాయి. మాతృభాషలో విద్యాబోధన కావాలన్న వాంఛను ప్రేరేపించాయి.

సుందరయ్యగారి పుస్తకం ప్రభావం

ఆ రోజులలోనే 'విశాలాంధ్రలో ప్రజా రాజ్యం' అన్న కామ్రేడ్ సుందరయ్యగారి పుస్తకం ప్రచారంలోకి వచ్చింది. ఈ నినాదం ఆనాటి వరకు ఆంధ్ర మహాసభలో ఉన్న చాలామందికి సాధారణ అవగాహనను నిర్దుష్టపరచి హైద్రాబాదు సంస్థానం విచ్ఛిత్తి చేయబడి వేరువేరు భాషా ప్రాంతాలు తమ మాతృభాషగాగల ఇతర ప్రాంతాలలో సంలీనమై భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పడాలనీ, ఆవిధంగా ఏర్పడిన విశాలాంధ్రలో ప్రజాతంత్ర ప్రభుత్వం ఏర్పడాలన్న ప్రజాతంత్ర కార్యక్రమాన్ని ప్రతిపాదించటం జరిగింది. ఈ కార్యక్రమానికి కూడా ఒక స్పష్టమైన అవగాహన కలిగించింది.

దేశమంతటా పెల్లుబుకుతున్న విప్లవ వెల్లువ, ప్రజాతంత్ర ఉద్యమాలతో ప్రభావితమైన విద్యార్థులు మొత్తం ప్రజాతంత్ర ఉద్యమానికి అండగా నిలబడటంలోకూడా తమవంతు కర్తవ్యాన్ని ఎంతో విజయవంతంగా నిర్వర్తించడంలో కృతకృత్యులయ్యారు

ఆనాడు జాతీయ అంతర్జాతీయ సమస్యలపై వెలువడిన పుస్తకాలు, కరపత్రాలు, పత్రికలు పంచటంలో, ప్రచారం సాగించటంలో విద్యార్థులు చాలా కృషి గావించారు.

భారతప్రజలందరినీ ఆందోళనపరచిన బెంగాల్ కరువువిషాద వార్తలు విస్తృతంగా ప్రచారం గావించి విరివిగా విరాళాలు వసూలు చేసే కర్తవ్యాన్ని జయప్రదంగా నిర్వహించారు.

కాలినడకన విద్యార్థుల ప్రచారం

ఘోరమైన వెట్టిచాకిరి విధానాన్ని నిరసిస్తూ 'నూరు బిందెల సానిపోయన్నా విసునూరు దొర వారింటిముందరమారు పలుకక చల్లవలెనన్నా' వెట్టికి బరువులు మోయించుకపోయే అధికారుల గురించి 'కోసుకు వీసం బివ్వమన్న సర్కారు మాటనే తోసేసారయ్యో, తావీంల్లయ్యలో' అనే పాటలు పాడుకుంటూ ఆంధ్ర మహాసభ వాల టీర్లుగా సూర్యాపేట నుండి ఖమ్మందాకా సుమారు 40 మైళ్ళు కాలినడకన ఊరూరా తిరుగుతూ ఊరేగింపులు సాగిస్తూ ప్రచార కార్యక్రమంలో విద్యార్థులు ఉచిత పాత్రను నిర్వహించారు

ప్రజా శత్రువులకు వ్యతిరేకంగా విద్యార్థులు

మొండ్రాయి దేశముఖులు కడారు సోదరులు నరసింహారావు-రామచంద్రరావులు లంబాడీ కౌలు రైతులను భూములనుండి తొలగించటానికి రైతులపై అనేక దౌర్జన్యాలు సాగించారు. వీరి వెట్టి చాకిరీ విధానానికి వ్యతిరేకంగా చాకలి వీరమ్మ నాయకత్వాన పోరాటం ప్రారంభమైంది. వీరమ్మ కొడుకులకు రాత్రి పాఠశాల పెట్టి విద్యాబోధ చేసి వారిని నాయకులుగా తయారుచేయాలని మొండ్రాయిలో కేంద్రీకరించిన ఆంధ్ర మహాసభ కార్యకర్త కామ్రేడ్ వెంకటేశ్వరరావును దేశముఖు గూండాలు చావచితకగొట్టారు. దేశముఖులు సాగించిన ఈ దురంతం విద్యార్థులలో విస్తృతంగా ప్రచారమైంది. ఒక రోజు కడారు రామచంద్రరావు దేశముఖు సూర్యాపేటకు వచ్చి బస్సు దిగుచుండగానే విద్యార్థులు పసికట్టి చుట్టూ సమీకృతమయ్యారు. ఇది గమనించిన రామచంద్రరావు పరుగు లంకించుకున్నాడు విద్యార్థులు వెంటపడి తరిమారు. తుదకు ఒక హోటల్ గదిలో జొరబడి గడియవేసుకొని రక్షణ పొందాడు. దీనితో గ్రామాలలో ఉద్యమ కార్యకర్తలపై దౌర్జన్యాలు సాగించేవారు సూర్యాపేట పట్టణానికి రావటానికి ధైర్యాన్ని కోల్పోయారు.

ప్రజా ఉద్యమాలకు బాసటగా విద్యార్థులు

అమరజీవి దొడ్డి కొమరయ్య మరణానికి సానుభూతిగా ఒకసారి, పాత సూర్యాపేట బాలెంలలో నైజాం పోలీసులు సాగించిన దమనకాండను నిరసిస్తూ మరో సారి విద్యార్థులు ప్రదర్శనలు గావించారు.

సూర్యాపేటలో మిల్లు కార్మికులు తమ వేతనాల పెరుగుదల కోసం తమ సంఘం పెట్టుకొని పోరాడుచుండే వారిని ఉద్యోగాల నుండి తొలగించటం జరిగింది కార్మికుల తొలగింపుకు వ్యతిరేకంగా విద్యార్థులు ప్రదర్శనలు సాగించారు. తుదకు కార్మికులు తిరిగి పనులలో చేర్చుకోబడ్డారు.

అంతేకాదు జైళ్ళలో ఉన్న నాయకులను జైలు కిటికీలు బద్దలుకొట్టి విడిపించుకోడానికి ప్రయత్నించారు. అది సాధ్యం కానప్పుడు పోలీసుల కండ్లలో కారంకొట్టి నాయకులు పారిపోవడానికి విద్యార్థులు సహకరించారు. రహస్య నాయకులకు వార్తాహరులుగా ముఖ్యమైన బాధ్యతలు నిర్వహించారు.

ఉద్యమ నాయకత్వం జైళ్ళల్లోనూ, రహస్యంగానూ ఉన్న సందర్భంలో ప్రపంచ యువజన సమాఖ్య ప్రతినిధివర్గం సూర్యాపేటకు వచ్చినప్పుడు నైజాం పోలీసుల దమనకాండను ప్రతినిధి వర్గానికి అవగతం చేయించడానికి ఆ ప్రతినిధివర్గాన్ని బాలెంలకు తీసుకువెళ్ళే బాధ్యతనుకూడా విద్యార్థులే నిర్వహించారు.

1947 ఆగస్టు 15

1947 ఆగస్టు 15 నాటికే తెలంగాణా గ్రామసీమలలో నైజాం ప్రభుత్వం, దేశముఖులు సాగించే వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా ఉద్యమం ఉన్నతస్థాయికి చేరుకోవటం, ఆ ఉద్యమాన్ని అణచివేయటానికి తీవ్రమైన నిర్బంధ విధానాన్ని, దౌర్జన్యచర్యలను ప్రభుత్వం, దేశముఖులు కొనసాగించటం, ఈనిర్బంధవిధానాన్ని తట్టుకొని ఉద్యమం పురోగమించడానికి ప్రతిఘటనోద్యమం అప్పుడే ప్రారంభమైంది అయిలమ్మ పొలాన్ని సాధించటం, విసునూరు గూండాలను తరిమికొట్టడ, బాలెంల, పాతసూర్యాపేట, మల్లారెడ్డిగూడెంలలో పోలీసు దాడులను ప్రతిఘటించడం అప్పటికే జరిగింది.

ఇక ఆగస్టు 15 తో భారతదేశానికి స్వాతంత్ర్య ప్రదానం జరగటం, స్వతంత్ర భారతదేశంలో చేరటానికి నైజాము నవాబు నిరాకరించటం, దీనితో అప్పటికే నైజా ప్రభుత్వం- ఫ్యూడల్‌శక్తుల మధ్య రైతు కూలీల మధ్య మండుచున్న వైరుధ్యానికి తోడుగా భారత బూర్జువావర్గానికి నైజాం నవాబుకు మధ్య వైరుధ్య ప్రారంభమైంది. హైద్రాబాదు స్టేటు భారతదేశంలో విలీనం కావాలన్న భావం అన్నివర్గాలలో వ్యాపించింది. హైద్రాబాదు సంస్థానంలోని బూర్జువా వర్గం, దానిని అనుసరించే విద్యార్థులు కూడా ఈ ఉద్యమంలో భాగస్తులయ్యారు. దీని పర్యవసానంగానే శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి ఇంటిలో జరిగిన సమావేశంలో తెలంగాణాలోని అన్నిజిల్లాలకు వివిధ రాజకీయ గ్రూపులకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు ఆ సమావేశంలోనే క్విట్ కాలేజీ నినాదం ఇవ్వబడింది. విద్యార్థులంతా విద్యాలయాలు వదలిపెట్టి గ్రామీణ ప్రాంతాలకువెళ్ళి సాయుధ ప్రతిఘటన ఉద్యమంలో పాల్గొనాలన్న కార్యక్రమం తీసుకోబడింది.

Best Compliments to

11th CONGRESS OF
THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

VARRI RAMACHANDRA RAO
VARRI VARALAKSHMI
VARRI SUJATHA
VARRI SOMASUNDARA KUMAR
&
VARRI VEERAMMA

Revolutionary Compliments to

11th CONGRSS OF
THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

PHONES ; 63411, 74811

MODERN AUTOMOBILES

PRAKASAM ROAD,
VIJAYAWADA - 2

విద్యార్థి వీరులు

విద్యార్థి ఉద్యమం అనేకమంది మహావీరులను సృష్టించింది. 'క్విట్ కాలేజెస్' నినాదాన్ని అందుకొని అనేక మంది విద్యార్థులు విద్యాలయాలు వదిలిపెట్టి సాయుధ గెరిల్లా దళాలలో చేరిపోయారు. గెరిల్లా ఉద్యమంలో వీరోచిత పాత్ర నిర్వహించారు.

విద్యార్థి నాయకుడుగా అద్వితీయమైన పాత్రను నిర్వహించిన కామ్రేడ్ పసునూరు వెంకటరెడ్డి సాయుధపోరాటరంగంలో గూడా సాటిలేని మేటి నాయకుడుగా తనపాత్ర నిర్వహించాడు నకిరేకల్లు ప్రాంతంలో గెరిల్లా ఉద్యమాన్ని అణచడానికి రజాకారు సైన్యాలు గుర్రాలను వుపయోగించినప్పుడు మన ఉద్యమం చాలా చిక్కుసమస్యల నెదుర్కొన్నది. ఈ క్లిష్ట సమయంలోగూడా తన ప్రాంతాన్ని వదిలిపెట్టకుండా ఉండి, ప్రజలను ఉత్తేజపరుస్తూ ఎంతో ధైర్యంగా తన బాధ్యతలను నిర్వహించాడు. తుదకు తన 20యేండ్ల ప్రాయంలో ఒక విద్రోహి వార్త అందించిన ఫలితంగా రజాకార్లు అన్నారం గ్రామాన్ని చుట్టుముట్టి పట్టుకొని కామ్రేడ్ వెంకటరెడ్డిని కాల్చిచంపారు.

సీతారాంరావు హత్య

సూర్యాపేటలో, వరంగల్లులో విద్యార్థి ఉద్యమంలో ఉత్సాహంగా బాధ్యతలు నిర్వహించిన కామ్రేడ్ పొనుగోడు సీతారాంరావు గెరిల్లా పోరాటంలో కూడా అంతకంటే ఉత్సాహంగా తన బాధ్యతలు నిర్వహించాడు ఆర్గనైజర్‌గావుండి ఆ తర్వాత జోనల్ కమాండర్‌గా ప్రమోటు చేయబడ్డాడు. తాను కమాండర్‌గావున్న సమయంలో పోలీసు క్యాంపును చుట్టుముట్టివేసిన వీరోచిత పోరాటానికి నాటి ఏరియా కమిటీ సీతారాంరావును అభినందించింది. పోలీసుచర్య తర్వాత అడవులలోకి దళాలు రిట్రీటు అయిన తర్వాత బయ్యారం ప్రాంతీయ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాడు. ఈ సమయంలో మన దళాలు ఎల్లెందు బొగ్గుగనులపై దాడిచేసి కొన్ని సంవత్సరాలకు సరిపోయే ప్రేలుడు పదార్థాన్ని సంపాదించటం జరిగింది. ఈ విజయోత్సాహంతోనే మేమంతా వేరువేరు ప్రదేశాలకు విడిపోయాము. రెండోరోజే పిడుగులాంటివార్త. పోలీసదళం తాము మరో ప్రాంతంలోంచి వచ్చిన గెరిల్లాదళమని మోసగించి సమీపించి స్టెన్‌గన్‌తో కాల్చగా సుమారు 20 గుండ్లదాకా పొట్టలోపడి సీతారాంరావు చనిపోయాడు ఆనాటికి 19 ఏండ్లు మాత్రమే.

అనిరెడ్డి రామిరెడ్డి వీరగాథ

విద్యార్థులుగా ఉండి తన అన్నలతోపాటు సాయుధ పోరాట ఉద్యమంలోనికి వచ్చి ప్రాంతీయ నాయకుడుగా బాధ్యతలు నిర్వహించాడు కామ్రేడ్ అనిరెడ్డి రాంరెడ్డి. పోలీసు యాక్షన్ తర్వాత ఆయన ఉన్న స్థలాన్నికనుగొని శత్రువులు చుట్టుముట్టారు కాల్పులు సాగించారు. తన దగ్గరవున్న స్టెన్‌గన్‌తో ఆఖరు తూటావరకూ ప్రతిఘటించి వీరమరణం చెందాడు. ప్రజలలో భయోత్పాతాన్ని సృష్టించడానికేమో, నాయకుని శవాన్ని బండిపైఉంచి సూర్యాపేటలో ఊరేగింపు జరిపారు శత్రువులు – కుర్చీపై కూర్చుండబెట్టిన తీరు చూస్తే నాయకుడు తన తుదిసందేశమివ్వటానికి వచ్చారా అన్నట్లుగా ఉన్నది. ప్రభుత్వం ఒకటి తలిస్తే మరొకటి జరిగింది. ప్రజలలో భయానికంటే ప్రభుత్వ దుష్ట చర్యలమీద అసహ్యం పెరిగింది. నాయకుడి తుది సందర్శనంకోసం సూర్యాపేట పట్టణమంతా కదిలింది.

అమర వీరులు

కామ్రేడ్ సీతారాములు ఆర్గనైజర్‌గా ఉండి దేవరకొండ దాకా ఉద్యమాన్ని విస్తృతం గావించాడు. శత్రువుచేత చుట్టుముట్టబడి శత్రువు తుపాకి గుండ్లకు ఎరయై చనిపోతూనే తన దగ్గరఉన్న హాండ్ గ్రెనేడ్ విసిరి కొందరు శత్రువులను బలిగొని 18 సంవత్సరాల వయస్సులోనే కన్ను మూశాడు.

కామ్రేడ్ వెంకటేశ్వరరావు బయ్యారం ప్రాంతంలో మొదటి గెరిల్లాదళాన్ని నిర్మించి శత్రువులకు సింహస్వప్నంగా ఉండి తుదకు శత్రువులచే చుట్టుముట్టబడి హోరాహోరిగా పోరాడి ఆ పోరాటంలోనే ప్రాణాలు వదిలాడు.

కొండవీటి ప్రతాపరెడ్డి, మునుగ వెంకటరెడ్డి,నాగిరెడ్డి చంద్రారెడ్డి లాంటి విద్యార్థినాయకులు సాయుధ పోరాటంలో తమ బాధ్యతలు నిర్వహిస్తూ వీరమరణం చెందారు.

భూమికోసం, భుక్తికోసం పీడిత ప్రజలు సాగించిన చారిత్రాత్మక సాయుధపోరాటంలో అనేకమంది విద్యార్థులు యువకిశోరాల్లాగా ఉద్యమించి తమ ప్రాణాలను తృణప్రాయంగా బలిదానం చేసి మహావీరుల్ని సృష్టించిన మన విద్యార్థి ఉద్యమ చరిత్ర పునీతంగా స్థిరస్థాయిగా ఉంటుంది. భావితరాలకు ఆదర్శప్రాయ మవుతుంది.

* * *

దొంతిరెడ్డి శంభిరెడ్డి

దొంతిరెడ్డి శంభిరెడ్డన్నా
దొడ్డవాడవు నీవు రైతన్నా
నరకకూప బైన నైజాము పాలనను
నిరసించి స్వప్రజా – రాజ్యంబు నెలకొల్ప
నడుముకట్టి ముందుకు దూకావోయ్
వీర విప్లవశంఖ మెత్తావోయ్।
స్వాతంత్ర్య సిద్ధికై శత్రుమూక నెంచి
బరిమీద తొడగట్టి ఉరిమి గర్జించావు
గడ్డిపోచగ ప్రాణ మొడ్డావోయ్
ఆంధ్రభూములు పేరు నిలపావోయ్।
నిన్ను బలిగొన్నట్టి నీచులను పోనాడ
కాంగ్రెసు సైన్యంబు కదిలి వచ్చిందిరా
సర్కారుగద్దె నిలబెట్టిందోయ్
స్వామిద్రోహం ప్రజకు చేసిందోయ్
ఏ మహోత్కృష్ట ఆశయసిద్ధికై నీవు
హోమం చేసితో అసువులర్పించితో
ఆ మహత్కార్య ఫలసంప్రాప్తికై
ఐక్యమై సఖ్యతగ నిలిచేమోయ్।
కరుడుగట్టిన ధనిక తత్వ మణగిన దాక
కర్షకుల, కార్మికుల రాజ్యమొచ్చే దాక
ఆగదోయ్ యీ ప్రజా సందోహమూ
అడ్డలేదే శక్తియని చాటుదాం.

రచన :

ఎస్. రంగాచారి

గెరిల్లా దళ నాయకురాలు 'సత్యవతి'

- శ్రీ చల్లా సీతారామిరెడ్డి

కామ్రేడ్ సత్యవతి 1947 నిజాం నవాబు, రజాకారు, జమిందారీ, జాగీర్దారీ, దేశముఖుల వ్యతిరేక పోరాటంలో 13 ఏండ్ల ప్రాయంలోనే దళాలలో వచ్చి చేరింది. చిన్నవయసులో దళాలలో పనిచేయలేవు- ఇంటికి వెళ్ళమని నాయకులు ఆదేశించారు. కాని పట్టు విడవలేదు. పోరాటంలోనే నిలబడతానని పట్టుబట్టింది.

కొంతకాలం సూర్యాపేటతాలూకా అన్నారం ప్రాంతంలోను, తడకమళ్ల ప్రాంతంలోను పనిచేసింది. ఇంతలో పోలీసు యాక్షన్ జరిగి యూనియన్ సైన్యాలు [నెహ్రూ సైన్యాలు] ప్రవేశించి పారిపోయిన జమిందార్లను వెంటబెట్టుకొని గ్రామాలపై దాడులుచేసి పార్టీ నాయకులను, దళాలను వేటాడనారంభించాయి. మైదాన ప్రాంతాలపై తీవ్రమైన దాడులు జరుగుతున్న సమయంలో దళాలు నాయకులు ఫారెస్టు ప్రాంతంలోనికి తరలివెళ్లి రక్షణ పొందుతూ, ఉద్యమాన్ని నిర్మించ ప్రారంభించారు. ఆ సమయంలో అచ్చంపేట, నాగర్‌కర్నూల్ ప్రాంతాలలో నల్లమల అడవులలో రక్షణపొందుతూ చెంచు ప్రజలలో పనిచేస్తూ మైదాన ప్రాంతములో ఉద్యమాన్ని నిర్మించేందుకు చిన్న దళాలుగా విడిపోయి పనిచేయనారంభించాయి. నల్గురితో ఒక దళం ఏర్పాటయింది. ఆ దళ నాయకురాలు రంగమ్మ (సత్యవతి).

బలుమూరు అనేగ్రామములో, హోంగార్డులు తుపాకులతో చెంచు ప్రజలపైన పోలీసు మిలిటరీనివెంటవేసుకొని నిత్యం దాడులు సాగించేవారు. రంగమ్మ దళం, మరికొన్ని దళాలు కలిసి హోం గార్డులపై దాడిచేసి, వారి తుపాకులన్నిటిని స్వాధీన పర్చుకొని, హోంగార్డుల దాడులను అరికట్టారు. చెంచు ప్రజలపై నిత్యం దాడి చేసి పీల్చిపిప్పిచేసే ఫారెస్టు చౌకీదార్లను తరిమికొట్టి అడవి ఫల సాయాన్ని (తేనే, చింతపండు, వెదురు) వగైరా స్వేచ్ఛగా అనుభవించేటట్లు చేశారు. కొండ నాగులు,బలమూరు ప్రాంతంలో రంగమ్మ దళం ప్రజలలో ఆదరాభిమానాలు పొంది భూస్వాములకు కంగారు కల్గించారు.

కొండనాగులు అనే గ్రామంలో ఎరుకల నాగమ్మ పెద్ద భూస్వామి. కరువు తాండవమాడుతూ ప్రజల కడుపులు కాలుతుంటే ఒక్క గింజైనా, అప్పుగానైనా ఇవ్వ నిరాకరించింది ఆమె. ప్రజలంతా రంగమ్మ దళంతో చెప్పుకున్నారు, రంగమ్మ మరో దళాన్ని తోడుచేసుకొని వెళ్ళి భూస్వామి నాగమ్మ నిలువ చేసిన జొన్నలు, రాగులు, సజ్జలు పది పుట్ల ధాన్యం వందలాది ప్రజలకు బ్రతికుంటే బాకీతీరుస్తారని పంచిపెట్టారు. నాటి నుండి ఆ గ్రామంలో దళానికి ఏ ఆపదవచ్చినా రంగమ్మను, దళాన్ని ప్రాణసమానంగా ఆదరించి రక్షణ ఇచ్చి దాచేవారు.

అచ్చంపేట, నాగర్‌కర్నూల్ తాలూకాకు ఆనుకొని వున్న అన్ని గ్రామాలు రంగమ్మ దళమంటే భూస్వాములకు హడలు. ప్రజలకు ఆదరాభిమానాలు. రంగమ్మ దళాన్ని పట్టించుటకు భూస్వాములు అనేక ప్రయత్నాలుచేసి విఫలులైనారు

ఏరియా కమిటీ కార్యదర్శిగా ఆ రెండు తాలూకాలలో పని చేస్తున్న కె నారాయణగారితో ఫారెస్టులోనే వివాహం 1950 లో జరిగింది ఇంతలో పోరాట విరమణ జరిగింది. 1951 లో పార్టీ నిర్ణయానుసారం మూడు మాసాల పిల్లవాడితో బయటికివచ్చి పని చేయాలని నిర్ణయించారు. సూర్యాపేట తాలూకా, ఆత్మకూరు రైతు మహాసభలో ప్రతినిధిగా హాజరయితే సి. ఐ. డి. లు పసిగట్టి మహబూబ్‌నగర్ డి. ఎస్. పి. అచ్చంపేట ఎస్. ఐ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వచ్చి అరెస్టుచేసి 15 రోజులు పోలీసు కస్టడీలోవుంచి "ఆయుధాలు దాచినారు, చూపించ"మని అడిగినారు. [అప్పుడు నాయకులు ఆయుధాలను ప్రభుత్వానికి అప్పజెప్పారు] దళాలకు అన్నంపెట్టినవారిని, రక్షణలు యిచ్చినవారిని చూపించమని గ్రామాలలో త్రిప్పినారు. అడవిలోనే రక్షణ పొందినాము: ఎవరి పేరు చూపెట్టలేదు. కస్టడిలో నానా బూతులు తిట్టినారు టైము ప్రకారం తిండి పెట్టలేదు. బాబుకు పాలు చాలటంలేదు. బాబుకు పాలు ఇప్పించమంటే నానా ఇబ్బందులు పెట్టేవారు 15 రోజుల తర్వాత రిమాండుచేసి మహబూబ్‌నగర్ సబ్ జైలుకు పంపించి, భూస్వాముల చేరదీసి 9 కేసులు బనాయించారు.

ఈ మొత్తం కేసులు నడిచేవరకు 8 మాసాలు మహబూబ్‌నగర్ సబ్ జైలులోనే వుండాల్సి వచ్చింది. తర్వాత నాల్గు మాసాలు హైదరాబాద్ సెంట్రల్ జైలులో గడపాల్సివచ్చింది. జైలులో జరిగే అక్రమాలకు, పిల్లవాడికి [జ్యోతిబాబు]వేడినీళ్లు ఇవ్వాలని, సబ్బులు, పాలు ఇవ్వాలని పోరాడి సాధించుకోవాల్సి వచ్చిది. స్త్రీలకు

త్యాగధనుల రక్షణకై ప్రతిధ్వనించిన ప్రపంచం

వీర తెలంగాణా పోరాటం ప్రపంచ దృష్టిని ఆకట్టుకొంది. పోరాటంలో 12 మంది వీరులకు మరణశిక్ష విధించారు.

1950 జనవరి 26 న నూతనరాజ్యాంగం అమలులోకి రానున్నది. అప్పటికే శిక్షలు పొందిన వీరులను, రాజ్యాంగం అమలులోకి రాకుండానే ఉరితియ్యాలని ప్రభుత్వం తలపోసింది.

జనవరి 22న ఐదుగురిని, 23న ఏడుగురిని హతం చేసేందుకు పథకాలు పన్నింది.

నిహతులయ్యే వారి సంతకాలు 9న తీసుకున్నారు.

12రోజుల వ్యవధి. 12 నిండుజీవితాల బలి. ఇది రహస్యంగా వుంచాలనుకున్నది ప్రభుత్వం. కాని వార్త పొక్కింది. గాలితో కలసి ప్రపంచమంతా పాకింది.

వీరుల రక్షణకు ప్రజాతంత్ర వుద్యమం కదిలింది.

లండన్‌లో డి. యన్. ప్రిట్ తెలంగాణా వీరుల రక్షణకు తన న్యాయ ప్రజ్ఞను తోడు చేశారు. శ్రీయుతులు డేనియల్ లతీఫ్, మనోహర్‌లాల్ సక్సేనా,గజెశ్‌ల వంటివారిని చేదోడు చేసుకున్నారు.

బొంబాయినుండి న్యాయవాదులు హైద్రాబాద్ చేరారు. ఉరి శిక్షలకు మరో 5 రోజులుంది. శిక్షలు అమలు ఆపమని హైకోర్టును అభ్యర్థించారు.

ప్రపంచమంతటా ఈ వార్త ఆగ్రహావేశాలను కలిగించింది. అంతర్జాతీయ సౌహార్దత పెల్లుబికింది.

పల్లెగ్రాముల నిరసనవెల్లువతో హైద్రాబాద్ మునిగిపోయింది.

"తెలంగాణా వీరులను రక్షించండి" అనేది యుద్ధ నినాదంగా మారింది

జెకోస్లవేకియా యువజనులు గొంతెత్తి ఖండించారు.

హంగరీ స్వాతంత్ర యోధులు సౌహార్దతను వ్యక్తం చేశారు.

తూర్పు యూరపు ప్రజలంతా ముక్తకంఠంతో దుర్మార్గాన్ని ఖండించారు.

ఆనాటి ప్రపంచ యువకుల వేదికగా వున్న ప్రపంచ ప్రజాతంత్ర యువజన సమాఖ్య తనఆరు కోట్ల గొంతులతో నిరసన నినాదాలు పలికింది.

ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ఈ నిరసనకు 16 కోట్ల చేతుల అండనిచ్చింది.

ప్రఖ్యాత గాయకుడు పాల్‌రాబ్సన్ తన తీపి గొంతుతో నిరసన పదాలు పాడారు

ఎన్నో.... ఎన్నెన్నో గొంతులు కలిశాయి. చేతులు బిగిశాయి. కదిలిన ప్రపంచం ఉరిశిక్షలు ఆపింది.

చివరకు యావజ్జీవిత శిక్షలుగా మార్చింది. ఈ విధంగా శ్రామిక వర్గ అంతర్జాతీయత 12 నిండుప్రాణాలను నిలిపింది. * *

రేణికుంట రామిరెడ్డి పాట

ఎంత ధీరుడు రెడ్డి బిడ్డన్నా !
మన రేణికుంటా -
చింతలాపుడి రాం రెడ్డన్నా !

॥ఎంత॥

ఒట్టిమాటలుకావు వినుమన్నా
లారీల నొకపది -
చుట్టు ముట్టాడించెనో యన్నా

॥ఎంత॥

పంతముగ నీజాము కుక్కల
పాడు మూకల భీకరంబుగ
సొంతముగ సాధించె భళి భళి
ఎంత ధీరుడు రెడ్డి బిడ్డన్నా
మన రేణికుంటా -
చింతలాపూడి రాం రెడ్డన్నా

॥ఎంత॥

[రామిరెడ్డికి సంబంధించిన వివరాలు సుందరయ్యగారి వీర తెలంగాణా విప్లవ పోరాటంలో చూడవచ్చు. — ఎడిటర్]

యలకపల్లి యాదగిరి పాట

అందుకో జోహార్లు యాదన్నా !
నీ పేరు నిలబెడతాము యాదన్నా !

॥అందుకో॥

తొండ్రాయి మొండ్రాయి
తిరుమలా గిరి వద్ద
మొండి పోలీసోళ్ళు
దండి బలము తోడ
ఎంత దండెత్తి వచ్చినా యాదన్నా
ఇసుమంత భయపడవు యాదన్నా

॥అందుకో॥

మొండిగుండేతోడ యాదన్నా
బల్-దండిగా పోరావు యాదన్నా

॥అందుకో॥

కోట పాటీ దాడి యాదన్నా
బల్-భేషుగా జేశావు యాదన్నా

॥అందుకో॥

[ఈయన 1947 లో తిరుమలగిరి దాడిలో చనిపోయాడు ఇతనిమీద ఒక గేయమూ, ఒక కోలాటం పాటా ఆ ప్రాంతంలో వ్యాప్తిలో వుంది. గేయం 'చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా' అనే వరసలో వుంటుంది — ఎడిటర్]

ఒక్కొక్కరికి ఒక సబ్బు ఇవ్వాలని పోరాడి సాధించారు. జైలులో సంవత్సరం శిక్ష కేసుల తిరుగుడులో అప్పీలు నెంబరు మీదికొచ్చి తీర్పు చెప్పేలోపల సంవత్సరం గడిచింది. అప్పీలులో శిక్ష రద్దు చేయబడింది. ఆంధ్ర దేశంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న మహిళ సంవత్సరం జైలుశిక్ష అనుభవించిన వీర నారి సత్యవతి. * *

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

11వ మహాసభకు

అరుదెంచిన

కాకలు తీరిన

కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

ఉద్యమ నాయకులకు

* * * * * * * * * * * * * * * * * *

మా హృదయపూర్వక

శుభాకాంక్షలు

అరుణా షూ స్టోర్స్

తెలంగాణా పోరాట కాలంలో సాహిత్యం

— శ్రీ వి. శ్రీహరి

భూమికోసం, భుక్తికోసం, దాస్యబంధ విముక్తికోసం సాగిన మహత్తర తెలంగాణా సాయుధ పోరాటం తెలుగుజాతి జీవితంలో వివిధ రంగాలలోనూ నూతన కాంతులను వెదజల్లింది.

సాంస్కృతిక రంగం ఒక నూతనగమనాన్ని సంతరించుకుంది.

పోరాట ఆగిపోయి మూడు దశాబ్దాలు నిండాయి. పోరాట సమయంలోనూ, ఆ తదుపరి సాహిత్య, సాంస్కృతిక రంగాలలో వచ్చిన మార్పులను ఈ తరానికి పరిచయం చేయడమే ఈ వ్యాసం వుద్దేశ్యం.

సాహితీ పరామర్శపేరిట రాజకీయ నిర్ధారణలకు వస్తున్నారు కొందరు చరిత్రకు కొత్త భాష్యాలు చెపుతున్నారు

తమ భాష్యాల నిర్ధారణల తూకంతో ఆనాటి సాహిత్యాన్ని, సాంస్కృతిక మార్పుల్నీ అంచనా వేస్తున్నారు. సంస్కృతీజీవుల తాదాత్మ్యతా తారతమ్యాలను తేల్చిపారేస్తున్నారు.

ఈ వ్యాసం వాటికి సమాధానం కాదు. అందుకు మరొక ప్రయత్నం అవసరం.

ఆనాడు సాహిత్యం విభిన్నరూపాల్లో ఎలా మొలకెత్తి, ఎదిగిందో, పోరాటానికి వూపునిచ్చి, పోరాటంద్వారా తానెలా స్ఫూర్తిని సంతరించుకుందో రేఖా మాత్రంగా పరిశీలిద్దాం.

వర్గాలు వున్నంతకాలం వర్గపోరాటం అనివార్యం. అలాగే నైజాం ఫ్యూడల్ నిరంకుశత్వానికి, ఎనలేని దోపిడీకి వ్యతిరేకంగానూ పోరాటాలు సాగాయి.

కాని ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీ ఆ పోరాటాలకు ఒక గమ్యాన్ని నిర్దేశించాయి దానితో పోరాటం వూపును అందుకుంది. రాశిలోను, గుణంలోను భారత విప్లవోద్యమానికి తలమానికంగా నిలిచింది.

వెట్టిని వ్యతిరేకించడం, లెవీలు నిరాకరించడంతో ప్రారంభమైన పోరాటాలు సాయుధ ప్రతిఘటనకు ఎదిగాయి.

ఈ మార్పులన్నీ సాహిత్యంలోనూ ప్రతిబింబించాయి.

పాట సాదా జనం ఆయుధం సాహిత్యంలో.

అందుకే కష్టజీవులు సాగించిన ఆ పోరాటంలో సహితం పాట ఒక సాధనంగా పనిచేసింది.

నైజాం నిరంకుశత్వాన్ని, ఫ్యూడల్ దోపిడీని వివరిస్తూ జానపద రీతుల్లో పాటలు కొనసాగాయి.

మొత్తం పోరాటకాలంలో ఏడువందలకు పైగా పాటలు వచ్చినట్లు ఒక సమాచారం.

అన్నీ సంతరించి ఈ తరానికి అందించాలి అందుకు కొన్ని ప్రయత్నాలు సహితం జరుగుతున్నాయి.

వాటిలో కొన్నిటిని తడివి చూద్దాం.

ఫ్యూడల్ దోపిడీని వర్ణిస్తూ:

"తూరుపు నుండి వచ్చేరా తుప్పనక్క
పడమటి నుండి వచ్చేరా పర్వతాల నక్క
ఆ నక్కా, ఈ నక్కా తోడెరా బొక్క" అంటూ,

"ఉప్పులేని గంజి తాగితిమయ్యా
చొప్పకట్ట వోలె సోలితిమయ్యా
కుక్కి మంచంలోన కూలితిమయ్యా
ఎగుస మంతా చేసి ఎయిపుట్లు పండించి
ఎన్నదొక్కా మెతుకెరగరన్నా
నాదేటి బతుకాయెరన్నా"

అని రైతాంగపు దుస్థితిని వివరించారు. గ్రామీణ జీవితంలో ఇతరుల జీవితాన్ని చూస్తే :

"బాకి పాకీ చేసి బక్కలను నేగొంటె
బాకి తీరక ముందె బక్కలే తరలె"
బక్కలు = గొర్రెలు

పన్నుల కోసం జరిగే దౌర్జన్యాన్ని ఇలా వివరించారు:

"కరణాలు, కాపులు పన్నుకడగా వస్తే
పన్ను గట్టకపోతే పట్టి తన్నేరు"

అంటూ వివిధ వర్గాల ప్రజల జీవితాన్ని గానం చేశారు

ఫ్యూడల్ దోపిడీలో వెట్టిచాకిరి అంతర్భాగం ఈ చాకిరీని వివరిస్తూ—

"చెయ్యలేమయ్య వెట్టిచాకిరీ ఈ
దౌర్జన్యపరులకు చెయ్యలేమయ్య
మేము వెట్టిచాకిరి"

అంటూ బహుముఖంగా సాగే వెట్టిచాకిరిని వర్ణిస్తాడు.

కాళ్ళకు చెప్పులు కుట్టివ్వాలి, కలుపుకు వుచితంగా పోవాలి, కట్టెలు యివ్వాలి, ఆకులు అందించాలి జాబులు చేర్చాలి, వడ్లు దంచాలి, బండిముందు పరుగెత్తాలి, ఇల్లు అలికి ముగ్గులు పెట్టాలి, పాన్పువేసి కాళ్ళు పిసకాలి, దొరలకు, వారిబర్రెలకు క్షౌరం చేయాలి.

దొరల యింట్లో శుభా శుభ కార్యాలకు నజరానాలు చెల్లించాలి. అతని యింట్లో జరిగే ఏ కార్యానికైనా పన్నుగట్టాలి.

నైజాం క్రింద ఫ్యూడల్ ప్రభువులకేగాక, ప్రభుత్వోద్యోగులకు సహితం వీరు యిలా వెట్టిచాకిరీ చేయాల్సిందే. వీరి దౌర్జన్యాలకు గురికావలసిందే.

"మోతుకూరి అమీనోడా
మూరేటి గడపోడా
జానేటి మీసమోడా
....
ఆడోళ్ళ బట్టలొలిపించి, ఆటాలు ఆడించి
ఈత బరిగెలు దెచ్చి – మంగా ముళ్ళనుదెచ్చి
బతకమ్మ ఆడించే బలెదెబ్బలు గొడితివిగదరో"

ఇవి అమీను దౌర్జన్యాలు, వారి ఆగడాలు చూడండి.

"పేదోళ్ళము భక్తికొద్ది
పోశమ్మకు పెట్టుకుంటె
కోడిపిల్ల మామూలు
కొట్టి తీసుకుంటావా ?"

భూస్వాములు తల్లులు పాలివ్వకుండా చేలో పనిచేసే లాగా క్రౌర్యం చూపేవారు. పాలు కారిపోతుంటే బొడ్డుగిన్నెల్లో పిండ మంటారు. దాన్ని వివరిస్తూ-

"ఒక రొమ్ము పిండితే వుయ్యాలో
గిన్నె నిండే పోయె వుయ్యాలో
కాతెమ్మ రొమ్ములో వుయ్యాలో
పాలు నిల బాడేను వుయ్యాలో"

ఈ స్థితిలో ప్రజలు తిరుగబడ్డారు.

"ప్రజలను హింసించు ప్రభువు మాకేలా
వధియింప భక్షింప వనరాజు లేడా ..."

అని భవిష్యత్‌ను ఆకాంక్షించారు. పోరాటం ప్రారంభమైంది

"పట్టరా వడిశాల పట్టరా రైతా
కొట్టరా పోలీసు కుక్కలదిరేటట్లు"

అని పిలుపులు ప్రారంభమైనాయి.

"తుపాకి బారులు ప్రేలినా
బాంబుల వర్షం కురిసినా
ఎత్తిన జెండా దించకోయ్-"

అంటూ ప్రబోధం.

"పీడిత జనులు బిగించి పిడికిలి
ముక్కోటాంధ్రులు ప్రజా రాజ్యమును
స్థాపించగ రా రండోయ్-"

అని మహోద్రేకంగా పాడారు.

"తెలంగాణ సోదరా! తెగువచూపి పోరరా

....

విశాలాంధ్ర ప్రజారాజ్య జయపతాక నెత్తరా-"

అన్నారు.

ప్రజా శత్రువులకు వివిధ రీతుల్లో హెచ్చరికలు ప్రారంభమైనాయి.

"కాలాము మారినాది
కనిపెట్టి తిరుగరండి
కొవ్వెక్కి గొర్రెపోతు
కొండాకు తాకవద్దు"

....

"ఆగదోయి మా శక్తి
అణగారిన ప్రజాశక్తి
ఆగని విప్లవశక్తి
నివురుగప్పు నిప్పులాగ
లేచాయోయ్ బావుటాలు
ఓ ధనికులారా ఓ పెత్తనదారులారా
మీరలింక కనులు తెరవ రెందుకోయ్
భూస్వాములారా మీ పనులు మానరెందుకోయ్"

పోరాట స్వభావాన్ని :

"మన ఉప్పు పప్పుదిని మదమెక్కి నైజాము
కనులు గానక నేడు కయ్యాని కొడిగట్టె
మతపిచ్చి కుక్కలను తెలుగోడా
మన పైకి వుసిగొల్పె మొనగాడా"

అంటూ వివరించారు.

పోరాటం ముందుకు సాగే కొద్దీ పాటలు తెలంగాణా పరిధి దాటి యితర దేశాల పోరాటాలతో మమేకం పొంది విశ్వాసం పొందడం ప్రారంభమైంది.

నైజాము సర్కారును నాజీలతో పోల్చి, వారిని మించి పోయాడని తీర్పుయిచ్చారు.

"రష్య వుంది చైన వుంది
రైతుకూలి రాజ్యముంది"

అని చెప్పడమేకాక

"చీని దేశములోన నేడన్నా
మన కష్టజీవులు చాలభాగం పొందినారన్నా"

అని చైనా ప్రజలతో మమేకమై పాడారు.

పోరాటం పట్ల విశ్వాసం కలిగిస్తూ

"చిన్న పెద్ద జీతగాడు
డైబర్ ఇంజన్ నడిపెటోళ్ళు
జేకొట్టి జండ బట్టిరో
ఇస్నూరు రామచంద్రరెడ్డి
సంగపోల్లు సై కొట్టిర్రో ॥ఇ॥
కూటికి గుడ్డకు కరువైనోళ్ళు
చెమటతీసి బతికేటోళ్ళు
తుపాకిబట్టి నిల్చిర్రో
ఎర్రజెండ లెగరేసిర్రో" ॥ఇ॥

అంటూ శత్రువును హెచ్చరించారు.

ఇలా సాగిన కవిత అనేకమంది వీరమరణం పొందుతుంటే వారి సాహసాన్ని కీర్తిస్తూ, ప్రభుత్వ దుర్మార్గాన్ని ఖండిస్తూ అనేక పాటలు పాడారు.

ప్రతి వీరుడికి ఒక పాట వుందంటే అతిశయోక్తి కాదు.

కొమరయ్య అమరత్వం తెలంగాణా ప్రతిఘటనకు సంకేతం

"అమరజీవివి నీవు కొమరయ్యా
అందుకో జోహారు కొమరయ్యా

అంటూ ప్రారంభమైన ఈ వీరకీర్తనలు

సై సై గోపాలరెడ్డీ
నీవు నిలిచావు ప్రాణాలొడ్డీ"

అని సాగించారు.

అంతేగాదు ఒక్కొక్క దొర చరిత్రనూ కూలంకుషంగా వివరిస్తూ "ఉయ్యాల" పాటలు దొర్లుకుంటూ సాగిపోయేవి.

ఉయ్యాల పాటల బాటనే 'తుమ్మెద' పాటలు గూడ విప రీతంగా వచ్చాయి.

జానపద రూపాలన్నీ కొత్త కథలతో జనం నాలుక మీద నాట్యమాడాయి. సాదా జనం ఒక పదవదిని పట్టుకొని ఎక్కడికక్కడ కట్టుకున్నట్లు ఈ పాటలు సాగేవి.

వీటి తోడై "గొల్ల సుద్దులు" నిలిచాయి.

తెలంగాణా పోరాటానికి ప్రజలు తమ జానపద సాహిత్యాన్ని పదును పెట్టి కొత్త విషయాలు కలుపుతుంటే, తరతమ భేదాలతో తెలుగు కవులు ఈ పోరాటానికి స్పందించారు. తమ గొంతు కలి పారు. మద్దతు యిచ్చారు. తెలంగాణా పోరాటానికి ప్రజల ముందు అద్దం పట్టారు.

తెలంగాణా పోరాటానికి తెలుగు కలం పుప్పొంగి గళం విప్పడమేగాక జాతీయ భాషలన్నింటిలోనూ ఇది ప్రతిధ్వనించింది.

హిందీలో శ్రీ చంద్రబాల్, ఓరూ, జతేశ్వర్‌వర్మ, నాగార్జున్ వంటి వారి కవితలు మనకు లభ్యమయ్యే కొన్ని.

చిన్న కథలు

కవిత్వం తరువాత తెలంగాణాకు నీరాజన మిచ్చిన ఘనత చిన్నకథది.

తెలంగాణాలో జరుగుతున్న దురంతాలకు అద్దం పట్టిక కథలు ముందుగా వచ్చాయి. కొమరయ్య అమరత్వం తర్వాత 'సంగం' ఎలా పుప్పెనలా పొంగి భూస్వామ్య సౌధాలను బద్దలు కొట్టిందో నైజాం, కాంగ్రెస్ పోలీసుల దౌర్జన్యాలను ప్రజలు ప్రతిఘటించిన తీరును ఈ కథలు చిత్రించాయి.

ఇలాంటి కథలు ప్రచురింప బడినవే సుమారు 70 దాకా వున్నాయి. ఇవిగాక గంగినేని వెంకటేశ్వరరావు గారి ఎర్రజెండాలు మూడు భాగాలు, ఆదర్శకుటుంబాలు బాగా ప్రఖ్యాతి కొచ్చాయి.

హైదరాబాద్ నుండి శ్రీ ఆడివి బాపిరాజు గారి సంపాదకత్వాన వెలువడిన 'మీజాన్' పత్రికలో అభ్యుదయ రచయితల పత్రిక 'అభ్యుదయ'లోను, సెట్టి ఈశ్వరరావుగారి కథలు "విశాలాంధ్ర"లోను వచ్చాయి.

'ప్రజాశక్తి', "గోల్కొండ పత్రిక", 'శోభ' వంటి వాటిలో కొన్ని వచ్చాయి.

బందగీ జీవితానికి ప్రతిరూపమా అన్నట్లు 'రహీంభాయి' కథ, సంగం యిచ్చిన సాహసానికి చిహ్నంగా 'సంగం చిట్టీ' 'చిన్నపుడే' 'పాడియావు' 'ఇజ్జత్' మొదలైనవి మొదటిదశ కథలు.

'ఊరేగింపు', 'పన్నులు యివ్వం' మొదలైన కథలు ప్రజల తిరుగుబాటును చూపుతాయి.

తర్వాతే కథలు హెచ్చు సంఖ్యలో వచ్చాయి. వివిధ పోరాటాలను, మార్పులను, విజయాలను, వీర మరణాలను, చిత్రహింసలను ఇవి చిత్రించాయి.

నవలలు

సాహితీరంగంలో తెలంగాణానుచూపిన మరొక ప్రక్రియ 'నవల'

నైజాంలో 'తెలుగు' గుండెమంటను చూపిన 'ప్రజల మనిషి'తో ప్రారంభమైన ఈ నవలలు తెలుగు రచయితలు 14 దాకా రచించారు.

కిషన్‌చందర్ ఉర్దూ నవల 'జైత్రయాత్ర' గూడా తెలంగాణా పోరాటానికి సహానుభూతిగా వచ్చిన నవలే.

శ్రీ ఆళ్వార్ స్వామిగారి 'గంగు' అసంపూర్ణంగా మిగిలింది.

పాత రోజులు, కొత్త రోజులు, తెలుగునాడు ఒకే సీరియల్ నవలగానూ, అదే విధంగా ఓనమాలు, మృత్యువు నీడల్లో కలిపి మరొక సీరియల్ నవలగాను తెలంగాణా పోరాటపు వివిధ మలుపులను చిత్రిస్తాయి.

అట్లాగే చిల్లరదేవుళ్లు, మోదుగపూలు, జనపదం జంట నవలలుగా దర్శన మిస్తాయి.

నాటికలు - నాటకాలు

తెలంగాణా ప్రజా పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో, కళ్ళకు కట్టినట్లు వివిధ దశలను చిత్రించడంలో నాటిక, నాటకాలది ఒక ముఖ్య పాత్ర.

'మా భూమి' ఆంధ్ర ప్రజలను వుర్రూతలూగించి తెలంగాణా ప్రజల పక్షాన నిలిచింది దీనికి తర్వాయి భాగమా అన్నట్లు 'గెరిల్లా' వచ్చింది.

'పోతుగడ్డ' సహితం అనేక ప్రదర్శనలకు తావిచ్చింది.

నాటికలలో 'వీరకుంకుమ' అంతటి ప్రాచుర్యాన్ని పొందింది. కాగా గరికపాటి రాజారావు గారు రాసిన 'వీరనారి' చక్కటి ప్రదర్శనలకు తోవచూపింది.

"అరికట్లు", "పగ," "సర్‌బరాహి", "న్యాయం", "వెట్టి చాకిరి", "గెరిల్లా" అనే నాటికలు తెలంగాణా జీవితాన్ని చిత్రించగా, "శాంతిరక్షణ కోసం", "రిపబ్లిక్ వెలసింది.", "కాంగ్రెసా ఆంగ్రేజా" అనేవి కాంగ్రెస్ ప్రభుత్వ దాడులకు రూపమెత్తినవి.

బుర్ర కథలు

బుర్రకథ తెలంగాణా ప్రజాపోరాటంలో ఒక సాధనమైంది.

నైజాం విప్లవం అని కాంగ్రెస్ వారు ప్రకటించిన దానితో సహా కాశిం రజ్వీ కథను, అనేక పోరాటాలను, అమరవీరుల గాథలను బుర్రకథలు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాయి.

బుర్రకథ ప్రజలను వుర్రూతలూగించిన తీరు తెలిసిన ప్రభుత్వం ఈ కళారూపాన్నే నైజాం గడ్డమీద నిషేధించింది.

సాహితీ జీవితంలో తెలంగాణా పోరాటం తెచ్చిన మార్పును ఈ వ్యాసం రేఖామాత్రంగా చిత్రించింది.

తెలంగాణా ప్రజల జీవితాన్ని నగ్నంగా ప్రదర్శించడంతో తెలుగు సాహిత్యం పోరాటానికి వూపునిచ్చింది అలాగే పోరాటంలో తానెంతో స్ఫూర్తిని సంతరించుకొంది.

* * *

మార్క్సిస్టుపార్టీ 11వ మహాసభ సందర్భంగా విప్లవాభినందనలు తెలియజేస్తున్నాము.

ట్రాక్టర్ల మెకానిజమ్ మా ప్రత్యేకత

మెకానిక్: వి. సుధాకరరాజు

సుధా ఆటో డీసెల్ వర్క్స

ఇంకొల్లు - 523 167

ప్రకాశం జిల్లా

గ్రామ్స్ : "ఆటోమోబైల్స్"　　　　　　　　　　　　　　　　　　ఫోన్స్ : 61384 : 61385

భారత్ ఆటో ఎంటర్ ప్రైజెస్

లబ్బీపేట,　　　　　　　　　　　　P. B. No. 702

బందర్ రోడ్　　　　: :　　　　విజయవాడ - 10



ఆథరైజ్డు డీలర్సు :

హెచ్. యమ్. టి. జెటార్ 25 హెచ్.పి., 35, హెచ్.పి., 58 హెచ్.పి , ట్రాక్టర్లు విడి భాగములకు, అన్ని రకముల వాహనముల రిపేరు మా ప్రత్యేకత.

భారతదేశంలో మొట్టమొదటిసారిగా A P I బొంబాయివారిచే డీజిల్ యింజనుతో నిర్మింపబడిన ఆటోరిక్షాలు విడుదల చేయుచున్నారని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.



వివరములకు సంప్రదించండి :

Phones : 61384 : 61385

వేణుగోపాల్ ఆటో ఎంటర్ ప్రైజెస్

లబ్బీపేట, బందర్‌రోడ్డు

విజయవాడ - 10

కమ్యూనిస్టు పత్రికల ఉజ్వల చరిత్ర

— శ్రీ బొమ్మారెడ్డి

విప్లవ పోరాటంలో పత్రిక విశిష్ట పాత్ర గురించి కామ్రేడ్ లెనిన్ ఇలా అన్నాడు 'పార్టీ పత్రిక సమిష్టి ఆందోళనకారుడు మాత్రమే కాదు.... సమష్టి ఉద్యమ నిర్మాత కూడా.'

—పై విషయాన్ని గమనిస్తే పార్టీకి,పార్టీ పత్రికకు మధ్యగల విడదీయరాని సంబంధం బోధపడుతుంది.

మార్క్సు, ఎంగెల్సు, లెనిన్ ప్రకటించిన రూపంలో కమ్యూనిస్టు పార్టీ పత్రికలు శ్రామిక ప్రజల హక్కులకు, సమర శీల కార్మికవర్గ పార్టీ అభివృద్ధి కొఱకు నిర్విరామంగా కృషి చేస్తున్నాయి. వాటి వివరాల్ని సంగ్రహంగా క్రింద యిస్తున్నాం.

భారతదేశంలో కమ్యూనిస్టు పత్రికలు

భారతదేశంలో సోషలిస్టు భావాల్ని ప్రచారం చేయటానికి మొట్ట మొదటిగా 'సోషలిస్టు' అనే వార పత్రిక 1922 ఆగస్టు 5 న ప్రారంభింపబడింది. ఆటు తర్వాత మార్క్సిస్టు సిద్ధాంతాల్ని ప్రచారం చేయటానికి, వివిధ వర్గాల్ని సంఘటిత పరచటానికి వీలుగా పార్టీ కేంద్రం నుండేగాక వివిధ భారతీయ భాషల్లో రహస్య కరపత్రాలు, బులిటెన్లు, పత్రికలు ముద్రించటం ప్రారంభమయింది. వాటిల్లో ఉర్దూ వార పత్రిక 'ఇన్‌క్విలాబ్' (1922) పంజాబీ మాస పత్రిక 'కీర్తి' (1925) గణించతగ్గవి.

కాన్పూరు కుట్ర కేసు దేశవ్యాప్తంగా పెద్ద సంచలనాన్ని రేకెత్తించింది. సరిగా ఆ కాలంలోనే కమ్యూనిస్టు భావాలు దేశం నలుమూలలకు వ్యాపించటం ప్రారంభమయింది. 1925-29 మధ్య కాలంలో పార్టీ వివిధ ప్రాంతీయ భాషల్లో, ముఖ్యంగా ఉత్తర భారత దేశంలో పెక్కు పత్రికలు ప్రచురింపబడ్డాయి. వాటిల్లో లాల్‌గాల్, గణవాణి (బెంగాల్) స్పార్క్, క్రాంతి (బొంబాయి) కీర్తి (పంజాబ్) ముఖ్యమైనవి.

1935 తర్వాత మార్క్సిస్టు భావాలు వివిధ రాష్ట్రాల్లో వేగంగా అభివృద్ధిచెందాయి. భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ఈ దశను ఒక మలుపుగా పేర్కొనవచ్చు. సోషలిస్టు భావాల వ్యాప్తికి దేశంలో రహస్యంగా ప్రచురింపబడిన పత్రికలు, పుస్తకాలతోపాటు, ఇంగ్లాండు నుండి రహస్యంగా ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి, పోలీసుల కన్నుగప్పి పత్రికలు, పుస్తకాలు వచ్చేవి. ఈ సారస్వతం యువకులకు, విద్యార్థులకు అమృత సమానంగా ఉపకరించేవి

1934-39 మధ్యకాలంలో మద్రాసు నుండి వెలువడిన 'న్యూ ఏజ్' ఆంగ్ల మాసపత్రిక దక్షిణ భారతదేశంలో మార్క్సిస్టు భావాల వ్యాప్తికి, కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి ఎంతో తోడ్పడింది.

1937లో బొంబాయిలో ప్రారంభింపబడిన 'నేషనల్ ఫ్రంట్' వారపత్రిక కమ్యూనిస్టు ఉద్యమంతోపాటు ప్రజాసంఘాల నిర్మాణానికి కూడా ఎంతగానో తోడ్పడింది.

ఆంధ్రలో 1933 తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమయింది. పార్టీచే 1937లో 'నవశక్తి' వారపత్రిక ప్రారంభింపబడింది.

రెండో ప్రపంచ యుద్ధం 1939లో ప్రారంభమయింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు బ్రిటన్‌తోపాటు భారతదేశాన్ని కూడా యుద్ధంలో దించారు. ఆ కాలంలో బ్రిటిష్ చర్యను విమర్శించిన పత్రికలు క్రూరంగా అణచివేయబడ్డాయి. కేంద్ర పార్టీ నడిపే 'నేషనల్ ఫ్రంట్' వారపత్రికతోపాటు, వివిధ భారతీయ భాషల్లో ముద్రింపబడే పార్టీ పత్రికలన్నీ నిషేధింపబడ్డాయి. తర్వాత వివిధ రాష్ట్రాల మధ్య సంధానకర్తగా, సిద్ధాంత పత్రికగా 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్లంలో మాసపత్రిక ప్రచురింపబడింది.

ఆ కాలంలో పార్టీ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి వివిధ భాషల్లో రహస్య పత్రికలు పరిమిత స్థాయిలోనైనా నడపగల్గింది. ఆంధ్ర దేశంలో పార్టీ 'స్వతంత్ర భారత్' అనే పత్రికను రహస్యంగా వేసి పంచింది.

ఉజ్వలదశ

జాతీయ అంతర్జాతీయ మార్పుల దృష్ట్యా 1942లో పార్టీపై నిషేధం తొలగింపబడింది. ఆటుతర్వాత 1948 వరకు పార్టీ, ప్రజా సంఘాలు ఉరకలువేస్తూ అభివృద్ధి చెందాయి. పార్టీ ఆధ్వర్యాన, ప్రజాసంఘాల, సాంస్కృతిక ఉద్యమాల ఆధ్వర్యాన వివిధ భారతీయ భాషల్లో అసంఖ్యాకంగా పత్రికలు ప్రారంభింపబడ్డాయి. ఈకాలంలోనే పార్టీ పత్రికలు పరిణత స్థాయి నందుకొన్నాయి. పార్టీ కేంద్ర పత్రికగా 'పీపుల్స్‌వార్' విపులవ్యాప్తి పొందింది.

మళ్ళీ నిర్బంధాలు

1948-52 మధ్య కాలంలో కమ్యూనిస్టు పార్టీ తిరిగి తీవ్ర నిర్బంధ విధానానికి గురిఅయింది. దేశవ్యాప్తంగా పార్టీ పత్రికలు క్రూరంగా అణచివేయబడ్డాయి. అసంఖ్యాకంగా నాయకులను, వేలాది కార్యకర్తలను కాంగ్రెస్ ప్రభుత్వం పొట్టన బెట్టుకొంది. పార్టీకి అదొక అగ్నిపరీక్ష. ఆ జీవన్మరణ పోరాటకాలంలో గూడా జంకు గొంకు లేకుండా ఎన్నో రహస్య కరపత్రాలను, పత్రికలను ప్రచురించ గల్గింది.

పార్టీ కేంద్ర కార్యాలయం నిర్బంధ కాలంలో గూడా బొంబాయిలో బహిరంగంగా పనిచేస్తూ ఉండేది ప్రభుత్వ నిర్బంధ విధానాలను, నిషేధాజ్ఞలను తట్టుకొంటూనే పార్టీ కేంద్రం నుండి 'న్యూఏజ్' ఆంగ్ల వారపత్రిక వివిధ పేర్లతో వెలువడింది.

నిర్బంధకాలంలో బొంబాయినుండి గుజరాతీ, మరాఠీభాషల్లో 'మషాల్' పేరుతో దినపత్రికలు వెలువడ్డాయి. కొన్నిమాసాల తర్వాత అవి నిషేధించబడ్డాయి. తర్వాత 1949-51 మధ్యకాలంలో మరాఠీభాషలో 'యుగన్‌తర్' గుజరాతీ భాషలో 'జైగుజరాత్' వార పత్రికలు వెలువడ్డాయి.

1952 తర్వాత

1952 నుండి తిరిగి కమ్యూనిస్టుపార్టీ బహిరంగంగా పని చేయ సాగింది. దానితో పార్టీ పత్రికల చరిత్రలో కూడా నూతనాధ్యాయం ప్రారంభమయింది. దేశవ్యాపితంగా వివిధ భాషల్లో పత్రికలు ప్రారంభించబడ్డాయి.

పార్టీ కేంద్రంనుండి 'న్యూఏజ్' ఆంగ్ల వారపత్రిక, 'జనయుగ్' హిందీ వారపత్రిక 'హయత్' ఉర్దూవారపత్రిక (1963) ప్రారంభింపబడ్డాయి.

1964లో మార్క్సిస్టు పార్టీ ఏర్పడిన తర్వాత కేంద్ర వార పత్రికలుగా 'పీపుల్స్ డెమోక్రసీ' 'లోక్‌లహర్' (హిందీ, ఉర్దూ) ప్రారంభింపబడినయ్. దేశవ్యాప్తంగా రెండుదినపత్రికలు 'స్వాధీనత' (బెంగాల్) 'దేశాభిమాని' (కేరళ) పార్టీకి దక్కాయి. మిగతావన్నీ సి పి ఐ. చేతుల్లోకి పోయాయి మళ్ళీ పుంజుకొని వివిధ రాష్ట్రాల్లో మార్క్సిస్టుపార్టీ శాఖల ఆధ్వర్యాన వివిధ పత్రికలు నడుస్తున్నాయి.

ఉత్తేజకర స్మృతులు

బొంబాయి నుండి వెలువడే పార్టీ పత్రిక 'నేషనల్ ఫ్రంట్' ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభం కాగానే నిషేధింపబడింది. ఆ తర్వాత 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్ల మాస పత్రిక రహస్యంగా ప్రచురింపబడింది పోలీసులు బొంబాయిలో మనకు పెద్ద ప్రెస్ ఉండేదని భావించేవారు. కాని ఒక చిన్న ప్రెస్ మాత్రమే మనకుండేది. ఆ ప్రెస్ కోసం రెండున్నర సంవత్సరాల కాలం పోలీసులు బొంబాయి నగరమంతా గాలించారు. కాని ప్రెస్ స్థావరం దొరకలేదు. అలా అడుగడుగునా ఆపదల్ని ఎదుర్కొంటూ ప్రాణ సమానంగా ప్రెస్‌ను కాపాడుకోవలసి వచ్చేది. ఆ రోజుల్లో బెంగాల్, పంజాబ్, ఆంధ్ర తదితర ప్రాంతాలకు చెందిన ఎంతోమంది యువకులు కంపోజిటర్స్‌గా ఆ ప్రెస్‌లో పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆంధ్ర దేశానికి చెందిన వెంకటేశ్వరరావు అనే కంపోజిటర్ రహస్య ప్రెస్‌లో పనిచేస్తూ మృతిచెందాడు పార్టీ నడిపిన రహస్య పత్రికల చరిత్రలో ఆ కామ్రేడ్ పేరు చిరస్మరణీయంగా వెలుగొందుతుంది.

1942 లో పార్టీపై నిషేధం తొలగింపబడిన తర్వాత పత్రికలు బహిరంగంగా ప్రచురించుకోటానికి అవకాశం లభించింది కాని దీర్ఘ కాలం రహస్యంగా పనిచేయటానికి అలవాటుపడిన కామ్రేడ్స్ బహిరంగంగా పనిచేయటానికి ఎంతో ఇబ్బంది పడ్డారు. ఒక పాత స్టాప్ సిలిండర్ ప్రెస్‌ను పార్టీ కొనుగోలు చేసింది. దాన్ని ముద్దుగా 'తాత' అని పిల్చేవారు. దేశ వ్యాపితంగా అసంఖ్యాక విద్యావంతులను ఉత్తేజపరిచిన 'పీపుల్స్ వార్' అనే ఆంగ్ల వార పత్రిక, పెక్కు మార్క్సిస్టు గ్రంథాలు ఆ ముసలి ప్రెస్‌లోనే ముద్రింపబడ్డాయి.

పార్టీ పత్రికల్లో పనిచేయటానికి, త్యాగాలు చేయటానికి ఆ రోజుల్లో ఎంతోమంది కామ్రేడ్స్ ఉత్సాహపడుతూ ఉండేవారు. ఆనాడు కేంద్ర పార్టీ పత్రికలో పనిచేస్తూ ఉండిన ఎడిటర్లు, వర్కర్లు అందరూ హోల్‌టైమర్లే. అదేవిధంగా వేతనాలలో కూడా వ్యత్యాసాలు ఉండేవికావు. ప్రతి ఒక్కరికీ రు. 25/-లు వేతనంఇవ్వబడేది. కుటుంబం ఉన్నవారికి మాత్రం అదనంగా రు. 30/-లు అలవెన్సు ఇవ్వబడేవి. ప్రెస్‌లో పనిచేసే వారిలో పెక్కుమంది బ్రహ్మచారులుగా ఉండేవారు. పని ఒత్తిడిగా ఉండటంవల్ల ఆ రోజుల్లో రెండు షిఫ్ట్‌లు నిర్వహింపబడేవి అవసరం అయినపుడు సిబ్బంది రోజుకి 20 గంటలు పనిచేసేది.

ఇలా త్యాగ, దృఢదీక్ష, ఆశయాలపై అచంచల విశ్వాసం ప్రెస్ వర్కర్లలో నెలకొని ఉండటంవల్లనే ఎన్ని నిర్బంధాలు ఎదురయినా, కష్టాలు అనుభవించాల్సి వచ్చినా పత్రికా నిర్వహణ సాధ్యమయింది.

ప్రెస్‌పై దాడి - వీరోచిత ప్రతిఘటన

కార్మికవర్గ శత్రువులు కమ్యూనిస్టు పార్టీని నాశనంచేయాలని నిరంతరం కలలుకంటూ ఉంటారు. సమయం దొరికినపుడు పార్టీ కార్యాలయాలపైన, ప్రెస్సులపైన దాడులుచేస్తూ వుంటారు. 1945 జనవరిలో అటువంటి ఘటన బొంబాయిలో జరిగింది.

కాంగ్రెస్‌వాళ్ళు జనాన్ని రెచ్చగొట్టి పార్టీ ప్రెస్‌పై దాడి చేయించారు ప్రెస్‌లోని ప్రతిఒక్క కార్మికుడూ వీరోచితంగా నిలబడి ప్రతిఘటించారు. దాడిచేసిన మూక వందరెట్లు ఉన్నా కార్మికులు చలించలేదు. వర్గచైతన్యంతో నిలబడి దాడిచేసిన మూకను తరిమి తరిమి కొట్టారు. దాదాపు కార్మికులందరికీ ఆ ప్రతిఘటనలో దెబ్బలు తగిలాయి. అయినా నిలబడి ఎదుర్కొన్నారు.

దుండగుల దాడిలో అచ్చుయంత్రం దెబ్బతిన్నది. న్యూస్‌ప్రింట్ కాల్చివేయబడింది కమ్యూనిస్టుల చైతన్యం సరిగా అర్థం గాని పార్టీ వ్యతిరేకులు ఒక్క వారంకూడా పత్రిక వెలువడదని ఆనందపడ్డారు. కాని పీడిత ప్రజలవాణి ఒక్కరోజు కూడా ఆగిపోలేదు. మరో ప్రెస్‌లో రాత్రింబవళ్ళు పనిచేసి రెండు వారాలపాటు పార్టీ పత్రికలు ముద్రించబడ్డాయి. ఆటు తర్వాతకూడా కాంగ్రెస్ వాదులు పెక్కుసార్లు ప్రెస్‌పై దాడిచేశారు. ఒకసారి బాంబుకూడా విసిరారు. అయినా పీడిత ప్రజావాణి ముందుకే కదిలింది.

ఆంధ్రలో కమ్యూనిస్టు పత్రికలు

ఆంధ్రలో ప్రచురింపబడిన పార్టీ పత్రికలకు కూడా ఉజ్వల చరిత్ర ఉంది. ఎన్నో నిర్బంధాలు....ఎన్నో ఆటుపోటులు....ఎంతో దమనకాండ....వాటన్నిటిని త్యాగదీక్షతో....ఆశయబలంతో ఎదుర్కొని ఇక్కడకూడా పత్రికలు ప్రచురించాల్సివచ్చింది.

ఉప్పుసత్యాగ్రహం అనంతరం అనేక మంది యువకులు, టెర్రరిస్టు భావాలుగల వారు సోషలిజంవైపుకు ఆకర్షింపబడారు. తత్ఫలితంగా కొన్నిపత్రికలు వామపక్ష రాజకీయాలతోపాటు, సోషలిస్టు భావాలను అవి స్పష్టంగాఉన్నా ప్రచారం చేయనారంభించాయి 1935 ప్రాంతంలో 'ప్రభ'అనే పక్షపత్రిక అతివాద భావాలను, కొంతవరకు సోషలిస్టు భావాలను వ్యాప్తిలోకి తెచ్చింది.

'నవశక్తి'

అయితే.... సోషలిస్టు పత్రికగా ఆంధ్రదేశంలో మొట్ట మొదటి సారిగా ప్రచురింపబడిన పత్రిక 'నవశక్తి.' 1937 డిశంబరు 15న రాజమండ్రినుండి ఆ తర్వాత విజయవాడనుండి నడపబడింది. ఆ కాలంలో కమ్యూనిస్టుపార్టీ నిషేధంలోఉంది. అయితే కమ్యూనిస్టులు కాంగ్రెస్‌పార్టీలోచేరి పనిచేయటంవల్ల 'నవశక్తి' పార్టీ పత్రికగానే పనిచేసింది కొన్నాళ్లు రాజమండ్రినుండి నడిచిన నవశక్తి ఆ తర్వాత విజయవాడనుండి వెలువడింది.

నవశక్తి త్రిపురాకాంగ్రెస్ సంచిక భారత జాతీయోద్యమాన్ని మార్క్సిస్టు దృక్పథంతో సింహావలోకనం చేసింది. అలాగే రష్యా సంచిక సోవియట్ విజయాలను వివిధ వ్యాసాలలో వివరించింది. పై రెండు ప్రత్యేకసంచికలు దేశభక్తుల్ని ఎంతగానో ఆకర్షించి, వారు కమ్యూనిజంవైపు మొగ్గటానికి తోడ్పడినాయి.

రెండో ప్రపంచ యుద్ధం ఆరంభం కాగానే నిర్బంధ విధానం తీవ్ర మయింది దాన్ని ముందుగానే పసికట్టి పత్రికకు సంబంధించిన ప్రెస్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసకోకుండా ముందే జాగ్రత్తలు

తీసుకొని నాయకులతో పాటు సంపాదకులు కూడా అజ్ఞాతవాసంలోకి వెళ్ళిపోయారు.

రహస్య పత్రికగా 'స్వతంత్ర భారత్'

1939– 42 మధ్యకాలంలో 'స్వతంత్ర భారత్' అనే పత్రిక రహస్యంగా ప్రచురింపబడింది. ఆ పత్రిక దగ్గరఉంటే జైలుశిక్ష పడే రోజులవి. అయినా అనేక మంది ఆ పత్రిక చదివేవారు. ఆనాడు రహస్యంగా ఒక పత్రికను ముద్రించటం కష్టమైనా కమ్యూనిస్టు పార్టీ అందుకు జయప్రదంగా ఏర్పాట్లు చేయగలిగింది

ప్రజాశక్తి వారపత్రిక

1942 జూన్‌లో పార్టీ పైనిషేధం తొలగింపబడటంతో నాయకులు చాలా మంది అజ్ఞాతవాసం నుండి, జైళ్ళ నుండి బయటికి వచ్చారు. ఆ స్థితిలో 1942 జూన్ 17న ప్రజాశక్తి వారపత్రికగా అవతరించింది. అధికార రీత్యా కమ్యూనిస్టు పత్రికగా పేర్కొనబడిన మొదటిపత్రిక ప్రజాశక్తి. ఆ విధంగా రెండున్నర సంవత్సరాలపాటు వారపత్రికగా ప్రజాశక్తి నడిచింది.

అది కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రదేశంలోవిప్లవపార్టీగా రూపొందుతున్న కాలం. కాంగ్రెస్ తర్వాత ప్రధాన రాజకీయ శక్తిగా పార్టీ రూపొందుతున్న కాలమది. ఆ పరిస్థితిలో ప్రజాశక్తి దినపత్రికగా వెలువడటం అవసరమని భావించబడింది.

దినపత్రికగా ప్రజాశక్తి

ఇప్పటివలె ఆనాడు ఒక కమ్యూనిస్టు దినపత్రిక ప్రచురణకు ప్రభుత్వ అనుమతి పొందాలంటే చాలా కష్టమైన పని. దానికి తోడు దినపత్రికకు అవసరమైన సిబ్బందిని, యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోటానికి తగిన వనరులు, డబ్బు కూడా అవసరం. దినపత్రిక నిధికి పిలుపు ఇవ్వగానే సామాన్య ప్రజలు, పార్టీ అభిమానులెందరో విరాళాలందించారు. అభ్యుదయ యువకవులు సంపాదక వర్గంలో పని చేయటానికి తమ సంసిద్ధత వెల్లడించారు ప్రఖ్యాత చిత్రకారుడు, కవి, నవలాకారుడు అయిన అడవి బాపిరాజు ఉత్తేజితుడై తనంత తానుగా ప్రజాశక్తి ముఖచిత్రానికి అక్షరాలు వ్రాసి పంపేరు.

1945 డిశంబరు 3 న ప్రజాశక్తి దినపత్రిక తొలి సంచిక విజయవాడ నుంచి వెలువడింది. ఆ విధంగా తెలుగునాడు శ్రామికుల వాణిగా, అభ్యుదయభావాల పతాకంగా వెలువడి కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో నూతనాధ్యాయాన్ని నెలకొల్పింది.

ఆధునిక సౌకర్యాలు లేని ఆనాడు విజయవాడలో దినపత్రిక నడపాలంటే అంత సులువైన పనికాదు. సంపాదకవర్గంలో చేరిన వారెవరికీ దినపత్రికలో అంతకు ముందు పనిచేసిన అనుభవంలేదు. విప్లవదీక్ష.... ఉత్సాహమే వారికున్న పెట్టుబడి. వివిధ ప్రజా ఉద్యమాల్లో పనిచేసే కార్యకర్తలే ఎక్కడికక్కడ పత్రికా విలేకరులుగా పనిచేసేవారు. ఈ విధంగా పత్రిక ప్రచురించటం అసిధారా వ్రతంగా ముందుకు సాగింది.

ప్రజలిచ్చిన విరాళాలతో, కాట్రగడ్డ సోదరుల తోడ్పాటుతో మొగల్‌రాజపురంలో 'ప్రజాశక్తి నగర్' వెలిసింది అక్కడే పత్రిక లోనూ, పార్టీలోనూ పనిచేసేవారు కాపురాలుండేవారు. ఆంధ్రదేశంలో కమ్యూనిస్టులకు, పార్టీ అభిమానులకు ప్రజాశక్తి నగర్ యాత్రా స్థలంగా ఉండేది ఎన్ని ఇబ్బందులెదురొక్కొన్నా వాళ్ళు వచ్చినా ప్రజాశక్తి తెలుగు పత్రికా ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని పొందగలిగింది.

సరిగ్గా ఆ కాలంలో తెలంగాణాలో ఆంధ్ర మహాసభ ప్రజా సంస్థగా అభివృద్ధి చెందింది. దానితోపాటు కమ్యూనిస్టు ఉద్యమం కూడా వ్యాపించింది. ఆ పరిస్థితుల్లో ప్రజాశక్తి దినపత్రికగా పుద్యమానికి ఎంతో తోడ్పడింది.

1948లో కమ్యూనిస్టు ఉద్యమంపై నిర్బంధకాండ ప్రారంభమయింది. పత్రికా కార్యాలయంపై పలుమార్లు పోలీసు దాడులు జరిగాయి. చివరికి నిర్బంధకాండ తీవ్రతరమయింది. పత్రిక ముద్రణాలయాన్ని, ప్రచురణల్నీ, గ్రంథాలయాన్నీ పోలీసులు దాడిచేసి నాశనం చేశారు. ఆ విధంగా 1948 ఏప్రిల్ 22 తేదీలో ప్రజాశక్తి మూతబడ్డది.

రహస్య కాలంలో పత్రికలు

ప్రభుత్వ క్రూర నిర్బంధకాండలో .... పాశవిక దాడుల్లో చాలామంది నాయకులు జైళ్ళలో మగ్గవలసి వచ్చింది వేలాది మంది కాల్చివేయబడ్డారు చిత్రహింసలకు గురిచేయబడ్డారు. అలాంటి పరిస్థితుల్లో పార్టీ సందేశాన్ని ప్రజలకు వేరువేరు రూపాల్లో అందించటానికి పార్టీ నాయకత్వాన కొన్ని పత్రికలు కృషిచేశాయి. జనత, సందేశం, జనవాణి అనే పత్రికలు అలా నడుపబడ్డాయి.

తిరిగి ప్రజాశక్తి ప్రచురణ

1951 ఆగస్టు నుండి నిర్బంధకాండ కొంతవరకు సడలింది. ప్రధాన నాయకులంతా ఇంకా జైలులోనూ, అజ్ఞాతవాసంలోనూ ఉండగానే 1951 నవంబరు 21 తేదీ నుండి ప్రజాశక్తి వారపత్రికగా వెలువడటం ప్రారంభమయింది 1952 జనరల్ ఎన్నికల సందర్భంగా ద్వైవార పత్రికగా వెలువడి ఎన్నికలపోరాటం దిగ్విజయం చేసేందుకు ఎంతో తోడ్పడింది.

'విశాలాంధ్ర' ప్రారంభం

ఎన్నికల అనంతరం పార్టీ ముఖ్యనాయకులంతా బహిరంగంగా రావటంతో తిరిగి దినపత్రిక ప్రచురించాలనే నిర్ణయాన్ని పార్టీ తీసుకొన్నది ఆంధ్రరాష్ట్రాన్నేగాక విశాలాంధ్రనుకూడాసాధి చాలనేజాతీయ లక్ష్యాన్ని పెట్టుకొన్న కమ్యూనిస్టు పార్టీ కొత్త దినపత్రికకు 'విశాలాంధ్ర' పేరుపెట్టాలని నిర్ణయించింది ఆ విధంగా 1952 జూన్ 22న దినపత్రిక అవతరించింది. కామ్రేడ్ మోటూరి దాదాపు 8 సంవత్సరాలు దానికి ప్రధాన సంపాదకుడుగా ఉండి పత్రికాభివృద్ధికి తీవ్రకృషి చేశారు.

జనశక్తి వారపత్రిక

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీవ్రమైన రివిజనిస్టు పెడధోరణులు ప్రబలాయి. సిద్ధాంత బేధాభిప్రాయాలు తీవ్రమయ్యాయి. భారత చైనా ఘర్షణను అవకాశంగా తీసుకొని ప్రభుత్వం పార్టీలోని ఒక సెక్షన్ నాయకులందరిపై దమనకాండ ప్రయోగించింది. ఆస్థితిలో వెలుపలనున్న కామ్రేడ్స్ 1963 జూన్‌లో జనశక్తి అన్న వారపత్రికతెచ్చారు. ఆతర్వాతఅది ద్వైవారపత్రికగా నడిచింది.

1964 నవంబరులో భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు)గా కమ్యూనిస్టు ఉద్యమం పునర్నిర్మాణం అయింది. మళ్ళీ ఆ డిశంబరు లోనే 29వ తేదీన ప్రభుత్వం దాడిచేసి దేశవ్యాప్తంగా 1200 మంది నాయకుల్ని జైల్లోపెట్టింది. అయినా బయటఉన్న కామ్రేడ్స్ జనశక్తి ద్వైవార పత్రికను జయప్రదంగా నిర్వహించారు.

Best Wishes

For The

11 th Congres

COMMUNIST PARTY OF INDIA (Marxist)

ANJANEYA TOBACCO COMPANY
Leading Ezporters of all Varieties of
Tobocco grown in India

ANJANEYA TOBOCCO COMPANY

TOBOCCO GROWERS &EXPORTERS

Registered Office : **ONGOLE-523001**

(Prakasam Dist. S. INDIA)

B. V. NARASAIAH
(Managing Director)

Phones :

ONGOLE : 2627

S. KONDA : 62

BRANCHES :

ALL OVER ANDHRAPRADESH

విప్లవోద్యమాలు - కొన్ని ముఖ్య ఘటనలు

రెండులక్షల కార్మికులచే మొదటి అఖిలభారత సర్వవ్యాపిత సమ్మె	2 జనవరి 1919
చౌ-ఎన్-లై కన్నుమూత	8 " 1976
అజయ్ ఘోష్ కన్నుమూత	13 " 1962
కారల్ లెబ్నెక్, రోజా లగ్జంబర్గులను హత్య చేసిన రోజు	15 " 1919
లెనిన్ అ సమయం	21 " 1924
భారత రిపబ్లిక్ దినోత్సవం	26 " 1950
గాంధీజీ హత్య	30 " 1948
స్టాలిన్ గ్రాడ్ విజయం	3 ఫిబ్రవరి 1943
సేలం జైల్లో కాల్పులు, 22 మంది హత్య	11 " 1950
పాట్రిస్ లుముంబా హత్య	12 " 1961
భారత నౌకాసైన్య తిరుగుబాటు, బొంబాయి	18 " 1946
పశ్చిమ బెంగాలులో రెండవసారి మార్క్సిస్టు పార్టీ ప్రధానశక్తిగాగల ఐక్య సంఘటన ప్రభుత్వ స్థాపన	25 " 1969
చంద్రశేఖర్ అజాద్ వీరమరణం	27 " 1931
నాజీలచే రీచ్ స్టాగ్ దహనం	27 " 1933
భారత కమ్యూనిస్టు పార్టీ రెండవ మహాసభ ప్రారంభం, కలకత్తా	ఫిబ్రవరి 28 నుండి మార్చి 6 వరకు 1948
కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ మొదటి మహాసభ	2 మార్చి 1919
పశ్చిమ బెంగాల్ లో మార్క్సిస్టుపార్టీ ప్రధాన శక్తిగా మొదటి ఐక్య సంఘటన ప్రభుత్వ స్థాపన	2 " 1967
స్టాలిన్ అ సమయం	5 మార్చి 1953
కేరళలో మార్క్సిస్టుపార్టీ అధ్వర్యాన ఐక్య సంఘటన ప్రభుత్వ స్థాపన	6 " 1967
అంతర్జాతీయ మహిళా దినోత్సవం	8 " 1917
అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘ స్థాపన	10-12 మార్చి 1981
అఖిలభారత రైతు సంఘ స్థాపన	11 " 1936
సన్ యట్ సేన్ అ సమయం	12 " 1925
కారల్ మార్క్స్ అ సమయం	13 " 1883
కమ్యూనిస్టు ప్రణాళిక ప్రకటితం	18 " 1848
పారిస్ కమ్యూన్ జననం	18 " 1871
మీరట్ కుట్రకేసు బనాయింపు-దేశవ్యాపిత అరెస్టులు	20 " 1929
ఏ. కె. గోపాలన్ కన్నుమూత	22 " 1977
భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల ఉరితీత	23 " 1931
మద్రాసు, ఆంధ్ర, మలబారు, బెంగాలులలో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం	26 " 1948
మాక్సింగోర్కీ జననం	28 " 1868
కయ్యూరు వీరుల ఉరి (కేరళ)	29 " 1943
దశాంక ద్రవ్య విధాన ప్రారంభం	1 ఏప్రిల్ 1957
భారతదేశంలో మొదట కమ్యూనిస్టు మంత్రివర్గ స్థాపన - కేరళ	5 " 1957
భారత కమ్యూనిస్టు పార్టీ 5 వ మహాసభ అమృతసర్ (ఏప్రిల్ 6-13)	6 " 1958
భారత కమ్యూనిస్టు పార్టీ 6 వ మహాసభ విజయవాడ (ఏప్రిల్ 7-16)	7 " 1961
అంతరిక్షంలో మానవ ప్రవేశం- యూరిగగారిన్	12 " 1961
అమెరికాలో అంతర్యుద్ధం	12 " 1861
జలియన్ వాలాబాగ్ మారణహోమం	13 " 1919
చిటగాంగ్ ఆయుధాగారంపై దాడి	18 " 1903
భారత కమ్యూనిస్టు పార్టీ 4 వ మహాసభ పాల్ఘాట్ (ఏప్రిల్ 19-29)	19 " 1956
వి. ఐ. లెనిన్ జననం	22 " 1870
ఆంధ్రప్రదేశ్ యువజన సంఘ పునర్నిర్మాణం - సూర్యాపేట	22 " 1969
ప్రజాశక్తి దినపత్రికపై పోలీసులు దాడి, మూసివేత	22 " 1948
వియత్నాం విముక్తి	30 " 1975
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం	1 మే 1886
కొత్తపట్నం రాజకీయ పాఠశాల ప్రారంభం	1 " 1937
మంత్రివారిపాలెం రాజకీయ పాఠశాల ప్రారంభం	1 " 1938

(63 వ పేజీ తరువాయి)

మరో మజిలీ — జనశక్తి దినపత్రిక

జైలునుండి నాయకులంతా బయటికివచ్చిన తర్వాత రానున్న జనరల్ ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొని జనశక్తిని దినపత్రికగా తీసుకురావాలని నిర్ణయించారు. పార్టీ పిలుపు నందుకొని తక్కువ వ్యవధిలోనే లక్ష రూపాయలదాకా విరాళాలు అందాయి. రుణాల రూపంలో పార్టీ అభిమానులు మరికొన్ని వేలు ఇచ్చి సాయపడ్డారు. ఆ విధంగా 1966 సెప్టెంబరు ఒకటిన జనశక్తి దినపత్రికగా ప్రచురణ ప్రారంభమయింది. అంతలో కమ్యూనిస్టు ఉద్యమానికి మరో విచ్ఛిన్న ధోరణి దాపురించింది. ఉగ్రవాద విద్రోహంతో జనశక్తి పార్టీ చేయి దాటిపోయింది

ప్రజాశక్తి పునర్వికాసం

ఆ దశలో 1968 జులై 28న 'ప్రజాశక్తి' వార పత్రికగా పునరుద్ధరింపబడింది. 13సంవత్సరాలపాటు ప్రజాశక్తి వారపత్రికగా, ద్వైవారపత్రికగా, ఎన్నికలసందర్భంలో దినపత్రికగా తన చారిత్రక పాత్ర నిర్వహించింది.

1981 ఆగస్టు ఒకటి నుండి ప్రజాశక్తి దినపత్రికగా నడుస్తున్నది. ఈనాడు ఇదొక చీలికపార్టీ ఆయుధంగాదు వామపక్షాల్లో ప్రధాన శక్తిగా ఉన్న కమ్యూనిస్టపార్టీ (మార్క్సిస్టు) ఆయుధం.

భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు)
11 వ మహాసభకు

మా హృదయ పూర్వక శుభాకాంక్షలు!

మార్క్సిస్టు సిద్ధాంత గ్రంథాలకు
అభ్యుదయ సాహిత్యానికి
స్కూలు, కాలేజీ పాఠ్య గ్రంథాలకూ దర్శించండి

నవయుగ బుక్ హౌస్

సుల్తాన్ బజార్

హైద్రాబాద్

ఫోన్ : 44688

With the best Compliments to :

Phone : Off : 61427
Res : 73787

Lakshmi Trading Company

WHOLESALE IRON MERCHANTS

Prop : K. SUBBA RAO

11-22-28, Rajarangaiahapparao Street

VIJAYAWADA - 520001

ఫ్రెంచి విప్లవం	5	మే	1789
కారల్ మార్క్స్ జననం	5	"	1818
చైనాలో విప్లవ ప్రభుత్వ స్థాపన	5	"	1921
ప్రథమ స్వాతంత్ర్య పోరాట ప్రారంభం	10	"	1857
హోచిమిన్ జననం	19	"	1890
భారత కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభ- బొంబాయి (మే 23-జూన్ 1)	23	"	1943
పారిస్ కమ్యూన్ పతనం	28	"	1871
సి. ఐ. టి. యు. జననం	31	"	1970
ఇండియా విభజన ప్రకటన	3	జూన్	1916
అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థ రద్దు	10	"	1943
ప్రజాశక్తి తెలుగు కమ్యూనిస్టు వారపత్రిక ప్రారంభం	17	"	1942
మాక్సింగోర్కీ అస్తమయం	18	"	1936
జార్జి డిమిట్రావ్ జననం	18	"	1882
సోవియట్ యూనియన్‌పై నాజీల దాడి	22	"	1941
అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ మూడవ మహాసభ (జూన్ 22- జూలై 12)	22	"	1921
విశాలాంధ్ర దినపత్రిక ప్రారంభం	22	"	1952
ఇండియాలో ఇందిరాగాంధి ప్రభుత్వం ఎమర్జెన్సీ ప్రకటన	26	"	1975
పీపుల్స్ డెమోక్రసీ పత్రిక ప్రారంభం	27	"	1965
జనశక్తి వారపత్రిక ప్రారంభం		"	1963
చైనా కమ్యూనిస్టు పార్టీ స్థాపన	1	జులై	1921
జార్జి డిమిట్రావ్ అస్తమయం	2	"	1949
తెలంగాణ ఉద్యమం మొదటి అమరవీరుడు దొడ్డి కొమరయ్య	4	"	1940
అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం	4	"	1976
జూడే (చూటే) కన్నుమూత	6	"	1976
బెంగాల్ విభజన	7	"	1905
సి. పి. ఐ (యం) తెనాలి సదస్సు	7	"	1964
వెర్సయిలు పతనం - ఫ్రెంచి విప్లవ దినం	14	"	1789
స్పెయిన్ అంతఃకలహం ప్రారంభం	18	"	1936
చంద్రుని పైన మొదటి మానవుడు	21	"	1969
భారత కమ్యూనిస్టు పార్టీపై నిషేధం	23	"	1934
బాలగంగాధర్ తిలక్ జననం	23	"	1856
హరికృష్ణ కోనార్ కన్నుమూత	23	"	1974
క్యూబన్ జాతీయ దినోత్సవం	20	"	1959
రాచరికంకు వ్యతిరేక సమ్మె	28	"	1916
కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం రద్దు	31	"	1959
బాలగంగాధర తిలక్ మరణం	1	ఆగస్టు	1920
చైనా ఎర్రసైన్య స్థాపన	1	,,	1927
ప్రజాశక్తి దినపత్రిక ప్రారంభం	1	,,	1981
మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం	4	,,	1914
ఫ్రెడరిక్ ఏంగిల్స్ అస్తమయం	5	,,	1895
హిరోషిమాపై అటంబాంబు ప్రయోగం	6	,,	1945
క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభం	9	,,	1942
నాగసాకిపై అటంబాంబు ప్రయోగం	9	,,	1945

అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ స్థాపన	15	,,	1936
భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవం	15	,,	1947
పి. కృష్ణపిళ్ళె కన్నుమూత	19	,,	1948
మలబారు తిరుగుబాటు ప్రారంభం	20	,,	1921
సుభాస్ చంద్రబోసు కన్నుమూత	23	,,	1945
ఇండియన్ నేషనల్ ఆర్మీ (సుభాస్‌చంద్రబోస్) స్థాపితం	1	సెప్టెంబర్	1942
జనశక్తి దినపత్రిక ప్రారంభం	1	,,	1966
హోచిమిన్ అస్తమయం	3	,,	1969
రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభం	3	,,	1939
అంతర్జాతీయ కార్మిక సంఘ మొదటి మహాసభ జెనీవా	3	,,	1866
బాలసుబ్రహ్మణ్యం కన్నుమూత	5	,,	1981
మావో సెటుంగ్ అస్తమయం	9	,,	1976
అలెండీ(చిలీ దేశాధ్యక్షుడు)సైనిక తిరుగుబాటు దారులతో పోరాడుతూ చనిపోయినరోజు	11	,,	1973
గదర్ విప్లవ వీరుల సాయుధ పోరాట ప్రారంభం సెప్టెంబర్ 12-24	12	,,	1915
కొరియా ప్రజాతంత్ర రిపబ్లిక్ స్థాపన	12	,,	1948
తెలంగాణాలో భారత సైన్యం ప్రవేశం	13	,,	1948
నవశక్తి వారపత్రిక ప్రారంభం	15	,,	1937
పాబ్లో నెరుడా హత్య	23	,,	1973
మొదటి అంతర్జాతీయ సంస్థ స్థాపన	28	,,	1864
చైనా ప్రజా రిపబ్లిక్ దినోత్సవం	1	అక్టోబర్	1949
జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్	7	,,	1949
చి. గువేరాను కాల్చివేసిన రోజు	9	,,	1967
తాష్కెంట్‌లో భారత కమ్యూనిస్టుపార్టీ స్థాపన	17	,,	1920
సి. హెచ్. కనారన్ అస్తమయం	20	,,	1972
తెలంగాణా పోరాటం విరమణ	21	,,	1951
పున్నప్రా వాయిలార్ కాల్పులు (23-27)	23	,,	1946
ఐక్యరాజ్య సమితి స్థాపన	24	,,	1945
కేరళలో మార్క్సిస్టు వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వం విచ్ఛిన్నం	24	,,	1969
ఐక్యరాజ్య సమితిలో చైనాసభ్యత్వ పునరుద్ధరణ	25	,,	1971
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 7వ మహాసభ, కలకత్తా (31-7)	31	,,	1964
అలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రాదుర్భావం	31	,,	1920
ఆంధ్రప్రదేశ్ అవతరణ	1	నవంబరు	1956
భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య లూధియానా- ప్రథమ మహాసభ	3	,	1980
రష్యా విప్లవ దినోత్సవం	7	నవంబర్	1917
లాలాలజపతిరాయ్ కన్నుమూత	17	,,	1928
ప్రజాశక్తి వారపత్రికగా పునః ప్రారంభం	21	,,	1951
పశ్చిమ బెంగాల్‌లో మొదటి సారిగా కాంగ్రెసేతర ప్రభుత్వము	21	,,	1967
ఫ్రెడరిక్ ఏంగిల్స్ జననం	28	,,	1820
ప్రజాశక్తి దినపత్రిక ప్రారంభం	3	డిశంబర్	1945

గెరిల్లా దళాల పోరాట నైపుణ్యం

అది జనగామ తాలూకాలో 'కొడకండ్ల' గ్రామం. పెద్ద రజాకార్ మిలటరీ కేంద్రం. ఆ కేంద్రాన్ని ధ్వంసం చేయాలని సరిహద్దునే ఉన్న సూర్యాపేట తాలూకా దళాలు నిర్ణయించాయి.

అర్ధరాత్రివేళ పెద్ద సంఖ్యలో వెళ్ళి దళాలు గ్రామాన్ని చుట్టుముట్టాయి. తెల్లవారుజామున పోరాటం ప్రారంభమయింది. గోడలను చాటుచేసుకొని శత్రువులు కాల్పులు సాగించారు. దళాలను గ్రామంలో ప్రవేశించనివ్వటంలేదు. కోటపాడు అనుభవాన్ని గుర్తుంచుకొని దళాలు రజాకర్ల ఇళ్ళకు నిప్పంటించారు (కోటపాడులో గడ్డిమోపులకు నిప్పంటించి శత్రువులపై విసిరి ఆ పొగలో ఉక్కిరిబిక్కిరిజేసి, ఆ వెలుతురులో శత్రువులను నురుమాడాయి.) శత్రువుల్ని ఇళ్ళల్లోనుంచి బయటికి రప్పించటమే దళాల ఆశయం. అది నెరవేరి శత్రువు పోరాట రంగంనుండి తప్పుకొని తిరోగమించాడు. దళాలు గ్రామంలో ప్రవేశించాయి. మొదటి విజయం ఆ విధంగా తటస్థించింది.

గెరిల్లాలు నలుగురేసి గల బృందాలుగా చీలి ఇంటి తర్వాత ఇంటిని ఆక్రమించుకొంటూ, శత్రుమార్గాన్ని ధ్వంసంచేస్తూ క్యాంపు వైపుకు పురోగమించాయి. చేతికి చిక్కిన శత్రువులందర్నీ మట్టుబెట్టాయి. తమ దారికి అడ్డం రావలదని గెరిల్లాలు స్త్రీలకు విజ్ఞప్తి చేశారు ఒక్క స్త్రీకయినా ఎలాంటి హాని జరుగలేదు. అడుగడుగునా ఇంటింటివద్దా పోరాడుతూ దళాలు క్యాంపుదగ్గరికి చేరి,చుట్టుముట్టాయి. అక్కడ భీషణ పోరాటం జరిగింది. చివరికి ఆ భవనానికి నిప్పంటించి దళాలు ధ్వంసం చేశాయి. ఆ మహాపోరాటం సాయంత్రం వరకు సాగింది. శత్రువుకు అపార నష్టాలు సంభవించాయి.

అక్కడ పదిహేను 303 రైఫిళ్ళు, ఒక స్టెన్‌గన్, అనేక బర్మార్లు, ఈటెలు దళాల చేజిక్కాయి. దళాలు ఎలాంటి నష్టం పొందకుండా ఆ విజయాన్ని సాధించారు. గెరిల్లాల ధైర్య సాహసాలకు, పోరాట నైపుణ్యానికి కొడకండ్ల క్యాంపు ధ్వంసం మచ్చుతునక.

(వీర తెలంగాణా విప్లవ పోరాటం - గుణపాఠాల నుండి)

చెన్నుపాటి లక్ష్మయ్య కన్నుమూత	9	డిసెంబర్	1968
ముజఫర్ అహ్మద్ అస్తమయం	18	,,	1973
జోసఫ్ స్టాలిన్ జననం	21	,,	1879
8 వ సి.పి.ఐ (యం) మహాసభ కొచ్చిన్ 23-29	23	,,	1968
మావో సేటుంగ్ జననం	26	,,	1893
భారత కమ్యూనిస్టు పార్టీ మూడవ మహాసభ మధురై 27 - జనవరి 9	27	,,	1954
భారత విద్యార్థి ఫెడరేషన్ స్థాపన	30	,,	1970

ఆంధ్రప్రదేశ్‌లో అస్తమించిన మార్క్సిస్టుపార్టీ ప్రముఖులు

కామ్రేడ్ డి. వి. సుబ్బారావు	8	జనవరి	1966
కామ్రేడ్ మానికొండ సుబ్బారావు	28	జనవరి	1975
కామ్రేడ్ గుంటూరు బాపనయ్య	25	మార్చి	1978
కామ్రేడ్ డి. సోలమన్‌రాజు	6	ఏప్రిల్	1979
కామ్రేడ్ డాక్టర్ పి. రామచంద్రారెడ్డి	18	ఏప్రిల్	1967
కామ్రేడ్ కె. యల్. నరసింహం	9	మే	1967
కామ్రేడ్ చెన్నుపాటి లక్ష్మయ్య	9	డిసెంబర్	1968

Wishing 11th All India C. P. I. (M) Conference
A grand success with Revolutionary Greetings

Andhra Pradesh Midical & Sales Representative's Association

(Affiliated to Federation of Medical Representative's Associations of India)

Regd. Office :

4-1-689, MAHBOOPAL MANZIL, JAMBAGH,

HYDERABAD - 500 001

కామ్రేడ్ లావు బాలగంగాధరరావు

విప్లవ సాధనలో పార్టీ నిర్మాణ ప్రాధాన్యత

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సరైన సిద్ధాంత రాజకీయ నిర్మాణ అవగాహన కలిగి ఉండి, ఆచరణలో అమలు జరవబట్టే నేడు దేశంలో ప్రధాన విప్లవశక్తిగా రూపొందింది. అపారంగా ప్రజల ప్రేమను చూరగొన్నది. నేడు దేశవ్యాపితంగా కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు, విద్యార్థి, యువజన, మహిళా తదితర ప్రజాసంఘాల్లో ఒక కోటి సభ్యత్వాన్ని చేర్చి, అనేక పోరాటాలకు నాయకత్వం వహిస్తున్నది. అయితే ఈ సందర్భంలో పార్టీ ప్రతిష్ఠ పెరుగుదల మేరకు, పార్టీ నిర్మాణం సంఘటిత పడిందా అని ప్రశ్నించుకుంటే అంత సంతృప్తికరంగా లేదనే చెప్పవలసివుంది.

నేటి సంక్షోభ పరిస్థితి

ఈనాడు మన దేశం, పెట్టుబడిదారీ ప్రపంచ సంక్షోభంలో భాగంగా, చరిత్రలో ఎన్నడూ లేనంత తీవ్ర సంక్షోభానికి గురవుతున్నది. సంక్షోభం తీవ్రమయిన కొలదీ, బూర్జువా భూస్వామ్య ప్రభుత్వం, బడా పెట్టుబడిదార్ల నాయకత్వాన ప్రజలపై మరింత భారాన్ని మోపుతున్నది ఈ స్థితిలో పీడిత ప్రజలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతికూలంగా, వెల్లువగా పోరాటరంగంలోకి వస్తున్నారు. అట్టి ప్రజా వెల్లువను అణచడానికి ప్రభుత్వం నిరంకుశ విధానాలు అవలంబిస్తోంది. ఇకముందు మరింత తన పాశవిక నిర్బంధ దాడులను తీవ్రతరం చేస్తుందనటంలో సందేహం లేదు. ఈ దాడుల నెదుర్కొని ప్రజా ఉద్యమాలను క్లిష్టపరిస్థితిలో పురోగమింపచేయాలంటే పార్టీ నిర్మాణాన్ని ఎన్నడూ లేనంత శిక్షణ గలిగిన విప్లవ పార్టీగా రూపొందించుకోవాలి అందుకే మూడు సంవత్సరాల నాడు సాల్కియాలో పార్టీ ప్లీనం చేసిన తీర్మానం విప్లవ ప్రజా పార్టీ నిర్మాణానికి పిలుపు నిచ్చింది. దాన్నే కీలక కర్తవ్యంగా పేర్కొన్నది ఆ దిశలోనే పార్టీ పురోగమిస్తున్నది. విప్లవ పార్టీ పురోగమనంలో విమర్శ, ఆత్మ విమర్శ అనే ముఖ్య ఆయుధంతో పార్టీని ఉక్కు శిక్షణ గలిగిన పార్టీగా నిర్మించవలసి వుంది.

ప్రపంచంలో తొలి సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించి నిర్మించిన మహానాయకులు కామ్రేడ్స్ లెనిన్, స్టాలిన్‌లు శ్రామికవర్గం అధికారం కోసం జరిపే పోరాటంలో పార్టీ 'నిర్మాణాని'కి మించిన మరో ఆయుధం వేరే లేదని నొక్కి చెప్పారు. అలాగే సరైన రాజకీయ విధానం నిర్ణయం అయిన తర్వాత కూడా, మొత్తం ఆ విధాన జయాపజయాలు నిర్మాణంపై ఆధారపడియున్నదని కూడా ఆ మహానాయకులు చెప్పారు.

కాబట్టి నేటి మన అనుభవాలను పరిశీలించినా, మన మహోపాధ్యాయులు చెప్పిన విషయాన్ని గమనించినా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ ప్రాధాన్యతను విస్మరించితే శ్రామికవర్గం అధికారంలోకి రావటం కల్ల. చైనా, వియత్నామ్ విప్లవ అనుభవాలను పరిశీలించినా అదే సత్యం రుజువవుతోంది. సామ్రాజ్యవాద శిబిరానికి మొనగాడుగా ఉన్న అమెరికా అత్యంత మారణాయుధాలు ప్రయోగించినా, వీర వియత్నాం విజయాన్ని సాధించిందంటే, కామ్రేడ్ హోచిమిన్ నాయకత్వాన విప్లవ పార్టీని పటిష్ఠంగా నిర్మించటమే ప్రధాన కారణం.

విప్లవ అవగాహన, అన్వయింపు ఉండాలి

అలాంటి విప్లవ ప్రజా పార్టీకి ఉండవలసిన లక్షణాలేమిటి అన్నది పరిశీలించవలసి వుంది.

పార్టీ కార్మిక వర్గానికి, పీడిత ప్రజలకు ముందుండి నడిపే

విప్లవ విజయం తనంతట తానే రాదు. దానిని తయారు చేయవల్సి ఉంటుంది; జయించవల్సి ఉంటుంది. బలమైన శ్రామికవర్గ విప్లవపార్టీయే దానిని తయారు చేయగలుగుతుంది; విజయాన్ని సాధించగలుగుతుంది. పరిస్థితి విప్లవాత్మకంగా వుండి, బూర్జువా పరిపాలన పునాదులతో సహా ఊగి పోయినప్పుడు కూడా విప్లవం విజయవంతంకాని ఘటనలు ఉన్నాయి. ప్రజలను నడిపించడానికీ అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికీ తగినంత బలం, పలుకుబడి కలిగిన శ్రామికవర్గం యొక్క విప్లవ పార్టీ లేకపోవడమే ఇందుకు కారణం. ఇలాంటి "ఘటనలు" జరగవని అనుకోవడం తెలివితక్కువ అవుతుంది

-స్టాలిన్

With The Best Compliments to

Phone : Office & Res.61986 Grams : Konakalla

KONAKALLA STEEL CORPORATION

WHOLESALE IRON & STEEL MERCHANTS

12-12-7, PADI STREET

VIJAYAWADA — 520 001

With the Best Compliments to :

PHONE : 61886

Dr. Adusumalli Sekhar

M.S. (GENERAL SURGERY)

Regd. No. 6004

SRI DURGA NURSING HOME

VINNAKOTAVARI CHOWK,

VIJAYAWADA - 520 001

శక్తిగా ఉండాలంటే విప్లవ సిద్ధాంతం కలిగివుండటం మొదటి లక్షణం. విప్లవ సిద్ధాంతం అనేది మార్క్సిజాన్ని లెనినిజాన్ని దేశపరిస్థితులకు అన్వయించి నడిపే శక్తి కలిగినదిగావుండాలి. అట్లాంటి విప్లవ అవగాహన అన్వయింపు లేకపోతే పార్టీ, ఎడాపెడా ధోరణులకు గురై పాటక వర్గానికి తోకగా తయారవుతుంది. మన దేశంలోనే అలాంటి విప్లవ సిద్ధాంతలోపం వల్లనే కమ్యూనిస్టు పార్టీ పేరుతోనే కొందరు వర్గసంకర విధానం చేపట్టారు. మరికొందరు సిద్ధాంతం, నిర్మాణం ఏమీ అవసరం లేదు, తుపాకి పడితేనే అన్నీ సరిపోతాయని పెడమార్గాలు త్రొక్కి విప్లవోద్యమ పురోగమనానికి పెద్ద నష్టం కలిగించారు. మార్క్సిస్టుపార్టీ ఒక్కటే అలాంటి సరైన సిద్ధాంత అవగాహన, ఆచరణ ఉండబట్టి, అన్ని ఆటుపోటులను తట్టుకొని దేశంలో నేడు ప్రధాన విప్లవ శక్తిగా రూపొందింది

పార్టీ విప్లవ ఉద్యమానికి అగ్రగామిదళంగా పని చేయాలంటే విప్లవ సిద్ధాంతంతోపాటు, కార్మికవర్గంలో చైతన్యవంతులైన వారు పార్టీలో ముఖ్యభాగంగా వుండాలి. పార్టీని ప్రేమించే ప్రతి కార్మికుడు కర్షకుడు, కష్టజీవి పార్టీ సభ్యుడుగా ఉండలేడు. ముఖ్యంగా మనది రైతాంగదేశం. దేశజనాభాలోనే కార్మికవర్గ సంఖ్య చాలా తక్కువగా ఉంది కోట్లాది ప్రజలు నూటికి ఎనభై మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అందులో భూమిని కోల్పోయి వ్యవసాయ కార్మికులుగా మారుతున్నవారి సంఖ్య క్రమేపి పెరుగుతున్నది. అందువల్ల మన దేశంలో కార్మిక వర్గం నుండి మాత్రమేగాక, వ్యవసాయ కార్మిక, రైతు (అంటే భూస్వామి అని అర్థంగాదు) యితర చేతివృత్తుల వారు కూడా హెచ్చు సంఖ్యలో పార్టీలో చేరతారు. చైతన్యవంతులైన పారిశ్రామిక వర్గమేకాకుండా, యితర పెటీబూర్జువా వర్గాల నుండి వచ్చిన వారు కూడా గణనీయంగా పార్టీలో ఉండటం సహజం. అందుచేత పార్టీలోకి వచ్చిన వారందరిని, మార్క్సిజం-లెనినిజం అన్వయించి రూపొందించిన వ్యూహం, ఎత్తుగడలు, కార్యక్రమం అర్థం చేసుకుని ఆచరించే శక్తిగల వారుగా శిక్షణ యివ్వాలి. సిద్ధాంత పరిజ్ఞానం కల్గించి, చైతన్య స్థాయి పెంచకపోతే, బూర్జువా, పెటీబూర్జువా ధోరణులు పనిచేసి పెడధోరణులకు గురయ్యే ప్రమాదం వుంది. జలంధర్ పార్టీ మహాసభనుండి నేటి మహాసభ మధ్యలో దాదాపు 1 లక్ష 25 వేల పార్టీ సభ్యులు నూతనంగా పార్టీలోకి వచ్చారు పెద్ద సంఖ్యలో సభ్యత్వం పెరిగింది. నూతన ప్రాంతాలకు విస్తరించింది. అన్యవర్గ ధోరణుల నుండి కాపాడుకోవడం వీరందరి సిద్ధాంత పరిజ్ఞానాన్ని పెంచటం ద్వారానే సాధ్యమవుతుంది.

ఈ సందర్భంలో ఒక ముఖ్య విషయాన్ని గుర్తుంచుకోవాలి. పార్టీలో సభ్యత్వంలోను, నాయకత్వ స్థానాల్లోను, శ్రామికవర్గం నుండి వచ్చే వారిని అధికంగా చేర్చుకోవాలి, ప్రమోట్ చేయాలి. పార్టీ భవిష్యత్ దీనిపై ఆధారపడి వుంది. మార్క్సిజం, లెనినిజం బోధించి, పోరాటాల్లో నిగ్గుదేలనిదే పునాది వర్గాల నుండి సభ్యత్వం చేర్చుకున్నంత మాత్రాన పార్టీ అభివృద్ధి చెందినట్లు గాదు.

పార్టీని విప్లవ ప్రజాపార్టీగా నిర్మించాలంటే అర్థం మిలిటెంట్లనందర్నీ సభ్యత్వంలో చేర్చి సంతృప్తి పడటం గాదు. రాశి, వాసి రెండూ పెరగాలి. సభ్యత్వం నాణ్యత కూడా పెరిగినప్పుడే అది విప్లవ పార్టీ స్వభావాన్ని కల్గివుంటుంది, అంటే సిద్ధాంతం-ఆచరణ జోడించినప్పుడే సాధ్యం అవుతుంది. గాలి తిత్తులుగా ఉండే వారితో పార్టీని నింపరాదు. కార్యశీలురుగా ఉండేవారే మంచి కమ్యూనిస్టులు.

"అధికారం కొరకు జరిగే పోరాటంలో పార్టీనిర్మాణం తప్ప కార్మికవర్గానికి మరొక ఆయుధం లేదు."

....

"వేల సంఖ్యలో వున్న వారికంటే వందల సంఖ్యలో వున్న వారి బలం హెచ్చా ? అవును. వందలుగా వున్నవారు నిర్మాణమైతే వారి బలం తప్పకుండా ఎక్కువే."

—లెనిన్

కేంద్రీకృత ప్రజాస్వామ్యం

పార్టీ నిర్మాణంలో కేంద్రీకృత ప్రజాస్వామ్యం అనేది సక్రమంగా అమలు పర్చడం మరొక ముఖ్యలక్షణం. ఇది ప్రాథమిక సూత్రం. ఈ ప్రాథమిక అంశాన్ని సక్రమంగా పని చేయించని కారణంగా అనేక జబ్బులు ప్రవేశిస్తాయి. విధాన నిర్ణయం జరిగేటప్పుడు పార్టీ సభ్యులందరూ చర్చల్లో పాల్గొనే హక్కుండి చర్చల అనంతరం తుది నిర్ణయం అయిన తర్వాత అందరు తూ.చ.తప్పకుండా అమలుజరపాలి. మెజారిటీనిర్ణయాలకు మైనారిటీబద్ధులయి పనిచేయాలి. దీన్ని నియంతృత్వంగా చిత్రిస్తాయి బూర్జువా పార్టీలు. వాస్తవంగా పరిశీలిస్తే బూర్జువాపార్టీలు "నాయకులు-అనుచరులు" పద్ధతిలో నడుస్తాయి. కాని కమ్యూనిస్టు పార్టీలో, నాయకత్వం యొక్క ప్రత్యేక పాత్ర ఉన్నప్పటికి, ప్రజాస్వామికంగా చర్చలు జరపటం, పని విధానం రూపొందించుకోవడం అన్ని స్థాయిల్లో అమలు జరుగుతుంది. పైనుండి క్రిందకు, క్రిందినుండి పైకి రెగ్యులరు రిపోర్టింగు జరుగుతుంది. అలా జరగని కమ్యూనిస్టు పార్టీలలో అనేక అనర్థకాలు తలెత్తటానికి దారితీసింది. ఇటీవల పోలెండ్ పార్టీ ఉదాహరణ తీసుకొని పరిశీలిస్తే పైన పేర్కొన్న లక్షణాలన్నీ లోపించబట్టే, అనేక సంవత్సరాలు సోషలిస్టు దేశంగా ఉన్నా, అన్ని అవలక్షణాలకు నిలయమైంది. అక్కడ సోషలిజమే ప్రమాదంలోపడి, నేడు విషమ పరిస్థితి నెదుర్కొనవలసివచ్చింది.

కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సాల్కియాలో నిర్మాణంపై చేసిన తీర్మానం తర్వాత, పార్టీ కేంద్రంలో పై ప్రాథమిక సూత్రాన్ని ఆధారం చేసుకుని పని విధానాన్ని మెరుగచేయడానికి కృషి జరిగింది అభివృద్ధివుంది గానియింకా చేయవలసింది చాలావుంది. పై సూత్రాల ఆధారంతో పని చేయని ప్రాంతాల్లో కొన్ని పెడ ధోరణులు తలెత్తక పోలేదు.

కమ్యూనిస్టు నిర్మాణాన్ని గూర్చి దాని ప్రత్యేకతలను గూర్చి పార్టీ నిర్మాతలు లెనిన్, స్టాలిన్‌లు చేసిన, అనుభవ తో చెప్పిన అనేక పాఠాలు ఉన్నాయి.

వాటినన్నింటినీ వివరించటం చిన్న వ్యాసంలో సాధ్యంగాదు. కాని కామ్రేడ్ స్టాలిన్ "కమ్యూనిస్టులు ప్రత్యేకంగా కరిగించి మూసలో పోసిన వారు" (స్పెషల్ మోల్డ్) అన్నారు. అందుకు తగ్గట్టు విమర్శ, ఆత్మవిమర్శ అనే ప్రత్యేక సూత్రం నిరంతరం ఆచరణలో పాటించబడుతుంది. స్వప్రయోజనాలకంటే పార్టీ లక్ష్యాలు మిన్నగా భావించి, పనిచేస్తారు కమ్యూనిస్టులు. మార్క్సిస్టు మహోపాధ్యాయులు, పార్టీ నాయకులు నిరాడంబరంగా జీవించి, ఆశయసాధనకు అంకితమై, పనిచేసి మార్గదర్శకులయ్యారు ప్రతి కమ్యూనిస్టు ఆ మూసనే అనుసరించి పనిచేయడానికి కృషి చేస్తున్నారు. అందుకనే విప్లవాల్లో, యుద్ధ సమయంలో, పోరాటాల్లో కమ్యూనిస్టులు ముందు

పీటీన నిలబడి కోట్ల మంది ప్రాణాలర్పించారు. రెండవ ప్రపంచ యుద్ధంలో ఒక్క సోవియట్‌లో రెండు కోట్లమంది ప్రాణాలు బలి యిస్తే, అందులో గణనీయమైన భాగం కమ్యూనిస్టులు. వీరోచిత తెలంగాణా పోరాటంలో భూమి కోసరం, భుక్తి కోసరం పోరాడి అసువులు అర్పించిన 4000 మందిలో గణనీయమైన సంఖ్య కమ్యూనిస్టులు. అలాగే మార్క్సిస్టు పార్టీగా రూపొందిన తరువాతనే దేశంలో దాదాపు 2000 మంది కిరాతక శత్రు దాడుల్లో ప్రాణ బలిదానం చేశారు. అనేక ప్రజా పోరాటాల్లో, విస్తృత వేదికలు నిర్మించి ప్రజల్ని సమీకరించి ఉద్యమాల నిర్మాణంలో, ఏ కీర్తినీ ఆకాంక్షించక అజ్ఞాతంగానే అనేక త్యాగాలు చేస్తున్నవారు కమ్యూనిస్టులు.

విప్లవ అవగాహనతో పురోగమిస్తున్న మార్క్సిస్టు పార్టీ

ఉత్తమ లక్ష్యాలతో, ఆదర్శాలతో చక్కని నిర్మాణ పని విధానంతో, కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు గత 17 సంవత్సరాలుపైగా అనేక ఆటుపోటులను తట్టుకుని పురోగమిస్తున్నది.

పార్టీలో ప్రమాణాలను కాపాడటంలో అత్యంత జాగరూకత వహిస్తున్నది. సాంఘిక వ్యతిరేక శక్తులకు దూరంగా ఉండి ప్రజాసేవ చేస్తున్నది ప్రమాణాలు తప్పి, శిక్షణా రహితంగా అన్యవర్గ ధోరణులు తలెత్తితే ఏ స్థాయిలోనూ పార్టీ సహించదు. అందుకు వేరే ఉదాహరణ అవుసరంలేదు యిటీవలనే, దీర్ఘ కాలంగా పార్టీలో పనిచేసి, కేంద్ర కమిటీలో ఉన్న పునామియాను పార్టీ నుండి తొలగించామంటే చిన్న విషయంగాదు. అడ్డమైన వాళ్ళను పోగుచేసుకొని, సాంఘిక వ్యతిరేక శక్తుల ప్రాపుతో బ్రతికే పార్టీలను ప్రజలు చూస్తున్నారు. అవకాశవాదం, పదవీ కాంక్ష ఉన్నవార్ని, వారి గత చరిత్ర ఏమైనప్పటికి సహించనిది మార్క్సిస్టు పార్టీ. అందుచేతనే సగర్వంగా, విప్లవ కార్యక్రమం, నిర్మాణం ఆధారంగా, ఏనాటికంటే అన్ని స్థాయిల్లో ప్రాథమికంగా ఐక్యమై కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 11వ మహాసభ విజయవాడలో జరుపుకుంటున్నాము. చైతన్యవంతులైన ప్రజలు పార్టీ నిర్మాణం దాని ప్రత్యేకతను గౌరవించి ఆదరిస్తున్నారు.

పార్టీ పురోగమనం అంకెల్లో దిగువవివరాలు తెలియజేస్తాయి.

1978లో 10వ మహాసభ నాటికి పార్టీ సభ్యత్వం 1 లక్ష 61 వేల, నేడు 1982లో 21 రాష్ట్రాల్లో 2 లక్షల 70 వేల పార్టీసభ్యత్వం ఉన్నది. ప్రజాదరణ, ఎన్నికలు ఒక కొలబద్దగా చూస్తే 1980లో 151 లక్షల మంది ప్రజలు పార్టీకి ఓటు వేశారు.

కార్మిక సంఘం (సి ఐ టి యు.)లో 17 లక్షలు నేడు సభ్యులుగా ఉన్నారు. దీని ప్రభావంలో అనేక లక్షల మంది యితర సంఘాల్లో ఉండి పోరాడుతున్నారు.

రైతు సంఘం (వ్యవసాయ కార్మిక సంఘంతో సహా) సభ్యత్వం 57 లక్షలున్నది

విద్యార్థి, యువజన మహిళా, మరితర ప్రజా సంఘాలలో 25 లక్షలు మందిచేరి సంఘటితంగా పనిచేస్తున్నారు.

ఈ పురోగమనం విప్లవ అవగాహనతో, నిర్మాణ ఐక్యత పెంపొందించుకున్న కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) నాయకత్వంలోనే సాధ్యమైంది. అందుచేతనే నేడు దేశంలో ప్రధాన విప్లవ శక్తిగా మార్క్సిస్టు పార్టీ రూపొందింది.

ఈ క్రింది స్టాలిన్ సూక్తికి అనుగుణ్యంగానే పార్టీ నిర్మాణానికి ప్రాధాన్యతనిచ్చి పార్టీ పురోగమిస్తున్నది.

"సరైన విధానాన్ని రూపొందించుకొని, దాన్ని ఒక సాధారణ సిద్ధాంతంగా తీర్మానాల్లో పొందుపరిచి, ఓటు తీసుకొని ఏకగ్రీవంగా ప్యాస్ చేయించుకొని, ఇలెక్కి చాటిచెబితే విజయం దానంతటదే వూడిపడుతుందని కొందరు అనుకుంటారు. ఇది పూర్తిగా తప్పు. ఇది కేవలం భ్రమ కిరుడుకట్టిన పెత్తందార్లు, రెడ్‌టేపిస్టులు మాత్రమే ఆ విధంగా అనుకోగలరు....విజయం దానంతటది ఎన్నడూరాదు. దాన్ని సాధించుకోవాలి. సాధారణ పంథాకు అనుగుణంగా తీర్మానాలు, ప్రకటనలు చేయడం ప్రారంభం మాత్రమే. అవి విజయా కాంక్షను మాత్రమే తెలుపుతాయి గాని విజయాన్నే అందించవు. సరైన విధానాన్ని, పరిష్కార మార్గాన్ని ఏర్పరచుకున్న తర్వాత జరిగే నిర్మాణ కృషి మీద విజయం ఆధారపడివున్నది. సరైన కార్యకర్తలను ఎంచుకోవడం మీద, పై కమిటీల నిర్ణయాలు అమలు జరుగుతున్న తీరును అజమాయిషీ చేసుకోవడం మీద, పార్టీ విధానాన్ని ఆచరణకు అన్వయించే పోరాటాన్ని నిర్మించుకోవడ మీద విజయం ఆధారపడివున్నది. లేకపోతే సరైన పార్టీ విధానాలు, పరిష్కార మార్గాలు కూడా ఎందుకూ పనికిరాకుండాపోయే ప్రమాదం వున్నది.

కనుక సరైన రాజకీయ విధానాన్ని రూపొందించుకున్న తర్వాత, ఆ రాజకీయ విధాన భవిష్యత్ జయాపజయాలతో సహా ప్రతి విషయాన్నీ నిర్మాణ కృషి నిర్ణయిస్తుంది."

'పూర్వ చరిత్రలోని ధూళిలో విప్లవ ప్రవాహానికి అనకట్ట వేయటానికి ప్రయత్నించిన వ్యక్తులు-వాళ్ళకు ఎన్ని భుజకీర్తులున్నా సరే.......పుచ్చిపోయిన కొయ్య బొమ్మలతో సమానం. అయితే....వాళ్ళను కూడా ప్రాణంతో ఉన్నట్టు భావించి వాళ్ళ నైచ్యాన్నీ....క్రౌర్యాన్నీ గ్రహించాలి. అప్పుడుగాని భవిష్యత్తును పరిపూర్ణంగా ఊహించలేము.

'జూలియస్ ఫ్యూజిక్'

ఆకలిమంటచె మలమలమాడే
అనాథులందరు లేవండోయ్!
హింసారతిని సహింపలేక
ఈసడించినది ధర్మంబెల్లా....
మంచిదినాలు రానున్నాయి
మనకందరకు లేవండోయ్!

(అంతర్జాతీయగీతం నుండి)

"ఇప్పటి వరకు నశించిపోయిన విప్లవపార్టీలన్నీ అహంకారం వల్ల నశించిపోయాయి. తమ బలం ఎక్కడుందో అవి గుర్తించలేక పోయాయి. తమ బలహీనతలను గురించి మాట్లాడటానికి భయపడ్డాయి. కాని మనం మన బలహీనతలను గురించి మాట్లాడటానికి జంకం. ఆ బలహీనతల నుంచి ఎలా బైట పడాలో నేర్చుకుంటాం. కాబట్టి మనం నశించం."

\- లెనిన్

ప్రజల కోసం ప్రాణాలర్పించిన

అమరయోధులు

మీరు గావించిన మహోజ్జ్వల త్యాగాలే మాకు అనవరతం వెలుగుచూపే బాటలు !

మీ అనుపమ దీక్ష మాకు రక్ష !

ఏ పవిత్రాశయ సాధనకు మీరు ఆత్మార్పణ గావించారో, ఆ ఆశయ సాధనకు నిర్విరామంగా కృషి చేస్తామని మరోసారి శపథం చేస్తున్నాము.

అమర వీరులారా ! ఇవే మా జోహార్లు !

కృష్ణాజిల్లా దివితాలూకా అమరవీరులు

1. చల్లపల్లి నారాయణరావు

జన్మస్థలం చల్లపల్లి. జిల్లా పార్టీ నాయకుడు. దివిసీమ ప్రజల ప్రియతమ నేత. జాతీయోద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1939 లో పార్టీ సభ్యుడుగా చేరి మొట్టమొదటిసారిగా జిల్లాలో వ్యవసాయ కార్మికోద్యమాన్ని నిర్మించారు. అనేక పోరాటాలు నడిపారు 1950 మే 12 న అరెస్టయ్యారు. తలగడదీవి కొత్తపాలెంలో కాల్చివేయబడ్డారు. ఆయన్ని మొదట తొడలో కాల్చారు 'మనిషి ప్రాణం తొడలో గాదు, హృదయంలో ఉంది దమ్ములుంటే గుండెకి గురిపెట్టి కాల్చుకోరా!' అని పోలీసు ఇన్స్పెక్టర్‌ను హెచ్చరించిన వీరాధి వీరుడు.

2. చలసాని జగన్నాధరావు

1932 లో జాతీయోద్యమంలో పాల్గొని జైలు కెళ్లారు. అక్కడే కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరారు. యువజనోద్యమానికి కృషిచేశారు. జిల్లాపార్టీకార్యదర్శి వర్గసభ్యుడు 1950 డిశంబరు 4 న మరి నల్గురు కామ్రేడ్స్‌తో నాగాయతిప్పవద్ద పోలీసు కాల్పులవల్ల మరణించారు. వీరిది భట్ల పెనుమర్రు.

3. దాసరి నాగేశ్వరరావు

యువజన, రైతు ఉద్యమాల్లో పనిచేశారు. 1948 లో రహస్య జీవితం ఆరంభించారు. 1950లో బొంబాయిలో అరెస్టయి, సెప్టెంబరులో నైజాం సరిహద్దుల్లో కాల్చిచంపబడ్డారు. భట్ల పెనుమర్రు స్వగ్రామం.



4. చలసాని శ్రీనివాసరావు

జిల్లా విద్యార్థి నాయకుడు. 1948 లో అరెష్టుచేసి కాల్చి చంపారు. భట్లపెనుమర్రు స్వగ్రామం.

5. కీర్తిసుబ్బారావు

వ్యవసాయ కూలీ ఉద్యమంలో పనిచేస్తూ భూస్వాముల కన్నెర్రకు గురియై, రెండుసార్లు అరెష్ట్ అయ్యారు. పోలీసుల చిత్రహింసలకు గురై ఆదెబ్బలకు మరణించారు భట్లపెనుమర్రుస్వగ్రామం.

6. చలసాని రత్తయ్య

48లో పోలీసు దాడులు ఆరంభమైనది మొదలుఎన్నో హింసలకు గురై ఆరోగ్యంచెడి మృతి చెందేరు భట్లపెనుమర్రు స్వగ్రామం.

7. దాసరి నాగభూషణం

యువజన వ్యవసాయ కార్మికరంగంలో పని చేశారు. కొద్దిపాటిగా ఉన్న భూమిని తెగనమ్మి పార్టీకి విరాళం యిచ్చారు 1949 నుండి రహస్యంగా ఉండగా తెనాలి తాలూకా ఎల్లమాడులో అరెస్టుచేసి నెల్లాళ్లు హింసించి, 1950 ఆగస్టు 17న కాల్చి చంపారు. భట్లపెనుమర్రు స్వగ్రామం.

8. చలసాని కాంచనరావు

50 లో యస్. ఆర్. ఆర్. కాలేజీలో చదువుతూ పరీక్షలు వ్రాసి వెళ్ళేప్పుడు అరెస్టు చేశారు నిర్బంధ కాలంలో పార్టీలో కీలక పాత్ర వహిస్తున్నాడని పోలీసు క్యాంపులో హింసించి హత్య చేశారు వయస్సు 19 సం. లు. భట్లపెనుమర్రు స్వగ్రామం.

9. దాసరి లక్ష్మయ్య

దివితాలూకా, చినముక్కేలి. 49లో పెదముక్కేలి గ్రామ భూస్వాముల వద్దతుతో అరెస్టుచేసి చిత్రహింసలు పెట్టేరు. తిరిగి 50లో దాడిచేసి, హింసించి, కపిలేశ్వరపురం వద్ద కాల్చివేశారు.

10. కూరపాటి బైరాగి

జన్మస్థలం చినముక్కేలి. 49లో దాసరి లక్ష్మయ్యతోపాటు హింసల పాలయ్యారు. మొవ్వలో ఉండగా 1950 ఏప్రిల్‌లో కాల్చివేశారు.

11. రావి భీమారావు

దివితాలూకా, పాగోలు స్వగ్రామం. విద్యార్థి ఉద్యమంలో పని చేశారు. 1950 లో అరెస్టుఅయి, రహస్యాలు వెల్లడించక, హింసలకు గురియై వీరమరణం పొందారు.

12. గరికిపాటి శివరామయ్య

నాగాయతిప్ప స్వగ్రామం. వ్యవసాయ కూలీ సమ్మె నడిపారు. 1950 ఏప్రిల్‌లో అరెస్టయి తమ సోదరులిద్దరితోపాటు అముదాలలంక దగ్గర మే 11 న కాల్చివేయబడ్డారు.

13. గరికిపాటి శ్రీరాములు 14. గరికిపాటి అంజయ్య	ఇరువురూ శివరామయ్యగారి సోదరులు

15. చేబ్రోలు ఆదం

స్వగ్రామం మొవ్వ. వ్యవసాయ కార్మిక కుటుంబం. 1950 ఏప్రిల్‌లో అరెష్టుచేసి కపిలేశ్వరపురం వద్ద కాల్చి చంపారు.

16. మేకా సబ్బారావు

మేకావారిపాలెం యువజనోద్యమంలో పనిచేశారు. 49 లో అరెస్టు చేసి కాల్చివేశారు.



17. మండవ వెంకటేశ్వరరావు

స్వగ్రామం మొవ్వ. రహస్య జీవితం గడుపుతుండగా గ్రామ మునసబు ఏజంట్లు దారికాచి పట్టుకొని పోలీసుల అధీనం చేశారు. భూస్వాముల, పోలీసుల చిత్రహింసలకు గురై 49 అక్టోబరు 30 న మరణించారు.

18. మండవ వెంకటరంగయ్య

స్వగ్రామం మొవ్వ 47 లో డిటెన్యూగాఅరెష్టు అయ్యారు. విడుదలై వచ్చి అనారోగ్యంలో బాధపడుతూ మంచంలో ఉండి ఆస్తి అంతా పార్టీకిస్తానని పట్టుబట్టారు. వెలువోలు కేసు అనంతరం డిటెన్యూగా తిరిగి కడలూరు పంపబడ్డారు. తరువాత విడుదలై అకాల మరణం పొందేరు.

19. కొడాలి శంభయ్య

స్వగ్రామం వేములపల్లి. వ్యవసాయకూలీకుటుంబంలో జన్మించాను. 1950 మే 11న ఆముదాల్లంక దగ్గర కాల్చివేశారు.

20. తాతినేని చెన్నయ్య

జన్మస్థలం మొవ్వ. 50 ఏప్రిల్‌లో అరెస్టుచేసి తీసుకొని ఘోయి. పోలీసులు హత్యచేశారు.



21. వాసిరెడ్డి విశ్వనాథం

వేములపల్లి గ్రామం. చల్లపల్లిలో అరెస్టుచేసి 1950 మే 11 న ఆముదాల్లంక దగ్గర కాల్చివేశారు.

22. కొడాలి బాలయ్య

వేములపల్లిలో వ్యవసాయ కూలీ కుటుంబం. చినకళ్ళేపల్లిలో పోలీసులు అరెష్టుచేసి 1950 మే 11 న ఆముదాల్లంక దగ్గర కాల్చివేశారు



23. మేకా నాగేశ్వరరావు

మేకావారిపాలెం స్వగ్రామం. గ్రామంలో ప్రతి ప్రజా ఉద్యమంలో పనిచేశారు. 49 లో అరెస్టుచేసి కాల్చివేశారు.

24. రావి సుబ్బారావు

జన్మస్థలం దాలిపర్రు. 50 మేలో అరెస్టుచేసి ఆముదాల్లంక దగ్గర కాల్చి చంపేరు.

""త్యాగాలే మన పాలిటి గోపురాలురా!
జరుగనున్న ప్రతి మార్పుకు దీపాలురా!""

25. నడకుదుటి లక్ష్మీపతి

చిరువోలులంక బాలసంఘం స్థాపించి 'బాలకేసరి' అనే వ్రాత పత్రిక నడిపేరు. బందరు కాలేజీలో చదువుతూండగా 1948 లో అరెస్టు చేశారు. విడుదలయ్యాక రహస్య జీవితంతో ఉండగా పట్టుకొని కాల్చి చంపేరు.

26. కోట సూర్యనారాయణ

దివి తాలూకా, ఇస్మాయిల్ బేగ్‌పేట జన్మస్థలం. 60 ఆగస్టు 14 న అవనిగడ్డనుండి ఇంటికి వెళ్తుండగా రాత్రిపూట దుండగులు ఈయన్ని ఖండ ఖండాలుగా నరికి ఘోరంగా హత్యచేశారు.

27. గోగినేని తాతయ్య

తెనాలి తాలూకా, క్రాప స్వగ్రామమైనా 1942లో దివి తాలూకా స్వతంత్రపురంలో స్థిరపడ్డారు. 47లో స్థానిక కేసుల్లో ఇరికింపబడి జైలుకెళ్ళారు. అజ్ఞాతవాసంలో ఉండగా 1950 మే 12న చల్లపల్లి నారాయణరావు గారితోపాటు తలగడదీవి కొత్తపాలెం గ్రామంలో కాల్చిచంపారు.

28. కోగంటి వెంకటేశ్వరరావు

వెలువోలు గ్రామం. వెలువోలు కేసు ఘటన సందర్భంలో భూస్వామ్యవర్గాల ఒరిసెపోట్లకు గురై మరణించారు.

29. దోవారి నారయ్య

గురిజేపల్లిలో జన్మించారు. వృద్ధాప్యంవల్ల ప్రభుత్వ హింసాకాండకు గురయి అనారోగ్యంతో 1952లో మరణించారు.

30. గడ్డం వెంకటేశ్వరరావు

ఆకుమర్రు గ్రామం. కామ్రేడ్ చల్లపల్లి నారాయణరావుకు ఆశ్రయమిచ్చారని గ్రామస్తులపై జరిపిన హింసాకాండలో మరణించారు.

31. మేరుగు శ్రీరాములు

జన్మస్థలం కొండవరం, 1949 లో అరెస్టుచేసి చిత్రహింసలు పెట్టి పోలీసులు హత్యచేశారు.

32. కాకర్ల చంద్రశేఖరరావు

స్వగ్రామం పెదముత్తేవి. జమీందారీ వ్యతిరేక పోరాటంలో ప్రముఖపాత్ర వహించారు. 1949 లో కడలూరు జైలులో తీవ్ర అనారోగ్యంతో బాధపడి 50 ఆఖరులో విడుదలయి మరణించారు.



33. నాదెళ్ళ వెంకటకృష్ణయ్య

స్వగ్రామం నాదెళ్ళవారిపాలెం. 1950లో రహస్య జీవితం గడుపుతుండగా కర్నూలు జిల్లా రామగుండంలో కాల్చివేయబడ్డారు.

34. మండవ శ్రీనివాసరావు

స్వగ్రామం పెదప్రోలు. 50 మేలో అరెస్టుచేసి ఆ నెల 11వ తేదీన ఆముదాలలంక దగ్గర కాల్చిచంపారు.



35. తొట్టెంపూడి నారాయణరావు

పెయ్యేరు గ్రామం. విద్యార్థి ఉద్యమంలోనూ, చిట్టూర్పు గ్రామ పార్టీ నిర్మాణంలోనూ కృషిచేశారు. 1950 డిశంబరు 4 న నాగాయతిప్ప దగ్గర కాల్చి చంపారు.

36. శ్రీమతి వియ్యమ్మ : గాజుల్లంక — ఈ నలుగురూ
37. సనకా సుబ్బారావు – " — జమీందారీ వ్యతిరేక
38. మత్తి సుబ్బారావు – " — పోరాటంలో పోలీసు
39. తాడిశెట్టి వెంకటేశ్వర్లు " — కాల్పుల్లో మరణించారు.

"నా నెచ్చెలి ఆశించిన నవ్యజగతి నా లక్ష్యం!"

'అక్కడ ఆలోచించేది 'నీ మాటలకు ఎంత విలువ ఉన్నదని గాదు.... నీలో ఉన్న సరుకెంత? నీ తత్త్వమేమిటి?' అని. ఈపాటికి నీలో ఉన్న ఒకేఒక ప్రధాన లక్షణం మిగిలి ఉంటుంది. ఇంతకు ముందు నీ వ్యక్తిత్వాన్ని నిర్మించిన, బలహీనపరిచిన లేక శోభావంతం జేసిన స్వభావాలన్నీ మృత్యువునెదుర్కొనే ముందు వీచే పెను తుఫానులో తుడిచిపెట్టుకుపోతాయి. ఇక మిగిలేవి ఒక నామవాచకం, ఒక క్రియ: నిజాయితీపరులు ప్రతిఘటిస్తారు. ద్రోహులు బైటపడతారు; వీరులు పోరాడతారు: బలహీనులు దిగజారిపోతారు.'

'జూలియస్ ఫ్యూజిక్'



40. ఎ. దండమూడి నారాయణరావు

41 నాదెళ్ళ వెంకటకృష్ణయ్య

స్వగ్రామం నాదెళ్ళవారిపాలెం. 48 లో జిల్లా కమిటి సభ్యులయ్యారు. కృష్ణలంక జమీందారీ వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. 1950 జులై 9 న ఏలూరులో అరెస్టుచేసి కాల్చివేశారు.

42. మండవ కోటేశ్వరరావు

దివి తాలూకా ఆముదాల్లంకలో జన్మించారు. జువ్వలపాలెం జమీందారీ వ్యతిరేక పోరాటాల్లో కూలీలకు నాయకత్వం వహించి నందుకు అనేక తప్పుడు కేసుల్లో ఇరికించారు. 1948 లో అరెస్టుచేసి బందరు జైల్లో ఉంచారు. 1949 లో జామీనుపై విడుదలయి వచ్చి 27 న వాయిదాకు వెళ్తూవుండగా జమీందారీ ఏజంట్లు హత్య చేశారు.

43 పరుచూరు రాజగోపాలరావు

జన్మస్థలం మోపిదేవి 49 లో రహస్యంగా ఉంటూ ముఖ్య బాధ్యతలు నిర్వహించారు. 1950 డిశంబరు 4 న నాగాయతిప్పదగర పోలీసులు కాల్చి చంపేరు.

44. పితా అంకినీడు

స్వగ్రామం చిరువోలులంక. రహస్య జీవితం గడుపుతుండగా 1950 లో అరెస్టుచేసి పోలీసులు ఈ పసివాణ్ణి కిరాతకంగా కాల్చి చంపారు.



45. కర్నె ఏకాంబేశ్వర శర్మ

1940 నుండి సోషలిస్టు భావాలు గలవారు, రహస్య పత్రికలు పంచుతూ ఉండేవారు. 47లో బంజరు భూముల కేసు పెట్టబడి విచారణ తర్వాత కొట్టివేయబడింది. 48 లో రైల్వే పని వారి సమ్మె సందర్భంలో పనిచేస్తుండగా గుండె ఆగి మరణించారు.

46 యలమంచిలి వెంకటేశ్వరరావు

గన్నవరం తాలూకా కృష్ణాపురంలో జన్మించారు. తర్వాత దివితాలూకా భట్ల పెనుమర్రు, వెలువోలు గ్రామాల్లో ఉండి తాలూకా ఆర్గనైజరుగా జమీందారీ వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. 1950 ఆగస్టులో మద్రాసులో అరెస్టుచేసి వెలువోలు తీసుకువచ్చి కాల్చి చంపారు.

"భోగాలు భాగ్యాలు
త్యాగాలు గావించి
దేశఖ్యాతిని నిల్ప
దీక్ష బూనితిరయ్యా!'

*   *   *   *

ఘనమైన సంపదలు
తనువు ధన ధాన్యాలు
కడవరకు ప్రాణాలె
తృణముగా నెంచారు!

గన్నవరం తాలూకా అమరవీరులు



47. చింతపల్లి పాపారావు

గన్నవరం తాలూకా, బుద్ధవరం. పార్టీ పిలుపు నందుకొని తన పదెకరాలు అమ్మివేసి పార్టీ నిధికి ఇచ్చారు. కృష్ణాపురం నిర్బంధ ధాన్యసేకరణ వ్యతిరేక ఉద్యమంలో పాలొనిన సందర్భాన పోలీసు లకు పట్టుబడ్డారు. రహస్యాలు చెప్పమని ఎన్ని బాధలు పెట్టినా 'ప్రాణాలనైనా ఇస్తానుగాని ఏమీ చెప్పన'ని పోలీసుల రైఫిల్ గుళ్ళకు ఎదురురొమ్మిచ్చి, వీరమరణం పొందారు.



48 ద్రోణవల్లి సత్యప్రసాద్: దివితాలూకా పెదపూడి స్వగ్రామం. గన్నవరం తాలూకా, మామిళ్ళపల్లిలో ఉంటూ 1940 లో పార్టీలో చేరారు నిర్బంధ కాలంలో అజ్ఞాతవాసం గడుపుతూ కర్నూలు జిల్లా, పాణ్యంలో అరెస్టయ్యారు ఎన్నో చిత్రహింస లకు గురి చేశారు. 1950 ఆగస్టులో పైడిముక్కలలో కాల్చి చంపి నట్టు పోలీసులు ప్రకటించారు.

49. చిగురుపాటి కుటుంబరావు

స్వగ్రామం మామిళ్ళపల్లి. 1948లో పొలంలో పనిచేసు కుంటూ ఉండగా వీరిని పోలీసులు కాల్చి చంపారు.

50. గుంటక చిన అప్పిరెడ్డి ;

స్వగ్రామం పెద ఓగిరాల. 1945 లో తాలూకా కమిటీ సభ్యుడు. అజ్ఞాతవాసంలో ఉండగా 1950 ఆగస్టులో అరెస్టు చేసి పోలీసులు తమ పొట్టన బెట్టుకున్నారు.

51 క్రొత్తగడ్డ చిన వెంకట్రాయుడు

దావాజిగూడెం స్వగ్రామం. సెంటర్ ఆర్గనైజర్. 1950లో విజయవాడలో కాల్చిచంపారు.

52 పర్వతనేని తిరుమలరావు

స్వగ్రామం మద్రివాడ. ఉపాధ్యాయుడుగా వుంటూ వ్యవసాయ కార్మికులలో పనిచేస్తూ 41లో పార్టీలోకి వచ్చారు. నిర్బంధకాలంలో ఒకసారి అరెస్టయి చిత్రహింసల పాలయ్యారు. విడుదలైన పిదప మళ్ళీ 1950 జూన్ 4 న ఏలూరు తాలూకా చాటపర్రులో పోలీసులు అరెస్టుచేసి, విజయవాడ క్యాంపులో చిత్రహింసలు పెట్టి, కైకలూరు తాలూకా కలిదిండి గ్రామంలో కాల్చి చంపారు

53. గుళ్ళపల్లి పెదబసవయ్య

కృష్ణాపురం స్వగ్రామం. నిర్బంధ ధాన్య సేకరణను ప్రతిఘటించి వీరోచితంగా మిలటరీని నిరాయుధం చేసినందుకు వీరిపై కేసుపెట్టారు. అప్పటినుండి అజ్ఞాత జీవితం ప్రారంభించి అరెస్టు అయ్యారు. 11 మాసాలు జైలు జీవితం గడిపారు. విడుదలై తిరిగి రహస్య జీవితం గడుపుతుండగా 1950లో గుంటూరు జిల్లాలో పోలీసు తుపాకులకు గురయ్యారు.



54. యలిమంచిలి బసవయ్య

కృష్ణాపురవాసి నిర్బంధ ధాన్య సేకరణ వ్యతిరేక పోరాటంలో ప్రధాన పాత్ర వహించారు. అజ్ఞాత వాసం చేస్తూ అనేక సాహస పోరాటాలలో ముఖ్యపాత్ర నిర్వహించారు. 1950 నవంబరులో అరెస్టు చేసి విజయవాడలో కాల్చిచంపారు శవాన్నిమాత్రం మేడూరు వద్ద వదిలారు

55. యలమంచలి కృష్ణయ్య

వీరిది మేడూరు గ్రామం. నిర్బంధ కాలంలో అరెస్టుచేసి తీసుకెళ్ళి అయిపులేకుండా చేశారు.



56. నార్ల తాతారావు

స్వగ్రామం కాటూరు. బందరు తాలూకా రైతు సంఘ ఆర్గనైజర్‌గా పని చేశారు. 1949 లో ఒకరోజు రాత్రి పోలీసులు అరెస్టు చేసి తీసుకుపోయి కాల్చి చంపారు

57. నాగులపల్లి కోటేశ్వరరావు

స్వగ్రామం ముదునూరు. ప్రజాశక్తి వారపత్రిక,దినపత్రికల మేనేజరుగా పని చేశారు. 1948లో ప్రెస్సును ప్రభుత్వం సీలుచేశాక రాష్ట్ర నాయకత్వం తరపున రాష్ట్ర కమిటీ ముఖ్య బాధ్యతల్ని తీసుకొని, ఎన్నో క్లిష్ట పరిస్థితుల్లో ఆ బాధ్యతల్ని నిర్వహించారు. పోలీసులు 1950 మే నెలలో ధవళేశ్వరం వద్ద నిట్టనిలువుగా కాల్చివేశారు.

"లాఠీల నదిలించి
తూటాల నెదిరించి
ఉరికంబముల పైన
ఉయ్యాలలూగారు"

"నా యోధుని బలిదానం నాకొక ఆజ్ఞాపత్రం"

---

58. కడియాల నారాయణరావు. కాటూరుతాలూకా ఆర్గనైజర్
1950లో విజయవాడలో కాల్చి చంపారు.

61. పాముర్తి సుబ్బారావు
అల్లాపురం 1950 జనవరి 2వ తేదీ రామవరప్పాడులో
పోలీసులు చుట్టుముట్టి దారుణంగా హింసించి కాల్చి చంపారు.

59 చీలి రత్నం
స్వగ్రామం కాటూరు. స్వగ్రామంలో 48 లో అరెష్టు చేసి
కలిదిండితెచ్చి హింసించి తర్వాత ఎక్కడో కాల్చి చంపారు.



62. జాస్తి రాఘవయ్య
గన్నవరం 1950 మార్చి 30వ తేదీన కాల్చివేసి కపిలేశ్వర
పురం పాపయ్య చెరువు వద్ద పారవేశారు.

60. పిన్నమనేని తిరుమలరావు
జన్మస్థలం మర్రివాడ.

"పగలనక రేయనక
పంటలా పండించి
సర్వశ్రామికజాతి
కన్నీటితో మాకు కబురంపుతున్నారు!"

"మనగమ్యం చేరుదాక
మనలక్ష్యం తీరుదాక
మీ నడిచిన బాటలోనె
నిరతం పయనిస్తామయ్యా!"

---

63. ఇరుగు నోబుల్

తేల్ప్రోలు, రహస్యంగా ఉండగా అరెస్టు చేసి 1950 ఏప్రిల్ 7వ తేదీన గొల్లనపల్లి కరమల వద్ద కాల్చి వేశారు.

64 జాస్తి బసవారావు

కేసరపల్లి గ్రామం. 1950 జనవరి 2వతేదీ రామవరప్పాడులో పోలీసులు చుట్టిముట్టి దారుణంగా హింసించి కాల్చిచంపారు. అప్పటి కాయన వయస్సు 22 సం॥

65. బొడ్డపాటి లక్ష్మయ్య

స్వగ్రామం సూరంపల్లి. 10-9-61న జరిగిన కాల్పులలో కామ్రేడ్ అన్నే రామారావుతోపాటు మరణించారు. అప్పటి అయన వయస్సు 20 సంవత్సరాలు.



66. ఈడ్పుగంటి సుబ్బారావు

కాటూరు స్వగ్రామం. 1950 జూలై 10వ తేదీన ఖీమవరంలో రహస్య జీవితం గడుపుతుండగాఅరెస్టుచేసి కాల్చి చంపారు.

67 అన్నే రామారావు

గన్నవరం తాలూకా ఆత్కూరు. సూరంపల్లి భూస్వాములకు వ్యతిరేక పోరాటంలో కాల్పులకు గురిఅయ్యారు,

68. ఆంద్రియ్య : ముస్తాబాద్

69. బోడపాటి చినఅంజయ్య

ముస్తాబాద స్వగ్రామం. కామ్రేడ్ అన్నే రామారావుతోబాటు మొఖాసాదార్ల కాల్పులలో వీరమరణం పొందేరు.

ఎర్రజండా నీడ ఏకమై మేమంత మన లక్ష్య సిద్ధికై మీరు పోయిన బాట

తప్పకిదె వస్తామురా కామ్రేడ్స్ ! శపథ మిదె చేస్తామురా !

గుడివాడ తాలూకా అమర వీరులు

70. యలమంచిలి వెంకటకృష్ణారావు

గుడివాడ తాలూకా కనుమూరులో జన్మించారు. సెంటర్ ఆర్గనైజర్. రహస్యజీవితంలోఉండగా 49లో అరెస్టుచేసికాల్చిచంపారు.

71. పంతగాని సత్యకీర్తి

గుడివాడ తాలూకా, పెనుమర్లలో హరిజన కుటుంబంలో పుట్టారు. 1950 ఏప్రిల్‌లో అరెస్టుచేసి కలిదిండి గ్రామంలో మూడు రోజులు హింసించి, కైకలూరు బందరు క్యాంపుల్లో వుంచి, పారిపోయాడనే కథ అల్లి, చివరికి వడాలి గ్రామంలో 50 ఏప్రిల్ 20న మరి ముగ్గురితో పాటు కాల్చి చంపేరు.

72. పాము నల్లయ్య (చంద్రశేఖరరావు)

కొచ్చెర్ల గ్రామ నివాసి. 1950 ఏప్రిల్‌లో అరెస్టుచేసి చిత్రహింసలపాలు చేసి, సత్యకీర్తితో పాటు కాల్చివేశారు.

73. వేమూరి వెంకటకృష్ణారావు

గుడివాడ తాలూకా తమిరిశ స్వగ్రామం. సైన్యంలో ఉండగా సోషలిజంవైపు ఆకర్షింపబడ్డారు. రహస్య జీవితం గడుపుతుండగా గుడివాడలో అరెస్టుచేసి, చిత్రహింసలు పెట్టి, కాల్చివేశారు.

74 మలిరెడ్డి సత్యనారాయణ

గుడివాడ తాలూకా లింగవరం స్వగ్రామం. రహస్య జీవితంలో ఉండగా 1949 లో కలిదిండి దగ్గర కాల్చి చంపారు.

75. మన్నే నరసయ్య

వెన్ననపూడి. పోలీసులు పట్టుకెళ్ళి కొండల్లో కాల్చేశారు.

76. చలసాని వెంకటరత్నం

గుడివాడ తాలూకా నూజెల్ల స్వగ్రామం. 48 లో రహస్య జీవితం గడుపుతూ, 49లో టైఫాయిడ్‌కు గురయి నిర్బంధ విధానం ఫలితంగా వైద్యసౌకర్యాలు లభింపక మరణించారు.

77. అట్లూరి వెంకట చలపతిరావు :

స్వగ్రామం వానపాముల. రహస్య జీవితంలో ఉండగా అరెస్ట్ చేసి, కాల్చివేశారు

78. పరసా వీరయ్య

రామవరపుపాడు గ్రామ నివాసి. గీతపని వృత్తి. కూలీల, పాలేర్ల పోరాటాన్ని నడిపారు. 50 ఏప్రిల్‌లో అరెస్టుచేసి కైకలూరు క్యాంపులో హింసించి కాల్చి చంపారు.

79. అడ్డుమిల్లి నారాయణరావు

గుడివాడ తాలూకా కోడూరు స్వగ్రామం. అజ్ఞాతవాసంలో ఉండగా ఏలూరులో అరెస్టుచేసి నానాచిత్రహింసలు పెట్టేరు. చివరికి కైకలూరు తాలూకా కలిదిండిలో కాల్చిచంపారు. పెళ్ళయినాకాని లేత వయసు ఆ యువకుడిది.

80. ఆట్లూరి వెంకటసుబ్బారావు

గుడివాడతాలూకా చవుటపల్లి స్వగ్రామం. 1948లో ఒకసారి గ్రామంపై దాడిచేసి, ఈయన్న మరి కొందరితోపాటు ముదినేపల్లి స్టేషన్‌కు తీసుకెళ్ళి హింసించారు. తిరిగి కొద్ది రోజులలోనే అరెస్టుచేసి గుట్టలవద్దకు తీసుకుపోయి కాల్చేశారు.

"ఆకు రాలినదని ఏడుస్తూ కూర్చున్నవాడు
వసంతానికి స్వాగతం పలకలేడు!
పుడమితల్లి కడుపు కోతలుపడుతుందని
దిగులుచెందే రైతుకు సేద్యంలేదు, వైద్యం లేదు"

---

81. పొట్లూరు వెంకట నర్సింహారావు

పెదమద్దాలి. సెకండరీగ్రేడ్ ట్రైనింగ్ పొందుతుండగానే పార్టీ కొరియర్‌గా చేరాడు. 51 జులై 9 న భీమవరంలో (ప గో) పట్టుబడి పోలీసు కాల్పులకు గురి అయ్యారు.

82. పోతుల ఆదినారాయణ

స్వగ్రామం నందివాడ. 1950లో అరెస్టుచేసి శీలిరత్నం గారితోపాటే హింసించి కాల్చేశారు.

83. పరసా తాతయ్య

వీరయ్య పినతండ్రి కొడుకు, ఉద్యమాల్లో నిర్బంధాల్లో ఆమరణాంతం ఆయనకు తోడుగా ఉన్నారు. ఈయన కూడా వడాలి కాల్పుల్లోనే అమరులయ్యారు.

"పిరికివాడు తన ప్రాణమేగాదు.... ఇతరుల జీవితాన్నికూడ బలితీసుకుంటాడు."
'జూలియస్ ఫ్యూజిక్'

విజయవాడ తాలూకా అమర వీరులు

84. చాపల వెంకటేశ్వరరావు

విజయవాడ ప్రెస్‌వర్కర్సు యూనియన్ స్థాపించి పనిచేశారు. 1939నిషేధకాలంలో రహస్యంగా ఉంటూ పార్టీపత్రిక 'కమ్యూనిస్టు' అచ్చు నిర్వహణ బాధ్యత నిర్వహించారు. ఆ కాలంలోనే క్షయ వ్యాధికి గురయి మరణించారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ కోసం యావచ్ఛక్తిని వినియోగించిన ఆదర్శమూర్తి.



85. బి. వీరయ్య

విజయవాడ రైల్వే యూనియన్‌లో పని చేసేవారు. అజ్ఞాత వాసంలో ఉండగా 1951లో వీరిని నిర్బంధించి, చిత్రహింసలకు గురి చేసి చంపివేశారు. అప్పుడు ఈ కామ్రేడ్ వయసు 25 సం. లు.

86. దురగాశి కనకయ్య

విజయవాడలో వడ్రంగి వృత్తి. అప్పారావుగారిని చంపి వేసిన రోజునే చిట్టినగర్‌లో ఈయన్ని కూడా కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు.

87. పర్వతనేని సత్యనారాయణ, నెప్పల్లి

88. నోబుల్, కోడూరు, టీచర్

89. యలమంచిలి వెంకటేశ్వరరావు

స్వగ్రామం ఉప్పులూరు. 1948లో దళ సభ్యుడుగా చేరాడు. గాయపడిన వెంకటేశ్వరరావును శిబిరానికి తీసుకువస్తూ ఉండగా దళంపై పోలీసులు కాల్పులు సాగించారు. ఎదురు కాల్పులుచేస్తూ తప్పుకొనేస్థితిలో దళం యీ కామ్రేడ్‌ని వదలవలసివచ్చింది. దొరికిన యీ కామ్రేడ్‌ను పోలీసులు కాల్చి చంపారు.

90. లింగం అంజయ్య

స్వగ్రామం కుందేరు. 39 లో అరెస్టుచేసి విజయవాడ క్యాంపులో కాల్చివేశారు.

91 యిళపెళ్ళ అప్పారావు

విజయవాడలో తాపీ కార్మికుడు. 48 జూన్ 18 న చిట్టినగర్‌లో కాంగ్రెసు గూండాలచే హత్య చేయబడ్డాడు.

92. వై. వెంకటేశ్వరరావు, దావులూరు

93. యలమంచదల లక్ష్మయ్య,

స్వగ్రామం కొటికలపూడి. కొండపల్లి ప్రాంతపు అడవుల దగ్గర పట్టుబడి విజయవాడ క్యాంపు హింసల అనంతరం కంతేరు దగ్గరకు తీసుకుపోయి కాల్చుతుండగా సాహసించితప్పించుకొన్నారు. దారిలో వైకుంఠపురంలో పట్టుకొని గ్రామ చావిడిలో బంధించగా అర్ధరాత్రి తిరిగి తప్పుకొన్నాడు. ఆ తర్వాత స్వగ్రామంలోని కొందరు ద్రోహులు పట్టియివ్వగా 1950 డిశంబరులో జాజిరెడ్డి అడవుల వద్ద కాల్చి చంపారు.

94. వాకాడ లక్ష్మయ్య

ప్రెస్ వర్కర్. విశాలాంధ్ర, ప్రజాశక్తి పత్రికల నిర్వహణలో బాధ్యతలు తీసుకొని ప్రెస్ ఫోర్‌మన్‌గా ఉన్నారు. 1960 జూన్ 8న రక్తపోటువల్ల హాస్పెటల్‌లో మరణించారు.



95. బెల్లపు శోభనాద్రి, విజయవాడ, పట్టణ ఆర్గనైజర్



96. గుఱ్ఱం గోవిందు

విజయవాడ బస్ ఛార్జీల పెంపుకు జరిగిన వ్యతిరేక ఆందోళనలో పోలీసు కాల్పులకు గురయి 80 డిశంబరులో మరణించారు.



97. మల్నీడు వెంకయ్య :

మొదట కొటికలపూడి నివాసి. కొండపల్లి అడవుల్లో ఉన్న దళాలకు ఆహార పదార్థాలందించేవాడు. 1949 లో అజ్ఞాతవాసంలో ఉండగా భీమవరంలో 1950మే నెలలో అరెస్టు చేశారు. జూన్ 15న కొండపల్లి అడవుల కాల్పుల్లో చనిపోయినట్లు ప్రభుత్వం ప్రకటించింది.



98. కోనేరు మల్లిఖార్జునరావు, పటమట

బందరు తాలూకా



99. భోగాదుల రామారావు

జన్మ స్థలం బందరు. ప్రెస్, మునిసిపల్ కార్మికుల్ని సంఘటిత పరిచి పోరాటాలు నడిపారు. అనేక పర్యాయాలు జైలుకి వెళ్ళారు. 1949 సం॥లో వీరిని అరెస్టుచేసి డిటెన్యూగా కడలూరు జైల్లో వుంచారు. 1950లో పెరోల్‌పై వచ్చినపుడు పోలీసులు కాల్చి చంపారు.

100. బొందలపాటి పురుషోత్తం;

"అమరవీరులకు
జాతియోధులకు
జోహారులర్పించి
సంతాప మొందుచును
పూలతో పూజింపరా!"

మైలవరం తాలూకా అమర వీరులు



101. పైడయ్య

నివాసం కోదూరు. అనుమర్లపూడి అనుచరుడు. 1950 లో నిర్బంధించి, చిత్ర హింసలతో అమానుషంగా హింసించి, స్పృహ లేని స్థితిలో నరసింహాపురం కొండ దగ్గర 1950 మార్చి 16న హత్య చేశారు.



102. దున్నాడ ఎల్లమందయ్య

స్వగ్రామం కొటికలపూడి. నిర్బంధకాలంలో కొరియర్‌గా పని చేశారు. ఏలూరు దగ్గర పట్టుబడగా 50 జూన్‌లో చాటపర్రు గ్రామం దగ్గర పోలీసులు కాల్చి చంపారు.

103. అనుమర్లపూడి సీతారామారావు

మైలవరం తాలూకా కోడూరు స్వగ్రామం. అస్పృశ్యతా నివారణకు, సంఘ సంస్కరణకు అవిరళ కృషి చేశారు. జిల్లారైతు సంఘ కార్యదర్శిగా, అధ్యక్షుడుగా పని చేశారు. 49 అక్టోబరు 11న కడలూరు జైల్లో కాల్పులకు ఆహుతయ్యారు.

104. గోగులమూడి వెంకట సుబ్బారెడ్డి :

గణపవరం గ్రామ నివాసి. క్యాంపులో రెండు రోజుల పాటు హింసించి 50 మార్చి 16 న నరసింహాపురం కొండల దగ్గర కాల్చి పొట్టన బెట్టుకున్నారు. అప్పుడు ఆయన వయస్సు పద్దెనిమిదేళ్ళు.

105. గురజాల కోటేశ్వరరావు

వెల్వడం గ్రామనివాసి. 1950 మార్చి 14 న పొలంలో పని చేసుకుంటూ ఉండగా అరెస్టుచేసి నరసింహాపురం కొండల దగ్గర కాల్చి చంపారు.

106. సందెపాము పెదనాగయ్య

కోటేశ్వరరావు సహచరుడు వ్యవసాయ కార్మికుడు. 1945 నుంచి పార్టీ సభ్యుడు మార్చి 14 న నిద్రపోతున్నవాణ్ణి చావమోది తీసుకుపోయి కోటేశ్వరరావుతో పాటే 16 న కాల్చి చంపారు.

107 మలిరెడ్డి సత్యనారాయణ జన్మస్థలం లింగవరం.

108. మన్నె పిచ్చయ్య

కోడూరు స్వగ్రామం. నాల్గురోజుల పాటు క్యాంపులో హింసించి మార్చి 16న నరసింహాపురం కొండలవద్ద కాల్చి చంపారు.

109. మన్నె కిష్టయ్య

పిచ్చయ్య తమ్ముడు, నిండా పదహారేళ్ళు లేవు. అన్నతో పాటు అరెస్టుచేసి నరసింహాపురం కొండల దగ్గర కాల్చి చంపబడ్డారు

110. గుంటక బొర్రారెడ్డి

ఊరుపాతపాడు. వయసులో చాలాపసివాడు. మన్నె రత్తయ్య అనుచరుడు. ఇతన్ని కూడా రత్తయ్యతోబాటు కాల్చి చంపారు.

111 గొల్లపూడి పురుషోత్తం

పొందుగల గ్రామ నివాసి 1941 నుంచీ పార్టీ సభ్యుడు. 1950 మార్చి 14న మైలవరం బజార్లో పోలీసు కానిస్టేబులు ఎదురై స్టేషన్‌కు పిల్చుకెళ్ళి కాల్చారు.

112. మన్నె రత్తయ్య

కోడూరు నివాసి. అజ్ఞాతవాసంలో ఉండగా ఒక ద్రోహి ఆచూకీతో అరెస్టయి కొండపల్లి గట్ల వద్ద కాల్చబడ్డారు.

113. తాళ్ళూరి నారాయణ

స్వగ్రామం ముష్టిగుంట్ల 1950లో పోలీసులు అరెస్టుచేసి గంపలగూడెం క్యాంపులో నెలరోజులు హింసించి ఫిబ్రవరి 23 న ఏరువ వెంకట్రామరెడ్డితోపాటు కాల్చిచంపారు.

114 అద్దుమిల్లి నారాయణరావు. జన్మస్థలం కోడూరు.

"అనేకమంది వీరుల కుటుంబాలే నశించాయి, అందులోఎవరో ఒకరిని ఎన్నుకోండి మీ కొడుకో కూతురో అనుకొని ప్రేమించండి, భవిష్యత్తును మహోజ్జ్వలం చేయటానికి ప్రాణ త్యాగం చేసిన ఒక మహావీరుడుగా భావించి గర్వపడండి !"

'జూలియస్ ఫ్యూజిక్'

నందిగామ తాలూకా అమరవీరులు

115. వాసిరెడ్డి నాగేశ్వరరావు

నందిగామ తాలూకా కొడవటిగల్లు స్వగ్రామం. పోలీసుల హింసల మూలంగా క్షయవ్యాధికి గురయ్యారు. 59 జులై 24న హాస్పెటల్‌లో ఆపరేషన్ తర్వాత మరణించారు.

116 తిరుపతయ్య, ఇందుగమల్లి

117 కిలారు వెంకయ్య, కమ్మవారిపాలెం, మధిర తాలూకా. గోవిందాపురంలో కాల్చి చంపారు.

118 పాటిబండ్ల ప్రభాకర్

నందిగామతాలూకా ప్రజాతంత్ర యువజన సంఘ కార్యదర్శి 1980 అక్టోబరు 21వ తేదీ ఉదయం నందిగామలో గూండాలు మారయుధాలతో దాడిచేసి దారుణంగా హత్యచేశారు.

నూజివీడు తాలూకా అమరవీరులు



119. యం. నారాయణరాజు

నూజీవీడు తాలూకా చింతలపల్లి 49 లో దళ సభ్యుడుగా వెళ్ళాడు. 50 లో పోలీసులు పట్టుకొని కాల్చివేశారు.

120. ఆలపాటి పుల్లయ్య, రామన్నగూడెం.

121. అక్కినేని రంగారావు: పోతురెడ్డిపల్లి.

122. తగరం పుల్లయ్య: ”

123. ఈదర నారాయణ: చింతలపల్లి.



124. పొట్లూరి మాధవరావు

నూజివీడు తాలూకా. కొత్తపల్లి 49 లో గెరిల్లా దళంలో చేరాడు. 50లో పోలీసు గుళ్ళకు బలి అయ్యారు.

125 చలసాని రాజగోపాలరావు

నూజివీడు తాలూకా అన్నవరం స్వగ్రామం. తాలూకా ఆర్గనైజర్ 48 ఏప్రియల్‌లో డిటెన్యూగా కడలూరు పంపారు. విడుదలై వచ్చాక రహస్య జీవితం గడుపుతూ అన్నవరం గ్రామ పరిసరాల్లో కళ్ళ జబ్బుతో ఉండగా 50 మార్చి 19 న భూస్వామ్య గూండాలు పసిగట్టి కాల్చి చంపారు. పోలీసు ఘర్షణలో చనిపోయినట్లు ప్రకటించారు.

“నా పేరు ప్రజాకోటి
నా ఊరు ప్రజావాటి”

126. పదువ వెంకట్రామరెడ్డి

కోనవరాజుపర్వ గ్రామం. జ్వరంతో కదలలేనిస్థితిలో అరెస్టయ్యారు. గంపలగూడెం క్యాంపులో నెలరోజులు చిత్రహింసలు పెట్టి చివరికి వినగడపగట్ల దగ్గఱ కాల్చిచంపారు.

127. వెంకట్రామరెడ్డి భార్య

పోలీసు బీభత్సకాండ భరించలేక ఆత్మహత్య చేసుకున్నది.

128 తుమ్మలపల్లి గోపయ్య

కొనవరాజుపర్వ. 1949 నుండి రహస్యంగా ఉన్నారు. దవళేశ్వరం దగ్గర అరెస్టుచేసి 50 జూన్ 14 న కాల్చి చంపారు.

129. పొన్నగంటి నాగేశ్వరరావు

కొనవరాజుపర్వ. రహస్య జీవితంలో ఉండగా 1950లో విజయనగరంలో పట్టుబడి, జూన్ 13న కొండపల్లి దగ్గర కాల్చివేయబడ్డారు.

130. కోట గోపయ్య

తిరువూరు తాలూకా ఎరుకోపాడు. హరిజన యువకుడు. తెలంగాణా గెరిల్లా దళాల్లో పనిచేస్తూ ఖమ్మంజిల్లా తాళ్ళపెంట దగ్గర పోలీసు కాల్పుల్లో మరణించారు.

131. కొంగల అబ్రహాం

ఎరుకోపాడు హరిజన యువకుడు. దళసెంట్రీగా ఉండగా కల్లూరుగట్లలో పోలీసు రైఫిళ్ళకు గురియై నేలకొరిగాడు.

132. సంగసాని పిచ్చయ్య

ఎరుకోపాడు హరిజన యువకుడు. దళంలో ఉండగా మధిర తాలూకా శంభుడిగూడెం వద్ద సైన్యాల చేజిక్కి, చిత్రహింసలకు గురయి, కాల్చి చంపబడ్డారు.

133 గుత్తా పిచ్చయ్య

జగ్గయ్యపేట తాలూకా మల్కాపురం. 1949 మే నెలలో అరెస్టు చేయబడి పోలీసు తుపాకులకు బలయ్యారు.

134. కొంగల వీరయ్య

ఎరుకోపాడు గ్రామం. 1950లో గంపలగూడెం పలనియప్పన్ క్యాంపులో నెలరోజులపాటు చిత్రహింసలకు గురయి పదువ వెంకట్రామిరెడ్డితో పాటు వినగడగట్లలో కాల్చి చంపివేశారు.

135 మారకపూడి కోటయ్య, 136 మాతంగి రామస్వామి

ఇద్దరూ జగ్గయ్యపేట తాలూకా బూదవాడ కామ్రేడ్స్. 1950లో వెల్లటూరు దగ్గర చెట్టుకుకట్టి కాల్చిచంపారు.

137 కిలారు అప్పయ్య

ఇందుగుపేట గ్రామం. నిర్బంధ కాలంలో పోలీసుకాల్పుల్లో తొడ చీరుకుపోయి రక్తం కాల్వలు గడుతున్నా పోలీసులకు చిక్కకుండా తప్పించుకొన్నారు. అజ్ఞాతవాసంలో వుండగా 3 నెలల తర్వాత పోలీసులుపట్టుకోగలిగారు. 1949 మేనెలలో షేర్‌మహమ్మద్ పేట దగ్గర కాల్చి చంపివేశారు.

1979-80ల్లో కృష్ణాజిల్లా అమర వీరులు

138. వి. ఆర్. బాలన్

విజయవాడ. 1979 జులై 9వ తేదీన

139. చిన్ని

విజయవాడ. 1979 సెప్టెంబరు 7వ తేదీన

140. కోరాడ జగన్మోహనరావు

విజయవాడ. 1979 సెప్టెంబరు 24న

141. షేక్‌వల్లీ : విజయవాడ

వీరందరూ గూండాలచే హత్యచేయబడ్డారు.

142. చాట్రగడ్డ శౌరయ్య

గణపేశ్వరం. 1980 మే 2వ తేదీన స్వార్థపర శక్తుల పైశాచిక దాడికి ఆహుతయ్యారు.

మునగాలపరగణా అమరవీరులు

1 ఉప్పలరామయ్య

స్వస్థలం మునగాల. జమీందార్ వ్యతిరేకపోరాటంలో పాల్గొన్నారు. 48 ఏప్రిల్‌లో అరెస్టయి, జైలులో ఆరోగ్యం చెడి, అధికారుల నిర్లక్ష్యఫలితంగా సెప్టెంబరు 12న ప్రాణాలు కోల్పోయారు.

2. ఘట్టు గోపాలకృష్ణయ్య

కరివిరాల జన్మస్థలం. రహస్యంగా ఉంటూఉండగా 49 జనవరి 22 న పోలీసులు ద్రోహుల సాయంతో అరెస్టుచేసి తెలంగాణా సరిహద్దుల్లో కాల్చి చంపారు.

3. కొల్లు నందయ్య

జన్మస్థలం జగన్నాధపురం. 48 లో రహస్యదళంలో చేరారు. అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. ఒంటరిగా పోలీసులచే ముట్టడింపబడి కాల్పుల్లో వీరమరణం పొందారు.

4. యంగలి పాపయ్య

స్వగ్రామం నేలమర్రి. 48 లో రహస్యంగా ఉంటూ దళనాయకుడుగా పనిచేశారు. డిశంబరు 12న పోలీసులకు చిక్కి వీరమరణం పొందారు.

5. తాడూరి జనార్థనాచారి

మునగాల పరగణా సిరిపురం. 38 నుండి 50వరకు పరగణాలోని అన్ని పోరాటాల్లో పాల్గొన్నారు. విద్రోహంతో పోలీసులు అరెస్టుచేసి వివిధ క్యాంపుల్లో చిత్రహింసల పాల్జేసి ఎక్కడనోకాల్చి చంపారు.

6. గుండు రాములు

విజయరాఘవపురం జన్మస్థలం. 48లో దళ కమాండర్‌గా పనిచేశారు. 51 ఏప్రిల్‌లో మ.నగర్ జిల్లా అమరాబాదులో కాంగ్రెస్ వాదుల సాయంతో అరెస్టుచేసి, చిత్రహింసలు పెట్టి పోలీసులు హత్యచేశారు.

7. ముదిగొండ వీరయ్య

జన్మస్థలం కలుకోవ. 49లో రామచంద్రపురం వద్ద సాయుధ సంఘర్షణలో వీరమరణం పొందారు.

8. వజ్రపు రాములు

కొక్కిరేణి జన్మస్థలం గ్రామ కాంగ్రెస్‌వాళ్ళు 48 మార్చిలో పట్టుకొని రజాకార్లకు అప్పగించారు. వాళ్ళాయన్ని తెలంగాణా సరిహద్దుల్లో కత్తులతో చిత్రవధచేసి చంపారు.

9. పోటు రామనాథం

కొక్కిరేణిలో పుట్టారు. 48లో దళంలో చేరి రహస్యంగా ఉండగా ఖమ్మంజిల్లా బొత్తలపాలెంలో స్థానిక కాంగ్రెస్‌వాదులు 49లో పోలీసుల కప్పగించి ఆయన ఘోర మృత్యువుకు కారకులయ్యారు.

10. వంగాల మీనయ్య

స్వగ్రామం విజయరాఘవాపురం. 48 మార్చిలో గుంజలూరులో బంధువుల యింటికి వెళ్ళగా తెలంగాణా పోలీసులు అరెస్టుచేసి క్రూరంగా హింసించి చంపారు.

11. కొల్లు భద్రయ్య

జగన్నాధపురం స్వగ్రామం. హైస్కూలు చదువుకై కాటూరులో ఉండగా 49లో మునగాల పోలీసులు అరెస్టుచేసి తీసుకు వెళ్ళి హింసించి కాల్చిచంపారు. అప్పటికి ఆబాలుని వయసు 14 ఏళ్లు.

12 సీమగురవయ్య

జగన్నాధపురం స్వగ్రామం. కలుకోవలో ఈనాం భూముల పోరాటంలో పోలీసుల కాల్పులకు మరణించారు.

13 సుంకర వెంకయ్య

విజయరాఘవపురం రైతు. 48 లో దళంలో చేరాడు. సెప్టెంబరులో తెలంగాణా సరిహద్దుల్లో యూనియన్ సేనలతో జరిగిన పోరాటంలో వీరమరణం పొందారు.

14. సుంకర వెంకటప్పయ్య

విజయరాఘవపురం రైతు. దళంలోచేరి పలు పోరాటాల్లో పాల్గొన్నారు. 49లో మాధవవరం దగ్గర పోలీసులీయన్ని అరెస్టుచేసి, చిత్రహింసల పాల్జేసి, కాల్చేశారు.

15. సోమిరెడ్డి జగ్గయ్య

నరసింహులగూడెం రైతు. గెరిల్లా దళాల్లో 48 లో చేరాడు. సెప్టెంబరులో తెలంగాణాలో యూనియన్ సైన్యాలు పట్టుకొని కాల్చి చంపాయి.

16. కేశబోయిన పెదముత్తయ్య

49 లో పోలీసులు అరెస్టుచేసి హింసించి, కాల్చి చంపేరు.

17. గింజలూరి నరసయ్య

జగన్నాధపురం హరిజనుడు. 1949 లో పోలీసులు పట్టుకుని చిత్రహింసలుపెట్టి కాల్చి చంపారు. వయసు 17 సం॥లు.

18. బండారు వెంకయ్య

నరసింహులగూడెం జన్మస్థలం. 48 లో సాయుధ దళాలలో చేరి పలు పోరాటాల్లో పాల్గొన్నారు. 1949 లో తెలంగాణా సరిహద్దుల్లో పోలీసులచే చంపబడ్డారు.

19. గద్దల పుల్లయ్య

జగన్నాధపురం గ్రామస్థుడు. దళంలోచేరిన ఈయన్ని 49 లో పోలీసులు అరెస్టుచేసి కాల్చి చంపారు.



20. కేళబోయిన ముత్తయ్య

జగ్గయ్యపేట తాలూకా జగన్నాధపురం జన్మస్థలం : 50ఫిబ్రవరి 12 న తెలంగాణా సరిహద్దుల్లో పోలీసులతో జరిగిన కాల్పుల్లో వీరమరణం పొందారు.

21. పూసపాటి రాములు

కరివరాల గ్రామ నివాసి. సాయుధదళాలలోచేరిన ఈయన్ని 1949లో తెలంగాణా సరిహద్దుల్లో పట్టుకొని కాంగ్రెస్ వలంటీర్లు కాల్చి చంపారు.

22. పోటు గోపయ్య, రంగాపురం.

36-50 పేర్లు లభ్యంగాని మరో 15 మంది చనిపోయారు.

23. కాగితాల బుచ్చయ్య

జగన్నాధపురం వాస్తవ్యులు. 49లో తెలంగాణా సరిహద్దులో కాంగ్రెస్ వలంటీర్లు పట్టుకొని కాల్చి చంపారు.

24. గింజలూరి పిచ్చయ్య

జగన్నాధపురం. 49లో అరెస్టుచేసి చిత్రహింసలు పెట్టి పోలీసులు కాల్చిచంపారు.

25. వెంపటి వీరమల్లు

తుమ్మలపల్లి స్వగ్రామం దళంలోచేరి 48 వేసవిలో జ్వరంతో ఉండగా తెలంగాణా కాంగ్రెస్ వలంటీర్లు పట్టుకొని కాల్చి చంపారు.

26. కొల్లు ముత్తయ్య, జగన్నాధపురం

27. తూము రామయ్య, సర్వారం

28. గడ్డం ముత్యాలు, నల్లబండగూడెం

29. గడ్డాల నరసయ్య

30. గుల్ల అమరయ్య, జెర్రిపోతులగూడెం

31. పందిరి నర్సయ్య

32. మాతంగి మట్టయ్య

33. తోట రాములు

పై ముగ్గురు జెండా ప్రతిష్ఠాపనకు బేతవోలువెళ్ళినపుడు పోలీసుల కాల్పులకు ఎరఅయ్యారు.

34. యస్. పున్నయ్య

అంజలిపురం. యూనియన్ సైన్యాల తీవ్ర దాడుల తర్వాత పార్టీ సంబంధాలకై యత్నిస్తుండగా స్వగ్రామంలోనే మిలటరీ పట్టుకొని హింసించి, చివరికి కాల్చి చంపేసింది.

35. జగన్నాథాచారి

జైలు నుండి తీసుకెళ్ళి కాల్చి చంపారు.

గుంటూరు జిల్లా అమరవీరులు

రేపల్లె తాలూకా



1. కంఠంనేని వెంకటరత్నం

పల్లెకోన. హైస్కూల్లో ఉండగా భగత్సింగ్‌ను ఉరితీసి నపుడు సమ్మె నడిపించారు. విద్యార్థి ఉద్యమంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. 47లో వ్యవసాయ కార్మికుల సమ్మె నడిపారు. రహస్యంగా ఉండగా 1950లో బాపట్లలో పోలీసులు చుట్టుముట్టగా, సహచరులను రక్షించటానికి వారిని ఎదుర్కొన్నప్పుడు జరిగిన కాల్పుల్లో వీరమరణం పొందారు.

2. మోటూరు వెంకటరత్నం

వెల్లటూరు. మిలటరీలో చేరగా వీరి అభ్యుదయ భావాలు గిట్టక తీసివేశారు. బాపట్లలో చిన్న వ్యాపారం చేసుకుంటూ పార్టీ కొరియర్‌గా పనిచేశారు.

కంఠంనేని వెంకటరత్నం వీరి ఇంట్లో ఉన్నప్పుడు జరిగిన పోలీసు కాల్పుల్లో పసిబిడ్డతో సహా పోలీసు క్రౌర్యానికి ఆహుతి అయ్యారు.

3 వెంకటరత్నంగారి కుమా రె

4 గుమ్మడి సీతారామయ్య

గుడ్డికాయలంక. వ్యవసాయ కూలీ పోరాటంలో ప్రముఖపాత్ర వహించారు. 1948 లో జైలుశిక్ష అనుభవిస్తూ ఖైదీల హక్కుల పోరాటంలో గాయపడ్డారు. 49 లో విడుదల అయ్యాక రహస్య జీవితంలో ఉండగా ఒరిస్సా సరిహద్దు దగ్గర అరెస్టుచేసి, విజయవాడ క్యాంపులో హింసలుపెట్టి, 50 డిశంబరు 4 న నాగాయితిప్పవద్ద కాల్చివేశారు.

5. కస్తూరి కుటుం రావు

జన్మస్థలంకనగాల ఉపాధ్యాయ, గ్రంథాలయఉద్యమాలనిర్మాత. రాష్ట్ర చేనేత కార్మిక సంఘ నాయకుడు. నరసరావుపేట, గోరంట్ల వారిపాలెం పోలీసు శిబిరంలో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు. చివరికి బయటికి తీసుకువెళ్ళి నిలువునా కాల్చిచంపారు.

6. దాసరి సుబ్బయ్య

ఇసుకపల్లి స్వగ్రామం. గుడ్డికాయలంక, ఇసుకపల్లి వ్యవసాయ కూలీపోరాటాల్లోపాల్గొన్నారు. యువజనోద్యమంలోపనిచేశారు. 48లో జైలునుండి వచ్చాక రహస్యంగా పార్టీ బాధ్యతను నిర్వహిస్తుండగా అరెస్టయ్యారు. భూస్వాములు పోలీసులు దారుణ హింసాకాండకు గురిచేసి కాల్చి చంపారు.

7. ముత్తురెడ్డి వెంకటచలం

స్వగ్రామం ఓలేరు. గెరిల్లాదళాన్ని రక్షించటానికి ప్రాణాల్ని ఫణంగా ఒడ్డి అత్యంత ధైర్యసాహసాలతో వరద వచ్చిన కృష్ణానదిని ఈది కర్తవ్య నిర్వహణ చేసిన సాహసమూర్తి. 1951 అక్టోబరు 21 న తెలంగాణా పోరాటం ఉపసంహరించినప్పుడు ఎన్నికల సభలో పాల్గొన్న సమయాన పోలీసులు తీసుకువెళ్ళి కాల్చిచంపారు.

బాపట్ల తాలూకా

8. పిల్లి అంకమ్మ

చీరాలలో 1944లో ఐ. యల్. టి. డి. కార్మిక సంఘాన్ని నిర్మించి సమ్మె పోరాటాన్ని నిర్వహించారు. 47లో జైలుకెళ్ళారు. 1950లో పోలీసులు కుట్రపన్ని పట్టుకొని హింసించి కాల్చిచంపారు.

9 జెట్టి సుబ్బారావు

మాచవరంస్వగ్రామం. 1948జూన్ 11న పాలేర్ల ఊరేగింపుజరుపుతూ ఉండగా, జూపూడి గ్రామంలో కాల్పులకు గురయి చనిపోయారు.

10 చివుకుల శేషశాస్త్రి

జన్మస్థలం బాపట్ల. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికోద్యమాలలో పనిచేశారు. నిర్బంధ కాలంలో అజ్ఞాతవాసంలో ఉంటూ 1950 మే 12 న పోలీసు కాల్పులకు గురయి ఆత్మార్పణచేశారు. వీరు గేయరచయిత కూడా.

11. ముక్తి నూతలపాటి లక్ష్మీనారాయణ

జన్మస్థలం భట్లభానుడివారిపాలెం. 1949లో జిల్లాఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శిగా ఎన్నికై, ఉపాధ్యాయ పత్రికా సంపాదకులుగా కూడా పనిచేశారు. 1950లో అజ్ఞాతంలో ఉండగా మే 11 రాత్రి పాలపర్తి దగ్గర పోలీసులు కాల్చి చంపారు.



12. బండారు వెంకటప్పయ్య,

పాలపర్రు స్వగ్రామం. 1950 ఏప్రిల్ 13 న కాల్చివేశారు.

13. పర్వతనేని వెంకటేశ్వరరావు

పెదనందిపాడు. 1941లో రహస్యంగా ఉంటూ పోలీసులు తెరుముతూ ఉండగా ఏటిలంకలో చీకట్లో నూతిలోబడి చనిపోయారు.

14. కరణం శ్రీరాములు
పాలపర్రు 1950 ఏప్రిల్ 19న కాల్చివేశారు.
15 నాగభైరవ వీరయ్య " "
16. పెద్దిపాగ ప్రకాశం " "
17. బత్తుల ధనంజయ " "

18. బొందలపాటి అమ్మయ్య, పాలపర్రు
1950 మే 2 న తెనాలివద్ద కాల్చి చంపబడ్డారు.
19. పోపూరి రంగారావు " 1950 మే12 న కాల్చిచంపారు.
20. సరికొండ అప్పయ్య " "
(పాలపర్రుకు చెందిన పై 8మంది
నూనూగుమీసాల యువకిశోరాలు)
21. బండారు వెంకటేశ్వర్లు, పందిళ్ళపల్లి
22. సజ్జా సూర్య బాలానందం, వేటపాలెం

"నాయోధుడు నడిచినట్టి బాటలోనె నా యానం!"

---

23. శ్రీపతి పండితారాధ్యుల మల్లిఖార్జునశర్మ

ఈమని స్వగ్రామం. 1931-32లో జాతీయోద్యమంలో జైలు కెళ్ళారు. 35నుండిపార్టీలోచేరిరైతు-కూలీఉద్యమాల్లోఅహోరాత్రులూ పనిచేశారు. 43లో తనవంతు ఆస్తి అమ్మి పార్టీకిచ్చారు. అజ్ఞాత వాసంలో వుండగా 50 సెప్టెంబరులో మద్రాసులో పట్టుబడ్డారు. 14 రోజులు చిత్రహింసలకు గురిచేసి పోలీసులు పొట్టనబెట్టు కొన్నారు.

24. చుక్కపల్లి నరసయ్య

కంచెర్లపాలెం. 50 ఏప్రిల్‌లో అరెస్టు చేసి, విజయవాడ క్యాంపులో హింసించి, ఏప్రిల్ 13 రాత్రి ఆచూకీ కూడా తెలియకుండా హత్యచేశారు.

25. నిమ్మగడ్డ రత్తయ్య, దుగ్గిరాల
26. నిమ్మగడ్డ భాస్కరరావు, దుగ్గిరాల

"సూర్యుడెపుడు గ్రుంకబోడు
కడలెన్నడు ఇంకబోదు
ప్రభవించిన చైతన్యం
ప్రజ్వలించి తీరుతుంది."

నరసరావుపేట తాలూకా



27. దండా నారాయణస్వామి

గోరంట్లవారిపాలెం స్వగ్రామం. 1950 ఏప్రిల్ 4 రాత్రి దళం గోరంట్లవారిపాలెం వెళ్ళగా పోలీసులు చుట్టుముట్టి కాల్చారు దళాన్ని రక్షించుకోవటానికై తనప్రాణాల్ని బలిపెట్టిఅమరులయ్యారు

28. బోనం పోతరాజు

ఎద్దనపూడిస్వగ్రామం. గోరంట్లవారిపాలెం క్యాంపులో చిత్రహింసలు పెట్టి 50 ఏప్రిల్ 13న తుమ్మలపాలెం వద్ద కాల్చిచంపారు



29. కొండ్రగుంట శ్రీరాములు

వేలూరు. ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ 1949 ఆగస్టులో ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి పార్టీ రహస్య కార్యకలాపాలకు వెళ్ళారు. దళాల్లో కొరియర్‌గా పనిచేశారు. 1950 మే నెలలో నకిరేకల్లు సమీపంలో సహచరులతో కలిసి వెళ్ళుతుండగా పోలీసులు అకస్మాత్తుగా దాడిచేసి పట్టుకొన్నారు. చిత్రహింసలుపెట్టి పొందుగల దగ్గర కాల్చివేశారు.

30. ఆళ్ళ వెంకయ్య

స్వగ్రామం వేలూరు. 50 ఏప్రిల్ 10నఅరెస్టుచేసి గోరంట్ల వారిపాలెం క్యాంపులో చిత్రహింసలుపెట్టి 13వ తేదీ తుమ్మలపాలెం వద్ద కాల్చి చంపారు.

31 కాకాని రామచంద్రయ్య

స్వగ్రామంవేలూరు దళాల్లో పనిచేస్తూ ఉండగా 1950 మే లో వేలూరు పొలాల్లో అరెస్టుచేసి గోరంట్లవారి పాలెం, పొందుగల క్యాంపుల్లో హింసించి చివరికి అజ్ఞాతంగా కాల్చివేశారు.

32. దండా అంకమ్మ

వేలూరు స్వగ్రామం. 1950 ఏప్రిల్‌లో అరెస్టుచేసి గోరంట్ల వారిపాలెం క్యాంపులో చిత్రహింసలు పెట్టి ఏప్రిల్ 13న తుమ్మల పాలెం వద్ద కాల్చివేశారు.

33. మూకిరి మోషే

పురుషోత్తమపట్నం. ఐ. యల్. టి డి. కార్మిక సంఘంలో పని చేశారు. 1950 ఏప్రిల్ 8న అరెస్టుచేసి, పోలీసు క్యాంపులో నాల్గురోజులు చిత్ర హింసలు పెట్టి కాల్చి చంపారు.

34. గద్దం మోషే

స్వగ్రామం వేలూరు. 50 ఏప్రిల్‌లో గుంటూరులో పట్టుబడి చిత్రహింసలకు గురయి, మోదుకూరువద్ద కాల్చి చంపబడ్డారు.

35. కట్టా దామోదరం

స్వగ్రామం వేలూరు. 50 ఏప్రిల్ 10న అరెస్టుచేసి గోరంట్ల వారిపాలెం క్యాంపులో చిత్రహింసలు పెట్టి 13 న తుమ్మలపాలెం వద్ద కాల్చి చంపారు.

36. దావల గంగయ్య

స్వగ్రామం ఎద్దనపూడి. 1950 లో నెల్లూరులో అరెస్టుచేసి గోరంట్లవారిపాలెం, పొందుగుల క్యాంపుల్లో చిత్రహింసలు పెట్టి కాల్చివేశారు.

స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం
పోరాడిన యోధులారా ! మీ
త్యాగం వృథా కాదు



37. మామిడాల సుబ్బారావు

జన్మస్థలం జొన్నలగడ్డ. 1948-49లోనే పిచ్చిమానికలవ్యతిరేకోద్యమంలో 15 ఏళ్ళ చిన్న వయసులోనే పాల్గొన్నారు. దళాల్లో కొరియర్‌గా పని చేశారు. రహస్య జీవితం అనుభవిస్తూ అడవుల్లో ప్రయాణం చేస్తూ ఉండగా రిజర్వ్ పోలీసులు అరెస్టుచేసి, చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు.



38. తియ్యగూర గోవిందరెడ్డి

స్వగ్రామం నర్సరావుపేట తాలూకా మానుకోటవారిపాలెం. భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడపటం వల్ల కక్షబూని, పొలం పనిలో వుండగా దారుణంగా హత్య చేశారు.

గుంటూరు తాలూకా

39. తల్లం శ్రీమన్నారాయణ

దొండపాడు. 1945లో పార్టీలో చేరారు. 49 నుండి రహస్యంగా ఉన్నారు. రెండుసార్లు గ్రామ కాంగ్రెస్‌వారు పెట్టిన తప్పుడు కేసుల్లో అరెస్టుఅయ్యారు. విద్రోహంవలన పోలీసులు ఈకాంప్రేడ్‌ని అరెస్టు చేసి 50 జులై 28న కంతేరువద్ద హత్య చేశారు.

"కనుమూసిన వీరుల్లారా!
చావెరుగని అమరుల్లారా!
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం!
అరుణాంజలు లర్పిస్తున్నాం!"

40. నెలకుదుటి సత్యనారాయణ

స్వగ్రామం దొండపాడు. రహస్యంగా ఉండగా 50 సెప్టెంబరు 8న అరెస్టుచేసి, కాల్చి చంపారు.

"భూస్వాముల దోపిడిగుంపుల
పోలీసుల రౌడీమూకల
ఘాతుకాలను ప్రతిఘటిస్తూ
సమరం సాగించారయ్యా!"

పోలేపెద్ది నరసింహామూర్తి

కామ్రేడ్ పోలేపెద్ది నరసింహ మూర్తి తెనాలిలో జన్మించారు. జాతీయోద్యమంలో జైలు శిక్ష ననుభవించారు. బెనారస్‌లో విద్యార్థిగా ఉండగా మార్క్సిస్టు భావాలవైపు ఆకర్షింపబడ్డారు. ఆంధ్రలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాతలలో ఒకరు. కమ్యూనిస్టు సాహిత్యాన్ని రహస్యంగా తెప్పించడానికి తన ఆస్తిలో చాలభాగం ఖర్చు చేసిన త్యాగి. రైల్వే కార్మిక ఉద్యమాలలో పని చేశారు. బీదకుటుంబమైనప్పటికీ ఉన్న దానితోనే సర్దుకుంటూ ఉద్యమాభివృద్ధికి కృషి చేసిన ధన్యుడు. ఆయన వ్యాధిగ్రస్తులై మరణించారు.

సత్తెనపల్లి తాలూకా

41. పసుపులేటి రోశయ్య

42. షేక్ గౌస్

43. చెన్నంశెట్టి పెద్దబ్బాయి

44. షేక్ పాపా

45. కొసనా తిరుపతయ్య

పై ఐదుగురు సత్తెనపల్లి తాలూకా 88 త్యాళ్ళూరుకు చెందినవారు. అచ్చంపేట పోలీస్ స్టేషన్‌పై దాడిలో బాధ్యతలు జయప్రదంగా నెరవేర్చారు. వీరిని నిండుజర్ల ఫారెస్టుకు తీసుకుపోయి పోలీసులు కాల్చి చంపారు.

46. షేక్ ఇబ్రహీం

నాగారం. తెలంగాణా దళాలలో పాల్గొని మిర్యాలగూడెంలో పోలీసు కాల్పుల్లో మరణించారు.

47. షేక్ నన్నే

48. పబ్బినేని పున్నయ్య

నాగారం గ్రామం, అనుపాలెం ఫారెస్టులో పోలీసులు కాల్చి చంపారు.

49. గుడిపూడి కోటేశ్వరరావు

జన్మస్థలం రెంటపాళ్ళ. కాలేజీ విద్య మానుకొని దళాల్లో చేరారు. పిడుగురాళ్ళ దగ్గర దళానికి ఆహార పదార్థాలు తెస్తూఉండగా కాల్పులకు గురయి మరణించారు.

50. ఏలూరు మంగళగిరి

అచ్చంపేట స్వగ్రామం. అచ్చంపేట దాడి అనంతరం నిండుజర్ల అడవి దగ్గర కాల్చిచంపారు.



51. చావా భద్రయ్య

జన్మస్థలం అందుకూరు. 1950 జూన్‌లో అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టి వినుకొండ తాలూకా మేళ్ళవాగు దగ్గర కాల్చి చంపేశారు.

52. కంచి రామకోటి

కోళ్ళూరు. స్వర్ణకారవృత్తి. కృష్ణ అవవలి నుండి తెలంగాణా గెరిల్లా దళాలు వచ్చినపుడు వారి బర్మార్లు రిపేర్లు చేసి అందించేవారు. అచ్చంపేట దాడి అనంతరం కాల్చి చంపారు.

53. పెరికల రామయ్య

స్వగ్రామం రెంటపాళ్ళ. అనుపాలెం వద్ద కాల్చి చంపారు.

54. దొర్ల రోశయ్య

స్వగ్రామం పులిచింత. రామకోటికి కుడిభుజంగా ఆయుధాల రిపేర్లలో సాయపడేవారు. దళాలకు వసతులు కల్పించి, ఆహారం సప్లయి చేసేవారు. పోలీసులు అనుపాలెం వద్ద కాల్చి చంపారు.

55. ఘంటా నాగులు

కోళ్ళూరు గ్రామస్థుడు. తెలంగాణా దళాలు కృష్ణానది ప్రాంతంలో తిరిగేటప్పుడు ఏర్పాట్లు చూసేవారు. చిట్యాల దగ్గర పడవ అడుగున విశ్రాంతి తీసుకొంటున్న దళాన్ని పోలీసు దాడి నుండి రక్షించాడు. అచ్చంపేట దాడి తర్వాత పోలీసులు కాల్చి చంపేశారు.

56. మాదల వీరభద్రాచారి

స్వగ్రామం మాదల. తాలూకా యువజనోద్యమ వ్యాప్తిలో ప్రముఖ పాత్ర వహించారు. అచ్చంపేటదాడి పురస్కరించుకుని అనుమానం మీద అరెస్టుచేసి పోలీసు క్యాంపులో చిత్రహింసలకు గురి చేశారు. విడుదలయిన కొద్ది రోజులకు ఆరోగ్యం క్షీణించి చని పోయారు

57. చింతిరాల సైదులు : పులిచింత స్వగ్రామం

వినుకొండ తాలూకా

58. యస్. ఖాజామియా, వినుకొండ

59. ఏనుగుపాలెం కోటయ్య

స్వగ్రామం ఏనుగుపాలెం. గోరంట్లవారిపాలెంలో కూలీల, పాలేర్ల సంఘాలు నిర్మించారు. నిర్బంధకాలంలో అరెస్టు అయ్యారు. పోలీసులు కావాలని జైలు నుండి వదిలిపెట్టి బయటికి రాగానే వ్యానులో ఎక్కించుకువెళ్ళి, క్యాంపులో హింసించి, పేరేచర్లవద్ద తమ పొట్టనపెట్టుకొన్నారు.

పల్నాడు తాలూకా

60. షేక్ అబ్దుల్ రసూల్

జన్మస్థలం దాచేపల్లి. వృత్తి టైలరింగ్. యువజనులనుఆర్గనైజ్ చేసి చైతన్యవంతం చేసిన కామ్రేడ్. రహస్యజీవితంలో జబ్బునపడి చనిపోయాడు. (1949-50) మరణించినపుడు వయసు 25 సం॥లు.

61. గోళ్ళమూడి నారాయణ

స్వగ్రామం సనిగెళ్ళ. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు. 1949 లో రహస్య జీవితానికి వెళ్ళాడు 1950లో పోలీసులకు కనపడగా కాల్చి చంపారు అప్పటి వయసు 24 సంవత్సరములు.

62 గుర్రం నాగయ్య

స్వగ్రామం రామాపురం. యువజన సంఘంలో పనిచేశాడు. 1946 లో కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. 1949 లో అజ్ఞాతవాసంలో ఉండగా పోలీసులకు పట్టుబడగా తెలంగాణంలో కాల్చి చంపారు. చని పోయేటప్పటి వయసు 22 సంవత్సరములు.

63 గుర్రం కోటయ్య

స్వగ్రామం రామాపురం. గుర్రం నాగయ్య అన్న. వ్యవసాయ కార్మికసంఘంలో పనిచేసేవాడు అజ్ఞాతవాసంలో ఉండగా పోలీసులు కాల్చి చంపారు. అప్పటి వయస్సు 30 సం॥లు.



64. మేకా అమరారెడ్డి

మంగళగిరి తాలూకా తాడేపల్లి. తాలూకా కమ్యూనిస్టుకమిటీ (మార్క్సిస్టు) సభ్యుడు. గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. తాడేపల్లి ఏరియాలో కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించి నడిపారు. ఆ ఏరియా ప్రజలకు ప్రియతమ నాయకుడుగా గణతి కెక్కారు. 1981 అక్టోబరు 20వ తేదీ సాయంత్రం పొలం నుండి ఇంటికి వస్తుండగా సి. పి. ఐ. దుండగులు మారణాయుధాలతో దారుణంగా హత్య చేశారు.

65. ఉప్పు రాజిరెడ్డి

స్వగ్రామం రామాపురం. మరణించినపుడు వయసు 30 సంవత్సరములు. తెలంగాణా విప్లవకాలంలో పోలీసులు కాల్చిచంపారు.

66. భీమనాగుల వీరారెడ్డి

స్వగ్రామం రామాపురం. నర్సరావుపేట ఏరియాలో పట్టుకొని తెలంగాణా తీసుకెళ్ళి పోలీసులు కాల్చి చంపారు. చనిపోయి నప్పటి వయస్సు 32 సంవత్సరములు.

67. ఆకూరి కిచ్చారెడ్డి

స్వగ్రామం రామాపురం. రైతు సంఘంలో పని చేశాడు. 1949-50లో పట్టుకెళ్ళి పోలీసులు కాల్చిచంపారు. మరణించినప్పటి వయస్సు 35 సంవత్సరములు.

68. తంగెడి జానికమ్మ

రామాపురం గ్రామ కాపురస్థురాలు. రహస్యంగా ఉన్న కమ్యూనిస్టు కార్యకర్తలకు వసతులు, సౌకర్యాలు చేకూర్చేది. ఈమెను చిత్రహింసలుపెట్టి రామాపురం పొలాల్లో పోలీసులు కాల్చి చంపారు. పోలీసులు మాత్రం ఆమె పరారయినట్లు చిత్రించారు.

69. దాసరి కోటయ్య

కరాలపాడు కాపురస్థుడు.

70. గడ్డం హుస్సేన్

71 మాదాసు నాసరయ్య

మాచర్ల తాలూకాలోని జంజమేశ్వరపాడు. దుర్గిదగ్గర కాల్చి ఉండవచ్చునని అనుకున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా అమర వీరులు

1. ఈడ్పుగంటి పూర్ణచంద్రరావు,

పెదమద్దాలిలో జన్మించారు. సెంటర్ ఆర్గనైజర్. ఉపాధ్యాయ ఉద్యమంలో ఉంటూ కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చారు. 1940లో పశ్చిమ గోదావరి వెళ్ళి పార్టీ ఆర్గనైజర్‌గా పనిచేశారు. ఆ జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు. 1948 నుండి అజ్ఞాతవాసంలో ఉంటూ1950 జూన్‌లో తూర్పు గోదావరి జిల్లా ఆత్రేయపురంలో అరెస్టు చేయబడ్డారు. పోలీసులచేతుల్లో ఒక రాత్రంతా చిత్రహింసలకు గురయి మరణించారు.

2.రుద్రరాజు అయ్యపరాజు

స్వగ్రామం నర్సాపురంతాలూకా చించినాడ. నిర్బంధకాలంలో దళంలో పనిచేశారు. 1950లో పోలీసులు కాల్చివేశారు.

3. దేవరకొండ సుబ్బారావు

జన్మస్థలం భీమవరం తాలూకా పేంద్ర. కానూరు పెండ్యాల లంకభూముల పోరాటాన్ని నడిపారు. నిర్బంధకాలంలో పెండ్యాలపై పోలీసులు 28సార్లు దాడిచేసినా ఆయన్ను అరెస్టుచేయలేకపోయారు. ఒకద్రోహి యిచ్చిన ఆచూకీ వలన 1950 మార్చి 9న పట్టుకుని కాల్చివేశారు.

4. పడాల సుబ్బారావు

నర్సాపురం తాలూకాలో బీద రైతుకుటుంబంలో జన్మించారు. దీర్ఘకాలం అజ్ఞాతవాసంలో ఉంటూ తాలూకా పార్టీ నిర్మాణంలో ముఖ్యపాత్ర వహించారు. నిర్బంధకాలంలో డివిజనల్ కమిటీ సభ్యులు అజ్ఞాతవాసంలో వుండగా 1950 జూన్ 1న నర్రా ఆంజనేయులుతో బాటు ధవళేశ్వరంలో కాల్చి చంపబడ్డారు.

5. బూసి వెంకన్న

నర్సాపురం తాలూకా చించినాడలో వ్యవసాయ కార్మిక కుటుంబంలో జన్మించారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సభ్యుడుగా పనిచేశారు. 1950లో పోలీసులు కాల్చిచంపేశారు.

6. బూసి ముసలయ్య

చించినాడలో వ్యవసాయ కార్మిక కుటుంబంలో జన్మించారు బూసి వెంకన్నతో బాటు కాల్చివేయబడ్డారు.



7 ప్రేరేప మృత్యుంజయుడు

నర్సాపురం తాలూకా ఆచంటలో జన్మించారు. 1938 లో పార్టీ సభ్యుడయ్యారు. చరిత్ర ప్రసిద్ధమైన కాశీపట్నం రైతు పోరాటంలో పాల్గొన్నారు. నర్సాపురం తాలూకా వ్యవసాయ కార్మికోద్యమం నిర్మించి 1940 లో బ్రహ్మాండమైన ఆకలి యాత్రలు నడిపారు. 1939 నుండి 42 వరకు అజ్ఞాతవాసం గడిపారు. 1942లో డిటెయిన్ చేయబడి 44 లో విడుదలయ్యారు. 1948 లో గాంధీజీ హత్య సందర్భంగా విజయవాడలో జరిగిన ఆర్.ఎస్.ఎస్. ప్రదర్శనను అవకాశంగా తీసుకుని ప్రభుత్వం అరెస్టుచేసిన ప్రముఖులలో వీరు ఒకరు. కైకలూరు సబ్ జైలునుండి తప్పించుకున్నారు. అజ్ఞాతంలో వుంటూ 1950 మే 15న రాజమండ్రిలో తుపాకీ గుళ్ళకు ఆహుతయ్యారు. "భయపడి చావకు పారిపోకురా" అన్నగేయాన్ని ఎంతో ఉత్తేజకరంగా ఆయన పాడుతుండేవారు.

8. అల్లూరి రామరాజు,

చించినాడలో బీద రైతు కుటుంబంలో జన్మించారు. 1948లో శిక్షణ పొంది దళ నిర్మాణ బాధ్యత వహించారు. పోలీసులచే కాల్చి చంపబడ్డారు.

9. నర్రా ఆంజనేయులు

ఏలూరు తాలూకా పెదపాడులో జన్మించారు. 1946లో జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడయ్యారు. రహస్య జీవితం గడుపుతుండగా 1950 మే 24న రాజమండ్రిలో పట్టుకొని కాల్చిచంపేశారు.

10. గారపాటి రాజారామమోహనరావు

మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించారు. 1946 అక్టోబరులో అభివృద్ధి నిరోధక గూండాలు దాడిచేసి బరిసెలతో పొడిచి ఆయన ప్రాణాలను బలిగొన్నారు.

11 రుద్రరాజు గోపాలరాజు

జన్మస్థలం చించినాడ. 1948 తర్వాత నిర్బంధ కాలంలో రహస్యజీవితం గడిపారు. పోలీసులు అరెస్టుచేసి తప్పుడు కేసులు బనాయించారు. కేసు వాయిదాకు రాజమండ్రికి వెళ్ళగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు. రహస్యాలు రాబట్టలేక చివరికి కాల్చిచంపి గోదావరిలో పారవేశారు.

12. కలిదిండి సూర్యనారాయణ రాజు

తణుకు తాలూకా పోలమూరులో జన్మించారు. తాలూకా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడుగా పని చేశారు. 1948 నుండి 50 దాకా రహస్య జీవితం గడిపారు. 1950 మే 9న భీమవరం తాలూకా కొణితివాడ గ్రామంలో పట్టుకుని ఆ రోజు రాత్రి బుధారాయుడు చెరువు గట్టున కాల్చి వేశారు.

13. వేగేసిన శివరామరాజు

స్వస్థలం కాపవరం. అజ్ఞాతవాసంలో పాముకాటుకు గురై మృతిజెందారు.

14. గండేటి నరసింహం

స్వగ్రామం తణుకు తాలూకా విప్పర్రు. కొరియరుగా పని చేశారు. ఎలాంటి సమాచారం వెల్లడించలేదు. 1950 జూలై 18న కాల్చిచంపారు.

15. బొరుసు మంగన్న

తాడేపల్లిగూడెం తాలూకా దండగర్రు గ్రామంలో జన్మించారు. గ్రామ నాయకుడు. బెయిలుమీద ఉండగా పోలీసులు కాల్చిచంపారు.

16. పి. మాధవరావు

17. ఇ. సాంబయ్య

18. పి. వెంకటరత్నం

ఈ ముగ్గురూ చింతలపూడి తాలూకాలో ఉపాధ్యాయులు. పార్టీకి తోడ్పడు తున్నారనే మిషతో 1950 ఏప్రిల్ 17న పోలీసులు కాల్చి చంపారు.

19-22. నలుగురు బుచ్చంపేటకు చెందిన కోయమిలిటెంట్లు. కాల్చి చంపబడ్డారు.



23. తాళ్ళ బసవమల్లయ్య

వేమవరంలో చేనేత కార్మికకుటుంబంలో జన్మించారు. చేనేత కార్మిక సంఘం, విజ్ఞానసమితి. సహకారసంఘాల స్థాపనలో ప్రముఖ పాత్ర వహించారు. 1949 నుండి అజ్ఞాతవాసంలో కెళ్ళారు. 1950 మే 25న దిగమర్రులో అయ్యపరాజుగారిపోతోబాటు అరెస్టయి చిత్రహింసలకు, కాల్పులకు గురై అమరుడయ్యారు.

24. మైలా నాగయవర్మ

భీమవరం తాలూకా తోకతిప్ప గ్రామంలో మత్స్యపారిశ్రామిక పేద కుటుంబంలో జన్మించారు. ప్రభుత్వోద్యోగానికి రాజీనామాచేసి మత్స్య పారిశ్రామిక ఉద్యమం నిర్మించుతూ కమ్యూనిస్టు పార్టీ తాలూకా నాయకులుగా పనిచేశారు. 1971లో బంజరు పోరాటంలో భూస్వామ్య గూండాలచే దారుణంగా హత్య చేయబడారు.

తూర్పు గోదావరి జిల్లా అమర వీరులు



1. పెన్మత్స అనంతం

కొత్తపేట తాలూకా ర్యాలి గ్రామంలో జన్మించారు. 1937–42 వరకు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగానో లేక కార్యదర్శి వర్గ సభ్యులుగానో ఉండేవారు. తనకున్న యావదాస్తిని పార్టీకి ధారవోశారు. నిర్బంధ కాలంలో అజ్ఞాతవాసం గడిపారు. ద్రోహుల చూకీ మూలంగా పోలీసులు పట్టుకుని 1950 సెప్టెంబరు 21న సామర్లకోటవద్ద కాల్చి చంపేశారు.

2. సానబోయిన జగన్నాధం

జన్మస్థలం విశ్వేశ్వరాయపురం. 1950 మార్చిలో అరెస్టు చేయబడి, చిత్రహింసలకు గురియై పోలీసు క్యాంపులో కాల్చి వేయబడ్డారు.

3. కందికట్ల ఏసురత్నం

స్వగ్రామం రాజోలు తాలూకా బట్టెలంక. 75 సంలు వృద్ధ వ్యవసాయ కార్మికుడు 1949లో కొట్టిచంపారు.

4. చింతం సత్యనారాయణదాసు

స్వగ్రామం కొత్తపేటతాలూకా మందపల్లి. 1937లో కమ్యూనిస్టు పార్టీలో చేరి రైతు కూలీ ఉద్యమాలను నిర్మించారు. 1948లో జిల్లా పార్టీ కార్యదర్శిగా ఉంటూ అరెస్టు కాబడి రాజమండ్రి జైల్లో నిర్బంధించబడ్డారు. అదే సంవత్సరం డిసెంబరులో రాజమండ్రి జైలునుండి ఇంకో ఏడుగురితో తప్పించుకొని వచ్చేశారు. మళ్ళీ 1949 జూలైలో అరెస్టయి సేలం, కడలూరు జైళ్ళలో గడిపారు. 1950 మధ్యలో విడుదలయిన తర్వాత రహస్య జీవితం గడుపుతుండగా 1950 సెప్టెంబరు 21న సామర్లకోట వద్ద అనంతంతో బాటు కాల్చి చంపారు,

5. దొంగా నరసింహమూర్తి

స్వగ్రామం గుడిమెల్లంక. 49 జూన్ 21న కాల్చి చంపేరు.

పశ్చిమ గోదావరి జిల్లా

25. బూరాడ అప్పారావు

ఏలూరు పట్టణంలో పేద కుటుంబంలో జన్మించి పట్టణం యువజన, కార్మిక సంఘాలను నిర్మించటంలో ముఖ్యపాత్ర వహించారు. భూస్వామ్య గూండాలచే 1980లో హత్య చేయబడ్డారు.

26. యాండ్ర సత్యనారాయణ

27. వీరవల్లి నారాయణ

వీరిద్దరిదీ నర్సాపురం తాలూకా చించినాడ వాస్తవ్యులు. భూస్వామ్య గుండాలచే దారుణంగా హత్య చేయబడ్డారు.

28. పొంతగాని సూరన్న

చించినాడ వాస్తవ్యులు. 1979 మార్చి 27న భూస్వామ్య గూండాలచే చంపి వేయబడ్డారు.

29. జి. రామలింగయ్య

నర్సాపురం తాలూకా కలగంపూడి వాస్తవ్యులు. 1979 డిసెంబరు 4న భూస్వామ్య గూండాలచే హత్య చేయబడ్డారు.

---

6. కందికట్ల నాగభూషణం

రాజోలు తాలూకా. అట్టడుగు వ్యవసాయకార్మిక కుటుంబంలో జన్మించారు. 1942లో అరెస్టయి ఒక సంవత్సరం కఠిన శిక్ష అనుభవించారు. జైలునుండి రాగానే వ్యవసాయ కార్మికోద్యమాన్ని పునరుద్ధరించి ముందుకు తీసుకెళ్లారు. 1948 జనవరి 30 గాంధీ హత్య సందర్భంగా విజయవాడలో అరెస్టు కాబడి కైకలూరు జైలుకు పంపబడ్డారు. జైలునుండి తప్పించుకువచ్చి రహస్యజీవితం గడిపారు. 1950 ఆగస్టు 24న యానాంలో పట్టుకొని 26 తెల్లవారుఝామున కోరంగి పోలీసులచే కాల్చిచంపబడ్డారు.



7. గుర్రం వెంకటరెడ్డి

తీవ్రనిర్బంధవిధానం సాగుతున్న 1948లో పార్టీలోకొచ్చారు. అంతకుపూర్వం సింగరేణి కాలరీస్‌లో పని చేశారు. రాజోలు తాలూకాలో అనేక వ్యవసాయ కార్మిక సమ్మె పోరాటాలకు నాయకత్వం వహించారు. కేసుకు హాజరవుతుండగా దారిలో అరెస్టుచేసి మల్కిపురం పోలీసు క్యాంపులో కాల్చివేశారు.

8. డాక్టరు వీరయ్య

వీరిది శ్రీకాకుళం జిల్లా. 1934లో కోటిపల్లిలో వైద్యవృత్తి ప్రారంభించారు. పల్లెకారులకు సహాయపడుతుండేవారు. 1936 లో కాంగ్రెసు సోషలిస్టుపార్టీలో చేరారు. 1942లో రాజమండ్రికి నివాసం మార్చారు. 1949లో శ్రీకాకుళంజిల్లాలో రహస్య జీవితం గడుపుతూ ఒక రోజున పాముకాటుకు గురై మరణించారు.

9. బొమ్మన బసవరాజు

చేనేతకార్మికకుటుంబంలో పుట్టాడు. 1950 మార్చి నెలాఖరున అరెస్టయ్యారు. జామీను మీద విడుదలైన తర్వాత వాయిదాకు రాగా అరెస్టుచేసి బొడ్డులో కర్రబెట్టి తిప్పి రక్తపాతం చేసినానా చిత్రహింసలు పెట్టి వదిలారు. ఆ చిత్రహింసల వల్ల 1950 ఆగస్టు 17న బలవన్మరణం పొందారు.

10. రాపాక సూర్యనారాయణ

స్వగ్రామం మోరి. వ్యవసాయ కార్మిక నాయకుడు. రాజమండ్రి జైల్లో చిత్రహింసలు పెట్టి చంపారు.

11. ఒక సానుభూతిపరుడు

రామేశ్వరం. దారుణంగా దెబ్బలు కొట్టి చంపారు.



12. తోరాటి లక్ష్మణమూర్తి

1926 అక్టోబరు 13న జన్మించారు. 1942లో విద్యార్థిగా ఉంటూ విద్యార్థి ఉద్యమాభివృద్ధికి తోడ్పడ్డారు. 1945లో పార్టీలో కొచ్చారు. తెలంగాణాలో ఒక దళానికి నాయకత్వం వహించారు 1952 ఎన్నికల అనంతరం వికారాబాద్ జిల్లాలో ఒక బహిరంగ సభలో ఉపన్యాసిస్తుండగా అరెస్టుచేసి చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు.

13. నందూరి సుబ్బారావు

అమలాపురం తాలూకా ప్రజాఉద్యమాన్ని నిర్మించిన వారిలో ఒకరు. తాలూకా పార్టీ కార్యదర్శిగా పనిచేశారు. తన ఆస్తినంతా భూస్వాములు ధ్వంసంచేసి ఏన్నో ఇబ్బందులపాలు చేశారు. అయినా లెక్క చేయక పార్టీకి అంకితమయ్యారు. రహస్యజీవితం గడుపుతూ పోలీసులచే పట్టుబడి కాకినాడ తాలూకా గొప్పిరేవు వద్ద కాల్చి చంపబడ్డారు.

14. అల్లూరి బుచ్చి రామరాజు

1945లో పార్టీలో చేరారు. కొంత ఆస్తి అమ్మి పార్టీ కిచ్చారు. 1940లో తప్పుడు కేసులో ఇరికించబడ్డారు. అర్ధ రాత్రి నిద్రలో ఉండగా పోలీసులు పట్టుకెళ్ళి రహస్యాలు చెప్పమని చిత్ర హింసలు పెట్టి పాళ్ళరపూడివద్ద కొండమ్మ చింతకు కట్టి క్రూరంగా కాల్చిచంపారు.

15. గుబ్బల నరసింహమూర్తి

పార్టీతో సంబంధం లేకపోయినా గుర్రం వెంకటరెడ్డితో బాటు 1950 జూన్ 21న దిండిలో కాల్చి చంపబడ్డారు.

16. అనపర్తి రామన్న

జన్మస్థలం ఏడిద గ్రామం. వ్యవసాయ కార్మిక ఉద్యమంలో ప్రధాన పాత్ర వహించారు. 1948-49లో ప్రభుత్వం సాగించిన హింసలకు గురయ్యారు. ఏడిద మునసబు కేసుతో సంబంధంఉన్నట్లు ఆరోపించి 51 మార్చిలో రాజమండ్రి జైల్లో ఉరితీశారు.

★ అజ్ఞాత వీరులు ★

వరంగల్ జిల్లా అమరవీరులు

మానుకోట తాలూకాలోనే 300 మందికి పైగా చంపివేయబడ్డారు 1950 జనవరి నుండి జూన్ నెలాఖరు వరకు మానుకోట తాలూకాలో అసువులర్పించిన వీరులు.

1. వెంకటరత్నం : గార్ల జాగీర్; కొరియర్. శత్రువర్గాలు పట్టుకొనగా పోలీసులు కాల్చి చంపారు.
2. గట్టయ్య : గార్ల జాగీర్, దళ సభ్యుడు. మశూచివల్ల మృతి జెందాడు.
3. ఛార్లెస్ : గార్లజాగీర్. దళ సభ్యుడు, శత్రు ఏజంట్లు పట్టుకోగా పోలీసులు కాల్చి చంపారు.
4. పుల్లయ్య : వీరిని పై విధంగానే కాల్చి చంపారు.
5. కొండా వీరయ్య : గార్ల జాగీర్, కొరియర్. పోలీసులు చుట్టుముట్టి కాల్చి చంపారు.
6. వెంకటయ్య : నర్సంపేట తాలూకా పాకాల. దళ సభ్యుడు, పోలీసులు కాల్చి చంపారు.

7 సోములు | వీరిద్దరిదీ పాకాల. పై విధంగా
8 దానయ్య | కాల్చి చంపపడ్డారు.

9 భీమయ్య : బీటి ముప్పారం. కొరియర్. విద్రోహానికై గురై పట్టుబడ్డారు. పోలీసులు కాల్చి చంపారు.

10. లక్ష్మణ్ }
11. వాసు } జనగామ తాలూకా కొరియర్లు, పోలీసులు చుట్టుముట్టి కాల్చి చంపారు.

12. దాసు : కేంద్ర ఆర్గనైజరు. పోలీసులు చుట్టుముట్టి చంపారు.
13. రంగయ్య : దళ సభ్యుడు. పోలీసులు చుట్టుముట్టారు. ఘర్షణ పడుతుండగా పోలీసులు కాల్చి చంపారు.
14. మనోహర్ : జోనల్ కమిటీ సభ్యుడు; పైవిధంగానే కాల్చి చంపబడ్డారు.
15. వెంకటయ్య: కొరియర్ పైవిధంగానే కాల్చిచంపబడ్డారు.
16. గుట్టయ్య: దళ సభ్యుడు. ,, ,,
17. బాలయ్య : గుండాల. దళసభ్యుడు, మశూచివ్యాధిసోకి మృతి జెందాడు.
18. నల్లెశ్వరాములు: గుండాల: దళసభ్యుడు. క్షయవ్యాధివల్ల మరణించారు.
19. జోగయ్య: గుండాల జోనల్ కమాండర్, పోలీసులు చుట్టుముట్టి కాల్చి చంపారు.
20. దళసభ్యుడు: గుండాల, శత్రు ఏజెంట్లు పట్టివ్వగా పోలీసులు కాల్చి చంపారు.
21, బాలరాజు. వరంగల్ తాలూకా జోనల్ కమిటి సభ్యుడు. శత్రు ఏజంట్లు పట్టించారు.
22. ఒకకొరియర్, ,, ,,
23. ఒకకొరియర్, ,, ,,
24. నందయ్య: వరంగల్ తాలూకా- దళ కమాండర్, పోలీసులు చుట్టుముట్టి కాల్చి చంపారు.
25. శంకర్ : వరంగల్ తాలూకా- దళ కమాండర్. పోలీసులు చుట్టుముట్టి కాల్చి చంపారు.
26. అమ్మయ్య : వరంగల్ తాలూకా- కొరియర్ : పైవిధంగా కాల్చి చంపారు.

అజ్ఞాత వీరులు





27. మట్టయ్య ; వరంగల్ కాలూకా. కొరియల్ : శత్రు ఏజెంట్లు పట్టించారు. పోలీసులు కాల్చి చంపారు.
28. రాగయ్య : వరంగల్ తాలూకా. కొరియర్ : సెంటర్ ఆర్గనైజర్.
29. దళపతి : ,, ,, సెంటర్ ఆర్గనైజర్. శత్రు ఏజంట్లు పట్టించారు. పోలీసులు కాల్చి చంపారు.
30. ఒక కొరియరు : శత్రు ఏజంట్లు పట్టివ్వగా పోలీసులు కాల్చి చంపారు.
31. రామనాధం : కొరియర్. పై విధంగా కాల్చి చంపబడ్డారు.
32. ధర్మయ్య : ,,
33. కోటయ్య : ,,
34. బుచ్చయ్య ఇల్లెందు
35. సీతారామయ్య : శత్రు ఏజంట్లు పట్టివ్వగా పోలీసులు కాల్చి చంపారు.

గడ్డిపాడు, గూండాల క్యాంపులలో సుమారు 300 మంది కామ్రేడ్స్‌ను కాల్చి చంపారు.

నర్సంపేట (పాకాల) ములుగు తాలూకాలు

36. రోశయ్య: అల్లాపురం. పడుకోబెట్టి రాళ్ళతో తల పగులగొట్టి చంపారు.
37. దుర్గా లచ్చయ్య, పాకాల అడవులు : 1950 జూన్ 5న కాల్చి చంపారు.
38. అబ్దుల్ హుస్సేన్ ,,
39. రామిరెడ్డి కొమరయ్య ,,
40. రామిరెడ్డి నర్సయ్య ,,

అజ్ఞాత వీరులు





41. తాతా ముత్తయ్య: ములుగు తాలూకా. నార్లంపూర్ - ఇస్లాంపూర్‌కు మధ్య కాల్చి చంపారు.
42. మొగిలి వెంకయ్య: చంద్రపాలెం, పాల్వంచ అడవులు. 1950 అక్టోబరు 24న కాల్చి చంపారు.
43. కెందుల నందయ్య: తిమ్మాపురం అడవులు. దళ కమాండర్.
44. పెంటి శంకరయ్య ,, డిప్యూటీ కమాండర్
45. గోళ్ళ అయిలయ్య ,,
46. గోళ్ళ బొక్కయ్య ,,
47. నరహరిరావు ,,
48. ఆలుబోయిన నరసయ్య: పంచపాండవులగట్టు 1950 నవంబరు 26
49. బొసిబోయిన నర్సయ్య
50. నరసింహులు ,, ,,
51. బుర్రా ఆగయ్య
52. ఆల్లోరు: పెనుకొండ అడవులు-రెడ్లవాడ దళం.
53. ఉప్పల వెంకటయ్య ,,
54. చాకలి యాకయ్య ,,
55. మరో కామ్రేడ్ ,,
56. సీతారామయ్య, రాఘబోయినగూడెం, 1951 జనవరి 8న.
57. మల్లెల లచ్చయ్య, పెగడపల్లి, కోయ కామ్రేడ్.
58. పిచ్చయ్య, నాగారం ,,
59. బుగ్గా కమ్మయ్య, జంగాలపల్లి, ,,
60. పెద్దబోయిన పాపయ్య, గొలిమళ్ళ అడవులు.
61. పుల్లయ్య, ఎల్లారుగూడెం కొండలు.
62. కల్లి అచ్చయ్య (రాములు). చీమలగూడెం, బస్తర్ ప్రాంతంలో ఉద్యమవిస్తరణావకాశాలను గూర్చి పరిశీలిస్తుండగా చంపివేశారు.
63. నరసయ్య ,,

అజ్ఞాత వీరులు





64. మోకాళ్ళ సమ్మయ్య. పెనుగొండ
65. కుంజ నరసయ్య ,,
66. పర్స కన్నయ్య ,,
67. పెనక సమ్మయ్య ,,
68. పెండకట్ల నరసయ్య ,,
69. నలిపెడ బుచ్చయ్య ,,
70. మంకెడి అచ్చయ్య ,,
71. బండలపాటి నారాయణ, నీలాలనర్సాపురం
72. మల్లెల నందయ్య, తగరపల్లి
73. యం. శంకరయ్య ,,
74. సత్తెం ,,
75. ఊకా పెదకోటయ్య, లింగాల
76. ఊకా రాజయ్య ,,
77. మిసి రామయ్య, యెల్లాపురం
78. భాషు-ములుగుతాలూకా
79. రాములు- " : పదిమందిగల దళం గోదావరిని దాటిన సందర్భంగా జరిగిన పోరాటంలో మృతిచెందారు. వీరిద్దరితోబాటు మరొక కామ్రేడ్ ప్రాణత్యాగం వల్ల మిగతా ఏడుగురు కామ్రేడ్సు తప్పించుకోగలిగారు.
80. రాము
81. భల్లు : వీరిరుపురు అన్నదమ్ములు. స్వగ్రామం మానుకోట తాలూకాలోని పూసలపల్లి. 1950లో దళాల్లో చేరారు. వారి సోదరి లచ్చక్కను కూడా దళాల్లోకి తీసుకొచ్చారు. రాము భార్య కూడా సభ్యురాలైంది. రాము దళనాయకుడు. భల్లు ఉప నాయకుడు. 1952 జనవరిలో ఎన్నికలప్రచారం చేస్తున్న సంద



1. తోటకూరి బలరాములు – కమ్మపల్లి – 1980 డిశంబరు 1వ తేదీన కాంగ్రెసు(ఐ) గూండాలు చంపేశారు



2, పెరుమాళ్ళ జగన్నాథం : మానుకోట తాలూకా గుర్తూరు– కాంగ్రెస్(ఐ), నక్సలైట్ గూండాలచే 1981 జూలై 17వ తేదీన హత్యచేయబడ్డారు



3. వేల్పుల సారయ్య : ద్వారకపేట – 1980 ఆగస్టు 16న హత్య చేయబడ్డారు

4. గొడిశాల శాయులు : జనగామ తాలూకా పెదమడూరు– 1979 డిశంబరు 29న కాంగ్రెసు భూస్వామ్య గూండాలచే చంపివేయబడ్డారు

సందర్భంలో మానుకోట తాలూకా కోమటిపల్లిలో మిలిటరీ వీరిని కాల్చిచంపింది. అప్పటికి రాముకు 25, భల్లుకు 22ఏళ్లు.

82. ఒక అభిమాని – గంగారం – 1950 ఏప్రిల్ 19న

83. ఒక అభిమాని – పాకాలఅడవులు – 1950 జూన్ 1న

84–90. ఏడుగురు మిలిటెంట్లు–ములుగుఅడలు–1950 అక్టోబరు5న

91. ఒక కామ్రేడ్ – పాకాల తాలూకా

92. ఒక కామ్రేడ్ – పాతరపల్లి – 1959 అక్టోబరు 13న

93–98. ఆరుగురు కామ్రేడ్స్ – మారపు అడవులు.

99–102. నలుగురు కామ్రేడ్స్ – గంగారం – 1950అక్టోబరు22న

103. ఒక కామ్రేడ్ – తంటివారిపాలెం – 1950 డిశంబరు 6న

104–105 ఇద్దరు కామ్రేడ్స్ – ములుగు తాలూకాలో రామానుజాపురానికీ, బుద్ధవరానికీ మధ్య కాల్చిచంపబడ్డారు.

106–114. తొమ్మిదిమంది మిలిటెంట్లు– పాకాల, ములుగుఅడవులు

115–129. పదిహేనుమంది – నర్సంపేట క్యాంపుజైలు నుండి కొత్తగూడెం తీసుకెళ్ళి కాల్చింపారు.

జనగామ, వరంగల్ తాలూకాలు

130. గబ్బెట – గంగసాని తిరుమలరెడ్డి

(ఈ కామ్రేడ్ వివరాలు 25వ పేజీలో ఉన్నవి)

131. రేకుల లక్ష్మారెడ్డి : ఖమ్మంజిల్లాకు చెందినవాడు. వరంగల్‌లో విద్యార్థిగా ఉంటూనే దళంలో చేరాడు.

132. బక్కయ్య– సీతారామపురం.

133. జల్లి అయిలయ్య : చింతపల్లి –1949 ఆగస్టు 6 న

134 చీమల బాలయ్య : ,, ,,

135. వాసి రామిరెడ్డి : ,, ,,

136. భీమారావు : విచారణలో ఖైదీగా ఉంటూ క్షయ వ్యాధి వల్ల మృతి చెందాడు.

137. లూమాలంబాడి : ముంద్రాయి. 1950 మార్చి 2న

138. వెంకయ్య : ,, ,,

139. యెర్రా నర్సయ్య : బొంగరాలగుంట– 1950 అక్టోబరు 9 న

140–145 మరో ఆరుగురు ,, ,,

146. అబ్బా నగిలయ్య ; మహదేవపురం. 1950 అక్టోబరు 20 న

147. అబ్బా సైగా : వారిజపేట

148. ముత్తయ్య : విసునూరు గడ్డివామిలో పడేసి సజీవదహనం చేశారు.

149. వెంకట నర్సింహారెడ్డి : చెన్నూరు.

150. భద్రయ్య : మాధవపురం– కొరియరు. పట్టుకుని చంపేశారు.

151. మరొకరు : మాధవపురం కొరియరు. పట్టుకుని చంపేశారు.

152. బొక్కా సోమయ్య

153 ధాను

జనగామ తాలూకా ధర్మాపురం. ఆ కుటుంబం తెలంగాణా పోరాట చరిత్రలోనే గర్వకారణమైన కుటుంబం. ధాను అత్యంత ధైర్యశాలి. దృఢదీక్ష గలవాడు. అనతికాలంలోనే ప్రజా హృదయాలను చూరగొన్నారు. ఒక ద్రోహి ఆచూకీవల్ల శత్రువులు పట్టుకోగలిగారు. పెట్టని హింస లేదు. ఎన్ని బాధలు పెట్టినా ఒక్క మాటైనా బైట పెట్టలేదు. అతని ధైర్యం, పట్టుదల సైన్యాధికారులకు సైతం అద్భుతమనిపించింది. ఆయన్ను చంపడానికి సైన్యం నిరాకరించింది. రామవరం దేశముఖ్ ముంద్రాయి వద్ద అతన్ని బండికి కట్టించి శరీరం చిదురు చిదురైపోయేవరకు ఈడ్పించి చంపారు.



154. గానుగుపాటి నారాయణరెడ్డి, జోనల్ ఆర్గనైజరు, కమాండర్

155. దేవసాని వెంకయ్య

స్వగ్రామం జనగామ తాలూకా వడ్లకొండ. కేంద్ర ఆర్గనైజరు బాధ్యతలు నిర్వహించారు. భూస్వాములు ఆయన్ను మిలిటరీకి పట్టిచ్చారు. మిలిటరీ అతన్ని ఇనపకమ్మీలతో చర్మం చిట్లి రక్తం కారేదాకా కొట్టింది. ఆ గాయాలపై కారం చల్లింది. ఎత్తుమీదనుంచి మూటకట్టి కిందికి దొర్లించింది. కిందపడవేసి బూటుకాళ్ళతో తొక్కారు. మిలిటరీ ఆయన్ను బచ్చన్నపేట క్యాంపుకు తీసుకెళ్తుండగా దారిలోనే ప్రాణాలు కోల్పోయాడు.

156. శామ్యూల్

157. అయిలయ్య

1979 నుండి హత్య చేయబడినవారు



5. ఊద్గుల సాంబయ్య : ఉప్పరపల్లిగ్రామం – కాంగ్రెసు (ఐ), నక్సలైట్ గూండాలచే 1980 ఆగస్టు 29 న నర్సంపేటలో చంపివేయబడ్డారు.

6. మోకాళ్ళ రాంనర్సయ్య : వెలుబెల్లి – 1980 ఫిబ్రవరి 24న చంపివేయబడ్డారు



7. పోతరాజు కట్టయ్య ; ధర్మారావుపేట– కాంగ్రెసు(ఐ) గూండాలచే 1980 ఆగస్టు 18 న చంపివేయబడ్డారు.
8. పోలాటి వెంకటేశ్వరరావు : యలకత్తుర్తి – 1979 నవంబర్ 21న చంపబడ్డారు
9. రాయరేకుల రామస్వామి : యలకుర్తి– 1979 డిసెంబరు 11న హత్య చేయబడ్డారు.
10. చింతా కన్నయ్య – గంగవరం– 1979 డిశంబరు 26న హత్య చేయబడ్డారు
11. యేర్గు కన్నయ్య –కొటినాగారం–1979 డిశంబరు 29న గూండాలచే హత్య చేయబడ్డారు.
12. బైరబోయిన నర్సయ్య – ఒటాయి – 1979 జనవరి 1
13. బోయిన సమ్మయ్య – చులకుర్తి – 1980 జనవరి 15.



14. రాపోలు దుర్గయ్య : నర్సంపేట వడ్డెర కాలనీ–కాంగ్రెసు(ఐ), నక్సలైట్ గూండాలు 1980 సెప్టెంబరు 30 న రుద్రగూడెం వద్ద చంపివేశారు.



15. వేల్పుల కట్టయ్య : అశోక్ నగర్–కాంగ్రెసు (ఐ) గూండాలు 1981 జనవరి 25 వ తేదీన చంపేశారు.

16. మన్నూరి చినస్వామి : అశోక్‌నగర్– 1981 జనవరి 25 న కాంగ్రెసు (ఐ) గూండాలు హత్యచేశారు
17. వి. సాంబశివరావు– – మరిపెడ – 1980 ఫిబ్రవరి 13
18. చీకటి కట్టయ్య – లింగగిరి – 1980 ఫిబ్రవరి 28.
19. బొల్లం అయిలయ్య –వీరారం–1980 ఆగస్టు 13
20, గంటా వెంకులు–వీరారం–1980 ఆగస్టు 13
21, గాదె సాంబయ్య – వీరారం – 1980 ఆగస్టు 13
22, ఖాదియా అమర్‌సింగ్–వీరారం – ఆగస్టు 13
23, సూర నర్సయ్య – వీరారం – ఆగస్టు 13
24, కొండపర్తి ఆనందం – వీరారం – ఆగస్టు 13

25. గోనె మల్లారెడ్డి : వెంకటాపూర్ - 1981 జనవరి 8వ తేదీన కాంగ్రెసు (ఐ) గూండాలు చంపేశారు



26. జి. లక్ష్మినారాయణ : విద్యార్థి నాయకుడు-1979 ఏప్రిల్ 19న నక్సలైటు గూండాలు దారుణంగా హత్యచేశారు



గొర్లపాటి అనంతరెడ్డి, బలిమెల

"మానవాళి ముక్తి కొఱకు
ఎనలేని పోరుసల్పి
ఒరిగిపోయిన వీరులార
విప్లవ జోహారు లివిగో-"

కొండయ్య, ధర్మాపురం

(110వ పేజి తరువాయి)

158. చిపురాలయాదగిరి - వడ్లకొండ - తుపాకితూటా గాయంవల్ల

159. నల్లా నరసింహులు (జూనియర్)

జన్మస్థలం ఔతాపురం. చేనేత కార్మిక కుటుంబంలో జన్మించారు. దమ్మనపేట దళానికి నాయకత్వం వహించారు. దళాన్ని మిలిటరీ చుట్టుముట్టిన సందర్భంగా జరిగిన కాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డాడు. ఆ పోరాటంలో ఆరుగురు నిజాం సైనికులు చచ్చారు. ఈయన్ను బంధించి కాల్చారు, కుప్పలా కూలిపోయాడు, చనిపోయి వుంటాడని భావించి మిలిటరీ ఆయన్ను వదిలేసి వెళ్ళింది. కాని ఆయన మరణించలేదు. తీవ్ర గాయాలనుండి కోలుకొని మళ్ళీ పోరాట లో పాల్గొన్నాడు. 1952 ఎన్నికలప్రచారంలో నిమగ్నలై ఉండగా మిలిటరీ ఆయన్ను కాల్చి చంపింది.

160. సయ్యద్ శామ్యూల్ - వడ్లకొండ - కాల్చి చంపబడ్డారు
161 శివరాత్రి బాలయ్య ,, ,,
162. దొండిగల బాలయ్య ,, ,,
163. కుర్మి అయిలయ్య ,, ,,
164. మరో మిలిటెంటు ,, ,,
165-168 నలుగురు మిలిటెంట్లు అడవికేశ్వాపురం

169. బసవయ్య

గుంటూరుజిల్లానుండి నర్సాపురం తాలూకా సాయిరెడ్డిపల్లికి వలస వెళ్ళిన కుటుంబానికి చెందినవారు. నెక్కొండ ప్రాంతంలో పార్టీ ఆర్గనైజరుగా పనిచేస్తూ దళాలను నిర్మించారు. జోనల్ ఆర్గనైజరు అయ్యారు. తిమ్మంపేట ద్రోహులు ఆయన్ను మిలిటరీకి పట్టిచ్చారు. ఆయన్ను చిత్రహింసలు పెడ్తూ గ్రామాల వెంట తిప్పారు. అయినా ఒక్క రహస్యం కూడా బైటపెట్టలేదు. 15రోజులు నానా హింసలు పెట్టి చివరకు కాల్చి చంపారు.

170. కొండపల్లి నర్సయ్య
171. మేకల పుల్లయ్య-వరంగల్ తాలూకా మద్దికుంట
172. దోకల పాపయ్య ,,
173. మేడా సోమయ్య ,,
174. వీసం ముత్తయ్య ,,
175. కోటం లోకయ్య ,,
176. కొమ్మా రాజయ్య, వరంగల్ తాలూకా రాజారం
177-184 ఎనిమిది మంది - జనగాం తాలూకా ధర్మాపురం తండా
185 కొమరయ్య, జనగాం తాలూకా ధర్మాపురం తండా
186. దొడ్డి కొమరయ్య-జనగామతాలూకా కడవెండి-1946 జులై 4న.
187. మండాది సోమిరెడ్డి-జనగామ తాలూకా దేవరుప్పలపై నిజాం పోలీసు దాడిలో అసువులుబాశారు.
188. మరో కామ్రేడ్- సీతారామపురం-జనగాం తాలూకా దేవరుప్పలపై నిజాం పోలీసుల దాడిలో అసువులుబాశారు.
189. కొత్త వీరారెడ్డి - చటకోడూరు.
190. కొత్త రాజిరెడ్డి - చటకోడూరు
191. కొండ హనుమయ్య - చడకోడూరు
192. అయ్యోరు రామయ్య - చటకోడూరు
193-195 ముగ్గురు లంబాడీలు - ఎర్రబల్లి - పగసాధింపు చర్యగా చంపబడ్డారు.
196. ఒకమిలిటెంటు - వరంగల్ తాలూకా కోయాడ - పగసాధింపు చర్యగా చంపబడ్డారు
197. కుమ్మరి నరసింహులు వరంగల్ తాలూకా - పగసాధింపు చర్యగా చంపబడ్డారు.
198. మరో కామ్రేడ్ - వడ్లకొండ - తుపాకీ తూటా గాయంవల్ల
199-205. ఏడుగురు - వడ్లకొండ రజాకార్, పోలీసుదాడి నుండి ఆకునూరు గ్రామాన్ని రక్షించుకొంటుండగా మృతిజెందారు.
206. మోటం పొశాల - బైరాంపల్లి
207. మోటం రాములు - బైరాంపల్లి
208-292. బలిజునాగయ్య
మరో 85మంది - బైరాంపల్లి - బైరాంపల్లిలో కాల్చి చంపబడ్డారు.
293 యెంబయ్య - గంగాపురం -
294-312 మరో 19మంది - కూటిగల్లు - కాల్చిచంపారు
313-315 ముగ్గురు-దేవరప్పుల లంబాడీలు - సజీవదహనం చేయబడ్డారు
316-335 ఇరవై ఇద్దరు - అక్కిరాజుపల్లి "
336-365 ముప్పయిమంది - కొడగండ్ల "
366 వడ్ల రాజయ్య - " "
377 కంపల అయిలయ్య - ఎర్రగొల్లపాడు - రజాకార్లకు, నైజాం పోలీసులకు వ్యతిరేకంగా పోరాడుతూ అసులర్పించారు.
378-380 ముగ్గురు గెరిల్లాలు - తాటికొండ క్యాంపుపై దాడిలో మృతిచెందారు.

మానుకోట తాలూకా

381. దొండేటి పుల్లయ్య

పిండిప్రోలు గ్రామం. 1948లో పార్టీలో చేరాడు. జోనల్ ఆర్గనైజరుగా పనిచేశాడు. సింగారం గ్రామంలో ఒక ప్రజాద్రోహి ఆచూకీ యిచ్చినందువల్ల పుల్లయ్య, అతని కొరియరు దొరికారు వీళ్ళిద్దర్నీ గోళ్ళకింద, పురుషాంగంలోనూ, బీర్జాలలోను సూదులు గుచ్చి రహస్యాలు చెప్పమని చిత్రహింసలుపెట్టారు చివరికి వాళ్ళిద్దరినీ 1949 జూలై 23న మిలిటరీ కాల్చిచంపింది.

382. రాయల జగ్గయ్య - పిండిప్రోలు
383-385 ముగ్గురు - తొర్రూరు
386. బిల్లి లక్ష్మినర్సు - బొజ్జన్నపేట - కేంద్ర ఆర్గనైజరు
387. దాసరి నర్సయ్య, బొజ్జన్నపేట, కేంద్ర ఆర్గనైజరు
388. మూల వీరయ్య(పీరంకి) బొజ్జన్నపేట. అడవుల్లోచంపేశారు.
389. గంద్ర లక్ష్మినర్సు-1949 ఆగస్టు 20న

15)

390-391 ఇద్దరు, గార్ల, 1949 సెప్టెంబరు 9వ తేదీన ముళ్ళ పొద లలో పడవేసి మృతిజెందేవరకు ఎక్కితొక్కారు.

392. యం. చంద్రయ్య - పెదముప్పారం - 1949 అక్టోబరు 18న దళ కమాండర్ చనిపోయేవరకు పోరాడి తన ఆయుధం శత్రువులకు చిక్కకుండా పక్క దళసభ్యునికి అందించాడు.

393. అక్కులు (దళ సభ్యుడు) బొడ్లాడ కొండల్లో చంపేశారు.

394. ఒక రైతు - 1949 జనవరి 26న

395. ఇద్దరు అభిమానులు - బొడ్లాడ

396. పిట్టల గోవయ్య - చినముప్పారం - కాకరవాయి వద్ద 1949 నవంబరు 18న కాల్చిచంపారు.

397. గుండా యెల్లయ్య

చినముప్పారం కాగరవాయి వద్ద 1949 నవంబరు 18 న కాల్చి చంపారు.

398. దొడ్డా సీతారాములు పిండిప్రోలు

399. రాము

దళ సభ్యుడు. చింతపల్లి వద్ద కాల్చి చంపబడ్డారు.

400. మల్లయ్య

ఊవేపల్లి ఆయన మెడను రెండుకర్రలమధ్య పెట్టినొక్కారు. పురుషాంగంలో గుండుసూదులు గుచ్చారు. అయినా ఆయన నుండి ఒక్క రహస్యమైనా రాబట్టలేక చివరకి చంపేశారు.

401. చట్టా రాములు

ఇనుగుర్తి. ఆయన అల్లుడెక్కడున్నదీ చెప్పించడం కోసం సిగరెట్టు పీకలతో వొంటిమీద కాల్చారు.

402. సీతారాములు : ఇనుగుర్తి-1951 అక్టోబరు 25 న

403. మాల సంగమయ్య : మంగలగూడెం-1950 ఫిబ్రవరి 25

404. దుగ్గయ్య : బట్టాయిగూడెం-1950 మార్చి 25 న

405. పెద్దాల పరుగయ్య : బతులపల్లి-1950 మార్చి 25 న

406. కె. సీతారామయ్య : బయ్యారం-1950 ఏప్రిల్ 8 న

407. వీసం రాములు : మర్రిగుట్ట అడవులు-1950 మే 1

408. కాక రాములు (దంజలాపురం) మర్రిగుట్ట అడవులు 1950 మే 1 న

409. కేసరి అదెప్ప : మర్రిగుట్ట అడవులు-1950 మే 1 న

410. కుంజా ముత్యాలు : మర్రిగుట్ట అడవులు-1950 మే 1 న

411. రెడ్డిమళ్ళ బక్కయ్య : కుమ్మరికుంట్ల - కేంద్ర ఆర్గనైజరు రాళ్ళతో తల పగలగొట్టి చంపారు.

412 బద్రి నారాయణ : సూదినేపల్లి - దళ కమాండరు 1948 డిసెంబరులో

413 ఉల్లె సత్యనారాయణ : కె. సముద్రం-దళ కమాండరు

414 వెంకటయ్య : కె. సముద్రం-1951 అక్టోబరు 25 న

415 చాకలి నర్సయ్య : కె. సముద్రం- వ్యవసాయకార్మిక దళ సభ్యుడు

416 పరికర లక్ష్మయ్య : కె. సముద్రం-కొరియర్

417 ఎర్రబోయిన రాములు : కె. సముద్రం-కొరియర్

418 గోళ్ళ లక్ష్మినర్సు- బయ్యారం - 1947 నుంచి నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటాల్లో దళ సభ్యులుగా, కొరియరుగా పనిచేశారు. 1949లో సూరినెపల్లి లో అరెస్టు చేసి హింసించి పెనిగాపురం అడవుల్లో పోలీసులు కాల్చి చంపారు

కరీంనగర్ - ఆదిలాబాద్ జిల్లా అమరవీరులు

1. హరిశ్చంద్రరావు, 2. కాశిం

స్వస్థలం పెదతాండ. 1950 అక్టోబరు 29న కాల్చిచంపారు.

3. కుంటి లక్ష్మయ్య
4. కుంటి సాయిరెడ్డి
5. వకీల్ రాజిరెడ్డి
6. రామయ్య
7. దానమయ్య

ఈ ఐదుగురినీ గుండపల్లి కొండల్లో 1950 నవంబరు 5న పోలీసులు కాల్చి పొట్టనబెట్టుకున్నారు.

8 సంపతి హనుమాలు

9. మరొక కామ్రేడ్

సుందర్ల క్యాంపు వద్ద హనుమాలును, సారంగపూర్‌లో ఒక కామ్రేడ్‌ను 1950 నవంబరు 4న కాల్చిచంపారు.

10-11 ఇద్దరుకామ్రేడ్స్‌ది జహీరాబాద్ తాలూకా పన్నార్పల్లి. 1950 అక్టోబరు 16న కాల్చిచంపబడ్డారు.

---

419 భద్రనారాయణ - సూదనప్‌పల్లి - పార్టీలోచేరి పోరాటకాలంలో దళ కమాండరుగా, ప్రాంతీయ ఆర్గనైజరుగా పనిచేశారు. 1945 అక్టోబరు 21న నేరడ గ్రామంవద్ద నిద్రిస్తుండగా పోలీసులు దాడిచేసి కాల్చిచంపారు

420 బుర్ర సత్యం - మోదుగులగూడెం - గ్రామదళసభ్యుడు, కొరియర్. గుండ్రాతిమడుగు స్టేషన్‌వద్ద కాల్చి చంపబడ్డాడు.

421 బాబు

422. బల్లు

423 లాలు

ఈ ముగ్గురూ అన్నదమ్ములు. ఈదులపూసలవెల్లి గ్రామంలో రేగడిగుంట తండాకు చెందినవారు. గెరిల్లాదళంలో ముగ్గురూ చేరారు. జమీందార్ల పెత్తందార్ల ఆస్తుల్ని ప్రజలకు పంచారు దళ నాయకులుగా పనిచేశారు. బాబు, బల్లు ఒకనాడు అడవిలో విశ్రాంతి తీసు కొంటుండగా పోలీసులు దాడిచేశారు. మందుగుండు అయిపోయేవరకు పోరాడి అమరత్వం పొందారు లాలు 1951లో ఆకస్మికంగా మరణించాడు.

424. బద్దిపూడి వెంకయ్య

తట్టుపల్లి హరిజనుడు. దళ సభ్యుడుగా చేరాడు రహస్య సమాచారం తీసుకొనిపోతూ పోలీసులకు పట్టుబడి చిత్రహింసలకు గురయ్యారు, రహస్యాలు రాబట్టలేక గుండ్రాతిమడుగు వద్ద పరుగెత్తించి వెనుక నుంచి పోలీసులు కాల్చిచంపారు.

'ఎంత దారుణంగా అణచివేయాలని ప్రయత్నించినా జీవితం అజేయమయింది. ఒక మూల నశిస్తే వంద చోట్లనుంచి ఉద్భవిస్తుంది. అది జీవితం ; ఎపుడూ మృత్యువు కంటె బలవత్తరమైనది.'

'జూలియస్ ఫ్యూజిక్'

---

12. గుండబోయిన చంద్రయ్య
13. రామిరెడ్డి
ఈ ఇద్దరిది మురికిపేట, సిరిసిల్ల.
14. రాజమల్లయ్య
స్వస్థలం మెదక్ జిల్లా సిద్దిపేట. 1951 మార్చి 20న చంపేయబడ్డాడు
15. కె. రంగాచారి, కామారెడ్డికి చెందినవారు.
16. లచ్చయ్య: అక్కన్నపేట సెంటరు ఆర్గనైజరు.
17. ఒక ఆంధ్రకామ్రేడ్ కరీంనగర్ అడవుల్లో కాల్చివేయబడ్డారు.
18. ప్రభాకరరావు
19. భూపతిరెడ్డి
బసిరెడ్డిపల్లి. కరీంనగర్ జిల్లా చినసముద్రాల గ్రామంలోని జొన్నచేల్లో దళానికి, మిలిటరీకి జరిగిన బాహాబాహీ పోరాటంలో అసువులు కోల్పోయారు.
20. గారెల్లి మల్లయ్య
సిరిసిల్ల తాలూకాలో ఒక పేద కుటుంబానికి చెందినవాడు. దళాల్లో చేరాడు. అతని దళం బొంతకట్టునాగారంలో ముగ్గురు సైనికులను హతమార్చి, మూడు తుపాకులను సాధించింది. జ్వరంతో బాధపడుతూన్న సమయంలో శత్రువుచేత చిక్కాడు. బండికికట్టి ఈడ్చారు. తోలు వూడిపోయింది. కాని నోటివెంట మాత్రం ఒక్క రహస్యమన్నా రాలేదు. కాళ్ళుచేతులు నరికారు. తుదకు వీరమరణం పొందాడు.
21. లచ్చానాయక్
22 జానూ
23. చక్కి—— ఈ ముగ్గురూ జగిత్యాల తాలూకా కానాపురం గ్రామానికి చెందినవారు.
24-25 ఇద్దరు రైతులు-చింతకుంట.
26. నీలం క్రిష్ణయ్య
27. కిషన్
28. చల యెల్లయ్య
29. ముదం మల్లయ్య
30. ఒక మిలిటెంటు
ఈ ఐదుగురూ ఆర్మూరు తాలూకా మానాల గ్రామానికి చెందినవారు.

రజాకార్ల దాడుల్లో మృతిజెందిన అమరులు

31. దామోదరరెడ్డి
32. రామచంద్రం
కరీంనగర్ విద్యార్థి. హుజూరాబాద్ తాలూకాలో కాల్చి చంపారు.
33. దేవానందం
వరంగల్. హుజూరాబాద్ తాలూకాలో కల్చి చంపారు.
34. నర్రా గోపాంరెడ్డి
జనగాం తాలూకాలో రేగుల అవుతారం. హుజూరాబాద్ లింగంపల్లి వద్ద కాల్చిచంపేశారు.
35. మల్లారెడ్డి, పసరమెడ్ల
36. బోడ అయిలయ్య, మర్రిగడ్డ

రంగారెడ్డి జిల్లా

ఇబ్రహీంపట్నం తాలూకా

1. దోమా నారాయణరెడ్డి - మంచాల - దళసభ్యుడు
2 - 3. మరో ఇద్దరు
గెరిల్లాలు లింగంపల్లి పటేలును కాల్చిచంపివేసిన అనంతరం కాల్చి చంపబడ్డారు.
4. కందికంటి జగ్గయ్య
అనంతారం : వైద్యవృత్తి : గ్రామ నాయకుడు. జూలూరు భూస్వాముల ఫిర్యాదుపై కాల్చి చంపబడ్డారు.
5. గంటు హనుమంతు :
నోముల : పై ఘటనలోనే కాల్చి చంపారు
6 - 10. చంద్రయ్య
మైలారం- దళ సభ్యుడు : వ్యవసాయ కార్మికసమ్మె సందర్భంగా అరెస్టుచేసి అరుట్ల క్యాంపులో కాల్చి చంపారు బూద రాములుతోసహా మరి నలుగురు : ,,
11. గునుకుల సోమయ్య
12. గునుకుల మల్లయ్య
చెన్నారెడ్డిగూడెం. ఎల్లమ్మ తండాకు చెందిన గొల్ల సోదరులు. భూస్వాములనుండి తమ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నందుకుగాను అరుట్ల క్యాంపులో కాల్చి చంపారు
13. దప్పు దేవులు : చెన్నారెడ్డి గూడెం లంబాడీ పాలేరు.
14. బద్ద నారాయణ :
కొండమరుగు వ్యవసాయ కార్మిక కామ్రేడ్. అనేక సమ్మెలకు నాయకత్వం వహించారు. 1950 డిసెంబరు 8న కాల్చిచంపారు.
15. పంజాల నరసింహం : కొండమఱుగు
16. మైసయ్య : చెవికొండ- 1950 నవంబరు 18 న
17. తిరపతయ్య- నలాఖానపురం
18. లంబాడీ సోములు
గొరల్లి - పోలీసు క్యాంపులోకి కరపత్రాలు వేసినందుకుగాను చంపివేశారు
19. పెద్దయ్య
20. బక్కయ్య
21. బక్కయ్య తండ్రి
గడ్డమల్కాపురం
22-24. ముగ్గురు హరిజనులు-పలపలపాడు-కాల్చిచంపబడ్డారు.
25. ఒకరు - తాటిపలి
26. ఒకరు
చింతళ్ల - భూస్వాముల ప్రోద్బలంతో కాల్చివేయబడ్డారు.
27. రామయ్య
28. బాలయ్య
29. సంగయ్య
వికారాబాద్ ప్రాంతం అన్యాక్రాంత భూములను తిరిగి స్వాధీనం చేసుకున్నందుకుగాను కాల్చి చంపేయబడ్డారు.

37-38 ఇద్దరు కామ్రేడ్స్: హుజూరాబాద్
ఈ నలుగుర్నీ హుజూరాబాద్ తాలూకా లింగంపల్లి వద్ద కాల్చి చంపారు.

30. లక్ష్మన్న (టి. లక్ష్మణమూర్తి):

రామచంద్రపురం తాలూకా విద్యార్థి కార్యకర్త, ఆర్గనైజరు, వికారాబాద్ ప్రాంతంలోకి తప్పుకున్నాడు. చెట్టుకుకట్టి, చిత్రహింసలకు గురిచేసి, తర్వాత కాల్చిచంపారు.

31. పిచ్చిరెడ్డి

గురజ- విద్యార్థి, ఇబ్రహీం పట్నం తాలూకాలో ఆర్గనైజరు. కొత్తూరులో కాల్చి చంపారు.

32. కొమరయ్య

హైద్రాబాద్ నగరం. విద్యార్థి నాయకుడు.

33 గణపతి :

హైద్రాబాదు నగరం- మల్లయ్య అనే పేరుతో వ్యవహరిస్తుండేవారు.

ప్రకాశం జిల్లా

(పూర్వం గుంటూరు జిల్లా గ్రామాలు)

1. మాదాల కోటయ్య

వీరిది మైనంపాడు. గ్రామ సహకార సంఘానికి అధ్యక్షుడుగా ఉండి ఆదర్శవంతంగా పనిచేశాడు. రహస్య దినాల్లో పార్టీ ముఖ్యులకు రక్షణ ఏర్పాట్లు చేశాడు. వడ్డీ వ్యాపారులకు, భూస్వాములకు వీరిపై కన్నెర్రబారింది. 1950 సెప్టెంబరు 13న పోలీసులు కాల్చి చంపారు.

2. మాదాల నరసయ్య

కోటయ్యగారి సహచరుడుగా ఉన్నందున ఆయనతోపాటు కాల్చి చంపారు.

3. తిమ్మరాజు లక్ష్మీనారాయణ

వీరిది ఒంగోలు తాలూకా కొణికి గ్రామం. 1949-59లో పెద్ద ఎత్తున జరిగిన సమ్మెకు నాయకత్వంవహించారు. రహస్యజీవితంలో స్వగ్రామంలోనే అరెస్టుచేయబడి కాల్చబడ్డారు.

4. వెంకటేశ్వరరావు, కనిగిరి తాలూకా

5. గుది కోటేశ్వరరావు,

కొణికి గ్రామస్తులు. 1979 డిసెంబరు 15వ తేదీన భూస్వామ్య గూండాలచే హత్య చేయబడ్డాడు.

7. గుబ్బని వెంకటరెడ్డి (తూ. గో)

రాజోలు తాలూకా మల్కిపురం 1947లో పార్టీలో కొచ్చారు. 1950లో కొత్తపేట తాలూకా ఉద్యమానికి తోడ్పడుతూ కొంత కాలానికి తాలూకా కార్యదర్శిగా పనిచేశారు. ఆత్రేయపురం వద్ద పట్టుబడ్డారు. మల్కిపురం పోలీసు నాజీ క్యాంపులో చిత్రహింసలు పెట్టారు. రెండు రోజులపాటు శిలువవేసి వుంచినప్పటికీ ఈ వీర కిశోరంచే ఒక్క రహస్యం కూడా చెప్పించుకోలేక జూలైలో శివకోడేరులాకు వద్ద కాల్చివేశారు.

కర్నూలు జిల్లా

1. కె. ఈశ్వరరెడ్డి

ఎర్రగుడి వాస్తవ్యులు. వీరు జిల్లా పార్టీ నాయకులు. 1979 ఆగస్టు 4వ తేదీన గూండాలచే హత్య చేయబడ్డారు.

'నేను- నా భార్యా జీవన సౌభాగ్యం కోసం బ్రతికాము. అందుకే పోరాడాము. అందుకే మరణిస్తున్నాము. ఎప్పుడూ కూడా మా పేర్లకూ.... దుఃఖానికీ పొత్తు కలపకండి.

'జూలియస్ ఫ్యూజిక్'

నెల్లూరు జిల్లా

1. రావి చినమాలకొండయ్య

కావలి తాలూకా జలదంకి గ్రామం. పేద రైతు కుటుంబం. కమ్మపాలెంలో ఇందిరాకాంగ్రెస్ ఎం.ఎల్.ఏ ముఠా గూండలితో నరికి పొట్టనబెట్టుకున్నది.

2. తుమ్మతాటి నరసయ్య

3. వెదనపర్తి చంద్రారెడ్డి

వీరిద్దరిది నెల్లూరు తాలూకా పెనుబర్తి. 1968 జులై 3న భూస్వామ్య గూండాల దాడిలో మరణించారు.

4. నడవల అంకులయ్య

కోవూరు తాలూకా దామరమడుగు స్వగ్రామం. హరిజన కుటుంబంలో పుట్టారు. భూస్వాముల దాడికి బలి అయ్యారు.

5. గాలెంకి తిరిపాలు

కోవూరు తాలూకా ఎల్లాయపాలెం. హరిజన యువకుడు. ఐక్య భూపోరాటం సందర్భంగా 1979 మార్చి 2న పోలీసులు కాల్చి చంపారు. అప్పటి అతని వయస్సు 21 సం.లు

6. సూరే చెంచురెడ్డి

కావలి తాలూకా జలదంకి. పార్టీ అభివృద్ధికి తోడ్పడిన కార్యకర్త. 1975 ఆగస్టులో జబ్బుపడి చనిపోయాడు.

7. చింతం శేషారెడ్డి

కావలి తాలూకా గౌరవరం రైతు యువకుడు. అఖిలపక్ష ఉద్యమంలో కావలి పోలీసు కాల్పుల్లో మరణించాడు.

అనంతపురం జిల్లా అమరవీరులు

1. దాసప్ప

పెనుగొండ తాలూకా బుక్కపట్నంలో జన్మించారు. 1948లో అరెస్టుచేసి డిటెన్యూగా నిర్బంధించారు. కడలూరు జైలులో సమ్మె పోరాటంలో పాల్గొన్నారు. జైల్లో వుండగా పక్షవాతం వచ్చింది. కుడికంటి చూపు పోయింది డిటెన్యూలపై బాష్పవాయువు ప్రయోగించిన తర్వాత ఆయన ఆరోగ్యం మరీ దిగజారిపోయింది. చివరకు 1950 ఏప్రిల్‌లో పెరోలుమీద స్వగ్రామం వచ్చిన తర్వాత కొద్ది రోజులకే కన్నుమూశారు.

2. నాగులమడుగు సుబ్బన్న

ఉరవకొండలో జన్మించాడు. పార్టీయిచ్చే పని ఎంతో భక్తితో నెరవేర్చేవాడు. చిన్నవయసులోనే ఉదర సంబంధమైన వ్యాధివలన మృతిజెందారు.

శ్రీకాకుళం జిల్లా అమరవీరుడు

1. గంటి రాజేశ్వరరావు

స్వగ్రామం : బారువ, విశాఖ జిల్లా విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించాడు. 1946లో పార్టీ జిల్లాకమిటీ సభ్యుడయ్యాడు. ఆ తర్వాత శ్రీకాకుళం జిల్లా కెళ్ళి పార్టీ నిర్మాణం సాగిస్తూ అజ్ఞాతవాసంలోకి వెళ్ళారు ఆరోగ్యం పాడైంది. అరెస్టు అయ్యారు. పెరోలుపై వచ్చి రహస్యంగా పార్టీ నిర్మాణానికి పూనుకొన్నారు. తీవ్ర అనారోగ్యానికిగురై 1953 నవంబరు 5న కన్నుమూశారు.

కడప జిల్లా అమరవీరులు

1. వెంకట కొండారెడ్డి

స్వగ్రామం పెదపనుపల. తుపాకి కాల్పులకుగురై మరణించారు.

నల్గొండ జిల్లా అమరవీరులు

సూర్యాపేట తాలూకా

1. నాగిరెడ్డి చంద్రారెడ్డి :

ఇమాంపేట– 16 సంవత్సరాల వయస్సులో విద్యార్థిగావుంటూ దళంలో చేరాడు, బండాల వెంకట చంద్రారెడ్డితోబాటు భారతసైన్యం కాల్చి చంపింది



2. పొనుగోటి సీతారామారావు :

చందుపట్ల – దళ నాయకుడు–మదించిన భూస్వాముల భూములను పేదలకు పంపిణీ చేసిన సీతారామారావు అంటే శత్రువులు హడలి చచ్చేవారు. 'పోలీసు చర్యతర్వాత అడవులకువెళ్ళి ప్రాంతీయ ఆర్గనైజరు బాధ్యతలు స్వీకరించాడు, ఇల్లెందు బొగ్గుగనుల ప్రాంతములో మందు గుండు గిడ్డంగిని వశంచేసుకుని ఎంతో మందుగుండు సామగ్రిని సంపాదించడంలో ప్రధాన బాధ్యతవహించారు, కారేపల్లి కొత్తపల్లి మిలటరీ క్యాంపులపై మెరుపుదాడులు చేశారు, తుదకు పోరాడుతూనే మరణించారు.



3. అనిరెడ్డి రామిరెడ్డి – రామన్నగూడెం – భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. 1947 లో కాలేజీ చదువులకు స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరాడు అప్పటికే అతనిఇద్దరి సోదరులు పార్టీలో ప్రముఖ స్థానంలో ఉన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం ఆర్గనైజరుగా బాధ్యతలు తీసుకుని వేల ఎకరాలు, వేలాది పశువుల పంపిణీకి నాయకత్వం వహించారు. భారత సైన్యాలు హైదరాబాద్‌కు ప్రవేశించిన తరురుణంలో ఆయన దళం పణిగిరి రజాకార్ క్యాంపుపై దాడిచేసి, ఆయుధాలు గుంజుకున్నది. 1950 ఆగస్టు 25న కామ్రేడ్ యల్లారావు అనే సహచరుడితో రామచంద్రపల్లిలో ఒకనూతివద్ద వుండగా ఒక ద్రోహి ఆచూకీతో మిలిటరీ చుట్టుముట్టింది. ఆ సందర్భంగా జరిగిన పోరాటంలో ఇరువురూ ప్రాణాలు కోల్పోయారు.



సీతారాములు, నల్గొండ

(వీరి ప్రస్తావన శ్రీ వి.యన్ వ్యాసంలో 53వ పేజీలో ఉన్నది.)

4. సీతారామారావు సహచరుడైన సంగం

5, లింగారెడ్డి – జాజిరెడ్డిగూడెం – దళ సభ్యుడు

6 జాన్

జాజిరెడ్డిగూడెం - జోసెఫ్ కమాండరు. వ్యవసాయ కార్మిక కుటుంబానికి చెందినవారు. 1947లో నైజాం వ్యతిరేక పోరాటంలో ముందుకొచ్చిన జాన్ తర్వాత గెరిల్లా దళాల్లో చేరి కమాండరయ్యారు, కోటపాడు, నూతనకల్లు, తిర్మలగిరి వంటి చారిత్రాత్మక పోరాటాలలో అసమాన శౌర్యం ప్రదర్శించారు, ప్రజలకు ప్రాణ సమానంగా మెలిగారు, సూర్యాపేట, నల్గొండ, రామన్నగూడెం తాలూకాలలోని 40 గ్రామాలను మిలిటరీ చుట్టుముట్టిన సందర్భంలో అర్వపల్లి గుట్టల దాపున దళ కమాండర్ జాన్, మరో కామ్రేడ్ విలియం పట్టుబడ్డారు, రహస్యాలు వెల్లడించడానికి నిరాకరించడంతో వారిరువురినీ వర్ధమానకోట వద్ద ప్రజల సమక్షంలోనే నిలబెట్టి కాల్చి చంపారు,

7, మరొక కామ్రేడ్ - జాజిరెడ్డిగూడెం - దళ సభ్యుడు

8, గంజి సత్యనారాయణ-మల్కాపురం- సెంటరు ఆర్గనైజరు, దళ సహాయకుడు,

9, హరిజన్ ముత్తయ్య

పోలీసుచర్య అనంతరం కొలదివారాలకే పట్టుబడ్డారు, ఆయన బీజాలు కోసి, కనుగుడ్లు తోడి, ముక్కలుముక్కలుగా నరికి అమానుషంగా హత్యచేశారు,

10, బందాల వెంకటరెడ్డి - మల్కాపురం

ఈ వీరుని గురించిన వ్యాసం 23వ పేజీలో వున్నది

11. కొండలరెడ్డి ఇస్లాపురం,

12 రావుల వీరయ్య : ఏపూరు - డిప్యూటీ కమాండరు - 1948 డిసెంబర్ 27 న చంపివేశారు

13. హుస్సేన్ : గోరంట్ల

14. రాములు : గోరంట్ల

15. మరొక కామ్రేడ్ : గోరంట్ల - ఈ ముగ్గురినీ 1948 డిసెంబర్ 26న చంపివేశారు

16, 17. అదే దళంలోని మరో ఇద్దరు : 1949 జనవరి 8 న నరసింహాపురంలో చంపివేయబడ్డారు

18. చాకలి మంగయ్య : బుడకచర్ల -1949 జనవరి 8న చంపివేశారు

19. కుమ్మరి అచ్చయ్య : చందుపట్ల-1949 జనవరి8న చంపివేశారు

20. చింతా సోమిరెడ్డి : పెనుపాడు-దళ కమాండర్

21. భిక్షమయ్య : తిరుమలగిరి- స్థానిక దళ నాయకుడు

22. బక్కయ్య : తిరుమలగిరి-స్థానిక దళ నాయకుడు

23. ఎస్. వెంకటప్పయ్య : మాధవరం-

24. లక్ష్మినరుసు : నాయకపల్లి-1949 నవంబర్ 20న చంపివేశారు

25 వల్లభ వెంకన్న

ఆనాటిదళకమాండరుకు ఆశ్రయం ఇచ్చినందుకుగాను కాళ్ళు పట్టుకుని తలను బండకేసి బాదిచంపారు

26 బయ్యా వీరయ్య

మాసినపల్లి - కాకరవాయి, కొత్తగూడెం, తనమ చెర్ల, మొదలైన గ్రామాల కేంద్ర ఆర్గనైజరు. బొప్పారం క్యాంపులో కాల్చిచంపారు

27. భద్రయ్య (జగన్నాధం): మంథెనలో కాల్చిచంపారు

28. ఒక హరిజన రైతు : తూర్పుగూడెం - 1949 జూలై 1న చంపివేశారు

29-31 మరో ముగ్గురు : 1949 ఆగస్టు 31న కాల్చిచంపారు

32 రెఫిల్ రాములు : 1949 అక్టోబరు 1న చంపివేశారు

33 - 36 గొండేల గౌడయ్య, మరో ముగ్గురు, దళసభ్యులు వీరి నలుగురూ కేశవాపురానికి - మోటకు మధ్య 1950 ఫిబ్రవరి 16న చంపివేయబడ్డారు.

37-39 వై: వెంకట్రామిరెడ్డి, జె. వీరయ్య, తలసరి నరసయ్య - ఈ ముగ్గురినీ 1950 ఫిబ్రవరి 22 న గోవవరం గుట్టలపై చంపివేశారు.



వల్లా రాజమ్మ, చెండలపాడు

దళాలకు అడవులలోకి అన్నం తీసుకెళ్తున్నదని ఆమెపై ఆరోపణ. ఎర్రగా ఇనుపకడ్డీలు కాల్చి ఆమెకు అమెత్త రకు వాతలు పెట్టారు. ఆమె రొమ్ముమీద, మెడమీద, చేతులమీద వాతలు పెట్టారు ఇప్పటివరకు పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. 1961లో కామ్రేడ్ సుందరయ్య సందర్శించారు

40 గోకా చినముత్తయ్య, తిరుమలగిరి అడవుల సమీపములో

41 ఆయన సహాయకుడు - 1950 జూలై 1న చంపివేశారు.

42 ఒక కామ్రేడ్ : సూర్యాపేట-1950 అక్టోబరు 30న చంపివేశారు.

43 ఒక ముస్లిం మిలిటెంటు : "

44-46 ఇరువురు కామ్రేడ్స్ పెనగడప "

46 పూరం మల్లయ్య : ఎలుగుపల్లి - డిశంబరు 8 న ఎల్లాపురం అడవులలో చంపేశారు.

47 లింగయ్య : చందుపట్ల - 1947 నైజాం వ్యతిరేక పోరాటంలో స్థానికదళ సభ్యులుగా పనిచేశారు కొరియర్‌గా పనిచేశారు తర్వాత గెరిల్లాదళ సభ్యుడై క్రమేపి దళ ఉపనాయకుడు, నాయకుడు జోసెఫ్ కమాండర్ కాగలిగారు. ఒక పేద కుటుంబానికి చెందిన లింగయ్య నిరక్షరాస్యుడు పోరాటంలో చేరిం తర్వాత చదవను రాయను నేర్చుకుని పై కమిటీలతో ఉత్తర ప్రత్యుత్తరాలు

కడప జిల్లా

2. పెదవెంకన్న.

3. చినవెంకన్న

4. మారెన్న

ఈ ముగ్గురినీ పులివెందుల తాలూకా యు. రాజుపాలెం. 1949లో పోలీసులు కాల్పులు జరిపి చంపేశారు.

నడిపేవరకు అభివృద్ధి చెందాడు. విద్రోహులు ఇచ్చిన ఆచూకీవల్ల ఆయన చుట్టుముట్టబడి కాల్చివేయబడ్డాడు.

48 గుండు నర్సిరెడ్డి : తిమ్మాపురం కేంద్ర ఆర్గనైజరు

49–50 వి, నర్సింహారెడ్డి మరొక కామ్రేడ్ – జిల్లా జైలులో నిరసన చర్య జరుపుతుండగా లాఠీ చార్జీలకు గురై మృతిచెందారు.

51 ఒక కామ్రేడ్ : వెంపటి – 1951 జనవరి 31న చంపేశారు

52 తాతోం యేంపల్లి – గ్రామ నాయకుడు చర్మం వూడిపోయే వరకు ఎర్రని ఎండలోనుండే ఇసుకలో దొర్లించారు. కొత్తగూడెం క్యాంలో మృతి చెందాడు.

53–54 : వాత్యా, బీమా – వీరిద్దరూ సూర్యాపేట తాలూకా వల్లభాపురం వద్దగల తుల్లారావుపేట లంబాడీ తండాకు చెందిన యువకులు దళాలకు కొరియర్లుగాపని చేసేవారు. ఈ ఇద్దరినీ భారత సైన్యాలు అరెస్టుచేసి చిత్రహింసలు పెట్టి చివరకు కాల్చిచంపారు.

55 రాములు ; మిర్యాల

56 భీమిరెడ్డి కొండల్‌రెడ్డి : కొత్తగూడెం – ధనికవరం నుండి పోరాటంలోకి వచ్చారు. నమ్రత, నిరాడంబరత, నిర్విరామ శ్రమ ఫలితంగా జోనల్ కమాండర్‌గా అభివృద్ధి చెందాడు పోరాట కాలంలో కాల్చి చంపబడ్డాడు.

57 గుర్రం నర్సిరెడ్డి : తిమ్మాపురం

58 గాలి హనుమయ్య (రమేష్) : కొత్తపల్లి – జోనల్ కమాండర్, మూసీనదివద్ద పోరాటం సందర్భంగా 1949 జూన్‌లో మృతిజెందాడు

59 సూర్యనారాయణ : పై పోరాటంలో మృతిజెందాడు

పద్మయ్య : సూర్యాపేట తాలూకా తుంగతుర్తి కేంద్ర ఆర్గనైజరు, పోలీసులు చుట్టుముట్టి కాల్చిచంపారు,

60. మైసయ్య : తుంగతుర్తి .. కొరియర్, పోలీసులు చుట్టుముట్టి కాల్చిచంపారు,

61. కొమరయ్య ,, ,,

62. హరిజన్ సోమయ్య : చందుపట్ల

63. బచ్చలకూర్తి ముత్తయ్య : రాఘవపురం

64. వెంకటేశ్వర్లు ,,

65. గండ సత్యం ,,

రజాకార భీభత్స కాలంలో

66. నర్సయ్య : పాతసూర్యాపేట – 1946లో పాతసూర్యాపేటపై నైజాం రజాకార్ సాయుధదాడి సందర్భంగా చంపివేశారు

67 భిక్షమయ్య : పాతర్లపాడు ,,

68 అనంతరెడ్డి : బాలేముల – 1946లో బాలేములపై దాడిలో చంపి చంపివేశారు

69 మట్టారెడ్డి : ,,

70 గోపాలరెడ్డి : ఆత్మకూరు – దళకమాండరు మిలటరీతో జరిగిన యుద్ధంలో వీరమరణం చెందాడు

71–74 మరో నల్గురు కామ్రేడ్స్ – ఆత్మకూరు – దళ సభ్యులు (పోలీసుల చర్య అనంతరం చంపేశారు

75 సబ్బు లింగారెడ్డి – పాములపాడు – రావులపెంట క్యాంపుపై దాడి సందర్భంగా చంపివేశారు

76 నూకల రామరెడ్డి – సిరికొండ – రజాకార్లు చిత్రహింసలు పెట్టి చంపేశారు

77 నూకల పాపిరెడ్డి – ,, ,,

78 ఒక రైతు : అర్వపల్లి

79 మల్లిపాక మైసయ్య – కరివిరాల

80 ఎలగందుల లక్ష్మి నరసయ్య : తుంగతుర్తి–ఆలేరులో జెండా ప్రతిష్ఠాపనోత్సవం సమయంలో చంపేశారు.

81–85 గొల్ల కొమరయ్య : కోటపాడు – దళసభ్యుడు మరో నలుగురు మిలిటెంట్లు – ఈ ఐదుగుర్ని కాల్చి చంపారు

86 యాదగిరి : ఎల్కపల్లి – తిర్మలగిరి వద్ద మిలిటరీ లారీలపై దాడి సందర్భంగా చంపివేయబడ్డారు. "బండికెనుక బండిగట్టి ఏ బండిలో పోత కొడుకో నైజాం సర్కారోడా" అన్న ప్రఖ్యాత తెలంగాణా విప్లవగీతం రచయిత.

87–93 ఏడుగురు : ఓగోడ – సోలిపేట మామిడితోపులో జరిగిన పోరాటంలో రజాకర్ల పరాజయం అనంతరం

94–99 ఆరుగురు ; నల్గొండ తాలూకా కాపర్తి

100–104 ఐదుగురు : వెల్బాల

105–122 పద్దెనిమిది మంది ; కాసర్లపాడు

123–140 పద్దెనిమిది మంది : రామన్నగూడెం

141–172 ముప్పయి ఇద్దరు : పాతర్లపాడు

173–184 పన్నెండుగురు : బొల్లనపల్లి

185–196 పన్నెండుగురు : చందుపట్ల

197 ఒక మిలిటెంటు : ఆత్మకూరు

198–201 నలుగురె : ఎర్రబాడు

202–204 ముగ్గురు : చిననమిల

హుజూర్‌నగర్ తాలూకా

1. వల్లభనేని సీతారామయ్య :

పెంచికల్ దిన్నె విద్యార్థి నాయకుడు, జోనల్, ఆర్గనైజర్ దేవకొండ తాలూకాలో సాయుధ చర్యలలో పాల్గొంటుండగా చంపివేశారు.

2–4 మరోముగ్గురు ,, ,,

5. బవిజ (బూడ్ల) రాములు ,, చింతగుంట ఆర్గనైజర్

6. చాకలి సోములు – చింతగుంటలో వీరిరువురినీ సుబ్బారెడ్డిగూడెం భూస్వాములు 1950 మార్చిలో చంపివేశారు.

7. కుమ్మరి లాలయ్య – మల్కాపురం దళసభ్యులు, అభిమానులు

8. లంబాడి బాషు – ,, ,,

9. హరిజన్ గోపయ్య – ,, ,,

10. హరిజన్ రామయ్య – ,, ,,

11. ఎర్రగాని వెంకులు – ,, గ్రామ ఆర్గనైజరు

12. వెంకటరెడ్డి – ,, పూర్తికాలం పనిచేసేపార్టీ కార్యకర్త

13. చెలసాని సోమయ్య వెలమ ,, కేతావారి గూడెంవద్దకాల్చి చంపారు

14. ముత్తినేని రామచంద్రయ్య : కేతావారిగూడెం–గ్రామనాయకుడు

15 నక్రికంటి వెంకులు – ,, కేంద్ర ఆర్గనైజరు 1950 లో యావవాకిళ్లవద్ద కాల్చి చంపారు

16. నాసర్

మేళ్లచెర్వు - 1947లో పార్టీలోనూ, 1948లో దళంలోనూ చేరారు. పోరాటాల్లో పాల్గొన్నారు, 1950లో దళం మల్లావురం వద్ద మకాంవేసి ఉండగా దాడి జరిగింది, దళం తప్పుకుంది, నాసర్ కాళ్ళకి సొరతీగ చిక్కుపడటాన కదలలేక పోయాడు, పోలీసులు వెన్ను తట్టున బాయినెట్ దించారు, రహస్యాల కోసం మూడురోజులు హింసించి చివరకు బాయినెట్ పెరికివేయగా వీరమరణం పొందాడు.

17. మారపు కోటయ్య - బూదాడ, స్థానిక మిలిటెంటు.
18. హరిజన కోటయ్య - ,, ,,
19. వడ్ల వీరయ - నారాయణపురం ,,
20 బూర రాము - ,, ,,
21. పందిరి వెంకులు - కలమలచెర్వు ,,
22. హరిజన్ ముత్తయ్య - ,, ,,
23. అప్పిరెడ్డి - ,, గడ్డివామిలో పడవేసి తగులబెట్టి చంపారు.
24. మంగలి సోములు ,, కొట్టి చంపారు.
25. బాలయ్య - ,, ,,
26. ముత్తవరపు వెంకయ్య : కాపుగల్లు - కేంద్ర ఆర్గనైజరు 1950 జనవరిలో చంపివేశారు.
27-29 ముగ్గురు స్థానిక మిలిటెంట్లు, కాపుగల్లు ఒక భూస్వామి వద్ద పాలేర్లు
30. చంద్రయ్య : అలంగాపురం - స్థానిక మిలిటెంటు
31. కేశం వెంకయ్య - ,, పూర్తికాలం పనిచేసే కార్యకర్త
32. పెండెం రాములు : గరిడేపల్లి
33. మరో మిలిటెంటు - ,, హోంగార్డు దళంలో చేర నిరాకరించినందుకుగాను కాల్చిచంపారు
34. బారెడ్డి సైదులురెడ్డి: మేళ్ళచెర్వు - రజాకారు వ్యతిరేకపోరాట కాలం నుండీ దళ నాయకుడు. సెంటరు ఆర్గనైజరు అయ్యాడు, 1949 జూలైలో ఆయననూ ఆయనతోబాటు బసెట్టి రాములు అనే ఇంకో కామ్రేడ్‌ను కూడా పోలీసులు కాల్చిచంపారు.
35-43 తొమ్మిదిమంది యువకులు : మేళ్ళచెర్వు - హోంగార్డుల పై గెరిల్లాల సాయుధచర్యకు ప్రతీకారంగా యూనియన్ సైన్యాలు ప్రవేశించిన తరువాత కాల్చిచంపారు,
44. వెంకటేశ్వర్లు : మేళ్ళచెర్వు - దళ సభ్యుడు
45. నరసయ్య : దళసభ్యుడు - నందిగామతాలూకా పెనుగంచిప్రోలు పోలీసుస్టేషన్ పై జయప్రదంగా దాడి జరిపిన అనంతరం ఒక పొలంలో విశ్రాంతి తీసుకుంటుండగా చంపివేశారు.
46. చాకలి కోటయ్య : గొర్లగూడెం - స్థానిక మిలిటెంటు. 1950 డిసెంబరు 1 న చంపివేశారు.
47. రామస్వామి : గొర్లదూడెం - ,,
48. వడ్ల వీరయ్య : లక్కారం
49. బ్రహ్మయ్య - ,,
50. గురవయ్య - ,, ఈ ముగ్గురూ స్థానిక మిలిటెంటు యువకులు, లింగగిరి పరగణా లక్కవరం భూస్వామిని గెరిల్లాలు చంపివేసినందుకు ప్రతీకారంగా వీరిని చంపివేశారు.
51. పెంటయ్య (కొప్పోల పెంటారెడ్డి) :

అమరవరం (లింగగిరి పరగణా) ఎల్లంపేట పోలీస్‌స్టేషన్ పై దాడి సందర్భంగా చంపబడ్డారు,

52. గొడ నాగులు : చిలుకూరు - పూర్తికాలం పార్టీకి పనిచేసే కార్యకర్త
53-54. మరో ఇద్దరు : బూరుగడ్డ - నిర్బంధంవల్ల రాత్రికాపలా పనిచేస్తుండగా సాదా దుస్తుల్లో వున్న పోలీసులు కాల్పులు జరపగా మరణించారు,
55 స్థానిక మిలిటెంటు : తొగర్రాయి - గ్రామపటేలు చంపించాడు
56. బుఖ్యాబాల్య : జానపాడు తండా - 1950 నవంబరు 8న చంపేశారు
57. ఒక రజకుడు - ,, గెరిల్లాలకు సహాయ పడుతున్నాడన్న అనుమానంపై చంపేశారు
58. గొల్ల నరసింహులు : చింతలపాలెం - కార్మిక పోరాటాలలో మంచి ఆందోళనాకారుడు.
59. చీదెళ్ళ దుర్గయ్య : చింతలపాలెం.
60. పగిడిమాను తిరపతయ్య - ,, హరిజనులు. మిలటరీ కాల్చి చంపింది.
61. ఎర్రబోయిన లింగయ్య: బెజ్జికల్లు - తాను కోల్పోయిన భూమిని భూస్వాముల నుండి స్వాధీనం జేసుకుని సాగుచేసుకుంటూ దానిని వదులుకో నిరాకరించినందున 1950 ఏప్రిల్‌లో కాల్చి చంపారు.
62. బోళ్ళ వెంకయ్య : కొప్పోలు - తన భూములను భూస్వాములకు ఒప్పగించ నిరాకరించినందువల్ల కాల్చి చంపారు.
63. బోళ్ళ వీరయ్య : కొప్పోలు - పార్టీ ఆర్గనైజరు. లారీకి వేళ్ళాడగట్టి మరణించేంతవరకు లాగించారు.
64 వ్యవసాయ కార్మిక మిలిటెంటు : రేగులగుట్ట - కాల్చిచంపారు.
65 ఆనందం : వెంకట్రామపురం - హుజూర్‌నగర్ - మిర్యాలగూడెంల మధ్య కొరియర్
66. గజ్జల రామనరిసిరెడ్డి : వెంకట్రామపురం - మఠంపల్లి ఆర్గనైజర్ 1950 ఏప్రియల్‌లో చంపివేశారు
67. కాలం రాములు : దొండపాడు
68. కుంటిగొర్ల లింగయ్య : రాగిపాడు

60 ఏళ్ళ వృద్ధుడు. కొరియర్. మంచి ఈతగాడు. రజాకార్ కాలంనుండి మన కామ్రేడ్స్‌ను కృష్ణానదిని దాటించడం ఆయన పని. అమాయకుడల్లే ప్రజలమధ్య ఉంటూ ఎంతో సమాచారం సేకరించేడు. తన ఇద్దరు కుమార్లుని పార్టీ సభ్యులుగా చేశాడు. దళాలు అడవులలోకి వెనక్కి తగ్గినప్పుడు ఆయన తన బంధువుల ఇంట్లో రక్షణ తీసుకొంటుండగా పట్టుబడ్డారు. ఎన్నో చిత్రహింసలు పెట్టారు. ఆయన కండలు ఒక్కొక్క ముక్క కోసి ఆయనకేచూ పెట్టారు. అయినా ఒక్క రహస్యమూ చెప్పలేదు చివరకు ఆతన్ని కాల్చిచంపారు.

69 రష్యాలింగులు: చింతకల్లు గ్రామం నిజాం వ్యతిరేక పోరాటమప్పుడే దళాల్లో చేరాడు. 'పోలీసులచర్య' అనంతరం తొలిదశలో పార్టీ నిర్మాణం దెబ్బతిన్నది. పార్టీ కార్యకర్తలు తమ ప్రాంతాలు వదలి వెళ్ళవల్సిన పరిస్థితి ఏర్పడ్డప్పుడుకూడా ఆయన జనం మధ్యనే ఉంటూ పార్టీ మళ్ళావచ్చి విజయం సాధించి తీరుతుందని ధైర్యం చెబుతుండేవాడు. రష్యాలో విప్లవం, శ్రామికవర్గ రాజ్యం ఏర్పడింది. అక్కడి ప్రజల సుఖసంతోషాలను గూర్చి ప్రజలకు ప్రచారం చేస్తుండటంవల్ల అతనికి 'రష్యాలింగులు' అనే పేరు స్థిరపడి పోయింది ఒకరోజు అతనూ, అతనిదళం నిద్రిస్తున్న సమయంలో సాయుధ పోలీసులు చుట్టుముట్టి ఆయన్ను గాయపర్చి పట్టుకున్నారు ఎన్నో చిత్రహింసలు పెట్టారు. ఒక్కమాటకూడా చెప్పలేదు. నాపార్టీ అజేయమైందని నినదిస్తూనే ప్రాణాలు వదిలాడు.

70. రాము (గంగిరెడ్డి కోటి రెడ్డి) తిరుమలగిరి హుజూర్ నగర్ ప్రాంతంలోను ముఖ్య కార్యకర్త, కొరియర్. 50 వేల రూపాయలు, ఒకటన్ను తుపాకీమందు, 15 తుపాకులతో సహా ముఖ్య నాయకులు ఉన్న రహస్య స్థావరాలు ఆయనకు తెలుసు. పోలీసులు ఆయన్ను పట్టుకుని నానా

బాధలు పెట్టారు. అయినా ఒక్క మాటకూడా ఆయన నోటివెంటరాలేదు. చివరికి మిలిటరీ ఆయన్ను కాల్చి చంపింది.

71. తోట లచ్చయ్య : గొంద్రేల

72. హరిజన్ చంద్రయ్య " వీరిద్దర్ని వి. సూర్యనారాయణతోపాటు కీతా వారి గూడెం వద్ద కాల్చి చంపారు.

73. కోస నరసయ్య : యాతివాకిళ్ళ - దళసభ్యుడు

74. నారాయణ : ముత్తవరం - జాన్‌పాడు వద్ద 1950 డిశంబరు 9 న చంపేశారు.

75-78 పోటు సత్యనారాయణ, మరో ముగ్గురు : 1950 డిశంబరు 9 న రామన గూడెం వద్ద చంపివేశారు.

79 చెట్ల నరసయ్య : కోదాడ - 1950 డిశంబర్ 15 న చంపివేశారు.

80 మునగాల సైదులు : " 1951 జనవరి 21 న చంపివేశారు.

81. సోమ లచ్చయ్య : గుడిపల్లి - 1951 జనవరి 28 న చంపేశారు.

82-84 ముగ్గురు : శ్రీనివాసపురం-1951 జనవరి 17 న చంపివేశారు.

85 మంగయ్య : దళనాయకులు కాలువపల్లి వద్ద పోలీసువలయాన్ని ఛేదించుకుని బయటపడ్డాడు. ఆ తర్వాత గాయాలతో మృతిచెందాడు.

86 వెదిరి రామిరెడ్డి : సూర్యాపేట తాలూకాలో భూస్వామ్య కుటుంబంలో జన్మించాడు. ఆంధ్ర మహాసభ నాయకులలో ముఖ్యుడు. యూనియన్ సైన్యాలు రాగానే అతన్ని అరెస్టు చేసి వరంగల్ జైల్లో పెట్టారు. ఆయన్ని జైల్లో ఉండగానే కాల్చి చంపారు.

87 రంగాచారి నిజామాబాద్ జిల్లా కామారెడ్డిగూడెం యువకళాకారుడు హైద్రాబాద్‌లో ఉంటూ ఆంధ్రమహాసభ కార్మిక సంఘాలలో చురుగ్గా పాల్గొంటూ ఉండేవాడు ఎంతో ఉహా శక్తిగల కామ్రేడ్ పార్టీకి సాంకేతిక విషయాల్లో ఎంతో ఉపయోగపడేవారు. 1949లో అరెస్టు చేశారు ఈ ఇద్దరి నుండి రహస్యాలు రాబట్టలేని మిలిటరీజైలు నుండి వీరిని తీసుకెళ్ళి కాల్చి చంపింది.

88-90 దారం వెంకయ్య : మరో ఇద్దరు - కృష్ణాపురం - 1951 డిసెంబరు 9న చంపివేశారు.

91-100 పదిమంది : దాచారం.

105. దాసరి లింగన్న :

పొనుగోడు - వ్యవసాయకార్మిక కుటుంబం. బాల్యం దేశ్‌ముఖ్ కొలువులో గడిచింది. 1946లో పార్టీలో చేరారు పోరాటాల్లో పాల్గొన్నారు. 1947లో గెరిల్లా నాయకుడై శిక్షణనిస్తూ పోరాటాలు నడిపాడు. 1948 మార్చిలో దళాన్ని చింతలమ్మగూడెం దగ్గర మిలిటరీ దాడినుండి రక్షిస్తూ నేలకొరిగారు.

102 చల్లగొండ శేషయ్య :

గొల్లగూడెంలో రజాకార్లు దోపిడీకి రాగా గ్రామప్రజలు ఎదుర్కొని ఏడుగురు రజాకార్లను మట్టుబెట్టారు. ఆ సందర్భంగా జరిగిన పోరాటంలో శేషయ్య వీరమరణం పొందాడు.

103. బొమ్మకంటి గోపయ్య :

మేళ్ళచెర్వు-వ్యవసాయకార్మిక కుటుంబం. మాజీసైనికుడు రిజర్వు పోలీసులో పనిచేస్తుండగా ఆయుధాలతో బైటపడి గెరిల్లా అయ్యారు. 1949 మార్చిలో చింతలమ్మగూడెం నుండి దళాన్ని తప్పించుతూ వీరమరణం పొందాడు.

104 మాతంగి మట్టయ్య :

జెర్రిపోతులగూడెం - వ్యవసాయ కార్మికుడు 1946నుంచీ పోరాటాల్లో పాల్గొన్నాడు. బేతవోలు జమీందారు కోటపై దాడి సందర్భంగా జరిగిన పోరాటంలో పోలీసు తుపాకులకు ఎర అయ్యాడు.

రజాకార్ బీభత్సకాలంలో

105. ఎర్రబోలు అప్పిరెడ్డి-మల్లారెడ్డిగూడెం

106-108 ఒక మహిళతో సహా మరో ముగ్గురు-మల్లారెడ్డిగూడెం ఆ మహిళ తన భర్తకు వడిసెలకు రాళ్ళందిస్తుండగా తూటా దెబ్బ తగిలి మరణించింది.

109. వెంకటరెడ్డి.

110. దేవబత్తిన వెంకటేశ్వరరావు-వీరిద్దరూ దళ నాయకులు. రావులపెంట క్యాంపుపై దాడి సందర్భంగా పోలీసులతో జరిగిన పోరాటంలో వీరమరణం చెందారు.

111. గొల్ల లింగయ్య.

112. గోపయ్య.

113. శంకరరెడ్డి (శాంతిరెడ్డి) ఈ ముగ్గురూ చింతలమ్మ గూడెంవద్ద చంపివేయబడ్డారు

114 ఎర్రా సత్యం-చిమిర్యాల-పాముకాటువల్ల మృతి చెందాడు.

115 సోమిరెడ్డి వెంకయ్య-కోనాయగూడెం

116. అంబటి గోపయ్య ,,

117 అంబటి కృష్ణయ్య ,, ఈ ఐదుగుర్ని 1948 లో రజాకార్లు

118. బొడ్డుపల్లి గోపయ్య ,, పొనుగోడు గుట్టలలోకి తీసుకెళ్ళి

119. వంగేటి రాములు-కొక్కిరేణి కాల్చి చంపారు.

నల్గొండ, భువనగిరి, రామన్నపేట తాలూకాలు

1. గోళ్ళ లింగయ్య : అప్పాజీపేట - దళనాయకుడు. హుజూర్‌నగర్ తాలూకా చింతలమ్మగూడెం సాయుధ చర్య సందర్భంగా గోపయ్య, సోమిరెడ్డిలతోబాటు రజాకార్లు చంపివేశారు.

2. శేషురెడ్డి : నల్లగొండ తాలూకా 1949 జులై 20 న చంపేశారు.

3 లోక్ శేషాద్రి : నల్లగొండ తాలూకా - 1949 జులై 20న చంపేశారు.

4. గురవ రంగయ్య : " "

5. గురవ లింగయ్య : " "
(15 ఏళ్ళ బాలుడు)

6. ఒకబాలుడు :

వల్లాల - బాలసంఘ సభ్యుడు. నక్రేకల్లు క్యాంపులో చిత్రహింసల పాల్జేసి కాల్చి చంపారు. "మీరు ఎంతమంది కమ్యూనిస్టులను చంపినా, కమ్యూనిస్టుపార్టీని అణచడం మీతరంకాదు" అని గర్జిస్తూ అసువులుబాశాడా బాలవీరుడు

7. గుత్తా సీతారామిరెడ్డి : ఉరుమడ్ల - జోనల్ ఆర్గనైజర్. పిచ్చన్నతో పాటు పట్టుకొని రాచకొండ గుట్టలలో కాల్చిచంపారు.

8. ఎర్రమల వెంకయ్య : చినకాపర్తి

9 ఎల్లాస్వామి : నోముల-కొరియర్, ఆర్గనైజర్‌గా ప్రమోట్ చేయబడ్డాడు. తీవ్ర నిర్బంధ విధానం కొనసాగుతుండగా బయట ప్రాంతాలలో ఉద్యమ నిర్మాణ కర్తవ్యం నిర్వహిస్తుండగా పట్టుబడ్డాడు. చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపారు.

10. నరసింహం : ముకుందం, ముత్తయ్య అనే పేర్లతో వ్యవహరిస్తూండేవాడు - బొళ్ళరామవరం - దళ కమాండర్, హైద్రాబాద్ నగరంలో విద్రోహానికి గురై పట్టుబడి కాల్చి చంపబడ్డాడు.

11-14. నలుగురు - గొల్లగుట్ట

15-30 మర్రెడ్డి రామచంద్రారెడ్డి, మరో 15 మంది - నల్గొండ తాలూకా.

31. ఒక వ్యక్తి - నెమలికల్లు - 1951 జనవరి 22 న చంపివేశారు.

32. ఎర్రా నర్సిరెడ్డి

33-34. ఇద్దరు - ఏదులూరు.

35-36. ఇద్దరు-బొల్లారం.

రజాకార్ భీభత్సకాలంలో

37-40. నలుగురు - పరిడాల - రజాకార్ నైజాం పోలీసులు దాడులుచేసి చంపివేశారు

41 పసునూరు వెంకటరెడ్డి : అన్నారం - నైజాం ఆశ్విక పోలీసు దాడులలో చంపబడ్డారు. ప్రముఖ విద్యార్థి నాయకుడు సాయుధ పోరాటకాలంలో జోనల్ ఆర్గనైజర్

42. ముసుకు వెంకటరెడ్డి : విద్యార్థినాయకుడు, సాయుధ పోరాటకాలంలో ప్రాంతీయ ఆర్గనైజర్ పస్నూరు వెంకటరెడ్డితో పాటు పట్టుబడి కాల్చి వేయబడ్డాడు.

43 ప్రతాపరెడ్డి అయిటిపాముల : విద్యార్థి నాయకుడు. కేంద్ర ఆర్గనైజర్. కాల్చివేయబడ్డాడు.

భువనగిరి తాలూకా (ప్రస్తుత రామన్నపేట, పూర్వపు షిర్కి- తాలూకాలతో సహా)

1 పాశం రామిరెడ్డి : కుర్రారం - జోనల్ కమాండర్, ఆర్గనైజరు. 1947-48 మధ్యకాలంలో నైజాం సైన్యాలకు, రజాకర్లకు వ్యతిరేకంగా ఎన్నో దాడులలో పాల్గొన్నారు రామిరెడ్డి దళసభ్యులు. రజాకారుల వద్ద ఆయుధాలు గుంజుకొని వాళ్ళని నిరాయుధుల్ని చేస్తుంటే పర్యవేక్షణ చేస్తున్నాడు ఆ సమయంలో అక్కడే దాక్కొనివున్న కొందరు రజాకార్లు దొంగదాటుగా రామిరెడ్డిని కాల్చిచంపారు.

2. కోదండ రామిరెడ్డి (పెద్దన్న)

3 కొంగర అచ్చయ్య : బ్రాహ్మణపల్లి - 1949 జులైలో చంపేయబడ్డారు.

4. పద్మారెడ్డి : సషాల గ్రామానికి పోలీసు పటేలుగిరీ చేసేవాడు. ఆ ఉద్యోగాన్ని వదులుకుని ఆంధ్రమహాసభలో చేరాడు. తర్వాత పార్టీలో చేరాడు. భారతసైన్యాలు ప్రవేశించిన తర్వాత భూస్వాములగు పన్నాల సోదరులు మిలటరీకి లంచం యిచ్చి 1949 జూన్‌లో కాల్చి చంపించారు.

5. పి. రామచంద్రారెడ్డి : (పిచ్చన్న) సషాల - జోనల్ ఆర్గనైజరు. 1951 ఏప్రిల్‌లో రాచకొండగుట్టలలో పట్టుకొని ఒక నెల రోజులపాటు చిత్రహింసలు పెట్టిన అనంతరం కాల్చిచంపారు

6. జ్యరిఈగల రామిరెడ్డి : కొలనుపాక విద్యార్థి, గెరిల్లాదళ సభ్యుడు. 1949 జూలైలో మూసీలో దళచర్య సందర్భంగా మృతిజెందాడు.

7. మాధవులు : కొలనుపాక - సిటీలో కార్మికుడు గ్రామానికి వచ్చినప్పుడు పట్టుకుని కాల్చిచంపారు.

8 సూర్యనారాయణ : కొత్తపల్లి- దళనాయకుడు మూసీనది దళ చర్య సందర్భంగా 1949 జులైలో కాల్చిచంపారు

9. వి ఉత్తరయ్య (నరసింహం) : బొల్లేపల్లి (వద్దులగూడెం శివారు) స్థానిక భూస్వాముల వద్ద గుమాస్తాగా ఉండే ఉత్తరయ్య పార్టీవైపు ఆకర్షితుడై దళాలలో పనిచేశాడు ఒకద్రోహి ఇచ్చిన ఆచూకీతో మిలటరీ పట్టుకుని నందనం క్యాంపులో కాల్చిచంపేశారు. దళాలకు సహాయం చేస్తున్నాడనే మిషతో ఉత్తరయ్య మేనత్తను పట్టుకుని మిలటరీ ఆమెను చెరచి మూడురోజుల తర్వాత కాల్చిచంపింది.

10. ఉత్తరయ్య మేనత్త - బొల్లేపల్లి.

11 బుంగపట్ల యాదగిరి - ,, దళసభ్యుడు పోలీసుచర్య అనంతరం కొలది కాలానికే భారత సైన్యం దారుణంగా చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపింది.

12. పిన్నకంటి యాదగిరి బొల్లేపల్లి 1949 సెప్టెంబరులో చంపివేశారు.

13 యాదగిరి - చందేపల్లి - దళ సభ్యుడు - వికారాబాద్ ప్రాంతంలో చంపేయబడ్డాడు

14 అంతయ్య

15 సింగారం వల్లయ్య - చందేపల్లి - సెంటరు ఆర్గనైజరు. వ్యవసాయ కార్మిక కుటుంబానికి చెందినవాడు విద్రోహుల ఆచూకీవల్ల భీమనపల్లి వద్ద చుట్టుముట్టి 1951 ఏప్రిల్‌లో కాల్చిచంపారు

16 గోళ్ళనరసింహులు - మిలిటెంటు - భూస్వాములు, పోలీసులు పట్టుకుని సజీవ దహనం చేశారు.

17 రంగయ్య - చందేపల్లి - సెంటరు ఆర్గనైజరు-ఒక బండికి కట్టివేసి, పెట్రోలుపోసి నిండు ప్రాణాలతో నిలువునా తగులబెట్టారు.

18 గోనె వెంకటయ్య - కోటిమర్తి - చందేపల్లి. కలరా సోకి మృతి జెందాడు

19 గోళ్ళ పెంటయ్య-ఇందిరాల-అభిమాని, బొల్లేపల్లికి చెందిన ఉత్తరయ్యతో పాటు పట్టుబడ్డారు. రోజుల తరబడి చిత్రహింసలకు గురిచేసిన తర్వాత కాల్చి చంపారు.

20 చింతల కృష్ణారెడ్డి - ఎంకిరాల - పార్టీఆర్గనైజరగు తన సోదరుడు యాదగిరి జాడ తెలపడానికి నిరాకరించినందుకు యూనియన్ పోలీసులు కాల్చి చంపారు.

21 ముత్తయ్య - ఎంకిరాల-జైలు నుండి విడుదలైనతర్వాత తిప్పాయగూడెం వద్ద ఉండగా యూనియన్ పోలీసులు కాల్చి చంపారు.

22 ముత్తయ్య - పిలుపంపాడు లేక అల్లాపురం - కొరియర్. చిత్రహింసలు పెట్టి కాల్చిచంపారు.

23. ఆగయ్య : అల్లాపురం

24 గోపయ్య (నాగయ్య) : అల్లాపురం

25. వంగర పోసయ్య : గోటుకొండ లేక మురాపురం - దళసభ్యుడు

26 దుర్గా చంద్రయ్య : దాసిరెడ్డిగూడెం - కుక్కనూరు భూస్వాములు. కాల్చిచంపారు.

27. కావలి సత్తయ్య : కుక్కనూరు.

28. వెంకట రామానుజాచారి : రామన్నపేట తాలూకా చీటికోడూరు. సెంటరు ఆర్గనైజరు. 'పోలీసు చర్య' అనంతరం కొలది రోజులైన తర్వాత కాల్పులు జరిపి సజీవదహనం చేశారు.

29. నరసింహం : రాడుపల్లి

30. ఏనుగు ఆదిరెడ్డి ; ఆత్మకూరు - దళసభ్యుడు. ఆత్మకూరు మిలిటరీ క్యాంపులో సిద్ధాపురం భూస్వాముల ప్రోత్సాహంపై కాల్చిచంపారు.

31. చాద కొమరయ్య : పులిగిళ్ళ - సెంటరు ఆర్గనైజరు. 'పోలీసు చర్య' అనంతరం కూనూరులో అరెస్టు చేశారు. మోటకొండూరు మిలటరీ క్యాంపులో కాల్చిచంపారు

32. వాకిటి పుల్లయ్య : పులిగిళ్ళ - గ్రామపెద్ద - గ్రామ నాయకుడు. మల్లయ్యను పట్టించ నిరాకరించినందుకు కొట్టిచంపారు.

33. మల్లయ్య : పులిగిళ్ళ - గ్రామనాయకుడు పట్టుకుని పోలీసు కస్టడీలోనే ఎముకలు విరిగేట్లు కొట్టి చంపారు

34. వెంకట నర్సయ్య : షాద్ (కొక్కిరేణి) సిటీలో జౌళి కార్మికులను సంఘటితపర్చాడు అంతకుపూర్వం అన్నారం భూస్వాములు ఆక్రమించుకున్న భూములను తిరిగి ఆక్రమింపజేశారు యూనియన్ సైన్యం ఆయనను పట్టుకొని కాల్చిచంపింది.

35. గురనాథపల్లి ముత్తయ్య : షాద్ - దళసభ్యుడు

36. లింగయ్య (సుబ్బారావు) : బ్రాహ్మణపల్లి లేక జీబిలికపల్లి - నగరంలో రహస్య పార్టీ నిర్మాణంలో పనిచేశారు. కొంతలలో పట్టుకున్నారు. చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారు

37. అన్నారెడ్డి మన్నారెడ్డి - రామకండం, 1950 ఆగస్టు 8 న చంపేశారు.

38 రాములు - పశ్చిమ భువనగిరి, దళ సభ్యుడు 1950 అక్టోబరు 8 న చంపబడ్డాడు.

39 తొలం ముసలయ్య - పశ్చిమ భువనగిరి. ,,

40 రాజారామ్ - మాసాయిపేట, దళ సభ్యుడు కాల్చి చంపబడ్డాడు.

41-43 మరో ముగ్గురు

44 కంభం నరసింహారెడ్డి - పశ్చిమ భువనగిరి, ఆర్గనైజరు 1951 జూన్

45-46 గోతుల వట్టరెడ్డి (వట్టయ్య) - రామన్నపేట తాలూకా, ఆర్గనైజర్ కాల్చి చంపారు ఆయన భార్యను చెరిచి చంపేశారు.

47 హరిజన్ పాపయ్య - కంచలగూడెం, గోకల మట్టయ్య పాలేరు.

48 రాజయ్య - పిడికిపురం

49 మారతి - ఆలేరు సమీపంలోని చిప్రాలగుంట

50 తిరుపతి - ,, 1950 డిసెంబరు 18 న

51-52 మరో ఇద్దరు ,,

53 సాతాని కొమరయ్య - రాజగిరి కొండల్లో చంపేశారు

54 పూరం సోమయ్య - ,,

55 సంపత్ ముత్తయ్య - రామన్నపేట తాలూకా, మదకొండ కొండలపై 1950 అక్టోబరు 6 వ తేదీన చంపివేశారు.

56 అర్జున భద్రయ్య - రామన్నపేట తాలూకా, 1950 అక్టోబరు 31 న

57 హరిజన్ ఎల్లయ్య - వేములవాడ
58 హరిజన్ రామస్వామి - ,,
59-60 అభిమానియగు ఒక ముస్లిం - మరొకరు బొమ్మాజిపల్లి
61-62 సాలయ్య - మరొకరు - రామవపురం, పార్టీ సభ్యులు
63 వ్యవసాయ కార్మిక కామ్రేడ్ - ,, దళ సభ్యుడు. వికారాబాద్‌దళంలో చేరాడు. అక్కడ శత్రువులు కాల్చిచంపారు.
64. గోసిక వెంకయ్య : పిల్లాయిపల్లి - కాల్చి చంపారు.
65. బీరెడ్డి రామిరెడ్డి : పిల్లాయిపల్లి - "
66. వర్ల యాదగిరి
67. హరిజన్ కొమ్ము వెంకయ్య : ఈ ఇద్దర్నీ 1948 నవంబరులో సజీవ దహనం చేశారు. వారు భూస్వామి పచ్చిక బీడును సాగుచేసుకునేవారు.
68 ఒకరు : 1950 జులైలో హుజూర్ నగర్ కొండలలో కాల్చి చంపారు.
69 మంగలి నరసింహులు : మొగిలిపాక - పార్టీ సభ్యుడు
70 కావలి నారాయణ : " - పులిగిల్లకు చెందిన మరో ముగ్గురు రైతులతోబాటు రజాకార్లు సజీవక దహనం చేశారు.
72 సత్తిరెడ్డి : ఔసాపురం - అభిమాని
73-76 అభిమానులు - సోనేపల్లి - కాల్చి చపారు
77-78 ఇద్దరు కామ్రేడ్స్ : మాధారం- దళ సభ్యులు పోలీసులు చంపారు.
79 ఒకరు- చింతోళ్ళవద్ద కాల్చి చంపారు.
80-86 ఏడుగురు : ముకపల్లి అడవులలో చంపివేశారు.
87-89 ముగ్గురు : పార్వతీపురం కొండల్లో చంపివేశారు.
90-92 ముగ్గురు : నల్గొండ [తాలూకా (కెనల్లు సమీపంలో 1949 ఆగస్టు 9న చంపేశారు.
93-102 : చాకలి కృష్ణయ్య, మరో 9 మంది - భువనగిరి తాలూకా
103-104 ఇద్దరు : చంద్రపల్లి - కొండాపురం అడవుల్లో చంపేశారు.
105. ఒకరు : తిరపతి
106 ఒకరు : రాచకొండ గుట్టల్లో చంపేశారు.
107 ఒకరు-కొదంపేట రాపాక
108 సైదాపురం రామిరెడ్డి : భువనగిరి తాలూకా సైదాపురం దళనాయకుడు. దళం విశ్రాంతి తీసుకొంటుండగా మిలటరీ చుట్టుముట్టి దళ వీరులందర్నీ పొట్టన బెట్టుకుంది.

రజాకార్ దాడుల్లో

109-128 రేణిగుంట రామిరెడ్డి ఆయన కొడుకుతోసహా ఆయన దళం, మొత్తం 20 మంది రజాకారు మిలటరీతో జరిగిన బాహాబాహీ పోరాటంలో వీరోచితంగా పోరాడి అసువులర్పించారు. వీరి వీరోచిత గాధను తెలంగాణా పల్లె పల్లెనా నేటికి బుర్రకథగా పాడుకొని ఉప్పొంగిపోతారు.
129 పుసులోజి వీరయ్య-గుండ్ల గూడెం-ఆలేరు వద్ద చంపేశారు.
130 చిన్నం కొమరయ్య ,, ,,
131 మార్పు పల్లయ్య ,, ,,
132 బిర్రు నారాయణ ,, ,,
133-144 కందాళ బాలిరెడ్డి, ఆయన దళ సభ్యులు మొత్తం 12 మంది- లక్ష్మిదేవిగూడెం
145-156 లక్ష్మిరెడ్డి, హనుమంతరెడ్డి, రావి రామవరెడ్డి,మైనరగు ఆయనకుమారుడు, 8 మంది పాలేర్లు-లక్ష్మిదేవిగూడెం-రజాకార్ దాడులలో చంపివేయబడ్డారు.
157-183 మొగిలి పాకకు చెందిన ఇద్దరితోసహా పులిగిళ్ళలో 27 మందిని కాల్చి చంపారు. ఐదుగుర్ని సజీవ దహనం చేశారు.
184 కొంగన గంగిరెడ్డి-పెద్దగూడెం-కంచర్లగూడెంవద్ద రజాకార్లపై మాటుగాచి దాడిచేసిన సందర్భంగా రజాకార్ల కాల్పులకు గురై మృతి జెందాడు.
185 పర్కాల మల్లారెడ్డి
186 సోమిరెడ్డి-వీరిద్దరిది అడ్డగూడూరు గ్రామ పెద్దలు. ఆరు వందల ఎకరాల భూమి పంపిణీ చేశారు. కాల్చివేయబడ్డారు.
187 కన్నెబోయిన కాయన్న-ఆదింపేట-అడ్డగూడూరు. రజాకార్ క్యాంపుపై దాడి సందర్భంగా మృతి జెందాడు.
188 పొడిచెడు లింగయ్య-అనాజీపురం. రజాకార్ క్యాంపుపై దాడి సందర్భంగా మృతి చెందాడు.
189 గంటి పాపిరెడ్డి-కప్పరాయిపల్లి-ఒక అశ్విక దళం దాడి చేసినప్పుడు మృతి జెందాడు.
190 కందుకూరు మల్లయ్య-ఆదింపేట-ఒక అశ్వికదళం దాడి చేసినప్పుడు మృతి చెందాడు.
191 కటారి సోమయ్య
192 మత్స్యా వీరమల్లు
193 వెంకయ్య
194 వీరయ్య
195 పన్నాల పాపయ్య
196. మరొకరు : ఏడుగురూ అడ్డగూడూరు రజాకార్ క్యాంపుపై దాడి సందర్భంగా మృతి జెందారు.
197. ఏర్పా జానకిరెడ్డి : అమ్మనబ్రోలు క్యాంపుపై దాడి సందర్భంగా మరణించాడు.
198. గుగ్గిళ్ళ నరసయ్య (మల్లయ్య)

పోలీసు చర్య అనంతరం దేవరకొండ తాలూకాలో

1 ఒకరు : ఎల్లాపురం
2, 3 ఇద్దరు : అయినవోలు
4 - 5 ఇద్దరు : ఇద్దరు బొమ్మనపల్లి
6 - 8 ముగ్గురు, చింతకుంట
9 - 10 ఇద్దరు, మున్ననూరు
11 - 12 ఇద్దరు, గంగిరెడ్డిపల్లె
13 ఒకరు బొగ్గులదోనె
14, 15-ఇద్దరు, రంగాపురం
16. ఒకరు-రేగులపాలెం

మిర్యాలగూడెం తాలూకా

1 ఆల్వాల నరిసింహారెడ్డి :

ఆల్వాల - జోనల్ కమాండర్. చిన్నరైతుకుటుంబంలో జన్మించాడు. అతడంటే భూస్వాములకు, పటేలు, పట్వారీలకు సింహస్వప్నం. భారత సైనికాధికారులు ఆయన కొరకు వేటాడనారంభించారు. దిండి నదీతీరంలో ఒక పశువులమంద మధ్య వున్నాడని కాల్పులు సాగించారు. ఆయన ఒక దున్నపోతుమీద ఎక్కి నదిదాటి ఆవలివడ్డునున్న గుట్టల్లోకి అదృశ్యమయ్యాడు. జ్వరంవచ్చి తెప్పలమడుగు గ్రామంలో ఒక స్నేహితుని ఇంట్లో ఆశ్రయం తీసుకున్నాడు. మిలటరీ గ్రామాన్ని చుట్టుముట్టింది. తన స్నేహితునికి ఏఆపదరాకుండా వుండేందుకు నర్సింహారెడ్డి ఆ ఇంట్లో నుంచి బయటకు వచ్చి గ్రామ పొలిమేరల్లో మిలిటరీతో తలపడ్డాడు. సైనికులను అడుగు ముందుకు వేయనీకుండా పోరాడాడు. మందుగుండు అయిపోవస్తున్నదని గ్రహించి చివరిగుండుతో తననే కాల్చుకున్నాడుగాని ప్రాణాలతో శత్రువుకు చిక్కలేదు ఆ మిలిటరీ కమాండర్ నర్సింహారెడ్డి ధీరత్వానికి జోహారులర్పించి ఆశ్చర్యపూరితులైన గ్రామప్రజల సమక్షంలో ఆ వీరుని భౌతిక దేహానికి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించాడు.

2 భీసం మట్టిపల్లి : వెంకటాద్రిపాలెం - దళసభ్యుడు 1949లో చంపివేయబడ్డాడు.

3 దేవిరెడ్డి లక్ష్మినరసింహారెడ్డి : తడకమళ్ళ - 1948లో సాయుధ కాంగ్రెసు దళం మాచవరం-నేలమర్రి మధ్య కాల్చి చంపింది.

4 మరో సభ్యుడు- ,, ,,

5 గుండా వెంకన్న ,, తడకమళ్ళ గ్రామానికిచెందిన వ్యాపారస్తుడు. మంచి భూవసతి గలవాడు కూడా నిజాం వ్యతిరేక పోరాటకాలంలో పార్టీలోకి వచ్చిన ఈయన కేంద్ర ఆర్గనైజరు కాగలిగాడు. తోపుచర్ల

ప్రాంతంలో కొన్నివేల ఎకరాల పంపిణీలో ముఖ్యపాత్ర వహించాడు. పోలీసు చర్యతర్వాత మచిలీపట్నంలో 1950లో పట్టుబడ్డాడు. హోం గార్డ్సులో చేరమని ఆయన్ను హింసించారు. అందుకు నిరాకరించడంతో కాల్చి చంపారు.

6 సోములు - కందివారి గూడెం

7 పుల్లయ్య, కందివారిగూడెం-వీరిద్దరూ వ్యవసాయ కార్మికులు. దళసభ్యులు, 1950లో కాల్చి చంపబడ్డారు.

8 రంగారెడ్డి : కామారెడ్డి గూడెం, కేంద్ర ఆర్గనైజరు. బాబాసాహెబ్ పేట దేశ్‌ముఖ్ వ్యతిరేకపోరాటంలో 1950లో చంపివేయబడ్డారు.

9 అప్పిరెడ్డి - రామడుగు, కేంద్ర ఆర్గనైజరు. 1950లో బొర్రాయిపాలెం మిలిటరీ క్యాంపులో కాల్చి చంపారు.

10 ఆకారపు సైదులు : బొత్తలపాలెం, వ్యవసాయ కార్మికుల సమ్మెలకు ఆ కేంద్రంలో నాయకుడు 1950లో కాల్చి చంపారు.

11 అక్కల సైదయ్య : బొత్తలపాలెం, కొరియర్, 1950 ఆగస్టులో చంపేశారు.

12 జాను (ముస్లిం) : రాగడప - సమరశీలుడైన పేద రైతు. ఆయన కుటుంబమంతా పోరాటాన్ని గట్టిగా బలపరిచారు. 1950 ఏప్రిల్‌లో కాల్చిచంపారు.

13 వెంకటయ్య : నందికొండ - గ్రామ వ్యవసాయ కార్మిక సమ్మె నాయకుడు. 1950 ఏప్రిల్‌లో నెల్లికల్లువద్ద కాల్చిచంపారు.

14 వీరారెడ్డి : తమ్మాపురం - అభిమాని, 1950 నవంబరులో కాల్చి చంపారు.

15 మరో అభిమాని : తమ్మాపురం - 1950 నవంబరులో కాల్చిచంపారు.

16 ఒక మిలిటెంటు : కొత్తపల్లి - వ్యవసాయ కార్మిక సమ్మె నాయకుడు. 1950 డిసెంబరులో కాల్చిచంపారు.

17 సైదులు : కుక్కడం - రజాకార్ రోజుల్లో దళసభ్యుడు. 1950 లో గ్రామంలోనే పోలీసులు కాల్చిచంపేశారు.

18-19 కుమ్మరి మట్టయ్య : ముకుందాపురం - తనభూమిని వదలుకో నిరాకరించినందున కాల్చిచంపారు. ఆయన భార్యను చెరిచారు.

20-21 ఇద్దరు అభిమానులు - ముకుందాపురం.

22-23 ముత్తయ్య, మరొకరు - ఎల్లాపురం.

24 ఒక తండ్రి - ఫ్యాక్టరీ కార్మికుడు తనకుమారుని జాడ చెప్పనిరాకరించి నందుకుగాను క్రూరంగా కొట్టిచంపారు.

25 మాగటి సత్తయ్య : బజారుగూడ. 1950 డిసెంబరులో చంపేశారు.

26 పాతకోటి సైదులు - కొండప్రోలు.

27 దాసరి బుచ్చయ్య - కేశవపురం - 1950 డిసెంబరు 15వ తేదీన చంపివేశారు.

28 దోరమైసయ్య ,, ,,

29-33 ఒక మహిళతో సహా 5గురు - సిలారుమియా గూడెం -

34 ఒకరు - మలకచర్ల -

35 కోసాల కట్టయ్య - 1951 జనవరి 24న రాజన్నగూడెం-వెంగనగూడెముల మధ్య చంపివేశారు.

36 మంగలి పానకాలు ,,

37 బొడ్డు గురవయ్య - ఎర్రబల్లి - 1951 జనవరి 26న చంపేశారు.

38. ఆయన సహచరుడు - ,,

39 రాఘవయ్య - అడవిదేవులపల్లి -

40 ఒక కామ్రేడ్ - ఆదిరెడ్డి దళంసభ్యుడు. 1949 అక్టోబరు 12న చంపివేశారు

41 అమృతం - వాడపల్లి సెంటరు ఆర్గనైజరు.

42 లచ్చులు - ,,

43-50 ఎనిమిది మంది - వడ్డిపట్ల, దేవరకొండ తాలూకాలో కాల్చిచంపారు.

51-53 ముగ్గురు - రాయినపాడు, దేవరకొండ తాలూకాలో కాల్చి చంపారు.

54 చింతకుంట లింగులు :

నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. పోలీసుచర్య తర్వాత అరెస్టుచేయబడ్డారు. రహస్యాలు చెప్పమని నానా హింసలు పెట్టారు. పది నెలల తరువాత వదిలి పెట్టారు. మళ్ళీ దళంలో చేరడు. అమరాబాద్ లోయలో పశుకాని ఉండగా మిలిటరీ దాడి చేసింది. రక్షణోపాయం లేక తానే కాల్చుకుని మరణించిన యోధుడు.

55 సోనేపల్లి వీరారెడ్డి

రాయనిపాలెం : నైజాం వ్యతిరేకపోరాటంలో పాల్గొన్నారు. గూర్ఖా మిలిటరీ పట్టుకుని నానా చిత్రహింసలకు గురిచేసింది. చివరకు గుర్రానికి కట్టి ఈడ్పించగా మరణించారు.

56 తిర్మలగిరి పిచ్చయ్య - తిర్మలగిరి, వ్యవసాయ కార్మిక పోరాటానికి నాయకత్వం వహించి జైలుకెళ్ళాడు. తర్వాత చలకుర్తి దాడిలో పాల్గొన్నాడని నానాహింసలకు గురిచేసి కాల్చి చంపారు.

57. ఒకరు. యల్లాపురం, చిత్రహింసలకు గురిచేయబడడం వలన నెత్తురు కక్కుకుని మరణించాడు.

58 నారసింగ్ - రంగుండ్ల గ్రామస్తుడు 50 ఏళ్ళ వయస్సులో కాంగ్రెసు వలంటీర్ల ఆధ్వర్యాన కాల్చి చంపబడ్డాడు.

59. సోములు -

60. బండి మట్టయ్య - వీరిద్దరు మోటకచర్ల గ్రామస్తులు వీరిని మిలిటరీ కాల్చి చంపింది.

61. మంగలి పానకాలు - మదారిగూడెం, కాంగ్రెసు వాలంటీర్లు పట్టించి కాల్పించారు.

62. చిలకమ్మ - దుగ్గేపల్లి గ్రామం, గర్భిణీ స్త్రీ. రజాకార్లు మానభంగం చేసేందుకు ప్రయత్నించగా మానసంరక్షణార్థం ఆత్మహత్య చేసుకున్న మానవతి.

63 వెలుగుపల్లి బుచ్చాలు : పోలీసుచర్య తర్వాత మిలిటరీవాళ్లు కాల్చి చనిపోయాడని విడిచివెళ్ళగా ఆసుపత్రిలోచేరి చనిపోయాడు

64 బోళ్ళ వెంకయ్య : మర్రిగూడెం - అమాయకరైతు అయినా కాల్చి చంపారు ముష్కరులు

65 గొల్లమల్లయ్య -

66 హరిజన పాపయ్య : వీరిద్దరూ దోంగూడెం గ్రామస్థులు. వీరిచే ముందు గోతులు తీయించి కాల్చిచంపి పూడ్చివేశారు

67 నారాయణరావు: రావులపెంట గ్రామస్తుడు నైజాం వ్యతిరేక పోరాటంలో ప్రముఖపాత్ర వహించాడు. రావులపెంట నాకాపై దాడిచేసిన సందర్భంలో రజాకారుల కాల్పుల్లో మరణించాడు.

68 రాధమ్మ : బుగ్గబావిగూడెం - గర్భిణీస్త్రీ. మిలిటరీ కాల్చి చంపింది.

69 లింగులు తండ్రి : పోలీసులు కడుపుమీద తన్నగా రక్తంకక్కి చనిపోయాడు.

70 రామస్వామి - గుండూరు మిలిటరీ కాల్చిచంపింది.

71 దూదేకులజాన్ - రేగులగడ్డ వాస్తవ్యుడు - మిలిటరీ కాల్చిచంపింది.

72 మంగయ్య - చెన్నాయపాలెం మిలిటరీ కాల్చివేసింది.

73 రామచంద్రారెడ్డి - జంగమారం గూడెం - మిలిటరీ కాల్చివేసింది.

74 దేవిరెడ్డి లచ్చిరెడ్డి - తడకమళ్ళ, నైజాం వ్యతిరేకకాలం నుండి పార్టీలో పని చేశాడు. మిలిటరీ కాల్చివేసింది.

75 రామచంద్రయ్య - పెదగూడెం

76 వెంకటయ్య - ఆల్వాలు

77 గొల్లనర్సయ్య - చింతలపాలెం

78 బండి మట్టయ్య - ,,

79 గొల్ల మల్లయ్య : శిలారమియాగూడెం.

80 పాపయ్య : శిలారమియాగూడెం

81 చాకలి మట్టయ్య : కొండప్రోలు

82 చినసైదులు : దొండవాని గూడెం

83 పెదసైదులు : దొండవానిగూడెం

నల్గొండ జిల్లాలో 1979 నుండి ఇప్పటివరకూ హత్యచేయబడినవారు

1. అందె నరసయ్య

2. సుందర బసపయ్య

3 బాల లింగయ్య : చీదెళ్ళ - 1979 జనవరి 20 న

4 హరిజన రామయ్య : రుద్రవరం - 1979 జనవరిలో హత్యచేయబడ్డారు.

(మిగతా 26వ పేజీలో)

ఖమ్మం జిల్లా అమరవీరులు

మధిర తాలూకా

1. బి. శేషయ్య
2. కట్టా రామకోటయ్య
3. బోడేపూడి పున్నయ్య

ఈ ముగ్గురి స్వగ్రామం చిరునోముల. శేషయ్య నాయకత్వాన గల దళంలో రామకోటయ్య ముఖ్య సభ్యుడు పాల్వంచ తాలూకా యానంబెల్లి అడవులలో కొండకుదిని వాగువద్ద దళాన్ని మిలటరీ చుట్టుముట్టింది దళంలోని మిగతా సభ్యులు తప్పించుకునేందుకు వీలుగా యీ ఇద్దరూ సైన్యంమీద కాల్పులు సాగిస్తూ సైన్యం దృష్టిని తమపై పే మరల్చుకున్నారు మిగతా దళ సభ్యులు తప్పించుకున్నారు. ఈ ఇద్దరి వద్ద మందుగుండు అయిపోవడంతో శత్రువు వీళ్ళని పట్టుకుని రహస్యాలు రాబట్టేందుకు మూడు రోజులు దుర్మార్గంగా హింసించారు అయినా ఒక్క మాటకూడా బైటకి రానివ్వకపోయేసరికి వీరిద్దరినీ సైన్యం కాల్చి చంపింది. అదే గ్రామానికి చెందిన బోడేపూడి పున్నయ్యను కూడా కాల్చి చంపారు.

4 రౌతు నారయ్య - కంభంపాడు

5 వేగుంట నారాయణ - ఖానాపురం - కడలూరు జైలులో క్షయవ్యాధితో మృతి చెందాడు.

6 కుక్కా వెంకటేశ్వర్లు - ఖానాపురం

7 వేపంట జోగయ్య - ఖానాపురం - కడలూరు జైలులో పోలీసుకాల్పులకు ఆహుతైనాడు

8 కొలికొండ రామయ్య - కుర్నవెల్లి-1950 ఆగస్టు లేదా అక్టోబరు 11 న

9 బుచ్చయ్య - ఏనుకూరు

10 దేవభక్తుని నర్సయ్య - గండగలపాడు

11 తాళ్ళూరి కోదండరామయ్య - లచ్చగూడెం

12 పట్టా ముసలప్ప - లచ్చగూడెం, పెంటపల్లి - 1950 మార్చి 16 న

13-14 ఇద్దరు దళ సభ్యులు - దమ్మపేట - 1950 ఏప్రిల్ 26

15 ఎలమందల చంద్రయ్య - ఆళ్ళపాడు - 1950 ఏప్రిల్ 29

16 మండా అచ్చయ్య - ఆళ్ళపాడు - 1950 ఏప్రిల్ 29

17 గొర్రెముచ్చు అజరయ్య - వల్లాపురం 1950 ఏప్రిల్ 29

18 మద్దిరాములు - వల్లాపురం- 1950 ఏప్రిల్ 29

19 మోటూరపు రామచంద్రయ్య ; స్వగ్రామం గోవిందాపురం. ఖమ్మం, నందిగామ తాలూకాలకు చెందిన మరి నల్గురితో సహా అచ్చటికి సమీపం లోనే కాల్చి చంపబడ్డారు.

20. కంజరి లక్ష్మయ్య - మేడేపల్లి

21. సామినేని రాములు - ,,

22 వెంకటయ్య - మేడేపల్లి అడవిలో 1950 మేలో కాల్చి చ పారు.

23 మల్లయ్య - ఏకునూరు అడవులు.

24 వీరయ్య - ,,

25 పర్సా రాజులు - బెండలపాడు, 1950 జూన్ 7

26 పద్దం ధర్మయ్య ,, ,,

27 పద్దం రామయ్య ,, ,,

28 చీమల తిరుపతి ,, ,,

29 పద్మయ్య ,, ,,

30 పుల్లయ్య ,, ,,

31 పేరు వెంకన్న ,, ,,

32-36 ఒక కోంగ్రాకేడ్ ,, బెండలపాడు వద్ద కాల్చిచంపారు. మరి నలుగురు.

37 లింగం : రాజారం అడవులు

38 జోగప్ప ,,

39 వెంకటస్వామి ,,

40 రామళ్ళ కనకయ్య : గండగలపాడు

41 లగడపాటి గోపయ్య : దెందుకూరు

42 నల్లమల గోపయ్య : బ్రాహ్మణపల్లి జబ్బు పడివున్నస్థితిలో చందోలులో అరెస్టుచేశారు కొంతకాలంపాటు వరంగల్ జైలులో నిర్బంధించారు. తర్వాత కాల్చిచ పారు.

43 నారాయణరెడ్డి

44 పిచ్చిరెడ్డి

వీరిద్దరిదికూడా బ్రాహ్మణపల్లి వీరు అన్నదమ్ములు ఇరవైఏళ్ళలోపు వయసులోనే ఉద్యమంలో చేరారు. మంచి ఆర్గనైజర్లుగా, కమాండర్లుగా అభివృద్ధి చెందారు. లాలాపురానికి చెందిన సంక్రాతి రామచంద్రయ్య, ముత్తగూడేనికి చెందిన ఎన్. లక్ష్మీనారాయణలతో బాటు వీరిరువుర్నీ ఖమ్మం జైలు నుండి లచ్చగూడెం అడవుల్లోకి తీసుకెళ్ళి కాల్చిచంపారు

45 గంగు యెల్లయ్య : పూసలపాడు - వ్యవసాయ కార్మిక కామ్రేడ్. కేసినపల్లి అడవులలో కాల్చిచంపారు.

